
*Rahul's* ✔
*Topper's Voice*

AS PER
CBCS SYLLABUS



Latest **2022** Edition

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

## III Year VI Sem

# తెలుగు

- ☞ స్టడీ మ్యాన్యువల్
- ☞ స్వల్ప సమాధాన ప్రశ్నలు
- ☞ బహుళైచ్ఛిక ప్రశ్నలు
- ☞ ఖాళీలను పూరించండి
- ☞ మాదిరి ప్రశ్నాపత్రములు

₹. 149/-

- by -

WELL EXPERIENCED LECTURER

*Rahul Publications*™
Hyderabad. Ph : 66550071, 9391018098

All disputes are subjects to Hyderabad Jurisdiction only

# B.A., B.Sc., B.Com., B.B.A. & B.S.W

# III Year VI Sem

# తెలుగు

*Inspite of many efforts taken to present this book without errors, some errors might have crept in. Therefore we do not take any legal responsibility for such errors and omissions. However, if they are brought to our notice, they will be corrected in the next edition.*

© *No part of this publications should be reporduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording and/or otherwise without the prior written permission of the publisher*

***Price ₹. 149 /-***

***Sole Distributors :*** ☎ : **66550071, Cell : 9391018098**

**VASU BOOK CENTRE**

**Shop No. 2, Beside Gokul Chat, Koti, Hyderabad.**

**Maternity Hospital Opp. Lane, Narayan Naik Complex, Koti, Hyderabad.**

**Near Andhra Bank, Subway, Sultan Bazar, Koti, Hyderabad -195.**

# CONTENTS

# తెలుగు


| | |
|---|---|
| **యూనిట్ - I: సాహిత్య ప్రక్రియల పరిచయం** | **1 - 66** |
| **1. నాటకం** | **1 - 16** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 7 - 9 |
| వ్యాసరూప ప్రశ్నలు | 9 - 14 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 15 - 15 |
| ఖాళీలను పూరింపుము | 15 - 15 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 16 - 16 |
| **2. నవల** | **17 - 30** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 23 - 24 |
| వ్యాసరూప ప్రశ్నలు | 25 - 28 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 29 - 29 |
| ఖాళీలను పూరింపుము | 29 - 29 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 30 - 30 |
| **3. కథానిక** | **31 - 45** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 39 - 41 |
| వ్యాసరూప ప్రశ్నలు | 42 - 43 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 44 - 44 |
| ఖాళీలను పూరింపుము | 44 - 44 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 45 - 45 |

| | |
|---|---|
| **4. జీవిత చరిత్ర** | **46 - 56** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 50 - 51 |
| వ్యాసరూప ప్రశ్నలు | 51 - 54 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 55 - 55 |
| ఖాళీలను పూరింపుము | 55 - 55 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 56 - 56 |
| **5. ఉపన్యాస కళ** | **57 - 66** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 61 - 61 |
| వ్యాసరూప ప్రశ్నలు | 62 - 64 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 65 - 65 |
| ఖాళీలను పూరింపుము | 65 - 65 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 66 - 66 |
| **యూనిట్ - II: జర్నలిజంలో మౌలికాంశాలు** | **67 - 122** |
| **6. వార్త** | **67 - 78** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 72 - 73 |
| వ్యాసరూప ప్రశ్నలు | 74 - 76 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 77 - 77 |
| ఖాళీలను పూరింపుము | 77 - 77 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 78 - 78 |
| **7. వార్త నిర్మాణం** | **79 - 88** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 83 - 85 |
| వ్యాసరూప ప్రశ్నలు | 85 - 86 |
| **ఇంటర్నల్ అసెస్‌మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 87 - 87 |
| ఖాళీలను పూరింపుము | 87 - 87 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 88 - 88 |

| | |
|---|---|
| **8. వార్తా కథనాలు** | **89 - 99** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 93 - 93 |
| వ్యాసరూప ప్రశ్నలు | 93 - 97 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 98 - 98 |
| ఖాళీలను పూరింపుము | 98 - 98 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 99 - 99 |
| **9. ఇంటర్వ్యూ** | **100 - 111** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 104 - 107 |
| వ్యాసరూప ప్రశ్నలు | 107 - 109 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 110 - 110 |
| ఖాళీలను పూరింపుము | 110 - 110 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 111 - 111 |
| **10. అనువాదం** | **112 - 122** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 116 - 117 |
| వ్యాసరూప ప్రశ్నలు | 117 - 120 |
| **ఇంటర్నల్ అసెస్మెంట్** | |
| బహుళైచ్ఛిక ప్రశ్నలు | 121 - 121 |
| ఖాళీలను పూరింపుము | 121 - 121 |
| లఘు సమాధాన ప్రశ్నలు | 122 - 122 |
| **యూనిట్ - III: ప్రాజెక్టు పరిచయం** | **123 - 154** |
| **11. ప్రాజెక్టు** | **123 - 130** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 126 - 127 |
| వ్యాసరూప ప్రశ్నలు | 127 - 130 |
| **12. అధ్యయనం** | **131 - 139** |
| వ్యాసరూప ప్రశ్నలు | 135 - 139 |
| **13. పరికల్పన** | **140 - 141** |
| వ్యాసరూప ప్రశ్నలు | 141 - 141 |
| **14. నివేదిక** | **142 - 154** |
| సంగ్రహ సమాధాన ప్రశ్నలు | 148 - 149 |
| వ్యాసరూప ప్రశ్నలు | 150 - 154 |

## SOLVED MODEL PAPERS


మాదిరి ప్రశ్నాపత్రము – I 155 - 156

మాదిరి ప్రశ్నాపత్రము – II 157 - 158

మాదిరి ప్రశ్నాపత్రము – III 159 - 160

# సిలబస్

## యూనిట్ - I: సాహిత్య ప్రక్రియల పరిచయం

1. నాటకం
2. నవల
3. కథానిక
4. జీవితచరిత్ర
5. ఉపన్యాస కళ

## యూనిట్ - II: జర్నలిజంలో మౌలికాంశాలు

6. వార్త
7. వార్త నిర్మాణం
8. వార్తా కథనాలు
9. ఇంటర్వ్యూ
10. అనువాదం

## యూనిట్ - III: ప్రాజెక్టు పరిచయం

11. ప్రాజెక్టు
12. అధ్యయనం
13. పరికల్పన
14. నివేదిక

| | |
|---|---|
| యూనిట్-1 | **సాహిత్య ప్రక్రియల పరిచయం**<br>1. నాటకం<br>2. నవల<br>3. కథానిక<br>4. జీవిత చరిత్ర<br>5. ఉపన్యాస కళ |

## 1. నాటకం

తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల సాహితీ ప్రక్రియలున్నా, ప్రతీ సాహితీ ప్రక్రియ ఒక ప్రత్యేక ప్రయోజనాన్నినెరువేరుస్తుంది. కొన్ని చదివి ఆనందిస్తే కొన్ని చూసి ప్రేరణ పొందేవి. ఈ సాహితీ ప్రక్రియల్లో ఒకటి నాటకం. ప్రేక్షకుల సాహితీ పాండిత్యంతో ఏ మాత్రం సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు చూసి ఆనందించే దృశ్యరూపం.

**నిర్వచనం**

➢ ప్రదర్శన యోగ్యమైనది నాటకం.

➢ 'నాటకం' అనే పదం 'నట' అనే ప్రాకృత రూపం నుండి ఏర్పడింది.

➢ 'నట్' అనే ధాతువు నుండి 'నాటకం, నటి, నటుడు' అనే పదాలు ఏర్పడ్డాయి.

➢ 'నటుల చేత వేదిక మీద (రంగ భూమిపై) ప్రదర్శితమవుతుంది. కనుక 'దృశ్యం' అయింది.

➢ ఈ దృశ్యాన్ని 'దృశ్యకావ్యం, ప్రేక్షకావ్యం, ప్రేక్షనీయం' అంటారు.

➢ రూపారోపం ఉండటం వల్ల 'రూపకం' అయింది.

➢ "మానవ అనుభవాలకు ప్రాణం పోసి, ఒక సజీవమైన దృశ్యాన్ని మనముందు ఉంచేదే నాటకం, దృశ్యరూపంలో ప్రేక్షకుల మనస్సుపై గాఢమైన ముద్ర వేస్తుంది. నాటకం ఒక దృశ్యకావ్యం".

➢ "నాటకం జీవితానికి ప్రతిబింబమే కాదు, జీవితసారం కూడా"! – లాజోస్

నాటకం యొక్క ప్రాచీనత ప్రకారం మొదటిసారి పాణినీయంలో 'నట' ధాతువు నాట్యపరంగా ప్రయోగింపబడింది.

"సుఖదుఃఖ సమన్వితమైన లోక స్వభావం ఆంగికాభినయోపేతమైనది.నాట్యం" అని నాట్య శాస్త్రంలో భరతుడు పేర్కొన్నాడు. నాటకంలో ముఖ్యంగా రెండు విషయాలుంటాయి. అవి

1) లోక వృత్తానుకరణం 2) అభినయ ప్రధానం

➢ "కావ్యేషు నాటకం రమ్యమ్", "నాటకాంతం హి సాహిత్యం" అనే సంస్కృత నిర్వచనాలు చాలా ప్రసిద్ధమైనవి.

➢ 'లోకంలో అవగతమయ్యే సుఖదుఃఖాలను అభినయాత్మకంగా వ్యక్తీకరించేదే నాటకం".

➢ "కొందరు నటులు రంగస్థలం మీద హావభావాల ద్వారా, సంభాషణల ద్వారా కథని దృశ్యంగా నటించి చూపడం నాటకం".

**ప్రాచీన నాటక లక్షణాలు**

ప్రాచీన నాటక లక్షణాలు ఈక్రింది విధంగా ఉంటాయి.

1. నాటకం ప్రధాన లక్షణం "ప్రదర్శన"
2. నాటకంలో 5 నుండి 10 అంకాలుండాలి.
3. నాంది, ప్రస్తావన, ఇతి వృత్తం, నాయకుడు, రసం, అంకవిభజన, అర్థోపక్షేపకాలు, భరతవాక్యం మొదలైనవి ప్రధాన లక్షణాలు.
4. దేవతా స్తుతికి సంబంధించిన 'నాంది'లో సూత్రధారుడు ఒక శ్లోకంగా కాని, పద్యంగాగాని చదివి, నాటకం నిర్విఘ్నంగా పరిసమాప్తం, కావాలని కోరుతాడు. నాటకం ప్రారంభించబోయే ముందు తెరవెనుక నటీనటులు చేసే పూజా కార్యక్రమాలను 'నాంది' అంటారు.
5. 'ప్రస్తావన'లో సూత్రధారుడు వచ్చి ఆ రోజు ప్రదర్శించబోయే నాటక కథను ప్రస్తావిస్తూ, ప్రేక్షకుల దృష్టిని నాటకం వైపు మరలుస్తాడు. ఇందులో ఎక్కువగా 'రుతువర్ణన' చేస్తారు.
6. నాటక ఇతివృత్తాన్ని ప్రఖ్యాతం, ఉత్పాద్యం, మిశ్రమం అనే విధాలుగా విభజించవచ్చు.
   - ఇతిహాస ప్రధానమైనది ప్రఖ్యాతం.
   - కవిచేత కల్పించబడేది ఉత్పాద్యం.
   - కొంత ప్రఖ్యాతం, కొంత కల్పితమైంది మిశ్రమం.
7. నాటకంలో నాయికా, నాయకులు ధీరోదాత్తులుగా ఉండాలి.
8. అంకంలో కథ ఒక రోజు ప్రదర్శింపబడేదిగా ఉండాలి.
9. అంకం ఏకనాయకాశ్రయమై ఉండాలి.
10. అంకంలో కథ, ప్రయాణం, వస్త్రధారణ, భోజనం, శయనం, ఆలింగనం, ప్రదర్శించరాదు.
11. అంకంలో ప్రదర్శించడానికి వీలుకాని అంశాలను విష్కంభంలో సూచించాలి.
12. నాటకం చివరలో నాయకుడు గాని, ప్రధాన పాత్రగాని లోకానికి శుభం చేకూరాలని కోరుతూ చదివే పద్యాన్ని 'భరత వాక్యం' అంటారు. భరతవాక్యం నాటకాన్ని మంగళకరంగా ముగించడంగా ఉంటుంది.

**ఆధునిక నాటక లక్షణాలు**

1. నటులు వేషం ధరించి ప్రేక్షకుల కోసం కథను ప్రదర్శిస్తారు.
2. ప్రేక్షకులు నటుల నటనతోమమేకమై సామూహికంగా పొందే అనుభవం నాటకం ప్రధాన లక్షణం. అనుభూతుల్ని పంచుకునే దృశ్యప్రక్రియ.
3. నాటకంలో పాత్రలు అనుభవించే ఉద్వేగాలన్నింటిని ప్రేక్షకుడు అనుభవించేటట్లు చేయడం నాటకం ప్రత్యేకత.
4. నాటక ప్రదర్శన ప్రారంభం నుండి ముగింపు వరకు నటుల విభిన్నమైన అనుభూతులు ప్రేక్షకులు కూడా అనుభవించాలి.
5. నాటకం సమాహార కళ, నాటకం రాయడం నుంచి ప్రదర్శించే వరకు చాలా మంది సహకారం అవసరం రచయిత రాసిన నాటకం బీజం వంటిది. ప్రదర్శన సమయానికి ఆ బీజం పెరిగే పెద్దదై మహావృక్షమౌతుంది.

6. నాటక ప్రదర్శన నిత్యనూతనంగా ఉండాలి.

7. సామాజిక కళ ప్రజల మనోభావాలను, వారి జీవన విధానానికి అద్దం పట్టే సామాజిక కళ నాటకం.

8. నాటకం సార్వజనీనం : ప్రజలందరి మనసులో కలిగే ఉద్వేగాలు చిన్న చిన్న తేడాలతో అందరికి ఒకటే. అందుకే నాటకాన్ని ఆస్వాదించడం కొంత విభిన్నంగా ఉన్నా నాటకం అనేది సార్వజనీనం.

9. నాటకం అనేది సార్వకాలికం. ఒక నాటకం ఎప్పుడో జరిగినదైనా, ఒకనాడు అది ఒక నిజానికి, ఒక వేదనకి, ఒక అన్వేషణకి అద్దం పడితే అప్పటి సమాజ స్థితిగతులు మారినా ఆ నాటకం అన్ని వేళలా నిలిచి ఉంటుంది.ఒక సమాజపు నైతిక, సామాజిక విలువల్ని ఆమోదించి ఆ విలువల ఔన్నత్యాన్ని చాటుతుంది. ఒక సమాజం ఏ విధంగా జీవిస్తున్నదో ఆ సమాజానికే అద్దం పట్టి చూపడం నాటకంలోని అత్యుత్తమ సామాజిక లక్షణం.

10. **నాటకం వ్యాఖ్యానాత్మకం :** రచయిత జీవితంపై తనకున్న అభిప్రాయాలను తెలియజేయడానికి నాటకాన్ని రాస్తాడు. జరుగుతున్న, జరిగిన, జరుగుతాయని రచయిత భావించిన సంఘటనలకు దృశ్యరూపం నాటకం.

11. **నాటకం అనుకరణాత్మకం :** అనుకరణాత్మకం అంటే ఏ ఒకరి జీవితాన్నో, చేష్టలనో అనుకరించకుండా, మానవ జీవిత అనుభవాలను క్రోడీకరించి, క్రమబద్ధం చేయడం.“ అది మన జీవితమే సుమా”.అనుకునేంత ప్రతిభావంతంగా నాటకం జీవితాన్ని అనుకరిస్తుంది. జీవితంలో జరిగే సంఘర్షణలను వ్యాఖ్యానిస్తుంది.

**ఇతివృత్త వైవిధ్యం**

నాటకం దృశ్యరూపం. కనుక ఎన్నుకున్న సన్నివేశాలను క్రమబద్ధంగా, విస్మయాత్మకంగా, ఉత్కంఠభరితంగా మలిచేది ఇతివృత్తం.దృశ్యరూపంలో ఉంటుంది కాబట్టి ప్రేక్షకుల కోసం ప్రదర్శించబడేది.

కనుక దానికి కాల పరిమితి ఉండి, నాటకం ప్రదర్శించినంతసేపు ఉత్కంఠభరితమైన సంఘటనలను ఎన్నుకుని ప్రేక్షకులను కూర్చోబెట్టాలి. అందువల్ల నాటకీయ సన్నివేశాల ఎంపిక, కూర్పు ఇతివృత్త నిర్మాణానికి ముఖ్యం.

వస్తువును బట్టి నాటకాలను పౌరాణికాలు, చారిత్రికాలు, సాంఘిక నాటకాలు అని వర్గీకరించవచ్చు. తెలుగులోనాటక రచన ప్రారంభమైన తొలిరోజుల్లో పురాణ, ఇతిహాసాలే ప్రధాన వస్తువులు. భారతం, రామాయణం, భాగవతం నుంచి కథలను తీసుకొని నాటకాలు రాసేవారు. తర్వాత చారిత్రక నాటకాలు వచ్చాయి. సమకాలీన జీవితం, సామాజిక సమస్యలను ప్రధాన ఇతి వృత్తంగా తీసుకొని రాసిన నాటకాలు సాంఘిక నాటకాలు. ఇతివృత్తాన్ని ఆంగ్లంలో 'Plot' అంటారు. ఇతివృత్తం అంటే” నాటక లక్ష్యాన్ని సాధించడానికి చేపట్టిన సన్నివేశాల కూర్పు” అని అర్థం.

**నాటక రచనలో పాటించాల్సిన పద్ధతులు**

1. వాస్తవిక అంశాలను వస్తువులుగా స్వీకరించాలి.

2. జీవిత పరిశీలన ఉండాలి. వర్తమాన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

3. సంభాషణలు స్పష్టంగా, భాష సరళంగా ఉండాలి.

4. ప్రతి పాత్రను ప్రత్యేక వ్యక్తిత్వం గల పాత్రగా ఆవిష్కరింపజేయాలి.

5. నాటకం ప్రేక్షకులను ఆనందిపజేసే మాధ్యమంగా కాకుండా ఆలోచింపజేయాలి.

**కన్యాశుల్కం – నేపథ్యం**

క్రీ.శ. 1880 కాలంలో విజయనగరం, పరిసర ప్రాంతాల్లో కన్యాశుల్కంఅనే దురాచారం ఎక్కువగా ఉండేది. గురజాడ ఈ దురాచారాన్ని నిరసిస్తూ 'కన్యాశుల్కం' నాటకాన్ని సంస్కరణాత్మక లక్ష్యంతో రచించాడు.

ఆ కాలంలో ఎక్కువగా బ్రాహ్మణ కుటుంబాల్లోని పెద్దలు ధన వ్యామోహంతో 5 నుండి 10 సంవత్సరాల లోపు తమ ఆడ పిల్లల్ని వివాహం పేరుతో వృద్ధులకు అమ్మివేసేవారు. ఆ చిన్నపిల్లల్ని పెళ్ళి చేసుకున్న వృద్ధులు కొంత కాలానికే మరణించగా ఈ ఆడపిల్లలు బాల వితంతువులుగా మిగిలి, జీవితాంతం ఇంటిచాకిరితో దుర్భరమైన జీవితాన్ని గడుపుతుండేవారు.

ఆదర్శభావాలు కల ఆ ప్రాంత సంస్థానాధీశుడు ఆనందగజపతిరాజు కన్యాశుల్క వివాహాలపై సమాచారాన్ని సేకరించగా దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి సంవత్సరం కన్యాశుల్క వివాహాల ఫలితంగా దాదాపు నాలుగు వందల మంది ఐదు సంవత్సరాలలోపు బాలికలు బాల వితంతువులవుతున్నట్లు తెలిసింది. ఈ దురాచారానికి వ్యతిరేకంగా మద్రాస్ శాసన మండలిలో బిల్లును ప్రవేశపెట్టినా, సంప్రదాయవాదుల సంకుచిత ఆలోచనల వల్ల ఆ బిల్లు వీగిపోయింది. ఈ పరిణామాలకు గురజాడ బాలవితంతువులుగా మగ్గిపోతున్న పసివాళ్ళ దీనావస్థలకు చలించి, కన్యాశుల్క నాటకాన్ని శక్తివంతమైన సాధనంగా మలచుకుని, మానవీయ భావనలను మేల్కొల్పడానికి, సమాజంలో చైతన్యం తీసుకుని రావడానికి నాటక రచన చేశాడు. అలాగే గ్రాంధిక భాషావాదులకు వ్యవహారిక భాషా ప్రాధాన్యతను, సామాన్య జన వ్యవహార భాషలో చేసే రచనల వల్ల కలిగే ప్రయోజనాలను కన్యాశుల్కం నాటకం ద్వారా నిరూపించాలకున్నాడు. అలాగే 'కన్యాశుల్కం' అనుకున్న లక్ష్యాలను సాధించగలిగింది.

**కన్యాశుల్కం – వస్తువు**

గురజాడ సమాజంలో పాతుకుపోయిన దురాచారాన్ని వ్యంగ్యంగా ఎత్తిచూపిస్తూ దాన్ని నిర్మూలించాలనే భావనతో ఈ నాటకం రాశాడు.

ఈ నాటకం కథాస్థలం రెండు అగ్రహారాలు, రెండు పట్టణాల్లో కొందరు వ్యక్తుల రూపురేఖలు, స్వభావాలను పాత్రల ద్వారా తీర్చిదిద్దారు. ఆసక్తి కలిగించే సంభాషణలు, అద్భుతమైన సన్నివేశాలు, హాస్యచతురోక్తులలతో, జీవద్భాషను ప్రయోగించి వస్తువును నడిపారు. కన్యాశుల్కం వస్తువు ఉత్పాద్యం మరియు సాంఘికం సమకాలీన సమాజాన్ని నిశితంగా పరిశీలించి, సంఘంలో చైతన్యస్ఫూర్తిని కలిగించాలనే సంకల్పంతో ఈ నాటక రచన సాగింది.

**కన్యాశుల్కం – ఇతివృత్తం**

ఆధునిక తెలుగు సాహిత్యానికి భాషలో, వస్తువులో, ప్రక్రియలో నవ్యమార్గాన్ని చూపిన వైతాళికుడు గురజాడ అప్పారావు. కన్యాశుల్కం నాటకం ఆధునిక తెలుగు సాహిత్యంలోనే కాక భారతీయ సాహిత్యంలోను, ప్రపంచ సాహిత్య చరిత్రలోను ఒక కళాఖండంగా పేర్కొనదగినది. ఈ నాటకం 1897లో తొలిసారి ప్రచురింపబడింది. 1892 ఆగస్టు 13న విజయనగరంలో మొదటిసారి ప్రదర్శించబడింది. రెండవ కూర్పు 1909.

అగ్నిహోత్రావధాన్లు పెద్దకూతురు బుచ్చెమ్మకి కన్యాశుల్కం తీసుకుని ముసలివాడికి ఇచ్చి పెళ్ళి చేస్తూండగానే ఆ వృద్ధుడు మరణిస్తాడు. దాంతో బుచ్చెమ్మ విధవగా ఇంట్లో అందరికీ సేవలు చేస్తూ ఉంటుంది. అయినా ధనం పట్ల ఆశ చావని అగ్నిహోత్రావధాన్లు కన్యాశుల్కం తీసుకుని తన చిన్న కూతురు సుబ్బికి కూడా బాల్యంలోనే ముసలివాడైన లుబ్ధావధాన్లుకు ఇచ్చి వివాహం చేద్దామను కుంటాడు. ఈ పెళ్ళికి రామప్పంతులు మధ్యవర్తి. తన కూతురికి ఈ బాల్య వివాహం తప్పించమని అగ్నిహోత్రావధాన్లు భార్య వెంకమ్మ తన అన్న కరటకశాస్త్రిని కోరుతుంది. అందుకు పూనుకుని కరటక శాస్త్రి తన పేరు గుంటూరు శాస్త్రులుగా మార్చుకుని, మధురవాణి సహాయంతో తన శిష్యుడికి ఆడవేషం వేసి లబ్ధావధాన్లుతో పెళ్ళి జరిపిస్తాడు. మధురవాణి రామప్పంతులు పోషణలో

ఉన్న వేశ్య మంచి మనసు, మాటకారితనం ఉన్న మనిషి. ఆ తర్వాత గుంటూరు శాస్తులు, ఆయన శిష్యుడు డబ్బు, నగలు, బట్టలతో పారిపోతారు. అగ్నిహోత్రావధాన్లు కొడుకు వెంకటేశానికి శెలవుల్లో పాఠాలు చెప్పే వంకతో గిరీశం అనే మోసకారి వారింట కొంత కాలం తిష్టవేసి, విధవ అయిన బుచ్చెమ్మకు మాయమాటలు చెప్పి ఇంటి నుండి తీసుకుపోతాడు. ఈ సంఘటనలతో ఏం చేయాలో తోచని అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు ఒకరిపై ఒకరు దావాలు వేసుకుంటారు. అగ్నిహోత్రావధాన్లు తన విధవ కుమార్తె బుచ్చమ్మని తీసుకుపోయిన గిరీశంపై కూడా దావా వేస్తాడు. సంఘసంస్కర్త అయిన సౌజన్యరావు న్యాయవాదిగా ఈ కేసుల విషయమై వాదించి సమస్యను పరిష్కరిస్తాడు. మధురవాణి ద్వారా గిరీశం నిజస్వరూపం తెలుసుకుని, బుచ్చెమ్మ రక్షించి శరణాలయానికి పంపించటంతో నాటకం ముగుస్తుంది.

**కథా శిల్పం**

కథలోని విభిన్న సంఘటనలు కలిపి ఒక సామాజికి ప్రయోజనానికి, నాటక కార్యానికి దోహదపడడమే కథాశిల్పం.

**పాత్ర శిల్పం**

సమాజంలో వ్యక్తులే పాత్రలకు ప్రేరణ. ఇక కథలో జీవితాన్ని అనుభవించేది పాత్రలు పూటకూళ్ళమ్మ, బుచ్చెమ్మ మీనాక్షి ముగ్గురు వితంతువుల జీవితంలోని వైవిధ్యానికి ప్రతీకలు. సౌజన్యారావు పంతులు, భీమారావు పంతులు లాయర్లు, గిరీశం, కరటక శాస్త్రి గురువులు, వెంకటేశం, మహేశం విద్యార్థులు. ఒక్కో స్వరూప, స్వభావాలకు తగ్గట్టుగా అనేక పాత్రల్ని సృష్టించారు.

**గిరీశం – పాత్ర చిత్రణ**

కన్యాశుల్కంలో గిరీశం ఒక విలక్షణమైన పాత్ర. మాయమాటలతో వంచన చేసే వ్యక్తి. తన మేధాశక్తిని, లోకజ్ఞానాన్ని ప్రతికూల స్వభావంతో స్వార్థ పూరిత విధానాలతో దుర్వినియోగం చేస్తూ అనాయాసంగా దొరికే సుఖాలను అనుభవించేపరాన్నభుక్కు, సుఖవాది. తన అవసరాలు తప్ప మరే అంశంపై ఆసక్తి లేని నిర్లిప్తుడు, స్థిత ప్రజ్ఞుడు. సందర్భాలను బట్టిసన్నివేశాలకు అనుగుణంగా రూపాన్ని మార్చే ఊసరవెల్లి విడోమ్యారేజి, యాంటినాచ్ ఉద్యమాలను తన బతుకుతెరువుకు వినియోగించుకున్న అవకాశవాది.

గిరీశం స్వేచ్ఛావాది, తను కోరుకున్న స్వేచ్ఛ తను రూపొందించుకున్న పరిధుల్లో ఉండే విధంగా మార్చుకునే నైపుణ్యం కలవాడు. తన గుండెల్లో అగ్నిపర్వతాలు పేలుతున్నాపైకి చిరునవ్వులు చిందిస్తూ, కోపాన్ని అణుచుకుంటూ ఎదుటివారిని బుట్టలో పడవేయగల నేర్పరి ఎంతటి అసంతృప్తిని, ఆగ్రహాన్నైనా దాచుకుంటూ తన వ్యతిరేకులను సైతం తనవైపు తిప్పుకోగల చాకచక్యం గలవాడు. ఆత్మాభిమానం అనే మాటను పక్కకు పెట్టి అవసరాలు తీరే మార్గాలను ఏర్పరుచుకోగల లౌక్యుడు.

కన్యాశుల్కంలోని గిరీశం స్వగతాలను విశ్లేషించుకుంటేచాలు. గిరీశం వ్యక్తిత్వం ఏంటో తెలుస్తుంది. గిరీశానికి స్త్రీపట్లగల వ్యామోహం, బుచ్చెమ్మని లేవదీసుకుపోయి విడోమ్యారేజ్ చేసుకోవాలనే మాయోపాయాల వెనుక అతని అంతరంగమంతా ఒక్కచోట అర్థమవుతుంది. గిరీశంలోని హాస్యప్రియత్వం, వ్యంగ్యం, మాటకారితనం నాటకమంతా విస్తరించి నాటకీయతకు జీవం పోస్తుంది.

ఒక ప్రతినాయకపాత్ర నాటకంలో కీలకపాత్రగా మారడం గురజాడ కళాత్మక నైపుణ్యానికి తార్కాణం. విభిన్న మానవ ప్రవృత్తుల సమ్మేళనంతో రూపొందిన పాత్ర జీవితం అనే తామరాకుమీద నీటిబొట్టులా జారిపోతూనే మానవ మనస్తత్వంలో అలుముకున్న వైవిధ్య ప్రవర్తనను గిరీశం పాత్రలో ప్రదర్శింపజేశాడు గురజాడ. మంచి, చెడు, ఎవరు దుష్టుడు? ఎవరు మంచివాడు? అనే ప్రశ్నకు సమాధానం, మానవతకు, అమానవీయతకు మధ్య ఏర్పడే సందేహాలకు పరిష్కారం చూపే పాత్ర గిరీశం. ఒక పాత్రలోని దుష్టత్వాన్ని, కపటత్వాన్ని దూషిస్తూనే ఆ పాత్రపై ఏదో తెలియని అభిమానాన్ని, ఆకర్షణను పెంచుకోవడమనేది ఒక గిరీశం పాత్రకే సాధ్యమయ్యేలా గురజాడ చిత్రణ ఆయన ప్రతిభకు నిదర్శనం.

కన్యాశుల్కంలో విలక్షణ పాత్ర మధురవాణి, వేశ్యావృత్తిలో ఉన్నా సామాన్య వేశ్యా స్త్రీ కాదు. డబ్బుపై ఆశ, నమ్మిన వారిని మోసం చేయడం లాంటి చెడు ప్రవృత్తి లేదు. "సానిదానికి మాత్రం నీతి ఉండొద్దా?" అన్న మధుర వాణి వేసిన ప్రశ్న ఆనాటి వ్యవస్థకు సూటిగా తగులుతుంది. మధురవానిలోని మానవత్వం నాటకం చివర్లో ఏతాకస్థాయిలో కనబడుతుంది. " మనం చెడ్డయని అనుకున్న దానిలో కూడా మంచిది ఉండవచ్చును. అను ప్రాథమిక సత్యాన్ని మధురవాణి చరిత్ర నుంచి నేర్చుకుంటిని". అని సౌజన్యారావు మాటల ద్వారా మధురవాణి ఉదాత్తపాత్రగా కనపడుతుంది. ఆనాటి సమాజంలోని వేశ్యా వ్యవస్థకు వ్యతిరేకంగా గురజాడ మధురవాణి పాత్రను మరపురాని విధంగా తీర్చిదిద్దాడు.

**సంభాషణా శిల్పం**

నాటకంలో రచయిత తాను ఏమి, ఎలా చెప్పదల్చుకున్నా పాత్ర సంభాషణల ద్వారా చెప్పాలి. సంభాషణా రచనకి నాటకంలో ప్రాధాన్యత ఉంటుంది. పాత్రల నేపథ్యాన్ని వివరించాలన్నా, కథలోని దేశకాల పాత్రలను సూచించాలన్నా సంభాషణే ముఖ్యం.

నాటకం ముగింపులో లాయర్ సౌజన్యారావు మధురవాణికి భగవద్గీతను బహూకరించిన సందర్భంలో సంభాషణ :

| | | |
|---|---|---|
| మధురవాణి | : | భగవద్గీతా ? యిది మంచివారు చదివే పుస్తకమా అండీ? |
| సౌజన్యరావు | : | ఇది చెడ్డవారిని మంచివారిగా చేసే పుస్తకం. |
| మధు | : | దానిలో యేముందండి? |
| సౌజ | : | అది చదివిన వారకల్లా విలవలేని గొప్ప స్నేహితుడొకడు దొరకుతాడు. |
| మధు | : | యెవరండి ఆ స్నేహితులు? |
| సౌజ | : | శ్రీ కృష్ణుడు |
| మధు | : | శ్రీ కృష్ణుడు సానిదానితో కూడా స్నేహం కడతాడా అండి? |
| సౌజ | : | శ్రీ కృష్ణుడు తన్ను నమ్మినవారితో అల్లా స్నేహం కడతాడు. పరమాత్మకు జాతి భేదం లేదు. |
| మధు | : | శ్రీ కృష్ణుడు ఆంటీ నాచి కాదా అండి? |
| సౌజ | : | యేమి పెంకెవు? |
| మధు | : | అయితే యీ పుస్తకం చదువుతాను. చదివి మంచిదానను అవుతాను. |
| సౌజ | : | కావలిస్తే ఆ పుస్తకం తీసుకువెళ్ళు. |
| మధు | : | కృతార్థురాలను – శలవా? |

"కన్యాశుల్కం నాటకం జీవితమంత విశాలమైంది. జీవితంలో ఉన్నవన్నీ కన్యాశుల్కంలో ఉన్నాయి" అని శ్రీశ్రీ ప్రశంసించారు.

"కన్యాశుల్కం నాటకాన్ని సాధారణ సంప్రదాయ లక్షణ చట్రాల్లో బిగించి సమీక్షించరాదు" అని సర్దేశాయి తిరుమల రావు అన్నాడు. నాటక రచనలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలంటే కన్యాశుల్కం, మా భూమి, వరవిక్రయం, పాలేరు, మాలపల్లి, మరో మొహెంజోదారో, కప్పలు, కుక్క, ఎన్.జీ.వో మొదలైన నాటకాలు చదవడం, సూక్ష్మదృష్టి పాటించడం వల్ల నాటక రచనలో మెళకువలు తెలుస్తాయి. పై విషయాలను ఆధారంగా చేసుకుని తమ చుట్టూ ఉండే అనేక సామాజిక సమస్యల మీద విద్యార్థులు నాటకాలు రాయవచ్చు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'నాటకం' నిర్వచించండి?**

**జవాబు:**

తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల సాహితీ ప్రక్రియలున్నా, ప్రతీ సాహితీ ప్రక్రియ ఒక ప్రత్యేక ప్రయోజనాన్నినెరువేరుస్తుంది. కొన్ని చదివి ఆనందిస్తే కొన్ని చూసి ప్రేరణ పొందేవి. ఈ సాహితీ ప్రక్రియల్లో ఒకటి నాటకం. ప్రేక్షకుల సాహితీ పాండిత్యంతో ఏ మాత్రం సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు చూసి ఆనందించే దృశ్యరూపం.

**నిర్వచనం**

- ప్రదర్శన యోగ్యమైనది నాటకం.
- 'నాటకం' అనే పదం 'నట' అనే ప్రాకృత రూపం నుండి ఏర్పడింది.
- 'నట్' అనే ధాతువు నుండి 'నాటకం, నటి, నటుడు' అనే పదాలు ఏర్పడ్డాయి.
- 'నటుల చేత వేదిక మీద (రంగ భూమిపై) ప్రదర్శితమవుతుంది. కనుక 'దృశ్యం' అయింది.
- ఈ దృశ్యాన్ని 'దృశ్యకావ్యం, ప్రేక్షకావ్యం, ప్రేక్షనీయం' అంటారు.
- రూపారోపం ఉండటం వల్ల 'రూపకం' అయింది.
- "మానవ అనుభవాలకు ప్రాణం పోసి, ఒక సజీవమైన దృశ్యాన్ని మనముందు ఉంచేదే నాటకం, దృశ్యరూపంలో ప్రేక్షకుల మనస్సుపై గాఢమైన ముద్ర వేస్తుంది. నాటకం ఒక దృశ్యకావ్యం".
- "నాటకం జీవితానికి ప్రతిబింబమే కాదు, జీవితసారం కూడా"! – లాజోస్

  నాటకం యొక్క ప్రాచీనత ప్రకారం మొదటిసారి పాణినీయంలో 'నట' ధాతువు నాట్యపరంగా ప్రయోగింపబడింది.

"సుఖదుఃఖ సమన్వితమైన లోక స్వభావం ఆంగికాభినయోపేతమైనది.నాట్యం" అని నాట్య శాస్త్రంలో భరతుడు పేర్కొన్నాడు. నాటకంలో ముఖ్యంగా రెండు విషయాలుంటాయి. అవి

1) లోక వృత్తానుకరణం 2) అభినయ ప్రధానం

- "కావ్యేషు నాటకం రమ్యమ్", "నాటకాంతం హి సాహిత్యం" అనే సంస్కృత నిర్వచనాలు చాలా ప్రసిద్ధమైనవి.
- 'లోకంలో అవగతమయ్యే సుఖదుఃఖాలను అభినయాత్మకంగా వ్యక్తీకరించేదే నాటకం".
- "కొందరు నటులు రంగస్థలం మీద హావభావాల ద్వారా, సంభాషణల ద్వారా కథని దృశ్యంగా నటించి చూపడం నాటకం".

**2. ప్రాచీన, ఆధునిక నాటక లక్షణాలు తెలపండి?**

**జవాబు:**

ప్రాచీన నాటక లక్షణాలు ఈక్రింది విధంగా ఉంటాయి.

1. నాటకం ప్రధాన లక్షణం "ప్రదర్శన"
2. నాటకంలో 5 నుండి 10 అంకాలుండాలి.
3. నాంది, ప్రస్తావన, ఇతి వృత్తం, నాయకుడు, రసం, అంకవిభజన, అర్థోపక్షేపకాలు, భరతవాక్యం మొదలైనవి ప్రధాన లక్షణాలు.

4. దేవతా స్తుతికి సంబంధించిన 'నాంది'లో సూత్రధారుడు ఒక శ్లోకంగా కాని, పద్యంగాగాని చదివి, నాటకం నిర్విఘ్నంగా పరిసమాప్తం, కావాలని కోరుతాడు. నాటకం ప్రారంభించబోయే ముందు తెరవెనుక నటీనటులు చేసే పూజా కార్యక్రమాలను 'నాంది' అంటారు.

5. 'ప్రస్తావన'లో సూత్రధారుడు వచ్చి ఆ రోజు ప్రదర్శించబోయే నాటక కథను ప్రస్తావిస్తూ, ప్రేక్షకుల దృష్టిని నాటకం వైపు మరలుస్తాడు. ఇందులో ఎక్కువగా 'రుతువర్ణన' చేస్తారు.

6. నాటక ఇతివృత్తాన్ని ప్రఖ్యాతం, ఉత్పాద్యం, మిశ్రమం అనే విధాలుగా విభజించవచ్చు.

   - ఇతిహాస ప్రధానమైనది ప్రఖ్యాతం.
   - కవిచేత కల్పించబడేది ఉత్పాద్యం.
   - కొంత ప్రఖ్యాతం, కొంత కల్పితమైంది మిశ్రమం.

7. నాటకంలో నాయికా, నాయకులు ధీరోదాత్తులుగా ఉండాలి.

8. అంకంలో కథ ఒక రోజు ప్రదర్శింపబడేదిగా ఉండాలి.

9. అంకం ఏకనాయకాశ్రయమై ఉండాలి.

10. అంకంలో కథ, ప్రయాణం, వస్త్రధారణ, భోజనం, శయనం, ఆలింగనం, ప్రదర్శించరాదు.

11. అంకంలో ప్రదర్శించడానికి వీలుకాని అంశాలను విష్కంభంలో సూచించాలి.

12. నాటకం చివరలో నాయకుడు గాని, ప్రధాన పాత్రగాని లోకానికి శుభం చేకూరాలని కోరుతూ చదివే పద్యాన్ని 'భరత వాక్యం' అంటారు. భరతవాక్యం నాటకాన్ని మంగళకరంగా ముగించడంగా ఉంటుంది.

**ఆధునిక నాటక లక్షణాలు**

1. నటులు వేషం ధరించి ప్రేక్షకుల కోసం కథను ప్రదర్శిస్తారు.

2. ప్రేక్షకులు నటుల నటనతోమమేకమై సామూహికంగా పొందే అనుభవం నాటకం ప్రధాన లక్షణం. అనుభూతుల్ని పంచుకునే దృశ్యప్రక్రియ.

3. నాటకంలో పాత్రలు అనుభవించే ఉద్వేగాలన్నింటిని ప్రేక్షకుడు అనుభవించేటట్లు చేయడం నాటకం ప్రత్యేకత.

4. నాటక ప్రదర్శన ప్రారంభం నుండి ముగింపు వరకు నటుల విభిన్నమైన అనుభూతులు ప్రేక్షకులు కూడా అనుభవించాలి.

5. నాటకం సమాహార కళ, నాటకం రాయడం నుంచి ప్రదర్శించే వరకు చాలా మంది సహకారం అవసరం రచయిత రాసిన నాటకం బీజం వంటిది. ప్రదర్శన సమయానికి ఆ బీజం పెరిగే పెద్దదై మహావృక్షమౌతుంది.

6. నాటక ప్రదర్శన నిత్యనూతనంగా ఉండాలి.

7. సామాజిక కళ ప్రజల మనోభావాలను, వారి జీవన విధానానికి అద్దం పట్టే సామాజిక కళ నాటకం.

8. నాటకం సార్వజనీనం : ప్రజలందరి మనసులో కలిగే ఉద్వేగాలు చిన్న చిన్న తేడాలతో అందరికి ఒకటే. అందుకే నాటకాన్ని ఆస్వాదించడం కొంత విభిన్నంగా ఉన్నా నాటకం అనేది సార్వజనీనం.

9. నాటకం అనేది సార్వకాలికం. ఒక నాటకం ఎప్పుడో జరిగినదైనా, ఒకనాడు అది ఒక నిజానికి, ఒక వేదనకి, ఒక అన్వేషణకి అద్దం పడితే అప్పటి సమాజ స్థితిగతులు మారినా ఆ నాటకం అన్ని వేళలా నిలిచి ఉంటుంది.ఒక సమాజపు నైతిక, సామాజిక విలువల్ని ఆమోదించి ఆ విలువల ఔన్నత్యాన్ని చాటుతుంది. ఒక సమాజం ఏ విధంగా జీవిస్తున్నదో ఆ సమాజానికే అద్దం పట్టి చూపడం నాటకంలోని అత్యుత్తమ సామాజిక లక్షణం.

10. **నాటకం వ్యాఖ్యానాత్మకం :** రచయిత జీవితంపై తనకున్న అభిప్రాయాలను తెలియజేయడానికి నాటకాన్ని రాస్తాడు. జరుగుతున్న, జరిగిన, జరుగుతాయని రచయిత భావించిన సంఘటనలకు దృశ్యరూపం నాటకం.

11. **నాటకం అనుకరణాత్మకం :** అనుకరణాత్మకం అంటే ఏ ఒకరి జీవితాన్నో, చేష్టలనో అనుకరించకుండా, మానవ జీవిత అనుభవాలను క్రోడీకరించి, క్రమబద్ధం చేయడం.“ అది మన జీవితమే సుమా”.అనుకునేంత ప్రతిభావంతంగా నాటకం జీవితాన్ని అనుకరిస్తుంది. జీవితంలో జరిగే సంఘర్షణలను వ్యాఖ్యానిస్తుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. నాటకాన్ని నిర్వచించి, లక్షణాలు, పద్ధతులు వివరించండి?**

**జవాబు:**

తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల సాహితీ ప్రక్రియలున్నా, ప్రతీ సాహితీ ప్రక్రియ ఒక ప్రత్యేక ప్రయోజనాన్నినెరువేరుస్తుంది. కొన్ని చదివి ఆనందిస్తే కొన్ని చూసి ప్రేరణ పొందేవి. ఈ సాహితీ ప్రక్రియల్లో ఒకటి నాటకం. ప్రేక్షకుల సాహితీ పాండిత్యంతో ఏ మాత్రం సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు చూసి ఆనందించే దృశ్యరూపం.

**నిర్వచనం**

- ప్రదర్శన యోగ్యమైనది నాటకం.
- ‘నాటకం’ అనే పదం ‘నట’ అనే ప్రాకృత రూపం నుండి ఏర్పడింది.
- ‘నట్’ అనే ధాతువు నుండి ‘నాటకం, నటి, నటుడు’ అనే పదాలు ఏర్పడ్డాయి.
- ‘నటుల చేత వేదిక మీద (రంగ భూమిపై) ప్రదర్శితమవుతుంది. కనుక ‘దృశ్యం’ అయింది.
- ఈ దృశ్యాన్ని ‘దృశ్యకావ్యం, ప్రేక్షకావ్యం, ప్రేక్షనీయం’ అంటారు.
- రూపారోపం ఉండటం వల్ల ‘రూపకం’ అయింది.
- “మానవ అనుభవాలకు ప్రాణం పోసి, ఒక సజీవమైన దృశ్యాన్ని మనముందు ఉంచేదే నాటకం, దృశ్యరూపంలో ప్రేక్షకుల మనస్సుపై గాఢమైన ముద్ర వేస్తుంది. నాటకం ఒక దృశ్యకావ్యం”.
- “నాటకం జీవితానికి ప్రతిబింబమే కాదు, జీవితసారం కూడా”! – లాజోస్

నాటకం యొక్క ప్రాచీనత ప్రకారం మొదటిసారి పాణినీయంలో ‘నట’ ధాతువు నాట్యపరంగా ప్రయోగింపబడింది.

“సుఖదుఃఖ సమన్వితమైన లోక స్వభావం ఆంగికాభినయోపేతమైనది.నాట్యం” అని నాట్య శాస్త్రంలో భరతుడు పేర్కొన్నాడు. నాటకంలో ముఖ్యంగా రెండు విషయాలుంటాయి. అవి

1) లోక వృత్తానుకరణం 2) అభినయ ప్రధానం

- "కావ్యేషు నాటకం రమ్యమ్", "నాటకాంతం హి సాహిత్యం" అనే సంస్కృత నిర్వచనాలు చాలా ప్రసిద్ధమైనవి.
- 'లోకంలో అవగతమయ్యే సుఖదుఃఖాలను అభినయాత్మకంగా వ్యక్తీకరించేదే నాటకం".
- "కొందరు నటులు రంగస్థలం మీద హావభావాల ద్వారా, సంభాషణల ద్వారా కథని దృశ్యంగా నటించి చూపడం నాటకం".

**ప్రాచీన నాటక లక్షణాలు**

ప్రాచీన నాటక లక్షణాలు ఈక్రింది విధంగా ఉంటాయి.

1. నాటకం ప్రధాన లక్షణం "ప్రదర్శన"
2. నాటకంలో 5 నుండి 10 అంకాలుండాలి.
3. నాంది, ప్రస్తావన, ఇతి వృత్తం, నాయకుడు, రసం, అంకవిభజన, అర్థోపక్షేపకాలు, భరతవాక్యం మొదలైనవి ప్రధాన లక్షణాలు.
4. దేవతా స్తుతికి సంబంధించిన 'నాంది'లో సూత్రధారుడు ఒక శ్లోకంగా కాని, పద్యంగాగాని చదివి, నాటకం నిర్విఘ్నంగా పరిసమాప్తం, కావాలని కోరుతాడు. నాటకం ప్రారంభించబోయే ముందు తెరవెనుక నటీనటులు చేసే పూజా కార్యక్రమాలను 'నాంది' అంటారు.
5. 'ప్రస్తావన'లో సూత్రధారుడు వచ్చి ఆ రోజు ప్రదర్శించబోయే నాటక కథను ప్రస్తావిస్తూ, ప్రేక్షకుల దృష్టిని నాటకం వైపు మరలుస్తాడు. ఇందులో ఎక్కువగా 'రుతువర్ణన' చేస్తారు.
6. నాటక ఇతివృత్తాన్ని ప్రఖ్యాతం, ఉత్పాద్యం, మిశ్రమం అనే విధాలుగా విభజించవచ్చు.
   - ఇతిహాస ప్రధానమైనది ప్రఖ్యాతం.
   - కవిచేత కల్పించబడేది ఉత్పాద్యం.
   - కొంత ప్రఖ్యాతం, కొంత కల్పితమైంది మిశ్రమం.
7. నాటకంలో నాయికా, నాయకులు ధీరోదాత్తులుగా ఉండాలి.
8. అంకంలో కథ ఒక రోజు ప్రదర్శింపబడేదిగా ఉండాలి.
9. అంకం ఏకనాయకాశ్రయమై ఉండాలి.
10. అంకంలో కథ, ప్రయాణం, వస్త్రధారణ, భోజనం, శయనం, ఆలింగనం, ప్రదర్శించరాదు.
11. అంకంలో ప్రదర్శించడానికి వీలుకాని అంశాలను విష్కంభంలో సూచించాలి.
12. నాటకం చివరలో నాయకుడు గాని, ప్రధాన పాత్రగాని లోకానికి శుభం చేకూరాలని కోరుతూ చదివే పద్యాన్ని 'భరత వాక్యం' అంటారు. భరతవాక్యం నాటకాన్ని మంగళకరంగా ముగించడంగా ఉంటుంది.

**ఆధునిక నాటక లక్షణాలు**

1. నటులు వేషం ధరించి ప్రేక్షకుల కోసం కథను ప్రదర్శిస్తారు.
2. ప్రేక్షకులు నటుల నటనతోమమేకమై సామూహికంగా పొందే అనుభవం నాటకం ప్రధాన లక్షణం. అనుభూతుల్ని పంచుకునే దృశ్యప్రక్రియ.

3. నాటకంలో పాత్రలు అనుభవించే ఉద్వేగాలన్నింటిని ప్రేక్షకుడు అనుభవించేటట్లు చేయడం నాటకం ప్రత్యేకత.

4. నాటక ప్రదర్శన ప్రారంభం నుండి ముగింపు వరకు నటుల విభిన్నమైన అనుభూతులు ప్రేక్షకులు కూడా అనుభవించాలి.

5. నాటకం సమాహార కళ, నాటకం రాయడం నుంచి ప్రదర్శించే వరకు చాలా మంది సహకారం అవసరం రచయిత రాసిన నాటకం బీజం వంటిది. ప్రదర్శన సమయానికి ఆ బీజం పెరిగే పెద్దదై మహావృక్షమౌతుంది.

6. నాటక ప్రదర్శన నిత్యనూతనంగా ఉండాలి.

7. సామాజిక కళ ప్రజల మనోభావాలను, వారి జీవన విధానానికి  అద్దం పట్టే సామాజిక కళ నాటకం.

8. నాటకం సార్వజనీనం :ప్రజలందరి మనసులో కలిగే ఉద్వేగాలు చిన్న చిన్న తేడాలతో అందరికి ఒకటే. అందుకే నాటకాన్ని ఆస్వాదించడం కొంత విభిన్నంగా ఉన్నా నాటకం అనేది సార్వజనీనం.

9. నాటకం అనేది సార్వకాలికం. ఒక నాటకం ఎప్పుడో జరిగినదైనా, ఒకనాడు అది ఒక నిజానికి, ఒక వేదనకి, ఒక అన్వేషణకి అద్దం పడితే  అప్పటి సమాజ స్థితిగతులు మారినా ఆ నాటకం అన్ని వేళలా నిలిచి ఉంటుంది.ఒక సమాజపు నైతిక, సామాజిక విలువల్ని ఆమోదించి ఆ విలువల ఔన్నత్యాన్ని చాటుతుంది. ఒక సమాజం  ఏ విధంగా జీవిస్తున్నదో ఆ సమాజానికే అద్దం పట్టి చూపడం నాటకంలోని  అత్యుత్తమ సామాజిక లక్షణం.

10. **నాటకం వ్యాఖ్యానాత్మకం**

    రచయిత జీవితంపై తనకున్న అభిప్రాయాలను తెలియజేయడానికి నాటకాన్ని రాస్తాడు. జరుగుతున్న, జరిగిన, జరుగుతాయని రచయిత భావించిన సంఘటనలకు దృశ్యరూపం నాటకం.

11. **నాటకం అనుకరణాత్మకం**

    అనుకరణాత్మకం అంటే ఏ ఒకరి జీవితాన్నో, చేష్టలనో అనుకరించకుండా, మానవ జీవిత అనుభవాలను క్రోడీకరించి, క్రమబద్ధం చేయడం." అది మన జీవితమే సుమా".అనుకునేంత ప్రతిభావంతంగా నాటకం జీవితాన్ని అనుకరిస్తుంది. జీవితంలో జరిగే సంఘర్షణలను వ్యాఖ్యానిస్తుంది.

**ఇతివృత్త వైవిధ్యం**

నాటకం దృశ్యరూపం. కనుక ఎన్నుకున్న సన్నివేశాలను క్రమబద్ధంగా, విస్మయాత్మకంగా, ఉత్కంఠభరితంగా మలిచేది ఇతివృత్తం.దృశ్యరూపంలో ఉంటుంది కాబట్టి ప్రేక్షకుల కోసం ప్రదర్శించబడేది.

కనుక దానికి కాల పరిమితి ఉండి, నాటకం ప్రదర్శించినంతసేపు ఉత్కంఠభరితమైన సంఘటనలను ఎన్నుకుని ప్రేక్షకులను కూర్చోబెట్టాలి. అందువల్ల నాటకీయ సన్నివేశాల ఎంపిక, కూర్పు ఇతివృత్త నిర్మాణానికి ముఖ్యం.

వస్తువును బట్టి నాటకాలను పౌరాణికాలు, చారిత్రికాలు, సాంఘిక నాటకాలు అని వర్గీకరించవచ్చు. తెలుగులోనాటక రచన ప్రారంభమైన తొలిరోజుల్లో పురాణ, ఇతిహాసాలే ప్రధాన వస్తువులు. భారతం, రామాయణం, భాగవతం నుంచి కథలను తీసుకొని నాటకాలు రాసేవారు. తర్వాత చారిత్రక నాటకాలు వచ్చాయి. సమకాలీన జీవితం, సామాజిక సమస్యలను ప్రధాన ఇతి వృత్తంగా తీసుకొని రాసిన నాటకాలు సాంఘిక నాటకాలు. ఇతివృత్తాన్ని ఆంగ్లంలో 'Plot' అంటారు. ఇతివృత్తం అంటే" నాటక లక్ష్యాన్ని సాధించడానికి చేపట్టిన సన్నివేశాల కూర్పు" అని అర్థం.

**నాటక రచనలో పాటించాల్సిన పద్ధతులు**

1. వాస్తవిక అంశాలను వస్తువులుగా స్వీకరించాలి.
2. జీవిత పరిశీలన ఉండాలి. వర్తమాన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
3. సంభాషణలు స్పష్టంగా, భాష సరళంగా ఉండాలి.
4. ప్రతి పాత్రను ప్రత్యేక వ్యక్తిత్వం గల పాత్రగా ఆవిష్కరింపజేయాలి.
5. నాటకం ప్రేక్షకులను ఆనందిపజేసే మాధ్యమంగా కాకుండా ఆలోచింపజేయాలి.

**2. 'కన్యాశుల్కం' నాటకంలో గురజాడ గిరీశం, మధురవాణి పాత్రలను తీర్చిదిద్దిన విధానాన్ని వివరించండి?**

**జవాబు:**

కన్యాశుల్కంలో గిరీశం ఒక విలక్షణమైన పాత్ర. మాయమాటలతో వంచన చేసే వ్యక్తి. తన మేధాశక్తిని, లోకజ్ఞానాన్ని ప్రతికూల స్వభావంతో స్వార్థ పూరిత విధానాలతో దుర్వినియోగం చేస్తూ అనాయాసంగా దొరికే సుఖాలను అనుభవించేపరాన్నభుక్కు, సుఖవాది. తన అవసరాలు తప్ప మరే అంశంపై ఆసక్తి లేని నిర్లిప్తుడు, స్థిత ప్రజ్ఞుడు. సందర్భాలను బట్టిసన్నివేశాలకు అనుగుణంగా రూపాన్ని మార్చే ఊసరవెల్లి విడోమ్యారేజి, యాంటిన్యాచ్ ఉద్యమాలను తన బతుకుతెరువుకు వినియోగించుకున్న అవకాశవాది.

గిరీశం స్వేచ్ఛావాది, తను కోరుకున్న స్వేచ్ఛ తను రూపొందించుకున్న పరిధుల్లో ఉండే విధంగా మార్చుకునే నైపుణ్యం కలవాడు. తన గుండెల్లో అగ్నిపర్వతాలు పేలుతున్నాపైకి చిరునవ్వులు చిందిస్తూ, కోపాన్ని అణుచుకుంటూ ఎదుటివారిని బుట్టలో పడవేయగల నేర్పరి ఎంతటి అసంతృప్తిని, ఆగ్రహాన్నైనా దాచుకుంటూ తన వ్యతిరేకులను సైతం తనవైపు తిప్పుకోగల చాకచక్యం గలవాడు. ఆత్మాభిమానం అనే మాటను పక్కకు పెట్టి అవసరాలు తీరే మార్గాలను ఏర్పరుచుకోగల లౌక్యుడు.

కన్యాశుల్కంలోని గిరీశం స్వగతాలను విశ్లేషించుకుంటేచాలు. గిరీశం వ్యక్తిత్వం ఏంటో తెలుస్తుంది. గిరీశానికి స్త్రీపట్లగల వ్యామోహం, బుచ్చెమ్మని లేవదీసుకుపోయి విడోమ్యారేజ్ చేసుకోవాలనే మాయోపాయాల వెనుక అతని అంతరంగమంతా ఒక్కచోట అర్థమవుతుంది. గిరీశంలోని హాస్యప్రియత్వం, వ్యంగ్యం, మాటకారితనం నాటకమంతా విస్తరించి నాటకీయతకు జీవం పోస్తుంది.

ఒక ప్రతినాయకపాత్ర నాటకంలో కీలకపాత్రగా మారడం గురజాడ కళాత్మక నైపుణ్యానికి తార్కాణం. విభిన్న మానవ ప్రవృత్తుల సమ్మేళనంతో రూపొందిన పాత్ర జీవితం అనే తామరాకుమీద నీటిబొట్టులా జారిపోతూనే మానవ మనస్తత్వంలో అలుముకున్న వైవిధ్య ప్రవర్తనను గిరీశం పాత్రలో ప్రదర్శింపజేశాడు గురజాడ. మంచి, చెడు, ఎవరు దుష్టుడు? ఎవరు మంచివాడు? అనే ప్రశ్నకు సమాధానం, మానవతకు, అమానవీయతకు మధ్య ఏర్పడే సందేహాలకు పరిష్కారం చూపే పాత్ర గిరీశం. ఒక పాత్రలోని దుష్టత్వాన్ని, కపటత్వాన్ని దూషిస్తూనే ఆ పాత్రపై ఏదో తెలియని అభిమానాన్ని, ఆకర్షణను పెంచుకోవడమనేది ఒక గిరీశం పాత్రకే సాధ్యమయ్యేలా గురజాడ చిత్రణ ఆయన ప్రతిభకు నిదర్శనం.

కన్యాశుల్కంలో విలక్షణ పాత్ర మధురవాణి, వేశ్యావృత్తిలో ఉన్నా సామాన్య వేశ్యా స్త్రీ కాదు. డబ్బుపై ఆశ, నమ్మిన వారిని మోసం చేయడం లాంటి చెడు ప్రవృత్తి లేదు. "సానిదానికి మాత్రం నీతి ఉండొద్దా?" అన్న మధుర వాణి వేసిన ప్రశ్న ఆనాటి వ్యవస్థకు సూటిగా తగులుతుంది. మధురవానిలోని మానవత్వం నాటకం చివర్లో ఏతాకస్థాయిలో కనబడుతుంది. " మనం చెడ్డయని

అనుకున్న దానిలో కూడా మంచిది ఉండవచ్చును. అను ప్రాథమిక సత్యాన్ని మధురవాణి చరిత్ర నుంచి నేర్చుకుంటిని". అని సౌజన్యారావు మాటల ద్వారా మధురవాణి ఉదాత్త పాత్రగా కనపడుతుంది. ఆనాటి సమాజంలోని వేశ్యా వ్యవస్థకు వ్యతిరేకంగా గురజాడ మధురవాణి పాత్రను మరపురాని విధంగా తీర్చిదిద్దాడు.

**3. 'కన్యాశుల్కం' నాటకం నేపథ్యం, ఇతి వృత్తాన్ని వివరించండి?**

**జవాబు:**

క్రీ.శ. 1880 కాలంలో విజయనగరం, పరిసర ప్రాంతాల్లో కన్యాశుల్కంఅనే దురాచారం ఎక్కువగా ఉండేది. గురజాడ ఈ దురాచారాన్ని నిరసిస్తూ 'కన్యాశుల్కం' నాటకాన్ని సంస్కరణాత్మక లక్ష్యంతో రచించాడు.

ఆ కాలంలో ఎక్కువగా బ్రాహ్మణ కుటుంబాల్లోని పెద్దలు ధన వ్యామోహంతో 5 నుండి 10 సంవత్సరాల లోపు తమ ఆడ పిల్లల్ని వివాహం పేరుతో వృద్ధులకు అమ్మివేసేవారు. ఆ చిన్నపిల్లల్ని పెళ్ళి చేసుకున్న వృద్ధులు కొంత కాలానికే మరణించగా ఈ ఆడపిల్లలు బాల వితంతువులుగా మిగిలి, జీవితాంతం ఇంటిచాకిరితో దుర్భరమైన జీవితాన్ని గడుపుతుండేవారు.

ఆదర్శభావాలు కల ఆ ప్రాంత సంస్థానాధీశుడు ఆనందగజపతిరాజు కన్యాశుల్క వివాహాలపై సమాచారాన్ని సేకరించగా దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రతి సంవత్సరం కన్యాశుల్క వివాహాల ఫలితంగా దాదాపు నాలుగు వందల మంది ఐదు సంవత్సరాలలోపు బాలికలు బాల వితంతువులవుతున్నట్లు తెలిసింది. ఈ దురాచారానికి వ్యతిరేకంగా మద్రాస్ శాసన మండలిలో బిల్లును ప్రవేశపెట్టినా, సంప్రదాయవాదుల సంకుచిత ఆలోచనల వల్ల ఆ బిల్లు వీగిపోయింది. ఈ పరిణామాలకు గురజాడ బాలవితంతువులుగా మగ్గిపోతున్న పసివాళ్ళ దీనావస్థలకు చలించి, కన్యాశుల్క నాటకాన్ని శక్తివంతమైన సాధనంగా మలచుకుని, మానవీయ భావనలను మేల్కొల్పడానికి, సమాజంలో చైతన్యం తీసుకుని రావడానికి నాటక రచన చేశాడు. అలాగే గ్రాంధిక భాషావాదులకు వ్యవహారిక భాషా ప్రాధాన్యతను, సామాన్య జన వ్యవహార భాషలో చేసే రచనల వల్ల కలిగే ప్రయోజనాలను కన్యాశుల్కం నాటకం ద్వారా నిరూపించాలకున్నాడు. అలాగే 'కన్యాశుల్కం' అనుకున్న లక్ష్యాలను సాధించగలిగింది.

**కన్యాశుల్కం – వస్తువు**

గురజాడ సమాజంలో పాతుకుపోయిన దురాచారాన్ని వ్యంగ్యంగా ఎత్తిచూపిస్తూ దాన్ని నిర్మూలించాలనే భావనతో ఈ నాటకం రాశాడు.

ఈ నాటకం కథాస్థలం రెండు అగ్రహారాలు, రెండు పట్టణాల్లో కొందరు వ్యక్తుల రూపురేఖలు, స్వభావాలను పాత్రల ద్వారా తీర్చిదిద్దారు. ఆసక్తి కలిగించే సంభాషణలు, అద్భుతమైన సన్నివేశాలు, హాస్యచతురోక్తులలతో, జీవద్భాషను ప్రయోగించి వస్తువును నడిపారు. కన్యాశుల్కం వస్తువు ఉత్పాద్యం మరియు సాంఘికం సమకాలీన సమాజాన్ని నిశితంగా పరిశీలించి, సంఘంలో చైతన్యస్ఫూర్తిని కలిగించాలనే సంకల్పంతో ఈ నాటక రచన సాగింది.

**కన్యాశుల్కం – ఇతివృత్తం**

ఆధునిక తెలుగు సాహిత్యానికి భాషలో, వస్తువులో, ప్రక్రియలో నవ్యమార్గాన్ని చూపిన వైతాళికుడు గురజాడ అప్పారావు. కన్యాశుల్కం నాటకం ఆధునిక తెలుగు సాహిత్యంలోనే కాక భారతీయ సాహిత్యంలోను, ప్రపంచ సాహిత్య చరిత్రలోను ఒక కళాఖండంగా పేర్కొనదగినది. ఈ నాటకం 1897లో తొలిసారి ప్రచురింపబడింది. 1892 ఆగస్టు 13న విజయనగరంలో మొదటిసారి ప్రదర్శించబడింది. రెండవ కూర్పు 1909.

అగ్నిహోత్రావధాన్లు పెద్దకూతురు బుచ్చెమ్మకి కన్యాశుల్కం తీసుకుని ముసలివాడికి ఇచ్చి పెళ్ళి చేస్తూండగానే ఆ వృద్ధుడు మరణిస్తాడు. దాంతో బుచ్చెమ్మ విధవగా ఇంట్లో అందరికీ సేవలు చేస్తూ ఉంటుంది. అయినా ధనం పట్ల ఆశ చావని అగ్నిహోత్రావధాన్లు కన్యాశుల్కం తీసుకుని తన చిన్న కూతురు సుబ్బికి కూడా బాల్యంలోనే ముసలివాడైన లుబ్ధావధాన్లుకు ఇచ్చి వివాహం చేద్దామను కుంటాడు. ఈ పెళ్ళికి రామప్పంతులు మధ్యవర్తి. తన కూతురికి ఈ బాల్య వివాహం తప్పించమని అగ్నిహోత్రావధాన్లు భార్య వెంకమ్మ తన అన్న కరటకశాస్త్రిని కోరుతుంది. అందుకు పూనుకుని కరటక శాస్త్రి తన పేరు గుంటూరు శాస్త్రులుగా మార్చుకుని, మధురవాణి సహాయంతో తన శిష్యుడికి ఆడవేషం వేసి లబ్ధావధాన్లుతో పెళ్ళి జరిపిస్తాడు. మధురవాణి రామప్పంతులు పోషణలో ఉన్న వేశ్య మంచి మనసు, మాటకారితనం ఉన్న మనిషి. ఆ తర్వాత గుంటూరు శాస్తులు, ఆయన శిష్యుడు డబ్బు, నగలు, బట్టలతో పారిపోతారు. అగ్నిహోత్రావధాన్లు కొడుకు వెంకటేశానికి శెలవుల్లో పాఠాలు చెప్పే వంకతో గిరీశం అనే మోసకారి వారింట కొంత కాలం తిష్టవేసి, విధవ అయిన బుచ్చెమ్మకు మాయమాటలు చెప్పి ఇంటి నుండి తీసుకుపోతాడు. ఈ సంఘటనలతో ఏం చేయాలో తోచని అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు ఒకరిపై ఒకరు దావాలు వేసుకుంటారు. అగ్నిహోత్రావధాన్లు తన విధవ కుమార్తె బుచ్చమ్మని తీసుకుపోయిన గిరీశంపై కూడా దావా వేస్తాడు. సంఘసంస్కర్త అయిన సౌజన్యరావు న్యాయవాదిగా ఈ కేసుల విషయమై వాదించి సమస్యను పరిష్కరిస్తాడు. మధురవాణి ద్వారా గిరీశం నిజస్వరూపం తెలుసుకుని, బుచ్చెమ్మను రక్షించి శరణాలయానికి పంపించటంతో నాటకం ముగుస్తుంది.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 'నాటకం' అనే పదం 'నట' అనే ________ రూపం నుండి ఏర్పడింది. (అ)

    (అ) ప్రాకృత (ఆ) సంస్కృత

    (ఇ) పాళీ (ఈ) తెలుగు

2. పాణినీయంలో 'నట' ధాతువు దీని పరంగా ప్రయోగింపబడింది ________ . (ఆ)

    (అ) శిల్ప (ఆ) నాట్య

    (ఇ) గాన (ఈ) చిత్ర

3. నాటకం ప్రధాన లక్షణం ________ (ఈ)

    (అ) పాడుట (ఆ) ఆడుట

    (ఇ) బొమ్మలు గీయుట (ఈ) ప్రదర్శనం

4. నటీనటులు చేసే పూజా కార్యక్రమాన్ని ఈ విధంగా అంటారు. ________ (అ)

    (అ) నాంది (ఆ) ప్రస్తావన

    (ఇ) విష్కంభం (ఈ) భరతవాక్యం

5. ఇతిహాస ప్రధానమైనది ________ (ఇ)

    (అ) ఉత్పాద్యం (ఆ) మిశ్రమం

    (ఇ) ప్రఖ్యాతం

# ఖాళీలను పూరించండి

1. కొంత ప్రఖ్యాతం, కొంత కల్పితమైంది ________ .
2. ________ ఒక రోజు ప్రదర్శింపబడేదిగా ఉండాలి.
3. అంకంలో ప్రదర్శింప వీలులేని అంశాలు ________ లో సూచించబడ్డాయి.
4. నాటకాన్ని మంగళకరంగా ముగించేది ________
5. నాటకంలో నాయికా, నాయకులు ________ గా ఉండాలి.

**సమాధానాలు**

1) మిశ్రమం

2) అంకంలో కథ

3) విష్కంభం

4) భరతవాక్యం

5) ధీరోదాత్తులు

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'కన్యాశుల్కం' అనే దురాచారం ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉండేది?**

**జవాబు:**

విజయనగరం, పరిసర ప్రాంతాల్లో

---

**2. 'కన్యాశుల్కం' నాటక రచయిత ఎవరు?**

**జవాబు:**

గురజాడ అప్పారావు

---

**3. ఆ రోజుల్లో విజయనగర సంస్థానాధీశుడు ఎవరు?**

**జవాబు:**

ఆనంద గజపతి రాజు

---

**4. కన్యాశుల్కం నాటకంలో ప్రతినాయకుడు ఎవరు?**

**జవాబు:**

గిరీశం

---

**5. ఈ నాటకంలో ముఖ్యపాత్రలు ఎవరు?**

**జవాబు:**

అగ్నిహోత్రావధాన్లు, లుబ్ధావధాన్లు, బుచ్చెమ్మ, కరటకశాస్త్రి, గిరీశం, మధురవాణి, సౌజన్యారావు

## 2. నవల

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో ఆవిర్భవించిన ఆధునిక వచన ప్రక్రియ నవల.

మానవ జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని, ఊహకందని మానవ ప్రవృత్తులను, సామాజిక వైరుధ్యాలను, చారిత్రక విశేషాలను, సాంస్కృతిక వైవిధ్యాలను, రాజకీయ ప్రభావాలను విభిన్న కోణాల్లో వాస్తవికతకు దగ్గరగా చిత్రించడంలో నవల శక్తివంతమైన ప్రక్రియగా ప్రజాదరణ పొందింది.

క్రీ.శ 14 శతాబ్దంలో 'Novella' అనే ఇటలీ పదం నుండి 'నవల' అనే పదం వచ్చింది. ఆంగ్లంలో 'Novel' అనే పదమే తెలుగులో 'నవల'గా స్థిరపడింది. సంస్కృతంలో 'నవాన్ విశేషాన్ లాతి గృహ్ణాతీత నవలా' అనే మాటకు 'కొత్త విశేషాలు తెలిపేది నవల'గా భావిస్తున్నాం. నవలను కన్నడ, మరాఠీ భాషల్లో 'కాదంబరి' అని, గుజరాత్‌లో 'నవల్ కథా', అస్సామీ, పంజాబీ, హిందీ భాషల్లో 'ఉపన్యాస్', తమిళంలో 'పుదియ' అని అంటారు.

తెలుగులో తొలి నవలాకర్త కందుకూరి వీరేశలింగం 'రాజ శేఖర చరిత్ర'ను (1878) 'వచన ప్రబంధం'గా పేర్కొన్నాడు. నరహరి గోపాలకృష్ణమ చెట్టి 1872లో రాసిన ' శ్రీరంగ రాజ చరిత్ర' నవలా లక్షణాలకు దగ్గరగా ఉంటుంది. కాశీభట్ల బ్రహ్మయ శాస్త్రి ' రాజశేఖర చరిత్ర'ను మొదట 'నవల' అనే పదంతో సంబోధించాడు. ఆ విధంగా 'నవల' అనే పదం అందరి ఆమోదం పొందింది.

**నిర్వచనాలు**

జీవితం ఎంత విస్తృతమైన పరిధి కలిగి ఉందో నవలకు కూడా అంతే అపరిమిత వ్యాఖ్యానాలు చేశారు. సాహితీవేత్తలు. నవల మనిషి కేంద్రకంగా ఒక జీవితం చుట్టూ లేదా ఒక తరం చుట్టూ తిరుగుతుంది. పాశ్చాత్య సాహిత్యరచనల ప్రభావంతో తెలుగులో పరిచయమైన ప్రక్రియ నవల.

1. "నవలలోని కథ వాస్తవ జీవితానికి దగ్గరగా ఉంటుంది. కాని వాస్తవ జీవితాన్ని ఆధారంగా చేసుకొని రచించాల్సిందే గాని యధాతథంగా గ్రహిస్తే అది నవల అనిపించుకోదు" – ఎన్‌సైక్లోపీడియా అండ్ ఫాక్ట్ ఇండెక్స్

2. "నవల అన్నది కేవలం గద్యాత్మకమైన కాల్పనిక కథ కాదు. అది మానవుడి జీవితాన్ని గూర్చి, పరిపూర్ణ మానవ చేష్టలను గూర్చి, గద్యరూపంలో చెప్పబడిన వ్యాఖ్యానం" – రాల్ఫ్‌ఫాక్స్ (Novel and the people)

3. "నవల జీవితానికి ప్రతిబింబం. మిగిలిన అన్ని ప్రక్రియల కన్నా దీని పరిధి విస్తృతమైంది. నవలను మనం చాలా విధాలుగా చూడవచ్చు. కేవలం ఒక కథను చెప్పడం, కొన్ని ఆచార వ్యవహారాలను విదితం చేయడం, పాత్రల వ్యక్తిత్వాలను చిత్రించడం, జీవితంపై ఒక దృక్పథాన్ని ప్రేరేపించడం ఇవి అన్నీ నవల ఒక్కసారిగాని, వేరు వేరుగా గాని చేస్తుంది".

   – జే.బి. ప్రీస్టలీ (The English Novel)

4. "సామాజిక ప్రయోజనాత్మకమైన నవల సమాజ ప్రగతికి దోహదం చేసే మంచి సాధనం. ఎన్నో గంభీర విషయాలను నవలలో వర్ణించడానికి వీలుంది. నవల చరిత్రకు ప్రత్యామ్నాయం" – హెచ్. జి.వేల్స్

5. "జీవితం ఉన్నది ఉన్నట్లు చిత్రించడం నవల కాదు"

6. "నవల వినోదాత్మక కోసం కాకుండా పఠితల ఆలోచనలను ప్రేరేపింపజేస్తూ సామాజిక అవగాహనను పెంచడమే ధ్యేయం" – మొపాసా

7. "నవల యనగా కల్పనలతో కూడిన ఒక సుదీర్ఘమైన ఊహా నిర్మిత కథ. ఇందు జీవితమునకు సంబంధించిన స్త్రీ, పురుషపాత్రలు, సన్నివేశాలు, జిగిబిగి అయిన అల్లికలో కలిసిపోయి ప్రకాశించును". – తెలుగు విజ్ఞాన సర్వస్వము

8. "సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా వ్యక్తుల జీవనగమనాన్ని చిత్రిస్తూ, జనుల ఆచార వ్యవహారాలను వ్యక్తీకరించే గద్య ప్రబంధం నవల" – ఆచార్య మొదలి నాగభూషణ శర్మ.

9. "యథార్థ జీవితముల వాస్తవిక చిత్రణము గల గద్యరూపక కథా సాహిత్యము నవల" – పుల్లా భొట్ల వెంకటేశ్వర్లు

10. "నవల సమకాలీన జీవన వాస్తవికత మీద ఆధారపడ్డ కల్పనాత్మక వచన సాహిత్య ప్రక్రియ" – వల్లంపాటి వెంకట సుబ్బయ్య

పై నిర్వచనాల ఆధారంగా నవలా పఠనాభిరుచితో పాటు, రచనా నిర్మాణాంశాలపై కూడా అవగాహన కొరకు తెలంగాణ తొలి నవలగా ప్రసిద్ధి పొందిన వట్టికోట ఆళ్వారు స్వామి రచించిన ' ప్రజల మనిషి' నవలను అన్వయం చేద్దాం.

**'ప్రజల మనిషి' నవల – స్థూల పరిచయం**

తెలంగాణ సమాజానికి దిశానిర్దేశం చేసిన దర్శనికుడు వట్టి కోట ఆళ్వారుస్వామి. ప్రజల మనిషి నవల 1952 లో రచించాడు. ఈ నవల కథాకాలం 1930 –35. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆవిర్భావానికి ముందు తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఈ నవలలో చిత్రితమయ్యాయి. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా సమీపంలోని 'దిమ్మగూడెం' కేంద్రంగా ఈ నవల సాగుతుంది.

దిమ్మగూడెం గ్రామదొర రామభూపాల్ రావు, గ్రామీణ ప్రజలను అన్ని విధాలుగా దోచుకునే దోపిడీ దారుడు. అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతుంటాడు. ప్రజలను దారుణంగా పీడిస్తుంటాడు. ఈ గ్రామంలోని కొమురయ్య అనే రైతు పొలాన్ని రామ్‌భూపాల్‌రావు మోసంతో ఆక్రమిస్తాడు. కొమురయ్య, అతని తల్లి దొరను ప్రశ్నించి, ఎదిరించినా తాను కోల్పోయిన భూమిని సాధించుకోలేకపోతాడు.

ఇదే గ్రామంలో వైష్ణవ కుటుంబీకుడు అయిన కంఠీరవం ముస్లిం ఉపాధ్యాయుని ఇంట్లో చదువుకోవడం కంఠీరవం తల్లికి కష్టంగా అనిపించేది. ముస్లిం పంతులు వేరే ఊరికి బదిలీ కావడంతో కంఠీరవం చదువు మీద శ్రద్ధ పెట్టలేదు. కొమురయ్య కష్టించే మనస్తత్వాన్ని చూసి కంఠీరవం ఆత్మ సంఘర్షణకు లోనవుతాడు. అనుకోకుండా అన్నతో కంఠీరవానికి విభేదాలు రావడంతో కట్టుబట్టలతో నిజామాబాద్ చేరుకుంటాడు. అక్కడి పరిచయస్తులతో గ్రంథాలయ కార్యదర్శిగా బాధ్యతలు చేపడతాడు. గ్రామంలోని రామ్‌భూపాల్‌రావు దొర ఆధిపత్యం, దోపిడీని ఎదురిస్తూనే, అంజుమన్ సంస్థ హరిజనులను ముస్లిం మతంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తాడు. వారిని హిందూ మతంలోకి తిరిగి తీసుకొచ్చే శుద్ధి కార్యక్రమాన్ని చేస్తాడు. ఈ పర్యవసానాలతో కంఠీరవానికి రెండున్నరేళ్ళు జైలు శిక్ష విధించబడుతుంది. జైల్లో ఉన్నప్పుడు అక్కడి ఖైదీల బాధలను తెలుసుకుంటాడు. మరింత సామాజిక చైతన్యం ఏర్పడుతుంది. జైలు నుంచి విడుదలైన కంఠీరవం పోరాటాన్ని తీవ్రం చేయడంతో పాటు దిమ్మగూడెంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ, ప్రజలకు అండగా నిలబడుతూ వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తాడు. రామభూపాల్‌రావు ఫోర్జరీ కేసులో జైలు కెళ్ళడంతో కొమురయ్య ఇతర మిత్రులు కోల్పోయిన భూమి వారికి దక్కుతుంది. కంఠీరవం గ్రామంలో పంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కులమతాలకతీతంగా ప్రజల్లో అభ్యుదయ భావాలను నెలకొల్పుతాడు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమంలో కంఠీరవం, అతని మిత్రులు పాల్గొని సత్యాగ్రహంలో కంఠీరవంతో సహా అందరూ జైలు పాలవుతారు. ప్రజల కోసం నిరంతరం తపించిపోతూ సామాజిక సంక్షేమం కొరకు ప్రజా ఉద్యమాలు నిర్వర్తిస్తూ చివరి వరకు పోరాట పథాన్ని వీడని కంఠీరవమే నిజమైన 'ప్రజల మనిషి', నవల్లోని కంఠీరవమే వట్టికోట ఆళ్వారుస్వామిగా భావించవచ్చు. 1930–35 కాలం నాటి తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలపై ఒక సృజనాత్మక డాక్యుమెంటరీగా ఈ నవల ప్రశంసలు అందుకుంది.

**వ్యవహారిక వచనం**

నవల వ్యవహారిక భాషలో ప్రజలకు, పాఠకులకు సులభంగా అర్థమయ్యే శైలిలో ఉండటం వల్ల నవలను తొలిదశలో "గద్యకావ్యం'గా వ్యవహరించారు. వట్టికోట ఆళ్వారు స్వామి ఈ నవలను తెలంగాణ ప్రజల వాడుక భాషలో రచించాడు. ముఖ్యంగా ఆంధ్ర ప్రాంత భాష ప్రభావంతో ఉన్న తెలుగు సాహిత్యంలో తెలంగాణ గ్రామీణ ప్రజల మాండలిక పద ప్రయోగాలు, యాసతో, ఉర్దూపదాలతో కూడిన పాత్రోచిత భాషణంతో ఈ నవల స్థానిక భాషాశైలిలో ఆకట్టుకుంటుంది. తెలంగాణ వచనం నవలాప్రక్రియకు శక్తివంతమైన మాధ్యమంగా ఉండగలదని నిరూపించిన తొలి రచయిత వట్టికోట ఆళ్వారుస్వామి.

**వస్తువు**

ఏ రచయిత అయినా నవలా రచనకు పూనుకున్నప్పుడు ' ఏ విషయంపై' అనే అన్వేషణ మొదలవుతుంది. ప్రాచీన సాహిత్యంలో కవులు పురాణాలు, ఇతిహాసాలు నుంచి ఏవైనా ఒక అంశాన్ని తీసుకుని రచించేవారు. నవలాకారుడు సమకాలీన సమాజం నుండి లేదా జీవితానుభవాల నుండి వస్తువును ఎంపిక చేసుకుంటాడు.

ఎంతో విస్తృతి ఉన్న ' ప్రజల మనిషి' నవలలో వస్తువు గంభీరంగా, ఒక ప్రాంత జీవన పోరాటాల చరిత్రను దృశ్యరూపంగా చూపిస్తుంది. వట్టికోట ఆళ్వారుస్వామి జన్మతః ఉద్యమకారుడు అవడం చేత, తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా ఊరూరు తిరుగుతూ దేశోద్ధారక గ్రంథలయోద్యమాన్ని నడిపిన నాయకుడు. నిజాం నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన వైతాళికుడు. నిజాం పాలన కాలంలో తెలంగాణ ప్రాంతంలో చోటు చేసుకున్న దోపిడి. అణిచివేతలను గ్రామాల్లో దొరల ఆధిపత్యాన్ని, దౌర్జన్యాలను, కుట్రలను, అన్యాయాలను లోకానికి తెలపడానికి 'ప్రజల మనిషి' నవలకు వస్తువుగా తీసుకొని, 1935 నుండి 1940 నాటి తెలంగాణ ప్రజా జీవన పరిణామాలను, ఒక తరం ప్రజల వేదనను, తన నేల పోరాట స్వభావాన్ని "ప్రజల మనిషి'లో చిత్రించాడు.

**ఇతివృత్తం**

రచయిత నవలా వస్తువు (Theme) ను ఎంపిక చేసుకుని ఎలా చెప్పాలో ప్రణాళిక వేసుకుంటాడు. దాన్ని 'ఇతివృత్తం' అంటారు. మనిషి జీవితంలో జరిగే అనేక సంఘటనలు క్రమపద్ధతిలో పేర్చుకుంటూ పోతే అది జీవిత కథ అవుతుంది. కాని నవలతో ఒక వ్యక్తి జీవితం కేంద్రంగా రాస్తున్నప్పుడు కార్యకారణ సంబంధాలు గల సంఘటనల సమాహార క్రమాన్ని ఇతివృత్తంగా వ్యవహరిస్తారు. సంఘటనల్లో ఉత్సుకత, సంఘర్షణలు చోటు చేసుకుంటేనే ఇతివృత్త నిర్వహణ అవుతుంది. కథలోని పాత్రల చర్యలు ఇతివృత్తానికి జీవం పోస్తాయి. ఇతివృత్త నిర్వహణ ద్వారానే కథాగమనం ఆసక్తిదాయకంగా మారి చదివిస్తుంది. ప్రజల మనిషి నవల్లోని కథా నాయకుడు కంఠీరవం బాల్యం నుండి యువకుడి దశ వరకు జీవితంలోని అనుభవాలు, ఎదుర్కొన్న అవరోధాలు, ఎన్నో మలుపు తిప్పిన సంఘటనలు నవలలో ఉన్నాయి. జైలులో కంఠీరవం అనుభవాలు, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఉద్యమంలో పాల్గొనడానికి అవకాశం రావడం మొదలైన సంఘటనలు కంఠీరవం కేంద్రంగా నవల ఇతివృత్తం నడుస్తూ, భావ సంఘర్షణలు, భిన్న ఆలోచనలు, ఆశయాలకు మధ్య కంఠీరవం జీవితం నలిగిపోతుంది. ఈ ఇతివృత్త నిర్మాణంలో ఎక్కడాఅసాధారణత కనిపించదు. వాస్తవమనిపించే సంఘటనలతో, సహజమైన సన్నివేశాలతో నవల పాఠకులను ఆకర్షిస్తుంది.

**పాత్ర చిత్రణ**

నవల పాత్రలతో నడుస్తుంది. కథలు జీవశక్తిని అందించేవి పాత్రలు పాత్రలు లేని నవలను రాయడం అసాధ్యం. 'నవల అనే ప్రక్రియ పాత్రల కోసమే ఉద్భవించింది' అని ప్రఖ్యాత రచయిత్రి 'వర్జీనియావుల్ఫ్' అన్నారు. పాత్రల ద్వారానే పాఠకుల్లో విభిన్న భావోద్వేగాలు, పాత్రల స్వభావాలు కథను మలుపు తిప్పుతాయి.

సమాజంలో తారసపడే వ్యక్తుల మనోప్రవృత్తుల ఆధారంగా రచయిత తన నవలలోని పాత్రలను మలచుకున్నప్పుడే అవి సహజమైన వ్యక్తుల్లా పాఠకులకు సన్నిహితమవుతాయి. ఈ నవలలో కంఠీరవం పోరాటశీలత, ఆదర్శవ్యక్తిత్వం, నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధత, అభ్యుదయ దృక్పథం, ప్రజల సంక్షేమం కోసం త్యాగ గుణాలతో ' ప్రజల మనిషి'గా నిలబడుతాడు. ఈ నవల్లో మరో పాత్ర అయిన కొమురయ్య, కంఠీరవం భావజాలంతో, ప్రశ్నించే తత్వంతో ప్రభావితుడై దొరలను నిలదీస్తాడు. రచయిత సందర్భాల కనుగుణంగా పాత్రలను తీర్చిదిద్దాడు. ప్రతి నాయకుడు (villain) లేకపోతే కథనం రక్తికట్టదు. దుష్టపాత్రగా రామ్‌భూపాల్‌రావు దొర స్వభావం ఆనాటి తెలంగాణ దొరల దురహంకారానికి నిలువెత్తు రూపం.కంఠీరవం స్నేహితుడు బషీర్, కంఠీరవం అన్నయ్య వెంకటాచార్యులు, తల్లి ఆండాళమ్మ, ఆర్య సమాజ ప్రచారకుడు విజయదేవు మొదలైన పాత్రలన్నీ తెలంగాణ సమాజాన్ని ప్రతిబింబించే పాత్రలుగా వట్టికోట పునఃసృష్టి చేశాడు. సజీవ పాత్ర చిత్రణతో మానవ స్వభావాన్ని ఆవిష్కరించాడు.

**సన్నివేశ చిత్రణ**

నవల ఆసక్తిదాయకంగా రూపొందాలంటే సన్నివేశాల సమాహారం కథలోని ప్రధాన ఘటనకు బీజం ఏర్పరుస్తుంది. సన్నివేశాల్లోని బిగువు, పాత్రల, చేష్టాగతుల సంభాషణలతో సన్నివేశం పాఠకుల మదిపై గాఢ ముద్రను వేస్తుంది. ముఖ్యమైన కథాంశం సన్నివేశాల్లో, ఏ విధమైన మార్పులులేని విషయాలను సంక్షిప్త కథనం ద్వారా చెబుతాడు. సన్నివేశాలు నాటకీయతకు దోహదపడుతూ నవలకు చదవేగుణాన్ని పెంపొందిస్తాయి. ఈ నవలలో ఎన్నో ఉద్విగ్నభరిత సన్నివేశాలుంటాయి. కొమురయ్య పొలాన్ని దొర ఆక్రమించి అరకలు కట్టి దున్నిస్తే, ఆగ్రహించిన కొమురయ్య దొర ఇంటికి వెళ్ళి దొరను నిలదీసిన సన్నివేశం ఉత్కంఠను కలిగిస్తుంది. దిమ్మగూడెంలో చింతల చెరువు వేలాన్ని రహస్యంగా నిర్వహించి తన స్వంతం చేసుకోగా, విషయం తెలిసిన ప్రజలు కోపంతో చెరువులోకి దిగిన దొర నాగళ్ళను విప్పివేస్తారు. ప్రజల తెగింపు ఈ సన్నివేశంలో ఒక అద్భుతాన్ని చూస్తున్నట్లుగా ఉంటుంది. ఇటువంటి సన్నివేశాలు నవలకు ఊపిరిని పోస్తాయి.

**సంభాషణలు**

విభిన్న విషయాల భావాలను పంచుకోవడానికి సంభాషణ ఉపకరిస్తూ, మనుషుల మధ్య అనుబంధాలను సృష్టిస్తాయి. నవల్లో రచయిత తను సృష్టించిన పాత్రల ద్వారా మాట్లాడించడం ద్వారానే పాత్రల వ్యక్తిత్వాలు అర్థమై, ఆ సంభాషణలు సన్నివేశాలకు, సంఘటనలకు జీవం పోస్తాయి. రచయిత ఆశయాన్ని, దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి. సంభాషణల్లో గూఢంగా జీవన సత్యాలు దాగి, ఇతి వృత్తానికి అనుగుణంగా అంతరార్థాలు ధ్వనిస్తాయి. ఈ నవల కొమురయ్య ప్రశ్నలతో ప్రారంభమవుతుంది.

ఎంతో ప్రేమలో పెంచుకుంటున్న ఆవులను దొర తోలుకు పోతాడన్నప్పటి నుండి కొమురయ్య దిగాలు పడి తన తండ్రి కోటయ్యతో జరిపే సంభాషణ పాఠకుల్లో కొమురయ్యపై సానుభూతిని కలిగిస్తుంది. ఈ నవల్లోని పాత్రల సంభాషణల్లోని ప్రశ్నలు ఒక ఉద్యమ నవలకు ఉండాల్సిన తిరుగుబాటు స్వరాన్ని వినిపిస్తాయి.

కంఠీరవానికి జైలు శిక్ష విధించినపుడు న్యాయమూర్తిని ఉద్దేశించి "ఈ నేరంలో పై నుండి ఆజ్ఞ లేనిదే నిర్బంధించడానికి వీలులేదే? నా భావ పరివర్తనకు రెండున్నర సంవత్సరాలు చాలునని భావించారా" అని చాలా పదునుగా తన మాటలను వెల్లడిస్తాడు. అంజుమన్ ముస్లిం నాయకుడు హరిజనులను ముస్లిం మతంలోకి మార్చే ఉద్దేశంతో మాట్లాడేవి, ఇస్లాంలోకి మారిన వారిని హిందూ మతంలోకి తిరిగి మార్చే ప్రయత్నంలో జరిగే సంభాషణలు చరిత్రలోని నిజ సంఘటనలను, సామాజిక పరిమాణాలను కళ్ళముందు ఉన్న అనుభూతిని కలిగిస్తాయి.

**వాతావరణ చిత్రణ**

నవలా కాలం నాటి నేపధ్యవాతావరణాన్ని వర్ణించడం ద్వారా పాఠకులు ఆ ప్రాంతాల్లో తిరుగుతున్న అనుభూతి కలుగుతుంది. నవలకు ఎన్నుకున్న దేశకాలమాన పరిస్థితులు చూస్తున్నట్లుగా వాస్తవికంగా చిత్రించాలి. క్రికెట్ క్రీడ నేపథ్యంలో నవల రాసినప్పుడు పాఠకులు క్రికెట్ గ్రౌండ్‌లో క్రీడాకారులుగా మారి ఫీల్డింగ్ చేస్తున్నట్లు అనిపించాలి. దండి ఉప్పు సత్యాగ్రహం సన్నివేశం రచిస్తే పాఠకులు ఆ జాతీయోద్యమ ఊరేగింపులో గాంధీతో కలిసి నడుస్తున్నట్లుగా స్పందనల్ని సృష్టించగలగాలి.

'ప్రజలమనిషి' చదువుతుంటే 1930ల కాలంలోకి వెళ్ళిపోయి, ఆనాటి తెలంగాణ గ్రామాల్లో తిరుగుతుంటాం. దౌర్జన్యంగా దొర అరకలు కొమురయ్య బావి చేనంతా దున్నినపుడు జరిగిన ప్రతిఘటన ఆనాటి గ్రామాల్లోని పరిస్థితులకు అద్దం పడుతుంది. కొమురయ్య తల్లి అన్నమ్మ పడే దుఃఖం ఆనాటి ప్రజల సామూహిక దుఃఖంగా భావించవచ్చు. ప్రజల మనిషి నవలాకారుడు వట్టికోట ఆళ్వారుస్వామి స్వయంగా గ్రంథలయోద్యమాన్ని నడిపిన అనుభవంతో ఆనాడు గ్రంథాలయాలకు ఉన్న ప్రాధాన్యాన్ని ఈ విధంగా వర్ణించాడు.

"కంఠీరవానికి ఆ గ్రంథాలయం కన్నులకింపుగా తోచింది. అల్మారాలో అందంగా పేర్చబడిన పుస్తకాలు, అంతా నిశ్శబ్దంగా కూర్చుని చదువుతూ ఉన్న చదువరులు అప్పుడే గ్రంథాలయంలోకి ప్రవేశించి ఒకరినొకరు మందహాసంతో నమస్కరించుకోవడం కంఠీరవానికి ఆనందంగా తోచింది.

గ్రంథాలయ ఆవరణలో నాలుగువైపులా గోడలకు తగిలించి ఉన్న ఫోటోలను ఒక్కొక్కటి చూస్తూ ఆ ఆవరణంతా తిరిగాడు. గాంధీ, గోఖలే, తిలక్, మోతీలాల్, లజపతిరాయ్, జవహర్‌లాల్, సరొజిని దేవి, విఠల్‌భాయ్ పటేల్, డా. అన్సారీ, కమలానెహ్రూ, స్వరూపరాణి నెహ్రూ, కమలాదేవి ఛటోపాధ్యాయ, సుభాష్ చంద్రబోస్ చిత్రాలన్నీ ఉన్నాయి. ఆ పటాలపై పేర్లన్ని ఇంగ్లీష్ భాషలో ఉన్నందున వారంతా ఎవరో కంఠీరవానికి అర్థం కాలేదు. అన్ని పటాల కంటే పెద్దగా ఉండి, ప్రధానమైన స్థలంలో ఉన్న నిజాం పటాన్ని మాత్రం కంఠీరవం గుర్తుపట్టాడు. వరుసగా బల్లలు, వాటికి రెండువైపుల కుర్చీలు, బల్లలపై దిన, వార, పక్ష, మాస పత్రికలు పెట్టబడి ఉన్నాయి. " ఆ రోజుల్లో గ్రంథాలయాలు ఉద్యమ చైతన్యాన్ని కలిగించే సమావేశ కేంద్రాలుగాను పనిచేశాయి. వట్టికోట కూడా గ్రంథపఠనం జాతిని ఉద్యమోన్ముఖంగా దిశా నిర్దేశం చేస్తుందని విశ్వసించాడు.

**నవల ప్రారంభం – ముగింపు**

'ఎత్తుగడ' అంటే రచయితలు కథ, నవలా ప్రక్రియల్లో ప్రారంభానికి ఇచ్చే ప్రాముఖ్యత, పాఠకుడిలో ఆసక్తిని రేకెత్తిస్తూ చదవాలనే ఉత్సుకతను కలిగిస్తూ, నవలను సన్నివేశంతో, ప్రకృతి వర్ణనతో, జీవితంపై వ్యాఖ్యానంతో, చర్యతో, పాత్ర ఆలోచనలతో రచయిత కథాపరంగా నిర్ణయించుకుంటాడు. 'ప్రజల మనిషి' నవల కూడా ఒక ప్రణాళికాబద్ధంగా ప్రారంభమవుతుంది. నవలలోని మొదటి పేరాలోనే రచయిత నవలా ఉద్దేశాన్ని, సందేశాన్ని పొందుపరిచాడు. నాటక ఆరంభంలోని నాందీ పద్యంలాగా ఈ పేరాలోని వర్ణిత అంశాలు, చిన్న సన్నివేశాలు నవలలోని పోరాటాన్ని ప్రతీకాత్మకంగా వ్యక్తీకరిస్తాయి.

"తెల్లవారు జామున మొదలై అప్పుడే వర్షం వెలిసింది. ప్రజలు ఇండ్లలో నుండి బయటికి వచ్చి తమ దైనందిన కార్యకలాపాల్లో లీనమయ్యారు. రైతులు తమ పశువులను దొడ్లో నుండి బయటికి వదిలి వీధిలో ఎత్తైన ప్రదేశంలో నీరు నిలవని చోట ఎండుగడ్డి వేశారు. బాటనబోయే ఒక ఆవు గడ్డిలో మూతి పెట్టబోయింది. తన హక్కును హరించబోతున్నదనే కోపంతో గడ్డి తింటున్న ఎద్దు

ఆవును కుమ్మపోయింది. చేతికర్రతో ఎండుగడ్డిని కింద మీద చేస్తున్న కోటయ్య పరీక్షగా తన ఎద్దును చూశాడు. అందరికి సంబంధించినదిగా తలచబడే వస్తువును ఇతరులు హరించబోతుంటే అడ్డుపడి రక్షించుకునే ఆలోచన తన ఎద్దుకు కలిగినందుకు, మానవుని ప్రవృత్తి తన ఎద్దుకు అలవడినందుకు ఆనందిస్తూ కోటయ్య కొట్టములోకి వెళ్ళాడు".

నవల మొదటి పేరాలోని రెండు ఎద్దుల్లో ఒకటి దొరకు, రెండోది తెలంగాణ ప్రజలకు ప్రతీక. తమ హక్కులను కాలదన్నుతూ తమ వారసత్వ సంపదను, శ్రమను దోచుకుంటున్న దొరలపై జరిపే తిరుగుబాటు, పోరాటమే 'ప్రజలమనిషి'. ఈ ప్రారంభం నవలలోని సారాన్ని మొదటే పాఠకుని పట్టిస్తుంది.

"మనిషి కథలు చెప్పడానికి పశువులను ఉపయోగించుకోవడం ప్రపంచ సాహిత్యంలో ఉంది. ఎద్దుమీద రచయిత చేసిన వ్యాఖ్యానం మనిషి జీవితంలో ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్న ఉత్సాహం పాఠకునిలో కలిగించి నవలను చదివిస్తుంది". – ప్రముఖ విమర్శకుడు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి.

ఈ పరిణామాన్ని విశ్లేషిస్తే ఎద్దు చూపిన తిరుగుబాటు ప్రవృత్తి ఈనాడు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు కొనసాగింది.

నవలకు ప్రారంభం ఎంత ముఖ్యమో ముగింపు అంతకంటే ముఖ్యం. ప్రజల మనిషి నవల ముగింపు కూడా ప్రత్యేకమైనదే ముగింపు ఒక ప్రశ్నకు సమాధానంగా, సమస్యకు పరిష్కారంగా ఉండాలన్న నియమం లేదు. ముగింపు తేలిపోయినట్లుగా అస్పష్టంగా, అసంతృప్తిగా, అయోమయంగా ఉండకుండా తాత్కాలిక ముగింపు కూడా ఔచిత్యమైన ముగింపుగానే భావించాలి.

ప్రజల మనిషి ముగింపు కొన్ని పరిష్కారాలను, ప్రయోజనాలను చూపుతుంది. కొమురయ్య, కంఠీరవం నవల మొదట్లో వేసిన ప్రశ్నలకు కొన్ని సమాధానాలు దొరికినా కొన్ని మిగిలే ఉంటాయి. దొర రామ్‌భూపాలరావుతో సహా ప్రజలను వేధించిన వారు శిక్షింపబడతారు. కొమురయ్య తన భూమి తిరిగి పొందుతాడు. అంతవరకు సంతృప్తిగానే ఉంటుంది.

నవల చివర్లో కొమురయ్య తప్ప అందరూ హైదరాబాద్ వెళతారు. హైదరాబాద్‌లో స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రారంభమైంది. ఇక్కడ దొర రామభూపాల్ రావు శిక్ష ముగిసి దిమ్మగూడం చేరుకోవడంతోనే మళ్ళీ ప్రజలపై అధికారం చెలాయిస్తాడు. గ్రంథాలయం మూతపడుతుంది.

అంతకు ముందు దొరను జైల్లో పెట్టించిన వెంకటేశ్వర రావు ఇల్లు పోలీసుల కేంద్రమయింది. హైదరాబాద్‌లో వెంకటేశ్వర రావు, బషీర్, కంఠీరవం, పరంధామయ్య, విజయదేవు సత్యాగ్రహం చేస్తూ నిర్బంధించబడ్డారు. అని నవల ముగుస్తుంది. నవల ముగిసింది కాగితం మీద. కాని అనేక ప్రశ్నలు, ఆలోచనలను రేకెత్తిస్తుంది. ఈ నవల Open Ending నవలగాను చెప్పవచ్చు. ఈ నవల్లోని కంఠీరవమే వట్టికోట ఆళ్వారుస్వామికి ప్రతిరూపం. నిజమైన ప్రజల మనిషి ఆళ్వారు స్వామియే. ఈయన రాసిన మరో నవల 'గంగు' అసంపూర్తిగా ఉన్నా మరో కోణంలోంచి తెలంగాణ ఉద్యమ జీవనానికి కొనసాగింపుగా పేర్కొనవచ్చు.

వట్టికోటవారు అర్థాంతరంగా నలభై ఆరేళ్ళ వయసులో మరణించకపోతే అనేక ప్రశ్నలకు సమాధానాలు దొరికి ఉండేవి. ప్రజల మనిషి ఒక కళాత్మక, ప్రయోజనాత్మక నవలగా ప్రసిద్ధి పొందింది.

నవలా పఠనం వ్యక్తిత్వం వికాసానికి దారులు తీస్తూ, కూర్చున్న చోటు నుంచే లోకాన్ని వీక్షిస్తూ, ఊహకందని మానవ స్వభావాలను విశ్లేషించుకోవచ్చు. భిన్నమైన జీవన విధానాలపై అవగాహన పెరిగి, కార్యకరణ సంబంధాల ప్రభావం అర్థమవుతుంది. మానవీయ విలువలు పెరుగుతాయి.

నవల చదువుతూనే దాని రచనా నిర్మాణాంశాలను పరిశీలించడం ద్వారా పాఠకుడు రచయితగా మారడానికి పునాదులు ఏర్పడతాయి. ఆ దిశగా నవలా పఠనాన్ని ప్రేరేపిస్తుంది. ఈ 'ప్రజల మనిషి'.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'నవల' ను నిర్వచించండి?**

**జవాబు:**

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో ఆవిర్భవించిన ఆధునిక వచన ప్రక్రియ నవల.

మానవ జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకుని, ఊహకందని మానవ ప్రవృత్తులను, సామాజిక వైరుధ్యాలను, చారిత్రక విశేషాలను, సాంస్కృతిక వైవిధ్యాలను, రాజకీయ ప్రభావాలను విభిన్న కోణాల్లో వాస్తవికతకు దగ్గరగా చిత్రించడంలో నవల శక్తివంతమైన ప్రక్రియగా ప్రజాదరణ పొందింది.

క్రీ.శ 14 శతాబ్దంలో 'Novella' అనే ఇటలీ పదం నుండి 'నవల' అనే పదం వచ్చింది. ఆంగ్లంలో 'Novel' అనే పదమే తెలుగులో 'నవల'గా స్థిరపడింది. సంస్కృతంలో 'నవాన్ విశేషాన్ లాతి గృహ్ణాతీత నవలా' అనే మాటకు 'కొత్త విశేషాలు తెలిపేది నవల'గా భావిస్తున్నాం. నవలను కన్నడ, మరాఠీ భాషల్లో 'కాదంబరి' అని, గుజరాత్‌లో 'నవల్ కథా', అస్సామీ, పంజాబీ, హిందీ భాషల్లో 'ఉపన్యాస్', తమిళంలో 'పుదియ' అని అంటారు.

తెలుగులో తొలి నవలాకర్త కందుకూరి వీరేశలింగం 'రాజ శేఖర చరిత్ర'ను (1878) 'వచన ప్రబంధం'గా పేర్కొన్నాడు. నరహరి గోపాలకృష్ణమ చెట్టి 1872లో రాసిన ' శ్రీరంగ రాజ చరిత్ర' నవలా లక్షణాలకు దగ్గరగా ఉంటుంది. కాశీభట్ల బ్రహ్మయ శాస్త్రి ' రాజశేఖర చరిత్ర'ను మొదట 'నవల' అనే పదంతో సంబోధించాడు. ఆ విధంగా 'నవల' అనే పదం అందరి ఆమోదం పొందింది.

**నిర్వచనాలు**

జీవితం ఎంత విస్తృతమైన పరిధి కలిగి ఉందో నవలకు కూడా అంతే అపరిమిత వ్యాఖ్యానాలు చేశారు. సాహితీవేత్తలు. నవల మనిషి కేంద్రకంగా ఒక జీవితం చుట్టూ లేదా ఒక తరం చుట్టూ తిరుగుతుంది. పాశ్చాత్య సాహిత్యరచనల ప్రభావంతో తెలుగులో పరిచయమైన ప్రక్రియ నవల.

1. "నవలలోని కథ వాస్తవ జీవితానికి దగ్గరగా ఉంటుంది. కాని వాస్తవ జీవితాన్ని ఆధారంగా చేసుకొని రచించాల్సిందే గాని యధాతథంగా గ్రహిస్తే అది నవల అనిపించుకోదు" – ఎన్‌సైక్లోపీడియా అండ్ ఫాక్ట్ ఇండెక్స్

2. "నవల అన్నది కేవలం గద్యాత్మకమైన కాల్పనిక కథ కాదు. అది మానవుడి జీవితాన్ని గూర్చి, పరిపూర్ణ మానవ చేష్టలను గూర్చి, గద్యరూపంలో చెప్పబడిన వ్యాఖ్యానం" – రాల్ఫ్‌ఫాక్స్ (Novel and the people)

3. "నవల జీవితానికి ప్రతిబింబం. మిగిలిన అన్ని ప్రక్రియల కన్నా దీని పరిధి విస్తృతమైంది. నవలను మనం చాలా విధాలుగా చూడవచ్చు. కేవలం ఒక కథను చెప్పడం, కొన్ని ఆచార వ్యవహారాలను విదితం చేయడం, పాత్రల వ్యక్తిత్వాలను చిత్రించడం, జీవితంపై ఒక దృక్పథాన్ని ప్రేరేపించడం ఇవి అన్నీ నవల ఒక్కసారిగాని, వేరు వేరుగా గాని చేస్తుంది".

   – జే.బి. ప్రీస్టెలీ (The English Novel)

4. "సామాజిక ప్రయోజనాత్మకమైన నవల సమాజ ప్రగతికి దోహదం చేసే మంచి సాధనం. ఎన్నో గంభీర విషయాలను నవలలో వర్ణించడానికి వీలుంది. నవల చరిత్రకు ప్రత్యామ్నాయం" – హెచ్. జి.వేల్స్

5. "జీవితం ఉన్నది ఉన్నట్లు చిత్రించడం నవల కాదు"

6. "నవల వినోదాత్మక కోసం కాకుండా పఠితల ఆలోచనలను ప్రేరేపింపజేస్తూ సామాజిక అవగాహనను పెంచడమే ధ్యేయం" – మొపాసా

7. "నవల యనగా కల్పనలతో కూడిన ఒక సుదీర్ఘమైన ఊహా నిర్మిత కథ. ఇందు జీవితమునకు సంబంధించిన స్త్రీ, పురుషపాత్రలు, సన్నివేశాలు, జిగిబిగి అయిన అల్లికలో కలిసిపోయి ప్రకాశించును". – తెలుగు విజ్ఞాన సర్వస్వము

8. "సాంఘిక జీవితానికి ప్రతిబింబంగా వ్యక్తుల జీవనగమనాన్ని చిత్రిస్తూ, జనుల ఆచార వ్యవహారాలను వ్యక్తీకరించే గద్య ప్రబంధం నవల" – ఆచార్య మొదలి నాగభూషణ శర్మ.

9. "యథార్థ జీవితముల వాస్తవిక చిత్రణము గల గద్యరూపక కథా సాహిత్యము నవల" – పుల్లా భొట్ల వెంకటేశ్వర్లు

10. "నవల సమకాలీన జీవన వాస్తవికత మీద ఆధారపడ్డ కల్పనాత్మక వచన సాహిత్య ప్రక్రియ" – వల్లంపాటి వెంకట సుబ్బయ్య

---

**2. "ప్రజల మనిషి" నవలను స్థూలంగా పరిచయం చేయండి?**

**జవాబు:**

తెలంగాణ సమాజానికి దిశానిర్దేశం చేసిన దర్శనికుడు వట్టి కోట ఆళ్వారుస్వామి. ప్రజల మనిషి నవల 1952 లో రచించాడు. ఈ నవల కథాకాలం 1930 –35. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆవిర్భావానికి ముందు తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఈ నవలలో చిత్రితమయ్యాయి. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా సమీపంలోని 'దిమ్మగూడెం' కేంద్రంగా ఈ నవల సాగుతుంది.

దిమ్మగూడెం గ్రామదొర రామభూపాల్ రావు, గ్రామీణ ప్రజలను అన్ని విధాలుగా దోచుకునే దోపిడీ దారుడు. అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడుతుంటాడు. ప్రజలను దారుణంగా పీడిస్తుంటాడు. ఈ గ్రామంలోని కొమురయ్య అనే రైతు పొలాన్ని రామ్‌భూపాల్‌రావు మోసంతో ఆక్రమిస్తాడు. కొమురయ్య, అతని తల్లి దొరను ప్రశ్నించి, ఎదిరించినా తాను కోల్పోయిన భూమిని సాధించుకోలేకపోతాడు.

ఇదే గ్రామంలో వైష్ణవ కుటుంబీకుడు అయిన కంఠీరవం ముస్లిం ఉపాధ్యాయుని ఇంట్లో చదువుకోవడం కంఠీరవం తల్లికి కష్టంగా అనిపించేది. ముస్లిం పంతులు వేరే ఊరికి బదిలీ కావడంతో కంఠీరవం చదువు మీద శ్రద్ధ పెట్టలేదు. కొమురయ్య కష్టించే మనస్తత్వాన్ని చూసి కంఠీరవం ఆత్మ సంఘర్షణకు లోనవుతాడు.అనుకోకుండా అన్నతో కంఠీరవానికి విభేదాలు రావడంతో కట్టుబట్టలతో నిజామాబాద్ చేరుకుంటాడు. అక్కడి పరిచయస్తులతో గ్రంథాలయ కార్యదర్శిగా బాధ్యతలు చేపడతాడు. గ్రామంలోని రామ్‌భూపాల్‌రావు దొర ఆధిపత్యం, దోపిడీని ఎదురిస్తూనే, అంజుమన్ సంస్థ హరిజనులను ముస్లిం మతంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తాడు. వారిని హిందూ మతంలోకి తిరిగి తీసుకొచ్చే శుద్ధి కార్యక్రమాన్ని చేస్తాడు. ఈ పర్యవసానాలతో కంఠీరవానికి రెండున్నరేళ్ళు జైలు శిక్ష విధించబడుతుంది. జైల్లో ఉన్నప్పుడు అక్కడి ఖైదీల బాధలను తెలుసుకుంటాడు. మరింత సామాజిక చైతన్యం ఏర్పడుతుంది. జైలు నుంచి విడుదలైన కంఠీరవం పోరాటాన్ని తీవ్రం చేయడంతో పాటు దిమ్మగూడెంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తూ, ప్రజలకు అండగా నిలబడుతూ వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తాడు. రామభూపాల్‌రావు ఫోర్జరీ కేసులో జైలు కెళ్ళడంతో కొమురయ్య ఇతర మిత్రులు కోల్పోయిన భూమి వారికి దక్కుతుంది. కంఠీరవం గ్రామంలో పంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కులమతాలకతీతంగా ప్రజల్లో అభ్యుదయ భావాలను నెలకొల్పుతాడు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైద్రాబాద్ స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమంలో కంఠీరవం, అతని మిత్రులు పాల్గొని సత్యాగ్రహంలో కంఠీరవంతో సహా అందరూ జైలు పాలవుతారు. ప్రజల కోసం నిరంతరం తపించిపోతూ సామాజిక సంక్షేమం కొరకు ప్రజా ఉద్యమాలు నిర్వర్తిస్తూ చివరి వరకు పోరాట పథాన్ని వీడని కంఠీరవమే నిజమైన 'ప్రజల మనిషి', నవల్లోని కంఠీరవమే వట్టికోట ఆళ్వారుస్వామిగా భావించవచ్చు. 1930–35 కాలం నాటి తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలపై ఒక సృజనాత్మక డాక్యుమెంటరీగా ఈ నవల ప్రశంసలు అందుకుంది.

## వ్యాసరూప ప్రశ్నలు

1. "ప్రజల మనిషి" నవల వస్తువు, ఇతివృత్తం, పాత్రల, సన్నివేశాల చిత్రణ సంభాషణ, వాతావరణ వర్ణనలను తెలపండి.

**జవాబు:**

ఏ రచయిత అయినా నవలా రచనకు పూనుకున్నప్పుడు 'ఏ విషయంపై' అనే అన్వేషణ మొదలవుతుంది. ప్రాచీన సాహిత్యంలో కవులు పురాణాలు, ఇతిహాసాలు నుంచి ఏవైనా ఒక అంశాన్ని తీసుకుని రచించేవారు. నవలాకారుడు సమకాలీన సమాజం నుండి లేదా జీవితానుభవాల నుండి వస్తువును ఎంపిక చేసుకుంటాడు.

ఎంతో విస్తృతి ఉన్న ' ప్రజల మనిషి' నవలలో వస్తువు గంభీరంగా, ఒక ప్రాంత జీవన పోరాటాల చరిత్రను దృశ్యరూపంగా చూపిస్తుంది. వట్టికోట ఆళ్వారుస్వామి జన్మతః ఉద్యమకారుడు అవడం చేత, తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో భాగంగా ఊరూరు తిరుగుతూ దేశోద్ధారక గ్రంథలయోద్యమాన్ని నడిపిన నాయకుడు. నిజాం నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన వైతాళికుడు. నిజాం పాలన కాలంలో తెలంగాణ ప్రాంతంలో చోటు చేసుకున్న దోపిడి. అణిచివేతలను గ్రామాల్లో దొరల ఆధిపత్యాన్ని, దౌర్జన్యాలను, కుట్రలను, అన్యాయాలను లోకానికి తెలపడానికి 'ప్రజల మనిషి' నవలకు వస్తువుగా తీసుకొని, 1935 నుండి 1940 నాటి తెలంగాణ ప్రజా జీవన పరిణామాలను, ఒక తరం ప్రజల వేదనను, తన నేల పోరాట స్వభావాన్ని "ప్రజల మనిషి'లో చిత్రించాడు.

**ఇతివృత్తం**

రచయిత నవలా వస్తువు (Theme) ను ఎంపిక చేసుకుని ఎలా చెప్పాలో ప్రణాళిక వేసుకుంటాడు. దాన్ని 'ఇతివృత్తం' అంటారు. మనిషి జీవితంలో జరిగే అనేక సంఘటనలు క్రమపద్ధతిలో పేర్చుకుంటూ పోతే అది జీవిత కథ అవుతుంది. కాని నవలతో ఒక వ్యక్తి జీవితం కేంద్రంగా రాస్తున్నప్పుడు కార్యకారణ సంబంధాలు గల సంఘటనల సమాహార క్రమాన్ని ఇతివృత్తంగా వ్యవహరిస్తారు. సంఘటనల్లో ఉత్సుకత, సంఘర్షణలు చోటు చేసుకుంటేనే ఇతివృత్త నిర్వహణ అవుతుంది. కథలోని పాత్రల చర్యలు ఇతివృత్తానికి జీవం పోస్తాయి. ఇతివృత్త నిర్వహణ ద్వారానే కథాగమనం ఆసక్తిదాయకంగా మారి చదివిస్తుంది. ప్రజల మనిషి నవల్లోని కథా నాయకుడు కంఠీరవం బాల్యం నుండి యువకుడి దశ వరకు జీవితంలోని అనుభవాలు, ఎదుర్కొన్న అవరోధాలు, ఎన్నో మలుపు తిప్పిన సంఘటనలు నవలలో ఉన్నాయి. జైలులో కంఠీరవం అనుభవాలు, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఉద్యమంలో పాల్గొనడానికి అవకాశం రావడం మొదలైన సంఘటనలు కంఠీరవం కేంద్రంగా నవల ఇతివృత్తం నడుస్తూ, భావ సంఘర్షణలు, భిన్న ఆలోచనలు, ఆశయాలకు మధ్య కంఠీరవం జీవితం నలిగిపోతుంది. ఈ ఇతివృత్త నిర్మాణంలో ఎక్కడాఅసాధారణత కనిపించదు. వాస్తవమనిపించే సంఘటనలతో, సహజమైన సన్నివేశాలతో నవల పాఠకులను ఆకర్షిస్తుంది.

**పాత్ర చిత్రణ**

నవల పాత్రలతో నడుస్తుంది. కథలు జీవశక్తిని అందించేవి పాత్రలు పాత్రలు లేని నవలను రాయడం అసాధ్యం. 'నవల అనే ప్రక్రియ పాత్రల కోసమే ఉద్భవించింది' అని ప్రఖ్యాత రచయిత్రి 'వర్జీనియావుల్ఫ్' అన్నారు. పాత్రల ద్వారానే పాఠకుల్లో విభిన్న భావోద్వేగాలు, పాత్రల స్వభావాలు కథను మలుపు తిప్పుతాయి.

సమాజంలో తారసపడే వ్యక్తుల మనోప్రవృత్తుల ఆధారంగా రచయిత తన నవలలోని పాత్రలను మలచుకున్నప్పుడే అవి సహజమైన వ్యక్తుల్లా పాఠకులకు సన్నిహితమవుతాయి. ఈ నవలలో కంఠీరవం పోరాటశీలత, ఆదర్శవ్యక్తిత్వం, నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధత, అభ్యుదయ దృక్పథం, ప్రజల సంక్షేమం కోసం త్యాగ గుణాలతో ' ప్రజల మనిషి'గా నిలబడుతాడు. ఈ నవల్లో మరో పాత్ర అయిన కొమురయ్య, కంఠీరవం భావజాలంతో, ప్రశ్నించే తత్వంతో ప్రభావితుడై దొరలను నిలదీస్తాడు. రచయిత సందర్భాల

కనుగుణంగా పాత్రలను తీర్చిదిద్దాడు. ప్రతి నాయకుడు (villain) లేకపోతే కథనం రక్తికట్టదు. దుష్టపాత్రగా రామ్‌భూపాల్‌రావు దొర స్వభావం ఆనాటి తెలంగాణ దొరల దురహంకారానికి నిలువెత్తు రూపం.కంఠీరవం స్నేహితుడు బషీర్, కంఠీరవం అన్నయ్య వెంకటాచార్యులు, తల్లి ఆండాళమ్మ, ఆర్య సమాజ ప్రచారకుడు విజయదేవు మొదలైన పాత్రలన్నీ తెలంగాణ సమాజాన్ని ప్రతిబింబించే పాత్రలుగా వట్టికోట పునఃసృష్టి చేశాడు. సజీవ పాత్ర చిత్రణతో మానవ స్వభావాన్ని ఆవిష్కరించాడు.

**సన్నివేశ చిత్రణ**

నవల ఆసక్తిదాయకంగా రూపొందాలంటే సన్నివేశాల సమాహారం కథలోని ప్రధాన ఘటనకు బీజం ఏర్పరుస్తుంది. సన్నివేశాల్లోని బిగువు, పాత్రల, చేష్టాగతుల సంభాషణలతో సన్నివేశం పాఠకుల మదిపై గాఢ ముద్రను వేస్తుంది. ముఖ్యమైన కథాంశం సన్నివేశాల్లో, ఏ విధమైన మార్పులులేని విషయాలను సంక్షిప్త కథనం ద్వారా చెబుతాడు. సన్నివేశాలు నాటకీయతకు దోహదపడుతూ నవలకు చదవేగుణాన్ని పెంపొందిస్తాయి. ఈ నవలలో ఎన్నో ఉద్విగ్నభరిత సన్నివేశాలుంటాయి. కొమురయ్య పొలాన్ని దొర ఆక్రమించి అరకలు కట్టి దున్నిస్తే, ఆగ్రహించిన కొమురయ్య దొర ఇంటికి వెళ్ళి దొరను నిలదీసిన సన్నివేశం ఉత్కంఠను కలిగిస్తుంది. దిమ్మగూడెంలో చింతల చెరువు వేలాన్ని రహస్యంగా నిర్వహించి తన స్వంతం చేసుకోగా, విషయం తెలిసిన ప్రజలు కోపంతో చెరువులోకి దిగిన దొర నాగళ్ళను విప్పివేస్తారు. ప్రజల తెగింపు ఈ సన్నివేశంలో ఒక అద్భుతాన్ని చూస్తున్నట్లుగా ఉంటుంది. ఇటువంటి సన్నివేశాలు నవలకు ఊపిరిని పోస్తాయి.

**సంభాషణలు**

విభిన్న విషయాల భావాలను పంచుకోవడానికి సంభాషణ ఉపకరిస్తూ, మనుషుల మధ్య అనుబంధాలను సృష్టిస్తాయి. నవల్లో రచయిత తను సృష్టించిన పాత్రల ద్వారా మాట్లాడించడం ద్వారానే పాత్రల వ్యక్తిత్వాలు అర్థమై, ఆ సంభాషణలు సన్నివేశాలకు, సంఘటనలకు జీవం పోస్తాయి. రచయిత ఆశయాన్ని, దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి. సంభాషణల్లో గూఢంగా జీవన సత్యాలు దాగి, ఇతి వృత్తానికి అనుగుణంగా అంతరార్థాలు ధ్వనిస్తాయి. ఈ నవల కొమురయ్య ప్రశ్నలతో ప్రారంభమవుతుంది.

ఎంతో ప్రేమలో పెంచుకుంటున్న ఆవులను దొర తోలుకు పోతాదన్నప్పటి నుండి కొమురయ్య దిగాలు పడి తన తండ్రి కోటయ్యతో జరిపే సంభాషణ పాఠకుల్లో కొమురయ్యపై సానుభూతిని కలిగిస్తుంది. ఈ నవల్లోని పాత్రల సంభాషణల్లోని ప్రశ్నలు ఒక ఉద్యమ నవలకు ఉండాల్సిన తిరుగుబాటు స్వరాన్ని వినిపిస్తాయి.

కంఠీరవానికి జైలు శిక్ష విధించినపుడు న్యాయమూర్తిని ఉద్దేశించి "ఈ నేరంలో పై నుండి ఆజ్ఞ లేనిదే నిర్బంధించడానికి వీలులేదే? నా భావ పరివర్తనకు రెండున్నర సంవత్సరాలు చాలునని భావించారా" అని చాలా పదునుగా తన మాటలను వెల్లడిస్తాడు. అంజుమన్ ముస్లిం నాయకుడు హరిజనులను ముస్లిం మతంలోకి మార్చే ఉద్దేశంతో మాట్లాడేవి, ఇస్లాంలోకి మారిన వారిని హిందూ మతంలోకి తిరిగి మార్చే ప్రయత్నంలో జరిగే సంభాషణలు చరిత్రలోని నిజ సంఘటనలను, సామాజిక పరిమాణాలను కళ్ళముందు ఉన్న అనుభూతిని కలిగిస్తాయి.

**వాతావరణ చిత్రణ**

నవలా కాలం నాటి నేపథ్యవాతావరణాన్ని వర్ణించడం ద్వారా పాఠకులు ఆ ప్రాంతాల్లో తిరుగుతున్న అనుభూతి కలుగుతుంది. నవలకు ఎన్నుకున్న దేశకాలమాన పరిస్థితులు చూస్తున్నట్లుగా వాస్తవికంగా చిత్రించాలి. క్రికెట్ క్రీడ నేపథ్యంలో నవల రాసినప్పుడు పాఠకులు క్రికెట్ గ్రౌండ్‌లో క్రీడాకారులుగా మారి ఫీల్డింగ్ చేస్తున్నట్లు అనిపించాలి. దండి ఉప్పు సత్యాగ్రహం సన్నివేశం రచిస్తే పాఠకులు ఆ జాతీయోద్యమ ఊరేగింపులో గాంధీతో కలిసి నడుస్తున్నట్లుగా స్పందనల్ని సృష్టించగలగాలి.

'ప్రజలమనిషి' చదువుతుంటే 1930ల కాలంలోకి వెళ్ళిపోయి, ఆనాటి తెలంగాణ గ్రామాల్లో తిరుగుతుంటాం. దౌర్జన్యంగా దొర అరకలు కొమురయ్య బావి చేనంతా దున్నినపుడు జరిగిన ప్రతిఘటన ఆనాటి గ్రామాల్లోని పరిస్థితులకు అద్దం పడుతుంది. కొమురయ్య తల్లి అన్నమ్మ పడే దుఃఖం ఆనాటి ప్రజల సామూహిక దుఃఖంగా భావించవచ్చు. ప్రజల మనిషి నవలాకారుడు వట్టికోట ఆళ్వారుస్వామి స్వయంగా గ్రంథలయోద్యమాన్ని నడిపిన అనుభవంతో ఆనాడు గ్రంథాలయాలకు ఉన్న ప్రాధాన్యాన్ని ఈ విధంగా వర్ణించాడు.

"కంఠీరవానికి ఆ గ్రంథాలయం కన్నులకింపుగా తోచింది. అల్మారాలో అందంగా పేర్చబడిన పుస్తకాలు, అంతా నిశ్శబ్దంగా కూర్చుని చదువుతూ ఉన్న చదువరులు అప్పుడే గ్రంథాలయంలోకి ప్రవేశించి ఒకరినొకరు మందహాసంతో నమస్కరించుకోవడం కంఠీరవానికి ఆనందంగా తోచింది.

గ్రంథాలయ ఆవరణలో నాలుగువైపులా గోడలకు తగిలించి ఉన్న ఫోటోలను ఒక్కొక్కటి చూస్తూ ఆ ఆవరణంతా తిరిగాడు. గాంధీ, గోఖలే, తిలక్, మోతీలాల్, లజపతిరాయ్, జవహర్‌లాల్, సరోజిని దేవి, విఠల్‌భాయ్ పటేల్, డా. అన్సారీ, కమలానెహ్రూ, స్వరూపరాణి నెహ్రూ, కమలాదేవి ఛటోపాధ్యాయ, సుభాష్ చంద్రబోస్ చిత్రాలన్నీ ఉన్నాయి. ఆ పటాలపై పేర్లన్ని ఇంగ్లీష్ భాషలో ఉన్నందున వారంతా ఎవరో కంఠీరవానికి అర్థం కాలేదు. అన్ని పటాల కంటే పెద్దగా ఉండి, ప్రధానమైన స్థలంలో ఉన్న నిజాం పటాన్ని మాత్రం కంఠీరవం గుర్తుపట్టాడు. వరుసగా బల్లలు, వాటికి రెండువైపుల కుర్చీలు, బల్లలపై దిన, వార, పక్ష, మాస పత్రికలు పెట్టబడి ఉన్నాయి. " ఆ రోజుల్లో గ్రంథాలయాలు ఉద్యమ చైతన్యాన్ని కలిగించే సమావేశ కేంద్రాలుగాను పనిచేశాయి. వట్టికోట కూడా గ్రంథపఠనం జాతిని ఉద్యమోన్ముఖంగా దిశా నిర్దేశం చేస్తుందని విశ్వసించాడు.

**2. "ఎత్తుగడ' అంటే ఏమిటి? "ప్రజల మనిషి" నవల ప్రారంభం, ముగింపు" లను వివరించండి?**

**జవాబు:**

'ఎత్తుగడ' అంటే రచయితలు కథ, నవలా ప్రక్రియల్లో ప్రారంభానికి ఇచ్చే ప్రాముఖ్యత, పాఠకుడిలో ఆసక్తిని రేకెత్తిస్తూ చదవాలనే ఉత్సుకతను కలిగిస్తూ, నవలను సన్నివేశంతో, ప్రకృతి వర్ణనతో, జీవితంపై వ్యాఖ్యానంతో, చర్యతో, పాత్ర ఆలోచనలతో రచయిత కథాపరంగా నిర్ణయించుకుంటాడు. 'ప్రజల మనిషి' నవల కూడా ఒక ప్రణాళికాబద్ధంగా ప్రారంభమవుతుంది. నవలలోని మొదటి పేరాలోనే రచయిత నవలా ఉద్దేశాన్ని, సందేశాన్ని పొందుపరిచాడు. నాటక ఆరంభంలోని నాందీ పద్యంలాగా ఈ పేరాలోని వర్ణిత అంశాలు, చిన్న సన్నివేశాలు నవలలోని పోరాటాన్ని ప్రతీకాత్మకంగా వ్యక్తీకరిస్తాయి.

"తెల్లవారు జామున మొదలై అప్పుడే వర్షం వెలిసింది. ప్రజలు ఇండ్లలో నుండి బయటికి వచ్చి తమ దైనందిన కార్యకలాపాల్లో లీనమయ్యారు. రైతులు తమ పశువులను దొడ్లో నుండి బయటికి వదిలి వీధిలో ఎత్తైన ప్రదేశంలో నీరు నిలవని చోట ఎండుగడ్డి వేశారు. బాటనబోయే ఒక ఆవు గడ్డిలో మూతి పెట్టబోయింది. తన హక్కును హరించబోతున్నదనే కోపంతో గడ్డి తింటున్న ఎద్దు ఆవును కుమ్మబోయింది.చేతికర్రతో ఎండుగడ్డిని కింద మీద చేస్తున్న కోటయ్య పరీక్షగా తన ఎద్దును చూశాడు. అందరికి సంబంధించినదిగా తలచబడే వస్తువును ఇతరులు హరించబోతుంటే అడ్డుపడి రక్షించుకునే ఆలోచన తన ఎద్దుకు కలిగినందుకు, మానవుని ప్రవృత్తి తన ఎద్దుకు అలవడినందుకు ఆనందిస్తూ కోటయ్య కొట్టములోకి వెళ్ళాడు".

నవల మొదటి పేరాలోని రెండు ఎద్దుల్లో ఒకటి దొరకు, రెండోది తెలంగాణ ప్రజలకు ప్రతీక. తమ హక్కులను కాలదన్నుతూ తమ వారసత్వ సంపదను, శ్రమను దోచుకుంటున్న దొరలపై జరిపే తిరుగుబాటు, పోరాటమే 'ప్రజలమనిషి'. ఈ ప్రారంభం నవలలోని సారాన్ని మొదటే పాఠకుని పట్టిస్తుంది.

"మనిషి కథలు చెప్పడానికి పశువులను ఉపయోగించుకోవడం ప్రపంచ సాహిత్యంలో ఉంది. ఎద్దుమీద రచయిత చేసిన వ్యాఖ్యానం మనిషి జీవితంలో ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్న ఉత్సాహం పాఠకునిలో కలిగించి నవలను చదివిస్తుంది". – ప్రముఖ విమర్శకుడు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి.

ఈ పరిణామాన్ని విశ్లేషిస్తే ఎద్దు చూపిన తిరుగుబాటు ప్రవృత్తి ఈనాడు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వరకు కొనసాగింది.

నవలకు ప్రారంభం ఎంత ముఖ్యమో ముగింపు అంతకంటే ముఖ్యం. ప్రజల మనిషి నవల ముగింపు కూడా ప్రత్యేకమైనదే ముగింపు ఒక ప్రశ్నకు సమాధానంగా, సమస్యకు పరిష్కారంగా ఉండాలన్న నియమం లేదు. ముగింపు తేలిపోయినట్లుగా అస్పష్టంగా, అసంతృప్తిగా, అయోమయంగా ఉండకుండా తాత్కాలిక ముగింపు కూడా ఔచిత్యమైన ముగింపుగానే భావించాలి.

ప్రజల మనిషి ముగింపు కొన్ని పరిష్కారాలను, ప్రయోజనాలను చూపుతుంది. కొమురయ్య, కంఠీరవం నవల మొదట్లో వేసిన ప్రశ్నలకు కొన్ని సమాధానాలు దొరికినా కొన్ని మిగిలే ఉంటాయి. దొర రామ్‌భూపాలరావుతో సహా ప్రజలను వేధించిన వారు శిక్షింపబడతారు. కొమురయ్య తన భూమి తిరిగి పొందుతాడు. అంతవరకు సంతృప్తిగానే ఉంటుంది.

నవల చివర్లో కొమురయ్య తప్ప అందరూ హైదరాబాద్ వెళతారు. హైదరాబాద్‌లో స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రారంభమైంది. ఇక్కడ దొర రామభూపాల్ రావు శిక్ష ముగిసి దిమ్మగూడం చేరుకోవడంతోనే మళ్ళీ ప్రజలపై అధికారం చెలాయిస్తాడు. గ్రంథాలయం మూతపడుతుంది.

అంతకు ముందు దొరను జైల్లో పెట్టించిన వెంకటేశ్వర రావు ఇల్లు పోలీసుల కేంద్రమయింది. హైదరాబాద్‌లో వెంకటేశ్వర రావు, బషీర్, కంఠీరవం, పరంధామయ్య, విజయదేవు సత్యాగ్రహం చేస్తూ నిర్బంధించబడ్డారు. అని నవల ముగుస్తుంది. నవల ముగిసింది కాగితం మీద. కాని అనేక ప్రశ్నలు, ఆలోచనలను రేకెత్తిస్తుంది. ఈ నవల Open Ending నవలగాను చెప్పవచ్చు. ఈ నవల్లోని కంఠీరవమే వట్టికోట ఆళ్వారుస్వామికి ప్రతిరూపం. నిజమైన ప్రజల మనిషి ఆళ్వారు స్వామియే. ఈయన రాసిన మరో నవల 'గంగు' అసంపూర్తిగా ఉన్నా మరో కోణంలోంచి తెలంగాణ ఉద్యమ జీవనానికి కొనసాగింపుగా పేర్కొనవచ్చు.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో వచ్చిన ఆధునిక వచన ప్రక్రియ ______. (అ)
   (అ) నవల (ఆ) నాటకం
   (ఇ) కవిత్వం (ఈ) కథ
2. క్రీ.శ. 14వ శతాబ్దాంలో ఈ భాషాపదం నుండి 'నవల' అనే పదం వచ్చింది. ______. (ఇ)
   (అ) అరబిక్ (ఆ) గ్రీక్
   (ఇ) ఇటలీ (ఈ) లాటిన్
3. ఆంగ్లంలో ______ అనే పదమే తెలుగులో 'నవల'గా స్థిరపడింది. (ఆ)
   (అ) Story (ఆ) Novel
   (ఇ) Poem (ఈ) Short Story
4. తెలుగులో తొలి నవలా కర్త ______. (అ)
   (అ) కందుకూరి వీరేశలింగం (ఆ) గురజాడ
   (ఇ) విశ్వనాథ (ఈ) జాషువా
5. తెలుగులో తొలి తెలుగు నవల ______. (ఆ)
   (అ) శ్రీ రంగరాజచరిత్ర (ఆ) రాజశేఖర చరిత్రం
   (ఇ) మైదానం

## ఖాళీలను పూరించండి

1. వట్టికోట ఆళ్వారు స్వామి రాసిన నవల __________ .
2. 'ప్రజల మనిషి' నవల కథాకాలం __________ .
3. __________ కేంద్రంగా ప్రజల మనిషి నవల సాగుతుంది.
4. __________ 'ప్రజల మనిషి' నవలా కథానాయకుడు.
5. దిమ్మెగూడెం దొర __________ .

**సమాధానాలు**

1) ప్రజల మనిషి
2) 1930 – 35
3) నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి తాలూకా, దిమ్మెగూడెం
4) కంఠీరవం
5) రామ్‌భూపాల్‌రావు

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. 'ప్రజల మనిషి' నవలలో ఏ ప్రాంత పరిస్థితులు చిత్రితమయ్యాయి?**

**జవాబు:**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని పరిస్థితులు

**2. కంఠీరవం స్నేహితుడెవరు?**

**జవాబు:**

కొమురయ్య

**3. ఏ సంస్థ అనాటి తెలంగాణ హరిజన హిందువులను ముస్లిం మతంలోకి మార్చేది?**

**జవాబు:**

అంజుమన్ ముస్లిం సంస్థ

**4. "ప్రజల మనిషి' నవలలో ఏ భాష వ్యవహరించబడింది?**

**జవాబు:**

తెలంగాణ ప్రజల వాడుక భాష

**5. 'ఎత్తుగడ' అంటే ఏమిటి?**

**జవాబు:**

రచయితలు కథ, నవలా ప్రక్రియల్లో ప్రారంభానికి ఇచ్చే ప్రాముఖ్యత

## 3. కథానిక

ఆధునిక వచన సాహిత్యంలో ఎంతో వేగంగా పాఠకాదరణ పొందుతున్న ప్రక్రియ కథానిక. కథకు, కథానికకు మధ్య చిన్న భేదం ఉంది. చిన్నపిల్లల్ని నిద్రపుచ్చడానికి అమ్మమ్మలు, అమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు పేదరాశి పెద్దమ్మ, పంచతంత్ర, కాశీమజిలీ, జానపద కథలు చెప్పేవారు. అవి వింటూ పిల్లలు నిద్రలోకి జారుకునేవారు.

ఇప్పటి ఆధునిక కథానిక సమాజాన్ని రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా చైతన్యపరుస్తుంది. ఆంగ్లంలోని 'Short - story' అనే పదానికి సమానార్థకంగా తెలుగులో 'కథానిక' అనే పదాన్ని వాడుతున్నారు. 1936లో ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 'కథానిక' అనే పేరును పెట్టాడు. 'కథానిక' అనే పదం 'కథ్' అనే ధాతువు నుండి పుట్టింది. దీనికి చెప్పుట, మాట్లాడుట, సంభాషించుట అనే అర్థాలున్నాయి.

మధ్యతరగతి, కార్మిక జన సమూహాలకు పారిశ్రామిక విప్లవం కారణంగా విశ్రాంతి తగ్గటంతో, తత్ఫలితంగా కొద్ది సమయం లోనే చదవగలిగిన ప్రక్రియలు పత్రికలకు, ప్రజలకు అవసరమయ్యాయి. క్లుప్తత అనేది కథానిక రూపానిదే అని కాక 20వ శతాబ్దపు జీవితానికి సంబంధించింది అని భావించాలి.

### నిర్వచనం

1. "Short story is a literary form, a prose fiction in which mood, characters, plot and setting are perfectly hormonized" - తొలి కథా రచయిత 'ఎడ్గార్ ఎలన్ పో'
2. "కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్య గ్రంథం" – తెలుగు అకాడమీ నిఘంటువు.
3. "ఒక ఆసక్తికరమైన సంఘటనో, ఒక విచిత్రమైన మనస్తత్వాన్నో, ఒక అపురూపమైన పరిస్థితినో, ఒక అందమైన ఆలోచననో, ఒక మరిచిపోలేని అనుభవాన్నో, దేన్నో ఒకదాన్ని పాఠకుని హృదయంలో గాఢంగా హత్తుకునేలా చేయడం కోసం అనువైన భాషలో, ఆకర్షించే శైలిలో, మొదటి నుండి చివరిదాక ఒకే శ్రుతిలో, ఒకే బాణీలో, ఒకే ధోరణిలో సాగించే ఒక చిన్న వచన రచన".

లేదా

"పరిమాణంలో చిన్నది, రసవంతంగా సాగేది.దైనందిన జీవితానికి అతి దగ్గరగా ఉండేది. అందరినీ అలరించేది. ఎక్కడా వెసులుబాటు లేకుండా చిక్కనైన రచనా పాటవంతో ఆద్యంతమూ పాఠకుణ్ణి ఆకట్టుకొని ఆసక్తితో చివరిదాకా చదివించేది. తరువాత అతని ఆలోచనలకు పని కల్పించి, పది కాలాల పాటు జ్ఞాపకం ఉండి పోయేది" – "తెలుగు కథానిక" అనే పుస్తకం.

పొట్లపల్లి రామారావు రాసిన "ఊరు – అడవి' అనే కథను పరిశీలిస్తే పై నిర్వచనం ఔచిత్యం అర్థమవుతుంది.

### ఊరు – అడవి (కథ)

బ్రహ్మాండంగా మండుతోంది ఎండ. గడ్డిపోచ లేకుండా మాడి రుద్రభూమివోలె కనిపిస్తున్నది నేల. నిప్పులా మండుతున్న ఎండలో నుంచి నడిచిపోతున్నాను.నా శరీరంలో సర్వశక్తులను ఎండ ఓడ్చివేసింది. దాహబాధకు శరీరమంతా నీరసంగా ఉంది. ఎక్కడా నీటి జాడ కనిపించలేదు. దప్పి తప్ప నాకు. " ఎంత కోపముంది".

వేరే సంగతి స్మృతిలో లేదు. దూరాన పచ్చ చెట్ల కింద ఓ ఊరు కనిపించింది. పచ్చని చెట్లను. మనుష్యుల ఇళ్ళను చూడటంతోనే నీరు త్రాగినట్లై కొత్త ప్రాణం వచ్చింది. నాకు ఊళ్ళోకి పోయి ఒక ఇంటి ముందు ఆగి 'దాహం' అని అరిచాను.

"ఏ ఊరు మీది?"

మొదలు అడిగాడు ఆయన ! దాహం కన్నా అది ముఖ్యవసరమైనట్టు – దాహ బాధతో ఊరు, పేరు చెప్ప బుద్ధి పుట్టలేదు నాకు నేను మాట్లాడలేదు.

ఆయన అట్లాగే నిలబడ్డాడు. పేరు చెప్పంది నీళ్ళు పోయనన్నట్లు, ఆయన అట్లా నిలబడడం నాకు బాగుండలేదు. కొంచెం సేపు నిలబడి ఇంకొంక ఇంటికి పోయాను.

"ఎవరు మీరు?"

మళ్ళీ అదే ప్రశ్న

మళ్ళీ అదే ప్రశ్న వినడం నాకు బాగుండలేదు. కొంచెం కోపం వచ్చింది.

"నాకు దాహం వేస్తోంది" అన్నాను.

"ఎవరంటే మాట్లాడవెందుకు?

"ఎవరైతే ఏమిటయ్యా .... నీళ్ళు ఇయ్యటానికి ?"

"ఎవరైంది చెప్పకూడదా?"

"దాహానికి ఎవరైతే ఏమిటి?"

"ఎవరని అడిగితే ఇంత బాధ ఏమిటయ్యా?"

అక్కణ్ణించి ఇంకో ఇంటికి పోయాను.

"నీ పేరేమిటి?"

మళ్ళీ అదే ప్రశ్న, నాకు మరీ కోపం వచ్చింది.

"ఎవరైతే ఏముంది?"

"కాదు ఏం పేరు?"

"ఏదో ఒక పేరు"

"ఏమిటయ్యా – చెబుదూ"?

"అబ్బా ! పేరు ! పేరు! ఏ పేరైతే ఏ ముంది?"

" అంత విసుగు ఎందుకయ్యా?"

"నీరు ..... నీరు.... అని ప్రాణాలు వదులుతున్నవాణ్ణి పేరు .... పేరు .... అని ఏడ్పిస్తారేమిటి"?

కోపంతో ఊరు దాటి పోయాను. ఊరు దాటిన వెనుక నా తెలివి తక్కువతనము, తొందర పాటు మీద నాకు కోపం వచ్చింది. ఎందుకంటే ఊరు పోయి అడవి వచ్చింది. అడవిలో నీళ్ళు ఎక్కడ దొరుకుతాయి? ఊరు పేరు అక్కర లేకున్నా పొదలు, తీగెలు నీళ్ళు ఇచ్చేవి కావు. ఏమి చేయాలో నాకేమీ తోచలేదు. పిచ్చివాడి మోస్తరు అట్టాగే పోతున్నాను. నా శరీరం నావశం తప్ప సాగింది. నాకాళ్ళు తడబడ సాగాయి. మృత్యువు ముంచుకొస్తున్నట్లు కళ్ళు చీకట్లు కమ్మసాగాయి. దాహంతో అడవి మధ్య చచ్చి పోతానేమోనని భయం వేయసాగింది. ఇంతలో హఠాత్తుగా ఓ చిన్న వాగు ఎదురైంది. నా విగత జీవాలు వాగు రూపంలో ప్రత్యక్షమైనట్లు పొంగి పోయాను.

వాగులో బాటసారులు ఓ చెలమ తోడి ఉంచారు. చెలమలోకి తల వంచి అమృతం తాగినట్లు ఆ నీరంతా త్రాగేశాను. దాహానికి నీరు దొరికినందుకు నాకు ఎంతో ఆనందమైంది. నీరు తాగుతూ తాగుతూ నాకు ప్రాణదానం చేసిన ఆ మూగ తల్లికి కోటి నమస్కారాలు చేశాను.

కాని అన్నిటికన్నా నాకు మహా ఆనందం కలిగించిన విషయమేమింటే, ఆ చెలమ నా ఊరు, పేరు గూర్చి ప్రశ్నలు వేయలేదని. ఇది ఏదో అసాధారణ విషయమని నాలో నేను అలౌకికానందంతో పొంగి పోయాను"..

ఈ కథ ఆధారంగా కథానిక లక్షణాలు ఈ విధంగా ఉంటాయి.

**కథా లక్షణాలు** (Characteristics)

ప్రాచీన కథల్లో నాయకుని చుట్టూనే కథ ఉంటుంది. ఆధునిక మనిషి ప్రవర్తనను, సమకాలీన పరిస్థితులను ఇప్పటి కథ చిత్రిస్తుంది.

- "దీర్ఘంగా కాక పొందికగా, ఉదాత్తంగా, సంభ్రమాశ్చర్యాలు కలిగించి, కరుణ, అద్భుత రసాలను పోషించటం, ఆనందాన్ని కలిగించటం" కథానిక లక్షణాలని అగ్నిపురాణం పేర్కొంది.

  కథానిక లక్షణాలు :

  1. క్లుప్తత 2. అనుభూతి ఐక్యత 3. సంఘర్షణ 4. నిర్మాణం సౌష్టవం

  ఏకాంశవ్యగ్రత, సమకాలీనత, సామాజికత, వాస్తవికత, స్థానికతలను పాటించాలి."క్లుప్తత, మౌలికత, ఏకత, శైలీరమ్యత, రూపం, వస్తువు, కల్పన సంభావ్యత" అనే ఎనిమిది లక్షణాలుండాలి అని "బ్రాండర్ మాథ్యూస్" అన్నారు.

**క్లుప్తత**

క్లుప్తత కథానికకు ప్రాణం. ప్రతి పదాన్ని, వాక్యాన్ని ఆచితూచి రాయాలి. ఇతివృత్తానికి తగిన పాత్రలు, సంభాషణలు, సంఘటనలతో మితిమీరిన వర్ణన లేకుండా పాఠకుని అవగాహన, వివేకంపై విశ్వాసం ఉంచి కొంత చెప్పి మరికొంత పాఠకుని ఊహకు వదిలివేయాలి. దీని వల్ల క్లుప్తత వస్తుంది. "ఊరు – అడవి' కథను గమనిస్తే అది కేవలం యాభై అయిదు చిన్న చిన్న వాక్యాల్లో రాసిన కథ రచయిత తాను చెప్పాలకున్నది సంక్షిప్తంగా చెప్పి ముగించడం కనిపిస్తుంది.

**అనుభూతి ఐక్యత :** కథానిక ఆది నుండి అంతం దాక ముక్కుసూటిగా ఉండాలి.

- "పులి తరుము కొస్తున్నవాడు తాను ఎక్కదల్చుకున్న చెట్టు దగ్గరికి ఎలా పరుగెడుతాడో, అలా కథకుడు సూటిగా తన కథాంశం దగ్గరకు పరుగు పెట్టాలి" – హెచ్.జి.వేల్స్

  ఒకే సంఘటనకు పరిమితం కావడం. ఒకే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం వల్ల ఈ అనుభూతి ఐక్యతను సాధించవచ్చు. 'ఊరు – అడవి' కథనే తీసుకుంటే, ఇందులో దాహం తీరడానికి ఎన్ని అటంకాలు ఎదురయ్యాయో, చూపిస్తూనే చివరికి ఎలా దాహం తీర్చుకున్నాడో చెప్పడం వలన ఒక అనుభూతి ఐక్యతను సాధించాడు కథకుడు.

**సంఘర్షణ**

సమకాలీన సమాజం ఎప్పుడూ ఏవో సంఘర్షణలతో రగిలిపోతుంటుంది. సంఘర్షణ కథానికకు వేగాన్ని, చురుకుదనాన్ని కల్గిస్తుంది.కథా వస్తువులో నుండి సహజంగా సంఘర్షణ పుట్టి, దాని ఫలితం కూడా అంతే సహజంగా ఉండాలి. ఇద్దరు వ్యక్తుల మధ్య, సిద్ధాంతాల మధ్య, జీవిత దృక్పథాల మధ్య సంఘర్షణ ఉండవచ్చు. ఒక వేళ ఎలాంటి సంఘర్షణను చిత్రించకపోతే అది కాలక్షేపం కథ అయ్యే ప్రమాదం ఉంది. "ఊరు – అడవి' కథలో వేగంగా నడిపించడంతో పాటు గ్రామస్తులతో ఒక సంఘర్షణను చిత్రించాడు కథకుడు.

**నిర్మాణ సౌష్ఠవం**

ఈ లక్షణం లేని కథానిక తేలిపోతుంది. ఎత్తుగడ, ముగింపు పట్ల చక్కని సమన్వయంతో ఆకర్షణీయమైన ప్రారంభం, ఆసక్తి కలిగించే కొనసాగింపు, ఊహించని ముగింపు ఉంటే కథానికకు మంచి నిర్మాణ సౌష్ఠవం ఏర్పడుతుంది.

'ఊరు – అడవి' కథలో వస్తువు, కథకుని దాహం తీరడం. దానికి తగ్గట్టుగా స్థల, కాలాలను పాటించాడు. కథ అంతా ప్రశ్నలతో నడిచింది. ఎండాకాలం మిట్టమధ్యాహ్నం ఎర్రటి ఎండలో నడిచిపోతున్నాడు. ఇంతకూ కథకుడి దప్పిక తీరిందా? లేదా? అనే కుతూహలంతో పాటు ఊహించని ముగింపును ఇచ్చాడు కథకుడు దాహంతో మొదలైన కథ చివరికి దాహం తీరడంతో ముగుస్తుంది.

**రచనా నైపుణ్యాలు**

కథ రాయడం గొప్ప బ్రహ్మ విద్య కాదు. జీవితం చాలా విశాలమైంది. సమాజంలో అనేక వర్గాల, వృత్తుల, ప్రాంతాల వారు ఉన్నారు. ఎన్నోసమస్యలు, అనేక కథలు, జీవితానుభవాలు ఉన్నాయి. తద్వారా ఎన్నో కథలు కూడా పుట్టాలి. వైవిధ్యమైన జీవితాలతో పాటు మార్పులు కూడా జరుగుతున్నాయి. కథా రచనకు ముడి పదార్థం జీవితం. ప్రతీ ఒక్కరు తమ కాలంలోని అనుభవాలను కథలుగా మలవాలి. లేకపోతే రాబోయే తరాలకు ఈనాటి జీవితం, సాంఘీక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలిసే అవకాశం లేక భవిష్యత్ తరాలకు ఎంతో నష్టం జరుగుతుంది.

**వస్తువు**

కథ రాయాలంటే ముందుగా వస్తువును ఎన్నుకోవాలి. కథలో రచయిత ఏం చెప్పాలనుకున్నాడో అదే వస్తువు. 'ఊరు–అడవి' కథలో కుల, మతాలకు అతీతంగా ప్రకృతి అందరినీ సమదృష్టితో చూస్తుందనేది వస్తువు. కథ ఊహాలోకాల్లోంచి కాకుండా పాఠకునికి అడుగుదూరంలో ఉన్నది అయి ఉండాలి. పరస్పరం సంఘర్షించిన శక్తుల్లో నుండి కథ పుడుతుంది. దినపత్రికల్లో ఎన్నో అమానవీయ సంఘటనలు కనిపించినపుడు, మనకు బాగా తెలిసిన కథనే తీసుకోవాలి. విశ్వవ్యాప్తంగా ఏ వస్తువునైనా తీసుకోవచ్చు. అప్పుడే మన ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయి. మనం తీసుకున్న వస్తువు పాఠకుల్లో ఏదో ఒక చైతన్యాన్ని నింపాలి. వస్తువు ఎన్నిక కథకుడి సృజనాత్మక శక్తికి నిదర్శం.

**ఎత్తుగడ**

కథా వస్తువును ఎన్నుకున్నా కథ ఎక్కడ, ఎలా మొదలు పెట్టాలి అనేది పెద్ద సమస్య. కథ ఫలానా చోట మొదలు పెట్టాలనే నియమం లేదు. మనం రాసే కథ ఆసక్తిని రేకెత్తించేలా, కథ విడువకుండా చదివించేలా ఒక ప్రకృతి వర్ణనతోనో, కథలోని పాత్ర స్వభావ చిత్రణతోనో, ఒక వాక్యంతోనో, ఒక సామెతనో, సంఘటనతోనో మొదలు పెట్టవచ్చు.

పాత కథలు "అనగనగా ఒక రాజు ...." అని మొదలవుతాయి. పి.వి. నరసింహారావు రాసిన 'గొల్లరామవ్వ'కథ "ఢాం ...ఢాం ....ఢాం....!" అని బాంబుల ప్రేలుడుతో అర్ధరాత్రి మొదలవుతుంది. ఇలాంటి ఎత్తుగడ పాఠకుల్లో తర్వాతేం జరిగింది అనే ఆసక్తితో కథలోకి తీసుకెళ్తుంది. గురజాడ అప్పారావు "కథానిక "దిద్దుబాటు" "తలుపు! తలుపు!" అని మొదలవుతుంది. ప్రస్తుత కాలంలోని సినిమాలు, షార్ట్‌ఫిలిమ్స్, ప్రసిద్ధ తెలుగు కథలు ఎలా మొదలు పెట్టి, ఎలా ముగిస్తున్నారో గమనించాలి. 'ఊరు– అడవి' కథను, కథకు తగ్గ వాతావరణాన్ని కల్పించడానికి వేసవికాలం మిట్టమధ్యాహ్నం వర్ణనతో, దప్పికగొన్న ఒక మనిషి శారీరక, మానసిక పరిస్తితిని కూడా కళ్ళకు కట్టడంతో పాఠకుడిలో ఎలా ఎలా? అనే ఒక కుతూహలాన్ని నాటాడు కథకుడు.

**పాత్రలు**

కథలో వస్తు స్వభావాన్ని బట్టి పాత్రలను ఎంపిక చేసుకోవాలి. ఎన్ని, ఎలాంటి పాత్రలుండాలి. అనేది వస్తువు నిర్ణయిస్తుంది. మనం తీసుకునే వస్తువు వర్తమాన జీవితానికి సంబంధించింది కనుక పాత్రలను కూడా అక్కడి నుండే తీసుకోవాలి. కథ బరువును

పాత్రలే మోస్తాయి. కాబట్టి కొత్తగా కథలు రాసేవారు తక్కువ పాత్రలను తీసుకుని కథ నడిపించాలి. తన చుట్టూ ఉన్న సమాజంలోని మానవ సంబంధాలు, వర్గ స్వభావం, ఆయా పాత్రల ఎంపిక, సామాజిక స్థితిగతులు, వారి వేషధారణ, మాటతీరు పట్ల కథకునికి సంపూర్ణంగా తెలిసి ఉండాలి. ఏ పాత్ర ఎలా ప్రవర్తిస్తుందో తెలుసుకుని, సామాజిక హోదాను వయసును బట్టి పేర్లను పెట్టాలి. ఒక్కోసారి పేరు పెట్టకుండా కథ నడిపించవచ్చు. పాత్ర పరిధిపై రచయితకు పూర్తి స్పష్టత ఉండాలి. 'ఊరు–అడవి' కథలో ఒకే ఒక్క ప్రధానమైన పాత్ర ఉన్నా, దానికి పేరు లేదు. కథకుడే ఆ పాత్ర మరో మూడు గ్రామస్తుల పాత్రలున్నాయి.వాటికి కూడా పేర్లు లేవు. పాత్రలకు పేర్లు లేకుండానే కథను నడిపించడం కూడా ఒక కొత్తదనమే.

**శిల్పం**

శిల్పం అంటే కథకుడు ప్రదర్శించే కళానైపుణ్యం. కథను నడిపించే విధానం, ఒక అమరిక, అల్లికనే శిల్పం. కథలు రెండు రకాలు.

1. లీనియర్ కథలు ఉదా : రామాయణం
2. నాన్ లీనియర్ కథలు. ఉదా : మహాభారతం

కథలను పుట్టుక నుండి చావు దాకా చెప్తే పాఠకునికి ఆసక్తి కలగకపోవచ్చు. కనుక ఒక్కోసారి కథ మధ్యలో నుండి ఎత్తుకుని కొంత ముందటి కథ చెప్పి, మళ్ళీ ఇప్పటికి తీసుకొచ్చి, కథ జరిగిన తీరు చెప్తే ఆసక్తిగా ఉంటుంది. అంటే ఫ్లాష్‌బాక్ టెక్నిక్ కొన్ని కథలు మొత్తం సంభాషణలతో నడిచే టెక్నిక్‌తో ఉంటాయి. ఉత్తరాల ద్వారా, డైరీలోని పేజీల రూపంలో, జ్ఞాపకాలు, అనుభవాలు చెప్తున్నట్లు కథను నడుపొచ్చు. ఇవన్నీ పాతపద్ధతులు, ఇప్పుడు కొత్తగా చెప్పడానికి ప్రయత్నించాలి.

కథను ప్రతీకాత్మకంగా చెప్తూ కొంత సస్పెన్స్‌ని పాటించాలి.రచయిత ఏం చెప్పాలనుకున్నా పాత్రల, సంఘటనల ద్వారానే చెప్పించాలి కాని కథకుడు స్వయంగా వ్యాఖ్యానించకూడదు. రాసే ప్రతి కథ ఏదో సందేశాన్ని, మార్పును పాఠకుడిలో కలిగించాలి కాని ఉపన్యాసం ఇవ్వకూడదు. కథ చదివిన తర్వాత పాఠకుడిలో ఆలోచన మొదలవ్వాలి.

'ఊరు – అడవి' కథ సరళంగా ఉండి, కాలానుగుణంగా చెప్తూ పోయినా ఆసక్తిగా ఉంటుంది. కథలో దాహాన్ని వర్ణిస్తే, చదువుతున్న పాఠకుడికి కూడా దాహం అయి, చివరికి ఆ దాహం తీరి ప్రకృతి పట్ల ఒక కృతజ్ఞత భావం మనసులో నిండిపోతుంది.

కథల్లో పాఠకుడు కూడా సంచరించేటట్టు కొంత ఖాళీని వదలాలి. ఇక్కడ రచయిత ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ఖాళీలను పాఠకుడే తన వివేచనతో పూరించుకుంటాడు. ఈ కథను మరోసారి చదివితే అర్థమవుతుంది. "ఎవరు మీరు?" అని గ్రామస్తుడు వేసిన ప్రశ్నకు కథకుడు సమాధానాన్ని దాటవేస్తాడు. ఈ ప్రశ్న మీరు 'ఏ ఊరు వారని, ఏ కులస్తులని, ఏ మతస్తులని, ఏ హోదాలో ఉన్నారని అడుగుతుంది. ఇక్కడ రచయిత కావాలనీ ఖాళీ వదలడంతో, సమాధానం పాఠకుడు తన పరిణితిని బట్టిఊహించుకుంటాడు. కథ సూచన ప్రాయంగా, ధ్వని ప్రధానంగా, వ్యంగ్యంతో నడవాలి. అలాంటి కథలే స్థల, కాలాలను దాటుకుని నిలబడుతాయి.

'ఊరు – అడవి' కథ ధ్వని ప్రదానమైంది. పంచభూతాల ముందు అందరూ సమానమనే ధ్వని తొంగిచూస్తుంది. ప్రకృతి అందరిని సమాన దృష్టితో చూస్తుందని రచయిత ధ్వన్యాత్మకంగా చెప్పాడు. ఊరు కన్నా అడవే నయం అనే ధ్వని ఉంది ఈ కథలో ! ఏ ప్రశ్నలు అడగని వాగు అనే మూగతల్లికి కోటి నమస్కారాలు' అని ముగించడంలో గొప్ప తాత్త్వికత ఉంది.

**సన్నివేశాలు – సంఘటనలు**

సన్నివేశాలు, సంఘటనలు కథ వేగాన్ని పెంచి, కథను మలుపు తిప్పి, ఉత్కంఠను కలిగించి, పాఠకునిలో ఆసక్తిని కూడా పెంచుతాయి. దీనికి నాటకీయ శిల్పం బాగా ఉపయోగపడుతుంది. సన్నివేశాలు, సంఘటనలు ఒకటి కావు. వేర్వేరు ఒక రైతు

పొలం దున్నుతున్నాడు. ఇది సన్నివేశం అనుకోకుండా నాగలి దున్నుతున్న ఎద్దు నోట్లో నురగలు కక్కుకుంటూ పొలంలోనే కూలి పోయింది. ఇది సంఘటన. ఏ సన్నివేశంలో ఏ సంఘటనను కూర్చాలో రచయితకు అవగాహన లేకపోతే ఔచిత్యం దెబ్బతిని కథ వాస్తవానికి దూరం అవుతుంది.

'ఊరు – అడవి' కథలో కథకుడు ఎండలో దాహంతో బాధపడుతూ వెళ్లడం సన్నివేశం. తన వ్యక్తిగత వివరాలు చెప్పకపోతే నీళ్ళివ్వకపోవడం సంఘటన. ఈ సన్నివేశం నుండి ఒక సంఘటనను పుట్టించి కథ ముందుకు నడిపిస్తాడు కథకుడు. కార్యకరణ సంబంధం కుదరాలి. ఇందుకు మంచి ఉదాహరణ 'ఏడుచేపల కథ'.

**వర్ణనలు :**

ప్రకృతి, పాత్రల, సన్నివేశాల వర్ణన కథలో పరిమితంగా చేయాలి. వర్ణన అనేది గురి తప్పిన బాణంలా ఉండకూడదు. 'ఊరు – అడవి' కథ మిట్టమధ్యాహ్నం మండుతున్న ఎండలో దాహంతో ఆయాసపడుతున్న వ్యక్తి వర్ణనతో, నాలుగు వాక్యాల్లోనే కథకుడు సృష్టిస్తాడు.

**కంఠస్వరం :**

ప్రతి కథను రచయితే చెప్పాడు. అందులో రచయిత స్థానం అనేది చూసే దృష్టిని బట్టి ఉంటుంది. ఇలా ప్రతి కథకు ఒక కంఠస్వరం ఉంటుంది.

రచయిత ఏదో ఓ పాత్రలో లీనమై కథ చెప్తే దాన్ని 'ఉత్తమ పురుష (First person) కథనం" అంటారు. ఇలాంటి కథలు "నేను"తో మొదలవుతాయి. తాను కథలు రాసే కొత్తల్లో ప్రతి కథకుడు ఇలాంటి కథలే రాస్తాడు. "ఊరు – అడవి' కథను మరోసారి పరిశీలిస్తే అది ఉత్తమ పురుష (First person) లో రాసిన కథ అని అర్థమవుతుంది.

కథకు వెలుపల ఉండి కథ నడిపే పద్ధతిని 'సర్వసాక్షి కథనం (Third person) " అంటారు.

"ఒక నాడు ఒక పల్లె కాపు 11 సొరకాయలను కంబట్లో వేసుకుని ఒక గ్రామానికి అమ్ముకునే దానికి వెళ్ళినాడు...." అని సర్వసాక్షి కథనంతో సాగుతుంది సురవరం ప్రతాపరెడ్డి రాసిన "గ్యారా కద్దూ బారా కొత్వాల్' అనే కథ. ఏ కథను ఏ కంఠస్వరంలో నడపాలో రచయితే నిర్ణయించుకోవాలి.

కథకు దృష్టికోణమే కాక దృక్పథం కూడా ఉండాలి. సత్యహరిశ్చంద్రుని కథ విన్నాక ఒకడు జీవితంలో అబద్ధాలు అసలే ఆడకూడదనుకుంటాడు. మరొకడు అబద్ధం ఆడకపోతే కష్టాలెదురవుతున్నాయి. ముందే రెండు అబద్ధాలు ఆడితే సరిపోతుంది కదా. అనుకుంటాడు. ఇక్కడ ఎవరి దృక్పథం వారిదే.

**ముగింపు :**

ఏ కథకైనా మంచి ప్రారంభం ఎంత ముఖ్యమో ముగింపు కూడా అంతే ముఖ్యం. సరియైన చోట, సరియైన సమయంలో ముగించటం ఒక కళ. మరికొంత కథ ఉండగానే ముగించకూడదు. అలా అని కథ అయిపోయిన తర్వాత కూడా కొనసాగించకూడదు. సాధారణ ముగింపు కాని కొసమెరుపు ముగింపు కాని ఇవ్వచ్చు. కథా స్వభావానికి ఆ ముగింపు అసహజంగా ఉంటే పాఠకుల నిరసనకు గురవుతుంది. O. హెన్రీ " ద గిఫ్ట్ ఆఫ్ ది మ్యాగీ", " ద లాస్ట్ లీఫ్" కథలు చదవండి. సంచలనాత్మకమైన సాదత్‌హసన్ మంటో కథలు చదవండి. ముగింపులో నీతి బోధ, సందేశాలు ఉన్నంత మాత్రాన అవి ఎవరినీ మార్చలేవు కథను, ముగింపును శాసించకూడదు.

ప్రాంతాల, కాలాల, పాత్రల పరిణితులను బట్టి ఎన్నో రకాల ముగింపులు ఇవ్వవచ్చు. పాఠకులు వారి స్థాయిలో అవగాహనను బట్టి అనేక రకాల ముగింపులను ఊహించుకుంటారు. ఆ ముగింపు కొంతకాలం పాఠకుడికి గుర్తుండిపోవాలి.

- "కథా తరంగం, ముగింపు మాట దగ్గరే బయలుదేరాలి" – జేమ్స్ స్టెర్న్. కొత్తగా కథ రాసేవాళ్ళు ముగింపు ముందుగానే అనుకుంటే కథ ఎక్కడ ముగించాలో స్పష్టత ఉంటుంది. ఆ పరిధిలోనే కథా రచన సాగుతుంది. "కథలో ఒక స్త్రీ పాత్ర ముగింపులో భర్తను చంపేస్తుంది అనుకుంటే, ఆమె భర్తను ఎందుకు చంపాల్సివస్తుందో వెనక్కి తవ్వుకుంటూ పోతే కథ ఎక్కడ మొదలు పెట్టాలో తెలుస్తుంది.
- "రచయిత బాధ్యత ముందు సరియైన రీతిలో ప్రశ్న ఉంచడమే గాని, దానికి పరిష్కారం చూపడం కాదు". – చెహోవ్.

కొన్నిసార్లు ముగింపును పాఠకులకే వదిలిపెట్టాలి.

**కథపేరు :**

కథ రాయకముందే కొందరు పేరు పెడితే, మరికొందరు కథ రాశాక కథకు తగ్గ పేరు పెడతారు. కథకు పేరు పెట్టడంలోనే కథకుడి గొప్పతనం తెలుస్తుంది.

విషయాన్ని, పాత్రలను సూచించేవి, సారాంశాన్ని తెలిపేవి. ఇలా చాలా పేర్లు ఉంటాయి. కవితాత్మకంగా కొన్ని, ఆలోచనలను రేకెత్తించేవి కొన్ని పేర్లుంటాయి. పేరు ఎలా పెట్టినా కథకు తగ్గపేరు ఉండాలి. అది చీకటి గదిలోకి వెలుతురు కిరణాన్ని పంపినట్లు, ఒక పెద్ద భవనానికి చిన్న కిటికీ తెరిచినట్లు ఉండాలి.

కథలో రూపం, సారం ఉండాలి. 'ఊరు – అడవి' కథలో తాగడానికి గుక్కెడు నీళ్ళు దొరుకుతాయని అనుకున్న ఊరిలో నీళ్ళు పుట్టలేదు. ఇక్కడ నీళ్ళెక్కడ దొరుకుతాయి? అనుకున్న అడవిలో నీళ్ళు దొరికాయి. అంటే ఊరు అడవిగా, అడవి ఊరుగా మారింది. ఈ కథ పేరే లోతుగా ఆలోచింపచేస్తుంది.

"గ్యారా కద్దూ బారా కొత్వాల్" – సురవరం ప్రతాపరెడ్డి, 'ఎర్రబుట్ట' – తాడిగిరి పోతరాజు, ' సంకరవిత్తులు' – పులుగు శ్రీనివాస్, 'జంగుబాయి' – గోపి భాగ్యలక్ష్మి, 'చీకటి' – అల్లం శేషగిరిరావు. ఈ కథల పేర్లను గమనించి, చదివి వాటిలో శిల్పం, భాష, పాత్రచిత్రణ, సంభాషణలు, సంఘటనలు, సన్నివేశాలు, ముగింపులను చర్చించండి.

**భాష :**

కథ ఏ భాషలో రాయాలో తెల్సుకోవడానికి పెద్ద గ్రంథాలు చదవక్కర లేదు. మనం రోజూ మాట్లాడే భాషలో రాయొచ్చు. ఎవరి భాషలో వాళ్ళు రాయడం ఇప్పుడు ట్రెండ్. 'గూగివాథియాంగో' అనే రచయిత తన సొంత భాషలో రాసి ప్రఖ్యాతి పొందాడు.

కొంతమంది కథారచయితలు మాండలికాల్లో రాస్తే ఇతర ప్రాంతాలవాళ్ళు చదవరనే భావనతో, సంభాషణలు మాండలికంలో రాసి, కథా కథనమంతా ప్రామాణిక భాషలో రాస్తున్నారు. కొంతమంది తెలంగాణేతర కవులు రాసిన కథలను తెలంగాణ పాఠకులు నెత్తికెత్తున్నట్లే, తెలంగాణ కవులు రాసిన కథలను ఇతర ప్రాంతాల పాఠకులు ఎందుకు చదవరని ప్రశ్నించి, కథాకథనం, సంభాషణలు అన్నీ తెలంగాణ తెలుగులోనే రాసిన అనేక మంది కవులున్నారు. రాయలసీమ కథా రచయితలు, తమ భాష ఇతర ప్రాంతాలకు మాండలికం అయినా, తమకు అది మాతృభాష అని, తమ ఆత్మగౌరవమని అని చెప్పారు. 'ఊరు–అడవి' కథలో ఒకటి, రెండు వాక్యాలు తప్ప మిగతా కథంతా సరళమైన తెలుగులో నడిచింది. కథ అన్ని ప్రాంతాల, వయసులవారు చదువుతారు కనుక సాధ్యమైనంత వరకు నిత్యజీవితంలో మాట్లాడే భాషను ఉపయోగించినపుడే కథకు జీవం కలుగుతుంది.

**సంభాషణలు :**

పాత్ర సామాజిక హోదా, వయసును బట్టి సంభాషణలుండాలి. జాతి, కుల, లింగ, మత,వర్గ స్థాయి భేదాలు సంభాషణలను ప్రభావితం చేస్తాయి. ఒక్కోసారి మౌనం కూడా సంభాషణలో భాగమవుతుంది. నిత్య జీవితంలో వ్యక్తులు మాట్లాడే పద్ధతి, కథలో పాత్రలు మాట్లాడే పద్ధతుల్లో ఏ మాత్రం తేడా ఉన్నా కథ దెబ్బతింటుంది. రైతు, రైతులానే, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, లాయర్, టీచర్, గ్రామపెద్ద, పనిమనిషి, విద్యార్థి, అమ్మ, నాన్న, అక్క, చెల్లి, అన్న, అత్త, మామ, మరదలు, వదిన.... ఇలా పాత్రలను బట్టి సంభాషణలుండాలి. సందర్భం, స్వభావం, కాలం బట్టి సంభాషణలు మారుతూ పాత్రోచిత భాష వాడాలి.

సంభాషణలు పాఠకుల్ని వేరే లోకానికి తీసుకెళ్తాయి. తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, కథతో కనెక్ట్ చేస్తాయి. అందుకే కొందరు కథకులు సంభాషణలతో మొదలు పెడితే, మరికొందరు పూర్తిగా సంభాషణలతోనే కథను నడిపిస్తారు. సంభాషిస్తున్నప్పుడు ఆయా పాత్రలు చేసే పనులను కూడా రాసినప్పుడు పాత్రలు మరబొమ్మల్లా కాకుండా, చైతన్యవంతమైన మనుషుల్లా కనిపిస్తాయి.

'ఊరు – అడవి' కథలో సంభాషణల ద్వారా కథ ముందుకు నడుస్తూనే పాఠకునికి కుతూహలం కలిగిస్తుంది. పాత్ర మాటలు పూర్తయిన తర్వాత, ఆ పాత్ర ఏం చేస్తుందో హావభావాలను చెప్పడం ద్వారా పాత్రలకు సజీవత్వం కలుగుతుంది.

ఏ ప్రాంతాల్లో ప్రజలు ఎలా మాట్లాడుతారో ఆ భాషపై రచయితకు పూర్తి అవగాహన ఉండాలి. తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో మాట్లాడే భాష, అలాగే విదేశాల్లోని భాషపై రచయితకు పట్టు ఉంటేనే పాత్రల చేత ఆయా భాషల్లో సంభాషణలు చెప్పించాలి. ఆయా ప్రాంతాల నుండి వచ్చిన కథలను చదవాలి. ప్రాంతీయ ముద్రలేని ఏ కథ గొప్ప కథ కాదు. కనుక రచయితకు నిశితమైన పరిశీలన అవసరం.

**కొన్ని జాగ్రత్తలు**

మంచి కథలు రాయాలంటే ఇంతకు ముందు తరాల రచయితలు రాసిన కథల్ని విశ్లేషిస్తూ చదవాలి. కథను పేరాలుగా రాస్తే పాఠకుడికి తొందరగా చదివేస్తున్నామనే భావన కలుగుతుంది. అలాగని ప్రతి వాక్యాన్ని పేరాలుగా రాయకుండా, ఎక్కడ విభజించాలో కొన్ని కథలు చదివి గ్రహించాలి.

భాష, అక్షర దోషాలు లేకుండా రాయాలి. చిన్న చిన్న వాక్యాలు రాయాలి. మన కథని మనమే చాలా సార్లు చదివి, దగ్గరి మిత్రులతో చదివించి, ఎప్పటికప్పుడు సవరించుకోవాలి. కథ రాయగానే ప్రచురణ కొరకు తొందరపడి ఎవరూ వేసుకోవడం లేదని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దు. కనీసం 15 రోజులు మన దగ్గరే ఉంచుకుని, ఆ తర్వాత మనమే మరోసారి చదివితే, మన లోపాలు మనకి తెలిసి మరిన్ని సవరణలు చేయగలగడం మూలాన కథ ఇంకా చిక్కగా, బిగువుగా తయారవుతుంది.

సమకాలీన కథలు, ఇతర భారతీయ భాషల్లో వస్తున్న కథలు, మిగతా భాషల నుండి అనువాదమైన కథలను చదువుతూ, చర్చించాలి. అమెరికా తెలుగు కథానికలు, సమకాలీన హిందీ కథలు లాంటివి. కొన్నిసార్లు ఇతర భాషా కథల్ని మూల భాషలోనే చదవాలి. కొన్ని కథలు అనువాదానికి లొంగకపోవడం వల్ల, మూల భాషలోని సజీవత సహజంగా రాకపోవచ్చు.

మనం రాసే కథల్లో మన వ్యక్తిత్వం ఉంటుంది. గుర్తింపు కొరకు కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి రాస్తే, గుర్తింపు అదే వస్తుంది.

సాధన అన్నాడు వేమన. జీవితానుభవం ఉండి కథ రాయాలనే ఆసక్తి ఉంటే తప్పకుండా మంచి కథలుగా ఎదగవచ్చు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'కథానిక' ను నిర్వచించండి?**

**జవాబు:**

ఆధునిక వచన సాహిత్యంలో ఎంతో వేగంగా పాఠకాదరణ పొందుతున్న ప్రక్రియ కథానిక. కథకు, కథానికకు మధ్య చిన్న భేదం ఉంది. చిన్నపిల్లల్ని నిద్రపుచ్చడానికి అమ్మమ్మలు, అమ్మలు, నాన్నమ్మలు, తాతయ్యలు పేదరాశి పెద్దమ్మ, పంచతంత్ర, కాశీమజిలీ, జానపద కథలు చెప్పేవారు. అవి వింటూ పిల్లలు నిద్రలోకి జారుకునేవారు.

ఇప్పటి ఆధునిక కథానిక సమాజాన్ని రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా, సామాజికంగా చైతన్యపరుస్తుంది. ఆంగ్లంలోని 'Short - story' అనే పదానికి సమానార్థకంగా తెలుగులో 'కథానిక' అనే పదాన్ని వాడుతున్నారు. 1936లో ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 'కథానిక' అనే పేరును పెట్టాడు. 'కథానిక' అనే పదం 'కథ్' అనే ధాతువు నుండి పుట్టింది. దీనికి చెప్పుట, మాట్లాడుట, సంభాషించుట అనే అర్థాలున్నాయి.

మధ్యతరగతి, కార్మిక జన సమూహాలకు పారిశ్రామిక విప్లవం కారణంగా విశ్రాంతి తగ్గటంతో, తత్ఫలితంగా కొద్ది సమయం లోనే చదవగలిగిన ప్రక్రియలు పత్రికలకు, ప్రజలకు అవసరమయ్యాయి. క్లుప్తత అనేది కథానిక రూపానిదే అని కాక 20వ శతాబ్దపు జీవితానికి సంబంధించింది అని భావించాలి.

**నిర్వచనం**

1. "Short story is a literary form, a prose fiction in which mood, characters, plot and setting are perfectly hormonized" - తొలి కథా రచయిత 'ఎడ్గార్ ఎలన్ పో'
2. "కొంత సత్యాంశతో కూడిన కల్పిత గద్య గ్రంథం" – తెలుగు అకాడమీ నిఘంటువు.
3. "ఒక ఆసక్తికరమైన సంఘటనో, ఒక విచిత్రమైన మనస్తత్వాన్నో, ఒక అపురూపమైన పరిస్థితినో, ఒక అందమైన ఆలోచననో, ఒక మరిచిపోలేని అనుభవాన్నో, దేన్నో ఒకదాన్ని పాఠకుని హృదయంలో గాఢంగా హత్తుకునేలా చేయడం కోసం అనువైన భాషలో, ఆకర్షించే శైలిలో, మొదటి నుండి చివరిదాక ఒకే శ్రుతిలో, ఒకే బాణీలో, ఒకే ధోరణిలో సాగించే ఒక చిన్న వచన రచన".

లేదా

"పరిమాణంలో చిన్నది, రసవంతంగా సాగేది.దైనందిన జీవితానికి అతి దగ్గరగా ఉండేది. అందరినీ అలరించేది. ఎక్కడా వెసులుబాటు లేకుండా చిక్కనైన రచనా పాటవంతో ఆద్యంతమూ పాఠకుణ్ణి ఆకట్టుకొని ఆసక్తితో చివరిదాకా చదివించేది. తరువాత అతని ఆలోచనలకు పని కల్పించి, పది కాలాల పాటు జ్ఞాపకం ఉండి పోయేది" – "తెలుగు కథానిక" అనే పుస్తకం.

**2. "ఊరు– అడవి" కథానిక రాయండి?**

**జవాబు:**

పొట్లపల్లి రామారావు రాసిన "ఊరు – అడవి' అనే కథను పరిశీలిస్తే పై నిర్వచనం ఔచిత్యం అర్థమవుతుంది.

బ్రహ్మాండంగా మండుతోంది ఎండ. గడ్డిపోచ లేకుండా మాడి రుద్రభూమివోలె కనిపిస్తున్నది నేల. నిప్పులా మండుతున్న ఎండలో నుంచి నడిచిపోతున్నాను.నా శరీరంలో సర్వశక్తులను ఎండ ఓడ్చివేసింది. దాహబాధకు శరీరమంతా నీరసంగా ఉంది. ఎక్కడా నీటి జాడ కనిపించలేదు. దప్పి తప్ప నాకు. " ఎంత కోపముంది".

వేరే సంగతి స్మృతిలో లేదు. దూరాన పచ్చ చెట్ల కింద ఓ ఊరు కనిపించింది. పచ్చని చెట్లను. మనుష్యుల ఇళ్ళను చూడటంతోనే నీరు త్రాగినట్టె కొత్త ప్రాణం వచ్చింది. నాకు ఊళ్ళోకి పోయి ఒక ఇంటి ముందు ఆగి 'దాహం' అని అరిచాను.

"ఏ ఊరు మీది?"

మొదలు అడిగాడు ఆయన ! దాహం కన్నా అది ముఖ్యవసరమైనట్టు – దాహ బాధతో ఊరు, పేరు చెప్ప బుద్ధి పుట్టలేదు నాకు నేను మాట్లాడలేదు.

ఆయన అట్లాగే నిలబడ్డాడు. పేరు చెప్పంది నీళ్ళు పోయనన్నట్లు, ఆయన అట్లా నిలబడడం నాకు బాగుండలేదు. కొంచెం సేపు నిలబడి ఇంకొంక ఇంటికి పోయాను.

"ఎవరు మీరు?"

మళ్ళీ అదే ప్రశ్న

మళ్ళీ అదే ప్రశ్న వినడం నాకు బాగుండలేదు. కొంచెం కోపం వచ్చింది.

"నాకు దాహం వేస్తోంది" అన్నాను.

"ఎవరంటే మాట్లాడవెందుకు?

"ఎవరైతే ఏమిటయ్యా .... నీళ్ళు ఇయ్యటానికి ?"

"ఎవరైంది చెప్పకూడదా?"

"దాహానికి ఎవరైతే ఏమిటి?"

"ఎవరని అడిగితే ఇంత బాధ ఏమిటయ్యా?"

అక్కణ్ణించి ఇంకో ఇంటికి పోయాను.

"నీ పేరేమిటి?"

మళ్ళీ అదే ప్రశ్న, నాకు మరీ కోపం వచ్చింది.

"ఎవరైతే ఏముంది?"

"కాదు ఏం పేరు?"

"ఏదో ఒక పేరు"

"ఏమిటయ్యా – చెబుదూ"?

"అబ్బా ! పేరు ! పేరు! ఏ పేరైతే ఏ ముంది?"

" అంత విసుగు ఎందుకయ్యా?"

"నీరు ..... నీరు.... అని ప్రాణాలు వదులుతున్నవాణ్ణి పేరు .... పేరు .... అని ఏడ్పిస్తారేమిటి"?

కోపంతో ఊరు దాటి పోయాను. ఊరు దాటిన వెనుక నా తెలివి తక్కువతనము, తొందర పాటు మీద నాకు కోపం వచ్చింది. ఎందుకంటే ఊరు పోయి అడవి వచ్చింది. అడవిలో నీళ్ళు ఎక్కడ దొరుకుతాయి? ఊరు పేరు అక్కర లేకున్నా పొదలు, తీగెలు నీళ్ళు ఇచ్చేవి కావు. ఏమి చేయాలో నాకేమీ తోచలేదు. పిచ్చివాడి మోస్తరు అట్టాగే పోతున్నాను. నా శరీరం నావశం తప్ప

సాగింది. నాకాళ్ళు తడబడ సాగాయి. మృత్యువు ముంచుకొస్తున్నట్లు కళ్ళు చీకట్లు కమ్మసాగాయి. దాహంతో అడవి మధ్య చచ్చి పోతానేమోనని భయం వేయసాగింది. ఇంతలో హఠాత్తుగా ఓ చిన్న వాగు ఎదురైంది. నా విగత జీవాలు వాగు రూపంలో ప్రత్యక్షమైనట్లు పొంగి పోయాను.

వాగులో బాటసారులు ఓ చెలమ తోడి ఉంచారు. చెలమలోకి తల వంచి అమృతం తాగినట్లు ఆ నీరంతా త్రాగేశాను. దాహానికి నీరు దొరికినందుకు నాకు ఎంతో ఆనందమైంది. నీరు తాగుతూ తాగుతూ నాకు ప్రాణదానం చేసిన ఆ మూగ తల్లికి కోటి నమస్కారాలు చేశాను.

కాని అన్నిటికన్నా నాకు మహా ఆనందం కలిగించిన విషయమేమింటే, ఆ చెలమ నా ఊరు, పేరు గూర్చి ప్రశ్నలు వేయలేదని. ఇది ఏదో అసాధారణ విషయమని నాలో నేను అలౌకికానందంతో పొంగి పోయాను"..

### 3. "ఊరు–అడవి" కథా శిల్పాన్ని రాయండి?

**జవాబు:**

శిల్పం అంటే కథకుడు ప్రదర్శించే కళానైపుణ్యం. కథను నడిపించే విధానం, ఒక అమరిక, అల్లికనే శిల్పం. కథలు రెండు రకాలు.

1. లీనియర్ కథలు ఉదా : రామాయణం
2. నాన్ లీనియర్ కథలు. ఉదా : మహాభారతం

కథలను పుట్టుక నుండి చావు దాకా చెప్తే పాఠకునికి ఆసక్తి కలగకపోవచ్చు. కనుక ఒక్కోసారి కథ మధ్యలో నుండి ఎత్తుకుని కొంత ముందటి కథ చెప్పి, మళ్ళీ ఇప్పటికి తీసుకొచ్చి, కథ జరిగిన తీరు చెప్తే ఆసక్తిగా ఉంటుంది. అంటే ఫ్లాష్‌బాక్ టెక్నిక్ కొన్ని కథలు మొత్తం సంభాషణలతో నడిచే టెక్నిక్‌తో ఉంటాయి. ఉత్తరాల ద్వారా, డైరీలోని పేజీల రూపంలో, జ్ఞాపకాలు, అనుభవాలు చెప్తున్నట్లు కథను నడుపొచ్చు. ఇవన్నీ పాతపద్ధతులు, ఇప్పుడు కొత్తగా చెప్పడానికి ప్రయత్నించాలి.

కథను ప్రతీకాత్మకంగా చెప్తూ కొంత సస్పెన్స్‌ని పాటించాలి.రచయిత ఏం చెప్పాలనుకున్నా పాత్రల, సంఘటనల ద్వారానే చెప్పించాలి కాని కథకుడు స్వయంగా వ్యాఖ్యానించకూడదు. రాసే ప్రతి కథ ఏదో సందేశాన్ని, మార్పును పాఠకుడిలో కలిగించాలి కాని ఉపన్యాసం ఇవ్వకూడదు. కథ చదివిన తర్వాత పాఠకుడిలో ఆలోచన మొదలవ్వాలి.

'ఊరు – అడవి' కథ సరళంగా ఉండి, కాలానుగుణంగా చెప్తూ పోయినా ఆసక్తిగా ఉంటుంది. కథలో దాహాన్ని వర్ణిస్తే, చదువుతున్న పాఠకుడికి కూడా దాహం అయి, చివరికి ఆ దాహం తీరి ప్రకృతి పట్ల ఒక కృతజ్ఞత భావం మనసులో నిండిపోతుంది.

కథల్లో పాఠకుడు కూడా సంచరించేటట్టు కొంత ఖాళీని వదలాలి. ఇక్కడ రచయిత ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ఖాళీలను పాఠకుడే తన వివేచనతో పూరించుకుంటాడు. ఈ కథను మరోసారి చదివితే అర్థమవుతుంది. "ఎవరు మీరు?" అని గ్రామస్తుడు వేసిన ప్రశ్నకు కథకుడు సమాధానాన్ని దాటవేస్తాడు. ఈ ప్రశ్న మీరు 'ఏ ఊరు వారని, ఏ కులస్తులని, ఏ మతస్తులని, ఏ హోదాలో ఉన్నారని అడుగుతుంది. ఇక్కడ రచయిత కావాలనీ ఖాళీ వదలడంతో, సమాధానం పాఠకుడు తన పరిణితిని బట్టిఊహించుకుంటాడు. కథ సూచన ప్రాయంగా, ధ్వని ప్రధానంగా, వ్యంగ్యంతో నడవాలి. అలాంటి కథలే స్థల, కాలాలను దాటుకుని నిలబడుతాయి.

'ఊరు – అడవి' కథ ధ్వని ప్రదానమైంది. పంచభూతాల ముందు అందరూ సమానమనే ధ్వని తొంగిచూస్తుంది. ప్రకృతి అందరిని సమాన దృష్టితో చూస్తుందని రచయిత ధ్వన్యాత్మకంగా చెప్పాడు. ఊరు కన్నా అడవే నయం అనే ధ్వని ఉంది ఈ కథలో ! ఏ ప్రశ్నలు అడగని వాగు అనే మూగతల్లికి కోటి నమస్కారాలు' అని ముగించడంలో గొప్ప తాత్త్వికత ఉంది.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. "ఊరు– అడవి" కథానికలో సన్నివేశాలు, సంఘటనలు వివరించండి?**

**జవాబు:**

సన్నివేశాలు, సంఘటనలు కథ వేగాన్ని పెంచి, కథను మలుపు తిప్పి, ఉత్కంఠను కలిగించి, పాఠకునిలో ఆసక్తిని కూడా పెంచుతాయి. దీనికి నాటకీయ శిల్పం బాగా ఉపయోగపడుతుంది. సన్నివేశాలు, సంఘటనలు ఒకటి కావు. వేర్వేరు ఒక రైతు పొలం దున్నుతున్నాడు. ఇది సన్నివేశం అనుకోకుండా నాగలి దున్నుతున్న ఎద్దు నోట్లో నురగలు కక్కుకుంటూ పొలంలోనే కూలి పోయింది. ఇది సంఘటన. ఏ సన్నివేశంలో ఏ సంఘటనను కూర్చాలో రచయితకు అవగాహన లేకపోతే ఔచిత్యం దెబ్బతిని కథ వాస్తవానికి దూరం అవుతుంది.

'ఊరు – అడవి' కథలో కథకుడు ఎండలో దాహంతో బాధపడుతూ వెళ్లడం సన్నివేశం. తన వ్యక్తిగత వివరాలు చెప్పకపోతే నీళ్ళివ్వకపోవడం సంఘటన. ఈ సన్నివేశం నుండి ఒక సంఘటనను పుట్టించి కథ ముందుకు నడిపిస్తాడు కథకుడు. కార్యకరణ సంబంధం కుదరాలి. ఇందుకు మంచి ఉదాహరణ 'ఏడుచేపల కథ'.

**వర్ణనలు :**

ప్రకృతి, పాత్రల, సన్నివేశాల వర్ణన కథలో పరిమితంగా చేయాలి. వర్ణన అనేది గురి తప్పిన బాణంలా ఉండకూడదు. 'ఊరు – అడవి' కథ మిట్టమధ్యాహ్నం మండుతున్న ఎండలో దాహంతో ఆయాసపడుతున్న వ్యక్తి వర్ణనతో, నాలుగు వాక్యాల్లోనే కథకుడు సృష్టిస్తాడు.

---

**2. "ఊరు– అడవి" నామౌచిత్యం, సంభాషణలు తెలపండి?**

**జవాబు:**

కథ రాయకముందే కొందరు పేరు పెడితే, మరికొందరు కథ రాశాక కథకు తగ్గ పేరు పెడతారు. కథకు పేరు పెట్టడంలోనే కథకుడి గొప్పతనం తెలుస్తుంది.

విషయాన్ని, పాత్రలను సూచించేవి, సారాంశాన్ని తెలిపేవి. ఇలా చాలా పేర్లు ఉంటాయి. కవితాత్మకంగా కొన్ని, ఆలోచనలను రేకెత్తించేవి కొన్ని పేర్లుంటాయి. పేరు ఎలా పెట్టినా కథకు తగ్గపేరు ఉండాలి. అది చీకటి గదిలోకి వెలుతురు కిరణాన్ని పంపినట్లు, ఒక పెద్ద భవనానికి చిన్న కిటికీ తెరిచినట్లు ఉండాలి.

కథలో రూపం, సారం ఉండాలి. 'ఊరు – అడవి' కథలో తాగడానికి గుక్కెడు నీళ్ళు దొరుకుతాయని అనుకున్న ఊరిలో నీళ్ళు పుట్టలేదు. ఇక్కడ నీళ్ళెక్కడ దొరుకుతాయి? అనుకున్న అడవిలో నీళ్ళు దొరికాయి. అంటే ఊరు అడవిగా, అడవి ఊరుగా మారింది. ఈ కథ పేరే లోతుగా ఆలోచింపచేస్తుంది.

"గ్యారా కద్దూ బారా కొత్వాల్' – సురవరం ప్రతాపరెడ్డి, 'ఎర్రబుట్ట' – తాడిగిరి పోతరాజు, ' సంకరవిత్తులు' – పులుగు శ్రీనివాస్, 'జంగుబాయి' – గోపి భాగ్యలక్ష్మి, 'చీకటి' – అల్లం శేషగిరిరావు. ఈ కథల పేర్లను గమనించి, చదివి వాటిలో శిల్పం, భాష, పాత్రచిత్రణ, సంభాషణలు, సంఘటనలు, సన్నివేశాలు, ముగింపులను చర్చించండి.

**భాష :**

కథ ఏ భాషలో రాయాలో తెల్సుకోవడానికి పెద్ద గ్రంథాలు చదవక్కర లేదు. మనం రోజూ మాట్లాడే భాషలో రాయొచ్చు. ఎవరి భాషలో వాళ్ళు రాయడం ఇప్పుడు ట్రెండ్. 'గూగివాథియాంగో' అనే రచయిత తన సొంత భాషలో రాసి ప్రఖ్యాతి పొందాడు.

కొంతమంది కథారచయితలు మాండలికాల్లో రాస్తే ఇతర ప్రాంతాలవాళ్ళు చదవరనే భావనతో, సంభాషణలు మాండలికంలో రాసి, కథా కథనమంతా ప్రామాణిక భాషలో రాస్తున్నారు. కొంతమంది తెలంగాణేతర కవులు రాసిన కథలను తెలంగాణ పాఠకులు నెత్తికెత్తుకున్నట్లే, తెలంగాణ కవులు రాసిన కథలను ఇతర ప్రాంతాల పాఠకులు ఎందుకు చదవరని ప్రశ్నించి, కథాకథనం, సంభాషణలు అన్నీ తెలంగాణ తెలుగులోనే రాసిన అనేక మంది కవులున్నారు. రాయలసీమ కథా రచయితలు, తమ భాష ఇతర ప్రాంతాలకు మాండలికం అయినా, తమకు అది మాతృభాష అని, తమ ఆత్మగౌరవమని అని చెప్పారు. 'ఊరు–అడవి' కథలో ఒకటి, రెండు వాక్యాలు తప్ప మిగతా కథంతా సరళమైన తెలుగులో నడిచింది. కథ అన్ని ప్రాంతాల, వయసులవారు చదువుతారు కనుక సాధ్యమైనంత వరకు నిత్యజీవితంలో మాట్లాడే భాషను ఉపయోగించినపుడే కథకు జీవం కలుగుతుంది.

**సంభాషణలు :**

పాత్ర సామాజిక హోదా, వయసును బట్టి సంభాషణలుండాలి. జాతి, కుల, లింగ, మత,వర్గ స్థాయి భేదాలు సంభాషణలను ప్రభావితం చేస్తాయి. ఒక్కోసారి మౌనం కూడా సంభాషణలో భాగమవుతుంది. నిత్య జీవితంలో వ్యక్తులు మాట్లాడే పద్ధతి, కథలో పాత్రలు మాట్లాడే పద్ధతుల్లో ఏ మాత్రం తేడా ఉన్నా కథ దెబ్బతింటుంది. రైతు, రైతులానే, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, లాయర్, టీచర్, గ్రామపెద్ద, పనిమనిషి, విద్యార్థి, అమ్మ, నాన్న, అక్క, చెల్లి, అన్న, అత్త, మామ, మరదలు, వదిన.... ఇలా పాత్రలను బట్టి సంభాషణలుండాలి. సందర్భం, స్వభావం, కాలం బట్టి సంభాషణలు మారుతూ పాత్రోచిత భాష వాడాలి.

సంభాషణలు పాఠకుల్ని వేరే లోకానికి తీసుకెళ్తాయి. తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, కథతో కనెక్ట్ చేస్తాయి. అందుకే కొందరు కథకులు సంభాషణలతో మొదలు పెడితే, మరికొందరు పూర్తిగా సంభాషణలతోనే కథను నడిపిస్తారు. సంభాషిస్తున్నప్పుడు ఆయా పాత్రలు చేసే పనులను కూడా రాసినప్పుడు పాత్రలు మరబొమ్మల్లా కాకుండా, చైతన్యవంతమైన మనుషుల్లా కనిపిస్తాయి.

'ఊరు – అడవి' కథలో సంభాషణల ద్వారా కథ ముందుకు నడుస్తూనే పాఠకునికి కుతూహలం కలిగిస్తుంది. పాత్ర మాటలు పూర్తయిన తర్వాత, ఆ పాత్ర ఏం చేస్తుందో హావభావాలను చెప్పడం ద్వారా పాత్రలకు సజీవత్వం కలుగుతుంది.

ఏ ప్రాంతాల్లో ప్రజలు ఎలా మాట్లాడుతారో ఆ భాషపై రచయితకు పూర్తి అవగాహన ఉండాలి. తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో మాట్లాడే భాష, అలాగే విదేశాల్లోని భాషపై రచయితకు పట్టు ఉంటేనే పాత్రల చేత ఆయా భాషల్లో సంభాషణలు చెప్పించాలి. ఆయా ప్రాంతాల నుండి వచ్చిన కథలను చదవాలి. ప్రాంతీయ ముద్రలేని ఏ కథ గొప్ప కథ కాదు. కనుక రచయితకు నిశితమైన పరిశీలన అవసరం.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 1936లో ఎవరు 'కథానిక' అని పేరు పెట్టారు ________ (అ)

   (అ) ఇంద్రగంటి హనుచ్ఛాస్త్రి (ఆ) రామకృష్ణశర్మ

   (ఇ) వీరేశలింగం

2. 'కథానిక' అనే పదం ఈ ధాతువు నుండి పుట్టింది ________ (ఇ)

   (అ) భాష్ (ఆ) దృక్

   (ఇ) కథ్ (ఈ) పశ్య్

3. పొట్లపల్లి రామారావు రాసిన కథానిక ________ (ఆ)

   (అ) దిద్దుబాటు (ఆ) ఊరు – అడవి

   (ఇ) పాకుడు రాళ్ళు

4. వీటిల్లో కథానిక యొక్క ఒక లక్షణం ________ (అ)

   (అ) క్లుప్తత (ఆ) సాగదీత

   (ఇ) ఎక్కువ నిడివి (ఈ) పెద్ద కథ

5. అనుభూతి ఐక్యత దీని లక్షణం ________ (ఇ)

   (అ) నవల (ఆ) నాటకం

   (ఇ) కథానిక (ఈ) కవిత

# ఖాళీలను పూరించండి

1. వాగులో బాటసారులు ________ తోడి ఉంచారు.
2. ప్రాచీన కథల్లో ________ చుట్టూనే కథ ఉంటుంది.
3. కరుణ, అద్భుత రసాలను పోషించటం, ఆనందాన్ని కల్గించటం ' కథానిక లక్షణాలని ________పేర్కొంది.
4. కథకుడు కొంత కథను చెప్పి మరికొంత ________ వదలాలి.
5. సమకాలీన సమాజం ఎప్పుడూ ఏదో ________ రగిలిపోతుంటుంది.

<u>సమాధానాలు</u>

1) నీటి చెలమ
2) కథానాయకుని
3) అగ్నిపురాణం
4) పాఠకుని ఊహకు
5) సంఘర్షణలతో

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. పాత కథలు ఎలాంటి ఎత్తుగడతో ప్రారంభమవుతాయి?**

**జవాబు:**

"అనగనగా ఒక రాజు ....." లాంటి ఎత్తుగడలతో

**2. పి.వి. నరసింహారావు రాసిన కథపేరు ఏమిటి?**

**జవాబు:**

గొల్ల రామవ్వ

**3. ఒక్కోసారి కథ ఎలా నడిపించవచ్చు?**

**జవాబు:**

పేరు పెట్టకుండా

**4. శిల్పం అంటే ఏమిటి?**

**జవాబు:**

కథకుడు ప్రదర్శించే కళా నైపుణ్యం

**5. 'ఊరు – అడవి' కథ ఏవిధంగా రాసిన కథ ?**

**జవాబు:**

ఉత్తమ పురుష (First person) లో రాసిన కథ

**6. కథకు వెలుపల ఉండి కథ నడిపే పద్ధతిని ఏమంటారు?**

**జవాబు:**

సర్వసాక్షి కథనం (Third person)

## 4. జీవిత చరిత్ర

తెలుగు సాహిత్యంలో భిన్న సాహితీ ప్రక్రియలు సాహిత్యంలోని వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి. నాటిక, కథానిక, నవల, జీవిత చరిత్ర స్వీయ చరిత్ర, గల్పిక, వచన కవిత మొదలైన సాహితీ ప్రక్రియలన్ని తెలుగు సాహిత్యంలో స్థిరపడ్డాయి.

ఇలాంటి ప్రక్రియల్లో జీవిత చరిత్ర ఒకటి తెలుగు సమాజంలో వచ్చిన రాజకీయ, ఆర్థిక, మార్పులు, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో విశేష ప్రభావాన్ని చూపాయి. ఆ సమాజంలో నుండి ఎదిగిన వ్యక్తుల జీవితం ఇతరులకు మార్గదర్శనం అయినపుడు అది సాహిత్యంగా మారి, 'జీవిత చరిత్ర'లు అనే ప్రక్రియకు పునాది పడింది. జీవితచరిత్రల రచన 19వ శతాబ్దంలో ప్రారంభమైంది.

**నిర్వచనం**

1. వ్యక్తిలోని గుణగణాలను లోతుగా తరచి చూసి ఒక మాలికలాగా తయారు చేయాలి. దానికి ఒక రూపం వచ్చి అది అందరి దృష్టిని ఆకర్షిస్తుంది". – చిలకమర్తి
2. ఒక వ్యక్తి జీవిత సంగ్రహాన్ని జీవిత చరిత్ర" అంటారు.

అనేక రంగాల్లో పనిచేస్తూ సమాజం మీద ప్రభావం చూపే వ్యక్తుల జీవితాలు అక్షరబద్ధమైతే అది జీవిత చరిత్రగామారుతుంది. చారిత్రక, సాంస్కృతిక, వైజ్ఞానిక, సామాజిక, కళారంగాల్లో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తుల జీవితాలను తెలిపే రచనలు జీవిత చరిత్రలు.

**లక్షణాలు**

1. చరిత్రకు ఉండే సత్యకథనం, సాహిత్యానికి ఉండే రమణీయ వచనం కలిపి పాఠకులకు అనుభూతిని, ఉపదేశాన్నిఇవ్వగలిగేవిగా ఉండాలి.
2. జీవిత చరిత్రలు ఆసక్తికరంగా, స్ఫూర్తిదాయకంగా ఉండాలి.
3. ఏదైనా ఒక రంగంలో ప్రసిద్ధులైన వ్యక్తుల జీవితాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
4. భాష అత్యంత సరళంగా ఉండాలి.
5. సామాన్య పాఠకులకు అర్థమయ్యే విధంగా ఉండాలి. ప్రేరణ అందించే విధంగా ఉండాలి.
6. వ్యక్తి కీలక విషయాలను నిక్షిప్తం చేయాలి.
7. మంచి ప్రారంభం, ముగింపు ఉండాలి.
8. ఊహలు, కల్పనలు ఉండకూడదు.
9. వాస్తవిక అంశాలు ఉండాలి.
10. సరళమైన వచనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**వికాసం :**

ఆంగ్లంలో జీవిత చరిత్రను 'బయోగ్రఫీ' అంటారు.

"గొప్పవ్యక్తుల జీవిత చరిత్రలు సమాజ వికాసానికి దోహదం చేస్తాయి." – థామస్ కార్‌లైల్

ఐరోపా వలస పాలకులు వచ్చి మన దేశంలో అచ్చు యంత్రాన్ని పరిచయం చేశారు. బెంగాల్‌లోని క్రైస్తవ మిషనరీలు అనేక భారతీయ భాషల్లో ముద్రణా యంత్రాలను ఏర్పాటు చేసి బైబిల్ అనువాదాలను ముద్రించారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రసిద్ధులు అచ్చుయంత్రం ప్రాముఖ్యతను గుర్తించి, ముద్రాక్షరశాలలను ఏర్పాటు చేశారు.

తెలుగునాట గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో అనేక మంది రచయితలు అనేక ప్రక్రియల్లో రచనలు ప్రారంభించగా, అందులో భాగంగా జీవిత చరిత్ర ఆధునిక ప్రక్రియగా మొదలైంది.

తెలుగు సాహిత్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు రాజారామ్ మోహన్ రాయ్ జీవిత చరిత్రను రాశారు. 'విక్టోరియా మహారాణి జీవిత చరిత్ర', 'జీసస్ చరిత్ర', 'గౌతమ బుద్ధుడు', 'గురుగోవింద్ సింగ్', మొదలైన జీవిత చరిత్రలు వచ్చాయి. వడ్లమూడి వెంకటరత్నం దయానంద్ జీవిత చరిత్రను రాశారు. విజ్ఞాన చంద్రికా మండలి వారు 'అబ్రహాం లింకన్, అశోకుడు, చంద్రగుప్తుడు, శివాజీ" మొదలైన వారి జీవిత చరిత్రలను ప్రచురించారు.

ఆంధ్ర భాషాభివర్ధిని సంఘం వారు రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వంటి మహనీయుల జీవితచరిత్రలను ప్రచురించారు.

జాతీయోద్యకారుల జీవిత చరిత్రలు కూడా వెలువడ్డాయి. బులుసు వెంకటేశ్వర్లు, రామతీర్థ, వివేకానందుడు జీవిత చరిత్రలను రామకృష్ణమఠం వారు ప్రచురించారు. గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు గాంధీజీ, ఆచార్యరంగా, నార్ల వెంకటేశ్వరరావు, చలం వంటి అనేక మంది ప్రముఖుల జీవిత చరిత్రలను గ్రంథస్థం చేశారు. కట్టమంచి రామలింగా రెడ్డిగారు, ఏడిద కామేశ్వరరావు, ఆచార్య కృపలానీ, అరుణా అసఫ్ అలీ, జీవిత చరిత్రలను వీరు రచించారు. రాఘవశాస్త్రిగారు సర్దార్ వల్లభాయ్ పటేల్, విజయ లక్ష్మీ పండిత్ మొదలైన వారి జీవిత చరిత్రలను రచించారు.

నిడదవోలు వెంకట్రావుగారు చిన్నయసూరి జీవిత చరిత్రను, రాళ్ళపల్లివారు వేమన, వేటూరి ప్రభాకరశాస్త్రి గారు శృంగార శ్రీనాథము, చిలుకూరి వీరభద్రరావుగారు తిక్కన సోమయాజి, లక్ష్మీకాంత శాస్త్రిగారు తిరుపతి వెంకట కవుల జీవిత చరిత్ర, శ్రీ ముదిగంటి జగన్నాథ శాస్త్రి గారు వినాయక సావర్కార్ జీవిత చరిత్రను రచించారు.

చాగంటి శేషయ్య 'ఆంధ్రకవి తరంగిణి' పేరుతో కవిజీవితాలను 13 సంపుటాలుగా రచించారు. తిరుపతి వెంకట కవుల బుద్ధ చరిత్ర, దుబ్బాక రాజశేఖర శతావధాని రాణా ప్రతాప్‌సింగ్ చరిత్ర, గడియారం వేంకట శేషశాస్త్రి శివభారతం, ముదిగొండ వీరభద్రమూర్తి ఆంధ్రకేసరి, కొండవీటి కవి నెహ్రూ చరిత్ర, జాషువా ఏసుక్రీస్తు మొదలైన జీవిత చరిత్రలు పద్యరూపంలో లభిస్తున్నాయి.

బండారు అచ్చమాంబగారు 1901లో రచించిన 'అబలా సచ్చరిత్ర రత్నమాల' మహిళల జీవిత రేఖలను పరిచయం చేసింది. ఉన్నవ లక్ష్మీనారాయణ 'అక్బర్ చరిత్ర (1908) ' రాశారు.

తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రిక స్థాపించడానికి ప్రోత్సహించిన ఆనాటి హైద్రాబాద్ పోలీస్ కమీషనర్ 'రాజ బహదూర్ వెంకట రామిరెడ్డి' జీవిత చరిత్రను రాశారు.

హైద్రాబాద్‌కి చెందిన ఎం.ఎల్. నరసింహారావు జయప్రకాశ్ నారాయణ్, స్వామీ రామానంద తీర్థ, పి.వి.నరసింహారావు వంటి ప్రసిద్ధుల జీవిత చరిత్రలను రాశారు.

తెలంగాణాలో ఉర్దూ అధికార భాషగా ఉండి, తెలుగుకు ఆదరణ తగ్గడంతో, కొన్ని సాంస్కృతిక సంస్థలు, గ్రంథమాలలు స్వచ్ఛందంగా ప్రచురణలు నిర్వహించాయి. వెల్దుర్తి మాణిక్యరావు సంపాదకులుగా ఉన్న అణాగ్రంథమాల వైవిధ్య భరితమైన జీవిత చరిత్రలను ప్రచురించింది. వీర సావర్కార్, జవహర్‌లాల్‌నెహ్రూ, ఎం.ఎన్. రాయ్, సుభాష్ చంద్రబోస్‌ల జీవితచరిత్రలను ప్రచురించారు. బహుభాషవేత్త బూర్గుల రామకృష్ణారావు చరిత్రను ఉమ్మెత్తల కేశవరావు ఉత్తమంగా రచన చేశారు.

హైద్రాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురించిన డా.బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్రలను బి. విజయభారతి గారు తెలుగులోకి అనువాదం చేశారు.

స్త్రీల జీవిత చరిత్రల్లో కొండపల్లి కోటేశ్వరమ్మ రాసిన 'నిర్జనవారధి', శ్రీరాం.వి ఆంగ్లంలో రాసిన బెంగుళూరు నాగరత్నమ్మ జీవిత చరిత్రను తెలుగులోకి టి. పద్మిని అనువదించారు. సాహిత్య విమర్శకులు కె.వి. రమణారెడ్డి 'మహోదయం' పేరుతో గురజాడ

అప్పారావు జీవితం, సాహిత్యాలను చర్చించారు. రచయిత, కవులతో పాటు జీవిత చరిత్ర రచనలో కొన్ని సంస్థలు ప్రోత్సాహాన్ని అందించాయి. కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడమీలు, తెలుగు అకాడమీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లాంటి సంస్థలు జీవితచరిత్ర రచనలను ప్రోత్సహించాయి. కేంద్ర సాహిత్య అకాడమీ 'భారతీయ సాహిత్య నిర్మాతలు' పేరుతో భారతీయ భాషల సాహితీ ప్రముఖుల జీవిత చరిత్రలను సమగ్రంగా పరిచయం చేసింది.

తెలుగు విశ్వవిద్యాలయం 30 సంవత్సరాల క్రితం తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలు, 2012లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా కొందరి జీవిత చరిత్రలను ప్రచురించింది. 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖుల జీవిత చరిత్రలను తెలుగు అకాడమి ప్రచురించింది.

**జీవిత చరిత్ర రచనకు పాటించాల్సిన మెళకువలు**

1. వ్యక్తి జీవితాన్ని సాధ్యమైనంత విశ్వసనీయంగా చిత్రించాలి.
2. జీవిత చరిత్రకారుడిగా మాత్రమే కాకుండా చిత్రకారుడిగా పనిచేయాలి.
3. మహనీయుల జీవితాల నుంచి విద్యార్థులు స్ఫూర్తిని పొందే విధంగా రాయాలి.
4. దేశం కోసం, ప్రజల కోసం జీవితాలను అంకితం చేసినవారి గురించి రాయాలి.
5. యథార్థమైన, వాస్తవిక విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
6. సమకాలీన సామాజిక పరిస్థితులు ప్రతిబింబించాలి.
7. శైలి ఆసక్తికరంగా, సరళంగా, స్పష్టంగా ఉండాలి.
8. భావితరాల వారికి మార్గదర్శకంగా ఉండాలి. అవసరమైన అతిశయోక్తులు ఉండకూడదు.
9. జీవిత చరిత్ర నిర్మాణం వ్యాస రూపంలోనో, వచనరూపంలోనో ఉండడం ముఖ్యలక్షణం.

జానుమద్ది హనుమచ్ఛాస్త్రి సి.పి.బ్రౌన్ జీవిత చరిత్రను రచించాడు. సి.పి. బ్రౌన్ తెలుగు సాహిత్యానికి విశేషసేవ చేసిన ఆంగ్లేయుడు. తెలుగు భాషా సాహిత్యాలను, తెలుగు ప్రజలను, చరిత్రను మనసారా ఇష్టపడి, అమూల్యమైన రాతప్రతులను, తాళపత్రాలను సేకరించి, గ్రంథ పరిష్కరణ చేశాడు.నిఘంటు నిర్మాణంలోను అందరికి మార్గదర్శకుడైనాడు.

సి.పి.బ్రౌన్ జీవిత చరిత్ర చాలా అరుదైన గ్రంథంగా చెప్పవచ్చు. ఇందులో ఎక్కడా అవాస్తవాలు చిత్రించలేదు. మొదట వంశం, జననం. విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితం, లండన్ జీవితం, గ్రంథసేకరణ, పరిష్కరణ లేఖలు, నిఘంటువులు, ముఖ్యమైన రచనలు, తెలుగు ప్రజలతో సంబంధం, కడపతో అనుభంధం. వ్యక్తి, వ్యక్తిత్వం లాంటి జీవితచరిత్ర నిర్మాణ సూత్రాలను పాటించిన గ్రంథంగా చెప్పవచ్చు.

ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. తాత్త్విక, మత సంబంధ విషయాలతో పాటు గ్రీకు, లాటిన్ భాషల్లో పండితుడు. సంఘ సేవాభిలాష కలిగినవాడు. 1820 ఆగస్ట్‌లో కడపలో ఉద్యోగాన్ని ప్రారంభించాడు. 1821 లో అక్కడ రెండు పాఠశాలలు ప్రారంభించి ఉచిత చదువు, వసతి కల్పించాడు. ఉద్యోగరిత్యా మచిలీపట్నం వచ్చి, అక్కడ కూడా పాఠశాలలు స్థాపించాడు. బ్రౌన్ తెలుగు సాహితీ అధ్యయనం కొనసాగించాడు.చాలా మంది నిరుత్సాహపరిచినా పట్టుదలతో తెలుగు భాష నేర్చుకున్నాడు. ఆ పట్టుదల వలనే తెలుగు సాహిత్య సముద్ధరణ జరిగింది. వేమన పద్యాలను దాదాపు 3000 సేకరించి, 1215 పద్యాలను ఆంగ్లంలోకి అనువదించాడు. కడపలో పెద్ద బంగళా కొని 15, 20 పండితులతో కలిసి "తెలుగు సాహిత్య సముద్ధరణ మహాయజ్ఞం' చేశాడు.

సొంత గ్రంథాలయం ఏర్పాటు చేసి, ప్రాచీన గ్రంథాలకు వ్యాఖ్యానాలు రాయించాడు. తెలుగు ఇంగ్లీషు నిఘంటువు తయారు చేశాడు. మద్రాస్ లిటరరీ సొసైటీ వారికి తన గ్రంథాలయం నుండి 2440 రాతప్రతులను బహూకరించాడు. బ్రౌన్ ఇచ్చిన గ్రంథాలే నేటి మద్రాస్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరికి మూలాధారాలు. చరిత్రరాత ప్రతులను సేకరించాడువెంకంజీ కైఫియత్తులను సేకరించి శుద్ధప్రతులను తయారు చేయించాడు. ఇవి చరిత్ర రచనకు మూలాధారాలు.

ఈ కాలంలో బ్రౌన్ అస్వస్థతకు గురికావడంతో లండన్ వెళ్ళి పోయి, అక్కడ కూడా తెలుగుసాహిత్య ఉద్ధరణకు కృషి చేశాడు. నిఘంటువులు, వ్యాకరణాన్ని రాశాడు. 86 సం॥ల వయసులో వీలునామా రాశాడు.

తెలుగులో లేఖా సాహిత్యానికి మూల పురుషుడు బ్రౌన్, సాహిత్య రచనలే కాక, ఎన్నో విషయాలు వ్యాసాలుగా రాశాడు. తెలుగు ప్రజల జీవితంలో కలిసిపోయిన సారస్వతమూర్తి బ్రౌన్ స్మారకార్థం కడపలో జానుమద్ది హనుమచ్ఛాస్త్రి గ్రంథాలయం నెలకొల్పాడు.

డి. రామలింగం గారు ఆంధ్ర పితామహుడు "మాడపాటి హనుమంతరావు' జీవిత చరిత్ర రాశారు. హైద్రాబాద్ సంస్థానంలో నిజాం కర్కశపాలనలో తెలంగాణ ప్రజల్ని చైతన్యవంతులుగా చేశారు. తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు సంస్కృతి వికాసానికి కృషి చేశాడు. ఎన్నో చేదు అనుభవాలు, ఒడిదుడుకులను చవి చూశాడు. సమాస్తాగా జీవితాన్ని ప్రారంభించి, వకీలుగా స్థిరపడి, స్వశక్తిపై అభివృద్ధిలోకి వచ్చాడు.

ఆంధ్రోద్యమం, స్త్రీ విద్య, గ్రంథాలయోద్యమం, శాసనాల సేకరణ, అస్పృశ్యతా నివారణ, వితంతు వివాహాలు, సహపంక్తి భోజనాలు, పరిపాలనా రంగంలో కూడా ప్రత్యేక ముద్రను వేశాడు.నిరంతర కృషి, కర్తవ్య దీక్ష, కార్యదక్షత కలిగి ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయ వంతంగా పూర్తి చేసేవాడు.

మాడపాటి హనుమంతరావు ఉత్తమ రచయిత, కవి, సాహిత్య ప్రియుడు, చరిత్ర పరిశోధకుడు, ఇతర భాషా సాహిత్యాన్ని తెనిగించిన అనువాదకుడు. ఒక్క మాటలో మరువరాని మహామనిషి.

అన్నిదేశాల్లో, కాలాల్లో ఎందరో నాయకులున్నా, ప్రజల అభ్యుదయాన్ని లక్ష్యంగా చేసుకుని, దేశం కొరకు పాటుపడే త్యాగ మూర్తులు కొందరే ఉంటారు. వారి జీవితాలు ఆదర్శనీయాలు, వారిలో ఒకడు మాడపాటి ఆయన జీవితం, అనుభవం, సాహిత్య జీవితం, రాజకీయ జీవితం, ప్రజాజీవితం స్ఫూర్తిదాయకం.

➢ 'మహావ్యక్తుల జీవిత చరిత్రలు మానవజాతికి మహోపదేశకాలు" – ఫౌలర్

'మా అమ్మ బోయి రత్నమ్మ' పేరుతో విజయభారతి, టి.ఎన్.సదాలక్ష్మి గురించి "నేనే బలాన్ని" పేరుతో గోగు శ్యామల రాసినవి మహిళల జీవిత చరిత్రల్లో చెప్పుకోదగ్గవి.

13 సం॥ల పదకొండు నెలల ప్రాయంలోనే ఎంతో సాహసంతో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలావత్ పూర్ణ జీవిత చరిత్ర విశేషమైంది. అపర్ణతోట మొదట ఆంగ్లంలో 'పూర్ణ' పేరిట రచించింది. ఆ తర్వాత తెలుగులో అనువాదమైంది.

స్వర్ణకిలారి 'లిప్తకాల స్వప్నం' కూడా పాఠకాదరణ పొందింది.

ఈ పాఠం చదివిన విద్యార్థులందరు తమ చుట్టూ ఉన్న గొప్పవ్యక్తుల జీవితాలను అధ్యయనం చేసి, జీవిత చరిత్రగా రాయొచ్చు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'జీవిత చరిత్ర'లు నిర్వచనం, లక్షణాలు తెలపండి?**

**జవాబు:**

తెలుగు సాహిత్యంలో భిన్న సాహితీ ప్రక్రియలు సాహిత్యంలోని వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తాయి. నాటిక, కథానిక, నవల, జీవిత చరిత్ర స్వీయ చరిత్ర, గల్పిక, వచన కవిత మొదలైన సాహితీ ప్రక్రియలన్ని తెలుగు సాహిత్యంలో స్థిరపడ్డాయి.

ఇలాంటి ప్రక్రియల్లో జీవిత చరిత్ర ఒకటి తెలుగు సమాజంలో వచ్చిన రాజకీయ, ఆర్థిక, మార్పులు, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో విశేష ప్రభావాన్ని చూపాయి. ఆ సమాజంలో నుండి ఎదిగిన వ్యక్తుల జీవితం ఇతరులకు మార్గదర్శనం అయినపుడు అది సాహిత్యంగా మారి, 'జీవిత చరిత్ర'లు అనే ప్రక్రియకు పునాది పడింది. జీవితచరిత్రల రచన 19వ శతాబ్ధంలో ప్రారంభమైంది.

**నిర్వచనం**

1. వ్యక్తిలోని గుణగణాలను లోతుగా తరచి చూసి ఒక మాలికలాగా తయారు చేయాలి. దానికి ఒక రూపం వచ్చి అది అందరి దృష్టిని ఆకర్షిస్తుంది". – చిలకమర్తి
2. ఒక వ్యక్తి జీవిత సంగ్రహాన్ని జీవిత చరిత్ర" అంటారు.

అనేక రంగాల్లో పనిచేస్తూ సమాజం మీద ప్రభావం చూపే వ్యక్తుల జీవితాలు అక్షరబద్ధమైతే అది జీవిత చరిత్రగామారుతుంది. చారిత్రక, సాంస్కృతిక, వైజ్ఞానిక, సామాజిక, కళారంగాల్లో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తుల జీవితాలను తెలిపే రచనలు జీవిత చరిత్రలు.

**లక్షణాలు**

1. చరిత్రకు ఉండే సత్యకథనం, సాహిత్యానికి ఉండే రమణీయ వచనం కలిపి పాఠకులకు అనుభూతిని, ఉపదేశాన్నిఇవ్వగలిగేవిగా ఉండాలి.
2. జీవిత చరిత్రలు ఆసక్తికరంగా, స్ఫూర్తిదాయకంగా ఉండాలి.
3. ఏదైనా ఒక రంగంలో ప్రసిద్ధులైన వ్యక్తుల జీవితాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
4. భాష అత్యంత సరళంగా ఉండాలి.
5. సామాన్య పాఠకులకు అర్థమయ్యే విధంగా ఉండాలి. ప్రేరణ అందించే విధంగా ఉండాలి.
6. వ్యక్తి కీలక విషయాలను నిక్షిప్తం చేయాలి.
7. మంచి ప్రారంభం, ముగింపు ఉండాలి.
8. ఊహలు, కల్పనలు ఉండకూడదు.
9. వాస్తవిక అంశాలు ఉండాలి.
10. సరళమైన వచనశైలికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**2. జీవిత చరిత్రలు రాయడానికి పాటించాల్సిన మెళకువలు రాయండి?**

**జవాబు:**

1. వ్యక్తి జీవితాన్ని సాధ్యమైనంత విశ్వసనీయంగా చిత్రించాలి.
2. జీవిత చరిత్రకారుడిగా మాత్రమే కాకుండా చిత్రకారుడిగా పనిచేయాలి.
3. మహనీయుల జీవితాల నుంచి విద్యార్థులు స్ఫూర్తిని పొందే విధంగా రాయాలి.
4. దేశం కోసం, ప్రజల కోసం జీవితాలను అంకితం చేసినవారి గురించి రాయాలి.
5. యథార్థమైన, వాస్తవిక విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.
6. సమకాలీన సామాజిక పరిస్థితులు ప్రతిబింబించాలి.
7. శైలి ఆసక్తికరంగా, సరళంగా, స్పష్టంగా ఉండాలి.
8. భావితరాల వారికి మార్గదర్శకంగా ఉండాలి. అవసరమైన అతిశయోక్తులు ఉండకూడదు.
9. జీవిత చరిత్ర నిర్మాణం వ్యాస రూపంలోనో, వచనరూపంలోనో ఉండడం ముఖ్యలక్షణం.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. 'జీవిత చరిత్రలు – వికాసం గూర్చి తెలపండి?**

**జవాబు:**

ఆంగ్లంలో జీవిత చరిత్రను 'బయోగ్రఫీ' అంటారు.

"గొప్పవ్యక్తుల జీవిత చరిత్రలు సమాజ వికాసానికి దోహదం చేస్తాయి." – థామస్ కార్‌లైల్

ఐరోపా వలస పాలకులు వచ్చి మన దేశంలో అచ్చు యంత్రాన్ని పరిచయం చేశారు. బెంగాల్‌లోని క్రైస్తవ మిషనరీలు అనేక భారతీయ భాషల్లో ముద్రణా యంత్రాలను ఏర్పాటు చేసి బైబిల్ అనువాదాలను ముద్రించారు. మద్రాస్ రాష్ట్రంలో తెలుగు ప్రసిద్ధులు అచ్చుయంత్రం ప్రాముఖ్యతను గుర్తించి, ముద్రాక్షరశాలలను ఏర్పాటు చేశారు.

తెలుగునాట గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో అనేక మంది రచయితలు అనేక ప్రక్రియల్లో రచనలు ప్రారంభించగా, అందులో భాగంగా జీవిత చరిత్ర ఆధునిక ప్రక్రియగా మొదలైంది.

తెలుగు సాహిత్యంలో కందుకూరి వీరేశలింగం పంతులు రాజారామ్ మోహన్ రాయ్ జీవిత చరిత్రను రాశారు. 'విక్టోరియా మహారాణి జీవిత చరిత్ర', 'జీసస్ చరిత్ర', 'గౌతమ బుద్ధుడు', 'గురుగోవింద్ సింగ్', మొదలైన జీవిత చరిత్రలు వచ్చాయి. వడ్లమూడి వెంకటరత్నం దయానంద్ జీవిత చరిత్రను రాశారు. విజ్ఞాన చంద్రికా మండలి వారు 'అబ్రహాం లింకన్, అశోకుడు, చంద్రగుప్తుడు, శివాజి" మొదలైన వారి జీవిత చరిత్రలను ప్రచురించారు.

ఆంధ్ర భాషాభివర్ధిని సంఘం వారు రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వంటి మహనీయుల జీవితచరిత్రలను ప్రచురించారు.

జాతీయోద్యకారుల జీవిత చరిత్రలు కూడా వెలువడ్డాయి. బులుసు వెంకటేశ్వర్లు, రామతీర్థ, వివేకానందుడు జీవిత చరిత్రలను రామకృష్ణమఠం వారు ప్రచురించారు. గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు గాంధీజీ, ఆచార్యరంగా, నార్ల వెంకటేశ్వరరావు, చలం వంటి అనేక మంది ప్రముఖుల జీవిత చరిత్రలను గ్రంథస్థం చేశారు. కట్టమంచి రామలింగా రెడ్డిగారు, ఏడిద కామేశ్వరరావు, ఆచార్య కృపలానీ, అరుణా అసఫ్ అలీ, జీవిత చరిత్రలను వీరు రచించారు. రాఘవశాస్త్రిగారు సర్దార్ వల్లభాయ్ పటేల్, విజయ లక్ష్మీ పండిత్ మొదలైన వారి జీవిత చరిత్రలను రచించారు.

నిడదవోలు వెంకట్రావుగారు చిన్నయసూరి జీవిత చరిత్రను, రాళ్ళపల్లివారు వేమన, వేటూరి ప్రభాకరశాస్త్రి గారు శృంగార శ్రీనాథము, చిలుకూరి వీరభద్రరావుగారు తిక్కన సోమయాజి, లక్ష్మీకాంత శాస్త్రిగారు తిరుపతి వెంకట కవుల జీవిత చరిత్ర, శ్రీ ముదిగంటి జగన్నాథ శాస్త్రి గారు వినాయక సావర్కార్ జీవిత చరిత్రను రచించారు.

చాగంటి శేషయ్య 'ఆంధ్రకవి తరంగిణి' పేరుతో కవిజీవితాలను 13 సంపుటాలుగా రచించారు. తిరుపతి వెంకట కవుల బుద్ధ చరిత్ర, దుబ్బాక రాజశేఖర శతావధాని రాణా ప్రతాప్‌సింగ్ చరిత్ర, గడియారం వేంకట శేషశాస్త్రి శివభారతం, ముదిగొండ వీరభద్రమూర్తి ఆంధ్రకేసరి, కొండవీటి కవి నెహ్రూ చరిత్ర, జాషువా ఏసుక్రీస్తు మొదలైన జీవిత చరిత్రలు పద్యరూపంలో లభిస్తున్నాయి.

బండారు అచ్చమాంబగారు 1901లో రచించిన 'అబలా సచ్చరిత్ర రత్నమాల' మహిళల జీవిత రేఖలను పరిచయం చేసింది. ఉన్నవ లక్ష్మీనారాయణ 'అక్బర్ చరిత్ర (1908) ' రాశారు.

తెలంగాణలో సురవరం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రిక స్థాపించడానికి ప్రోత్సహించిన ఆనాటి హైద్రాబాద్ పోలీస్ కమీషనర్ 'రాజ బహదూర్ వెంకట రామిరెడ్డి' జీవిత చరిత్రను రాశారు.

హైద్రాబాద్‌కి చెందిన ఎం.ఎల్. నరసింహారావు జయప్రకాశ్ నారాయణ్, స్వామీ రామానంద తీర్థ, పి.వి.నరసింహారావు వంటి ప్రసిద్ధుల జీవిత చరిత్రలను రాశారు.

తెలంగాణాలో ఉర్దూ అధికార భాషగా ఉండి, తెలుగుకు ఆదరణ తగ్గడంతో, కొన్ని సాంస్కృతిక సంస్థలు, గ్రంథమాలలు స్వచ్ఛందంగా ప్రచురణలు నిర్వహించాయి. వెల్దుర్తి మాణిక్యరావు సంపాదకులుగా ఉన్న అణాగ్రంథమాల వైవిధ్య భరితమైన జీవిత చరిత్రలను ప్రచురించింది. వీర సావర్కార్, జవహర్‌లాల్‌నెహ్రూ, ఎం.ఎన్. రాయ్, సుభాష్ చంద్రబోస్‌ల జీవితచరిత్రలను ప్రచురించారు. బహుభాషవేత్త బూర్గుల రామకృష్ణారావు చరిత్రను ఉమ్మెత్తల కేశవరావు ఉత్తమంగా రచన చేశారు.

హైద్రాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురించిన డా.బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్రలను బి. విజయభారతి గారు తెలుగులోకి అనువాదం చేశారు.

స్త్రీల జీవిత చరిత్రల్లో కొండపల్లి కోటేశ్వరమ్మ రాసిన 'నిర్జనవారధి', శ్రీరాం.వి ఆంగ్లంలో రాసిన బెంగుళూరు నాగరత్నమ్మ జీవిత చరిత్రను తెలుగులోకి టి. పద్మిని అనువదించారు. సాహిత్య విమర్శకులు కె.వి. రమణారెడ్డి 'మహోదయం' పేరుతో గురజాడ అప్పారావు జీవితం, సాహిత్యాలను చర్చించారు. రచయిత, కవులతో పాటు జీవిత చరిత్ర రచనలో కొన్ని సంస్థలు ప్రోత్సాహాన్ని అందించాయి. కేంద్ర, రాష్ట్ర సాహిత్య అకాడమీలు, తెలుగు అకాడమీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లాంటి సంస్థలు జీవితచరిత్ర రచనలను ప్రోత్సహించాయి. కేంద్ర సాహిత్య అకాడమీ 'భారతీయ సాహిత్య నిర్మాతలు' పేరుతో భారతీయ భాషల సాహితీ ప్రముఖుల జీవిత చరిత్రలను సమగ్రంగా పరిచయం చేసింది.

తెలుగు విశ్వవిద్యాలయం 30 సంవత్సరాల క్రితం తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలు, 2012లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా కొందరి జీవిత చరిత్రలను ప్రచురించింది. 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖుల జీవిత చరిత్రలను తెలుగు అకాడమి ప్రచురించింది.

**2. సి.పి. బ్రౌన్,మాడపాటి హనుమంతరావు గార్ల సాహిత్య సేవ తెల్పండి?**

**జవాబు:**

జానుమద్ది హనుమచ్ఛాస్త్రి సి.పి.బ్రౌన్ జీవిత చరిత్రను రచించాడు. సి.పి. బ్రౌన్ తెలుగు సాహిత్యానికి విశేషసేవ చేసిన ఆంగ్లేయుడు. తెలుగు భాషా సాహిత్యాలను, తెలుగు ప్రజలను, చరిత్రను మనసారా ఇష్టపడి, అమూల్యమైన రాతప్రతులను, తాళపత్రాలను సేకరించి, గ్రంథ పరిష్కరణ చేశాడు.నిఘంటు నిర్మాణంలోను అందరికి మార్గదర్శకుడైనాడు.

సి.పి.బ్రౌన్ జీవిత చరిత్ర చాలా అరుదైన గ్రంథంగా చెప్పవచ్చు. ఇందులో ఎక్కడా అవాస్తవాలు చిత్రించలేదు. మొదట వంశం, జననం. విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితం, లండన్ జీవితం, గ్రంథసేకరణ, పరిష్కరణ లేఖలు, నిఘంటువులు, ముఖ్యమైన రచనలు, తెలుగు ప్రజలతో సంబంధం, కడపతో అనుభంధం. వ్యక్తి, వ్యక్తిత్వం లాంటి జీవితచరిత్ర నిర్మాణ సూత్రాలను పాటించిన గ్రంథంగా చెప్పవచ్చు.

ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. తాత్త్విక, మత సంబంధ విషయాలతో పాటు గ్రీకు, లాటిన్ భాషల్లో పండితుడు. సంఘ సేవాభిలాష కలిగినవాడు. 1820 ఆగస్ట్‌లో కడపలో ఉద్యోగాన్ని ప్రారంభించాడు. 1821 లో అక్కడ రెండు పాఠశాలలు ప్రారంభించి ఉచిత చదువు, వసతి కల్పించాడు. ఉద్యోగరిత్యా మచిలీపట్నం వచ్చి, అక్కడ కూడా పాఠశాలలు స్థాపించాడు. బ్రౌన్ తెలుగు సాహితీ అధ్యయనం కొనసాగించాడు.చాలా మంది నిరుత్సాహపరిచినా పట్టుదలతో తెలుగు భాష నేర్చుకున్నాడు. ఆ పట్టుదల వలనే తెలుగు సాహిత్య సముద్ధరణ జరిగింది. వేమన పద్యాలను దాదాపు 3000 సేకరించి, 1215 పద్యాలను ఆంగ్లంలోకి అనువదించాడు. కడపలో పెద్ద బంగళా కొని 15, 20 పండితులతో కలిసి "తెలుగు సాహిత్య సముద్ధరణ మహాయజ్ఞం' చేశాడు.

సొంత గ్రంథాలయం ఏర్పాటు చేసి, ప్రాచీన గ్రంథాలకు వ్యాఖ్యానాలు రాయించాడు. తెలుగు ఇంగ్లీషు నిఘంటువు తయారు చేశాడు. మద్రాస్ లిటరరీ సొసైటీ వారికి తన గ్రంథాలయం నుండి 2440 రాతప్రతుతులను బహూకరించాడు. బ్రౌన్ ఇచ్చిన గ్రంథాలే నేటి మద్రాస్ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరికి మూలాధారాలు. చరిత్రరాత ప్రతులను సేకరించాడువెంకంజీ కైఫియత్తులను సేకరించి శుద్ధప్రతులను తయారు చేయించాడు. ఇవి చరిత్ర రచనకు మూలాధారాలు.

ఈ కాలంలో బ్రౌన్ అస్వస్థతకు గురికావడంతో లండన్ వెళ్ళి పోయి, అక్కడ కూడా తెలుగుసాహిత్య ఉద్ధరణకు కృషి చేశాడు. నిఘంటువులు, వ్యాకరణాన్ని రాశాడు. 86 సంIIల వయసులో వీలునామా రాశాడు.

తెలుగులో లేఖా సాహిత్యానికి మూల పురుషుడు బ్రౌన్, సాహిత్య రచనలే కాక, ఎన్నో విషయాలు వ్యాసాలుగా రాశాడు. తెలుగు ప్రజల జీవితంలో కలిసిపోయిన సారస్వతమూర్తి బ్రౌన్ స్మారకార్థం కడపలో జానుమద్ది హనుమచ్ఛాస్త్రి గ్రంథాలయం నెలకొల్పాడు.

డి. రామలింగం గారు ఆంధ్ర పితామహుడు "మాడపాటి హనుమంతరావు' జీవిత చరిత్ర రాశారు. హైద్రాబాద్ సంస్థానంలో నిజాం కర్కశపాలనలో తెలంగాణ ప్రజల్ని చైతన్యవంతులుగా చేశారు. తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు సంస్కృతి వికాసానికి కృషి చేశాడు. ఎన్నో చేదు అనుభవాలు, ఒడిదుడుకులను చవి చూశాడు. సమాస్తాగా జీవితాన్ని ప్రారంభించి, వకీలుగా స్థిరపడి, స్వశక్తిపై అభివృద్ధిలోకి వచ్చాడు.

ఆంధ్రోద్యమం, స్త్రీ విద్య, గ్రంథాలయోద్యమం, శాసనాల సేకరణ, అస్పృశ్యతా నివారణ, వితంతు వివాహాలు, సహపంక్తి భోజనాలు, పరిపాలనా రంగంలో కూడా ప్రత్యేక ముద్రను వేశాడు. నిరంతర కృషి, కర్తవ్య దీక్ష, కార్యదక్షత కలిగి ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయ వంతంగా పూర్తి చేసేవాడు.

మాడపాటి హనుమంతరావు ఉత్తమ రచయిత, కవి, సాహిత్య ప్రియుడు, చరిత్ర పరిశోధకుడు, ఇతర భాషా సాహిత్యాన్ని తెనిగించిన అనువాదకుడు. ఒక్క మాటలో మరువరాని మహామనిషి.

అన్నిదేశాల్లో, కాలాల్లో ఎందరో నాయకులున్నా, ప్రజల అభ్యుదయాన్ని లక్ష్యంగా చేసుకుని, దేశం కొరకు పాటుపడే త్యాగ మూర్తులు కొందరే ఉంటారు. వారి జీవితాలు ఆదర్శనీయాలు, వారిలో ఒకడు మాడపాటి ఆయన జీవితం, అనుభవం, సాహిత్య జీవితం, రాజకీయ జీవితం, ప్రజాజీవితం స్ఫూర్తిదాయకం.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. 'జీవిత చరిత్ర' ల రచన ఈ శతాబ్దంలో ప్రారంభమైంది ________ (అ)
   (అ) 19　(ఆ) 18
   (ఇ) 17　(ఈ) 20
2. అచ్చు యంత్రాన్ని పరిచయం చేసింది ________ (ఈ)
   (అ) అమెరికా వారు　(ఆ) ఆఫ్రికావారు
   (ఇ) చైనావారు　(ఈ) ఐరోపా వలసపాలకులు
3. ఈ రాష్ట్రంలో తెలుగు ప్రసిద్ధులు అచ్చుయంత్రాన్ని ఏర్పాటు చేశారు ________ (అ)
   (అ) మద్రాసు　(ఆ) బొంబాయి
   (ఇ) ఢిల్లీ　(ఈ) కలకత్తా
4. రాజారామ్ మోహన్‌రాయ్ జీవిత చరిత్రను రాసినది ________ (ఆ)
   (అ) గురజాడ　(ఆ) కందుకూరి వీరేశలింగం
   (ఇ) గిడుగు రామ్మూర్తి
5. సురవరం ప్రతాపరెడ్డి స్థాపించిన పత్రిక ________ (ఇ)
   (అ) తెనుగుపత్రిక　(ఆ) సుజాత
   (ఇ) గోల్కొండ　(ఈ) శోభ

# ఖాళీలను పూరించండి

1. ఆంగ్లంలో జీవిత చరిత్రను ____________ అంటారు.
2. జానుమద్ది హనుమచ్ఛాస్త్రి ____________ చరిత్రను రాశారు.
3. వేమన పద్యాలను బ్రౌన్ దాదాపు ____________ సేకరించాడు.
4. తెలుగులో ____________ మూల పురుషుడు బ్రౌన్.
5. ఆంధ్ర పితామహుడు ____________ .

**సమాధానాలు**

1) బయోగ్రఫీ
2) సి.పి. బ్రౌన్ జీవితచరిత్ర
3) 3000ల వరకు
4) లేఖా సాహిత్యానికి
5) మాడపాటి హనుమంతరావు

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. మాడపాటి హనుమంతరావు జీవిత చరిత్ర రాసినది ఎవరు?**

**జవాబు:**

డి. రామలింగం గారు

**2. విజయ భారతి రాసిన జీవిత చరిత్ర పేరు ఏమిటి?**

**జవాబు:**

'మా అమ్మ బోయి రత్నమ్మ'

**3. 13 సంııల వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించినది ఎవరు?**

**జవాబు:**

మాలావత్ పూర్ణ

**4. స్వర్ణ కిలారి రాసిన గ్రంథం పేరు ఏమిటి?**

**జవాబు:**

'లిప్తకాల స్వప్నం'

**5. బ్రౌన్ స్మారకార్థం కడపలో గ్రంథాలయం నెలకొల్పింది ఎవరు?**

**జవాబు:**

జానుమద్ది హనుమచ్ఛాస్త్రి

## 5. ఉపన్యాస కళ

ఎంతో మంది తమలో చాలా ప్రతిభ ఉన్నా, విజ్ఞానం ఉన్నా, చిన్నప్పటి నుండి ఎంతో కష్టపడి చదివినా, ర్యాంకులు తెచ్చుకున్నా తమ జ్ఞానాన్ని వేదిక మీద పది మంది ముందు ప్రకటించే ధైర్యం ఉండదు. వేదిక ఎక్కి మాట్లాడాలంటే భయం పుడుతుంది. ధైర్యం లేకపోవడం వల్ల ఆత్మన్యూనతకి గురవుతారు. కేవలం విద్యార్థులే కాక ఒక్కోసారి అధ్యాపకులు సైతం ప్రత్యేక సందర్భాల్లో వేదికపై మాట్లాడాల్సి వస్తే కాళ్ళు, చేతులు వణుకుతూ, నుదిటి పై చెమటలు పడతాయి.

చాలా మందిలో ఈ సమస్య ఉండటానికి గల కారణాలను విశ్లేషించి, చర్చించకపోతే జీవితంలో అందుకోవాల్సిన లక్ష్యాలను చేరుకోలేరు. తోటివారితో కలిసి ముందుకు సాగలేక వెనకబడిపోతారు.

తరగతి గదిలో అధ్యాపకులు బోర్డుపై లెక్కవేసి, పరిష్కరించమని విద్యార్థికి ఆ లెక్క పరిష్కరించగలిగే సామర్థ్యం ఉన్నప్పటికి, బోర్డు దగ్గరికి వెళ్ళి క్లాస్‌లో అందరి ముందు నిలబడే ధైర్యం లేక మౌనంగా ఉండిపోతారు. తమలోని ప్రతిభాపాటవాలను అణచు కుంటారు. వేదికపై మాట్లాడాలంటే భయం సమూహాన్ని ఎదుర్కోవాలంటే భయం, నాయకత్వం వహించాలంటే భయం. ఇంటర్వ్యూలో మాట్లాడాలంటే భయం. బృంద సభ్యులకు ప్రాజెక్టు ఉద్దేశ్యాన్ని వివరించాలంటే భయం. ఇలా జీవితాంతం భయంతో బ్రతికితే ఉన్నత శిఖరాలను అందుకోలేరు. ఏ లక్ష్యాన్ని సాధించలేరు.

విష సర్పం కన్నా, క్రూరమృగం కన్నా, లోతైన బావి కన్నా, సమూహం ముందు ప్రసగించటం అత్యంత భయంగా చాలా మంది భావిస్తారు. ఇది ఒక వ్యక్తి సమస్యగా కాక, సామాజిక సమస్యగా భావించి పరిష్కార మార్గాలు వెతికితే, మన విద్యావిధానంలో అభ్యసన ప్రక్రియలు శాస్త్రీయంగా లేవని తెలుస్తుంది. విద్యార్థికి బోధించడం పై చూపే శ్రద్ధ మాట్లాడించడంలో చూపకుండా, నేర్చుకున్న విషయాన్ని పరీక్షల రూపంలో మదింపు చేస్తున్నారు. వేదిక మీద మాట్లాడే సమయంలో కలిగే భయాన్ని 'స్టేజీఫియర్' అంటారు. దీన్ని ప్రదర్శన కళల పరిభాషలో 'ఫ్లాప్‌సెట్' అని, మానసిక నిపుణులు 'టోపోఫోబియా' అని అంటారు. స్థూలంగా 'పానిక్' అంటారు.

ఎన్నో సంవత్సరాల నుండి వందలాది వేదికలపై ప్రసంగిస్తున్న వ్యక్తులు కూడా తమ ప్రతి ఉపన్యాసానికి ముందు కొన్ని నిమిషాల పాటు ఈ భయాన్ని అనుభవిస్తుంటారు. కారణం, ఏదైనా కొత్త విషయంపై ప్రసంగిస్తున్నప్పుడు ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో. మునుపటి స్థాయిలో వారిని ఆనందిపచేస్తామో లేదోననే బెరుకు, ఆందోళన ఉంటుంది. కేవలం విద్యార్థులకు మాత్రమే ఈ భయం పరిమితం కాదు.

ఉపన్యాసకళకు సంబంధించిన నైపుణ్యాలను, మెళకువలను నేర్చుకోవడం వల్ల విద్యార్థులు మంచి వక్తలుగా మారుతారు. ప్రాచీన గ్రీక్, రోమ్ సమాజాల్లో వక్తృత్వకళలకు, వక్తలకు ప్రాధాన్యత ఉండేది. శిక్షణా కేంద్రాలు కూడా ఉండేవి. ఈ శిక్షణా కేంద్రాల్లో తమ మాట తీరుతో ఒప్పించే ఈ కళ గురించి తెల్సుకుని, తమ జీవితానికి అన్వయించుకునేవారు.

"ఆవిష్కరణ, అమరిక, శైలి, జ్ఞాపకశక్తి ప్రవాహం ప్రధాన లక్షణాలు "గా ఉండాలని ప్లేటో, ఆరిస్టాటిల్, సోక్రటీస్ తమ రచనల్లో పేర్కొన్నారు. వారు దీన్ని ఒక 'పౌరకళ'గా భావించారు.

ఎదుటివారికి వినసొంపుగా మాట్లాడటం ఒక కళ అందుకే ప్రాచీనులు వక్తృత్వాన్ని కళగా పేర్కొన్నారు. మనిషిలో సహజంగానే కళాత్మక వ్యక్తీకరణ కలిగి, అన్ని కళలు అంతర్లీనంగా ఉంటాయి. అలాగే కొన్ని శక్తులు అచేతనంగా ఉండి, సందర్భం వచ్చినపుడు అవి మేల్కొంటాయి. కొన్ని కళలు సామూహికంగా, మరికొన్ని వైయక్తికంగా వ్యక్తమవుతాయి. కనుక వక్తృత్వం అనేది వైయక్తిక కళ. దాన్ని ఎవరికివారు పదును పెట్టుకోవాల్సిందే.

**అర్థవివరణ – నిర్వచనం**

ఉపన్యాసం, వక్తృత్వం, ప్రసంగం అనే పదాలను అర్థభేదం లేకుండా ఉపయోగించవచ్చు.

➢ "ఉప" అంటే సమీపంలో, 'న్యాసం' అంటే ఉంచడం అని అర్థం.

ముందు కూర్చున్న వారి హృదయానికి హత్తుకునేట్లు చెప్పేది ఉపన్యాసం. మాటలను కళాత్మంగా వ్యక్తం చేస్తే "ఉపన్యాసకళ" అవుతుంది.

శాస్త్రీయ పద్ధతిలో ఎదుటి వారి స్థాయి గుర్తించి, వారికి అర్థమయ్యేలా, ఆకట్టునేలా మాట్లాడటం ఉపన్యాసకళ అవుతుంది.

శాస్త్రీయ పద్ధతిలో ఎదుటి వారి స్థాయి గుర్తించి, వారికి అర్థమయ్యేలా, ఆకట్టునేలా మాట్లాడటం ఉపన్యాసకళ అవుతుంది.

**ఉపన్యాస కళలో విషయం ప్రాధాన్యత**

ఇతర సాహిత్య ప్రక్రియల్లో మాదిరిగానే ఉపన్యాసకళలో కూడా వస్తువు లేదా విషయం అంతే ముఖ్యం. ఉపన్యాసకులు ఎంపిక చేసుకున్న విషయంపై ఎంత సాధికారమైన పట్టు ఉంటుందనే దానిపై వారి వక్తృత్వకళ వ్యక్తమవుతుంది.

విషయాన్ని సమగ్రంగా సేకరించి, సంపూర్ణ అవగాహనతో మాట్లాడినప్పుడే గొప్ప వక్తలుగా రాణిస్తారు. విషయంప్రసంగానికి ఆత్మ వంటింది. ప్రసంగ విషయం సొగసుగా, అందంగా, పొందికైన పదాలతో క్రమపద్ధతిలో చెబుతూ, ఆధారాలను,ఉదాహరణలను చూపుతూ శ్రోతలను మెప్పించాలి. ఇందుకోసం మౌఖిక, లిఖిత, ముద్రిత, రికార్డు చేసిన, గురువులు, గ్రంథాలయాలు, పత్రికలు, అంతర్జాలం ద్వారా విషయం యొక్క సిద్ధాంతం, వాదనకు సంబంధించిన సేకరించాలి. గాఢమైన విషయాన్ని చెపుతున్నప్పుడు దానికి తగిన కవితలను, కథలను, సూక్తులను, హాస్యాన్ని జోడిస్తూ ఉండాలి. సమాజంలోని విషయాల గూర్చి వైరుధ్యాంశాల గూర్చి ఉపన్యసిస్తున్నప్పుడు మన వాదనను ఆర్యబద్ధంగా చేయాలంటే పెద్దవారి రెఫరెన్స్‌లను తీసుకోవాలి.

ఉపన్యాసానికి సమాచారాన్ని వివిధ పద్ధతుల్లో సేకరించి, చదివి, విషయ పరిజ్ఞానం కలిగి, సందర్భానుసారంగా తెల్సుకున్న విషయాన్ని శ్రోతలకు చెప్పగలిగితే అప్పుడే శ్రోతల మన్ననలను పొందవచ్చు. విషయ పరిజ్ఞానం లేకపోతే వక్తలో న్యూనతాభావం ఏర్పడుతుంది.

వక్త మాట్లాడబోయే విషయాన్ని ముందుగానే నోట్స్, వ్యాసరూపంలో రాసుకుంటే తడబాటు ఉండదు. చదివేటప్పుడు గొంతెత్తి చదివితే ధారాశుద్ధి పెరుగుతుంది. ఆక్రమంలో కొంత సమాచారాన్ని కంఠస్థం చేయాలి. విన్నదాన్ని, కన్నదాన్ని స్పష్టంగా మాట్లాడటంలోనే దాని కళాత్మకత వ్యక్తమవుతుంది.

**ఉపన్యాస శిల్పం**

కవితా శిల్పం, కథాశిల్పం ఉన్నట్లే ఉపన్యాస శిల్పం ఉంటుంది. ఉపన్యాస శిల్పంలో ప్రారంభం, భాష కంఠస్వరం, వేదిక నిర్వహణ, వ్యక్తిత్వం, సంజ్ఞ, వ్యక్తీకరణ నైపుణ్యం మొదలైన అంశాలు ఉంటాయి. ఈ మెళకువలన్నీ అభ్యసన సంస్కృతి మీద ఆధారపడి ఉంటాయి.

సందర్భాన్ని బట్టి మాట్లాడే పద్ధతి మారుతూ, భిన్న పద్ధతుల్లో మాట్లాడడం జరుగుతుంది. సభలలో మరో విధంగా మాట్లాడే పద్ధతి ఉంటుంది. సందర్భాన్ని, సమయాన్ని, స్థలాలను బట్టి పదాల ఎంపిక, వాక్యనిర్మాణం, కంఠస్వరం, వ్యక్తీకరించే స్థాయి భిన్నంగా ఉంటాయి. ఇలా ఉండటం ఉపన్యాస శిల్పంలో ఒక భాగం

వ్యక్తుల సంస్కారాన్ని, జ్ఞానాన్ని , ఆలోచనా రీతిని బట్టి కొందరు సరళంగా, ఆసక్తి కలిగేలా, ఔచిత్యం పాటిస్తూ మాట్లాడుతారు. ఇలా అందరూ మాట్లాడటం సాధ్యం కాదు. ఉపన్యాస కళపై చేసిన కృషి వల్ల ఆ నైపుణ్యం అలవడుతుంది. నైపుణ్యాన్ని బట్టి వ్యక్తీకరణ ఉంటుంది. వివిధ సామాజిక సమూహాల్లో పాల్గొనడం వలన మాటతీరు మెరుగై, అనుభవం ద్వారా ఉపన్యాసకళలో రాణించగలుగుతారు.

"త్రీణి రత్నాణి పృధివ్యాం, జలమన్నం సుభాషితం" అన్నారు పెద్దలు. ఈ భూమిపై మూడు రత్నాలు ఉన్నాయి. ఒకటి నీరు, రెండు అన్నం, మూడు మంచిమాట. మనిషికి నీరు, అన్నం వంటి నిత్యావసరాలతో పాటు మంచి మాటను కూడా మన పెద్దలు అవసరమని చెప్పారు.

**ప్రారంభం**

ఉపన్యాసం గొప్పతనం అంతా దాని ప్రారంభంలోనే ఉంటుంది. ఇంటికి దర్వాజ ఎలాంటిదో ఉపన్యాసానికి ప్రారంభం అలాంటిది. మొదటిమాట శ్రోతను ఆకట్టుకుని, శ్రోత తన సమయం వృథా కాలేదని అనుకోవాలి. ఆరంభం, విషయ వివరణ, చక్కటి ముగింపు ఉండాలి. ఉపన్యాసాన్ని ఆశ్చర్యాన్ని గొలిపే విషయాన్ని చెబుతూ, లేదా ఒక కవితా వాక్యంతో ప్రారంభించవచ్చు. చక్కటి పద్యంతో, కథతో, లేదా ఒక ప్రశ్నార్థక వాక్యంతో, చారిత్రక సంఘటనతో మొదలు పెట్టి శ్రోతలను వక్త తన వైపుకు తిప్పుకోవచ్చు.సభావేదికపై పెద్దలు ఎక్కువ మంది ఉన్నప్పుడు అందరి పేర్లు ప్రస్తావిస్తూ మాట్లాడవద్దు. శ్రోతలకు విసుగు, సభలో గందరగోళం ఏర్పడుతుంది. కనుక నేరుగా సభాధ్యక్షులను, ముఖ్యఅతిథిని ప్రస్తావించి. ముందున్న పెద్దలకు, శ్రోతలకు అందరికి వందనాలు చెబుతూ, సంబోధనకు నిమిషం సమయానికంటే ఎక్కువగా తీసుకోవద్దు. కొందరు ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ, తనకంటే ముందు మాట్లాడిన వారే అన్ని విషయాలు మాట్లాడారు, నాకేమి మిగల్లేదు అని చెప్పడం వల్ల శ్రోతలకు మన పట్ల తక్కువ భావన కలుగుతుంది.

**భాష**

భాష భావాలను చేరవేసే మాధ్యమం. ఉపన్యాస శిల్పంలో భాష ప్రధాన పాత్ర వహిస్తుంది. భాషలోని అందమైన పదాలతో హావభావాలను ప్రకటించటం వల్ల ఉపన్యాసానికి కళాత్మకగుణం ఏర్పడుతుంది. ఒక్కొక్కరికి ఒక్కో వచనశైలి ఉంటుంది. ఆ శైలి భాషవల్లే ఏర్పడి, వక్త చేసే కృషి వల్లనే అది మెరుగుపడుతుంది. వక్త సభలో తన భాషా ప్రావీణ్యాన్ని ప్రదర్శించకుండా, సరళమైన భాషలో అభిప్రాయాలను ప్రకటించాలి. విషయానికి సరిపోయే భాషను ఉపయోగించాలి. మేధోస్థాయిలో సభ జరుగుతుంటే ఆ స్థాయి భాషను మాట్లాడాలి. నిరక్షరాస్యుల ముందు మాట్లాడుతున్నప్పుడు వారికి అర్థమయ్యే సామాన్య భాషను ఎన్నుకోవాలి.

ఇన్ని స్థాయిలో మాట్లాడాలంటే విస్తృత అధ్యయనం చేస్తూ, ప్రజల మాట్లాడే యాసలను, మాండలికాలను గమనిస్తూ వారి సంభాషణను అర్థం చేసుకోవాలి.విషయానికి తగిన పద బంధాలు నీటి ప్రవాహంలా రావాలి.వాక్యాలు చిన్నగా ఉండాలి.ఉపన్యాస భాషలో ఎట్టి పరిస్థితుల్లో ఊత పదాలు, వ్యర్థపదాలు ఉండకూడదు.

**కంఠస్వరం**

ఉపన్యాసంలో విషయం, ప్రారంభం, భాష ఒక ఎత్తు అయితే కంఠస్వరం మరోఎత్తు. వక్తకు మంచి భాష తెలిసినా కంఠస్వరం సరిగ్గా లేకపోతే ఉపన్యాసం వృథా ప్రయాస అవుతుంది.శ్రోతలకు విన్పించకుండా చిన్నగా మాట్లాడకూడదు అలా అని గట్టిగా శ్రోతలకు చెవులు చిల్లులుపడేలా మాట్లాడకూడదు. వక్త కంఠధ్వని వినిశ్రోతలు విసుగుపడకూడదు. చిన్నగా, వినసొంపుగా మాటను మొదలుపెట్టి, నిదానంగా స్థాయిని పెంచుతూ, గాత్రమంతా ఉపన్యాసంగా మార్చాలి. శ్రోతలను ధ్వని ప్రభావితం చేస్తుంది. కంఠస్వరం ఉపన్యాసానికి శరీరం వంటిది. కొన్ని వాక్యాలను గట్టిగా, కొన్నింటిని మంద్రస్థాయిలో పలకాలి. శ్రోతలను మన కంఠంతో కట్టిపడేయాలి. అందుకు నిరంతరం సాధన చేయాలి.

**వేదిక నిర్వహణ**

వేదికపై మాట్లాడటానికి వెళ్ళగానే సభా వాతావరణాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవాలి. దీన్ని వేదిక నిర్వహణ అంటారు. వక్తను వేదిక పైకి పిలవగానే వక్త వేదిక ఎక్కే పద్ధతి, అభివాదం చేసే విధానం, మైకు, శ్రోతలు, సమయపాలన మొదలైన విషయాలన్ని వేదిక నిర్వహణ కిందికి వస్తాయి. వేదిక మీదకి పిలవగానే పరుగెత్తుతూనో, నిదానంగానో వెళ్ళకూడదు. నడక

హుందాగా నడుస్తూ, చిరునవ్వుతో వేదికపైకి వెళ్ళాలి. అందరికీ అభివాదం చేయాలి. ఆ తర్వాత మైకు వక్త తన ఎత్తుకు తగినట్లు ఉందో, లేదో చూసి, సరిచేసుకోవాలి. పెదవులు స్పీకర్‌కు ఉండి. నాలుగు అంగుళాల దూరంలో దానిని ఏర్పాటు చేసుకోవాలి. మైకు పనిచేస్తుందో లేదో తెలుసుకోవడానికి నోటితో ఊదకుండా, చూపుడు వేలితో దానిపై శబ్దం చేస్తే సరిపోతుంది. శ్రోతలను, అన్ని వైపులా కలియచూస్తూ మాట్లాడాలి. ప్రతి శ్రోత, వక్త తమ వైపే చూస్తున్నట్లు భావించడం వల్ల ఐ కాంటాక్ట్ పెరిగి శ్రోతలకు ఆసక్తి కలుగుతుంది. ముందున్న జనం వైపే చూడాలి కాని, వెనుక ఉన్న వేదిక మీది పెద్దలను చూస్తూ మాట్లాడకూడదు. వక్త ముఖం మీద, శ్రోతల ముఖం మీద వెలుతురు పడేట్లు చేయమని నిర్వాహకులకు చెప్పాలి. మాట్లాడుతున్నంత సేపు ముఖంపై చిరునవ్వు చెరిగిపోకుండా, మధ్యలో ఎవరైనా ప్రశ్నలు వేస్తే. విసుక్కోకుండా 'దయచేసి కూర్చోండి. ఉపన్యాసం అయ్యాక సమాధానం చెబుతాను' అని విజ్ఞప్తి చేయాలి. వాదన చేయకూడదు. చిన్న పిల్లలు అల్లరి చేస్తుంటే నివారించమని నిర్వాహకులకు చెప్పాలి. నిర్వాహకులు ఉపన్యాసానికి కేటాయించిన సమయాన్ని దృష్టిలో పెట్టుకుని వక్త తన ప్రసంగాన్ని ముగించాలి. అరగంట ప్రసంగానికి రెండు, మూడు గంటల సమాచారంతో వెళ్ళాలి. ఎంతసేపు మాట్లాడమన్నది కాకుండా ఎంత శక్తివంతంగా మాట్లాడామన్నది ముఖ్యం.

**వ్యక్తిత్వం**

వేదికపై వక్త ప్రసంగిస్తున్నప్పుడు వేదిక ముందు ఉన్న వందలాటి మంది గమనిస్తుంటారు. వక్తను తన మాట తీరు, హావభావాలు, కట్టుబొట్టుతో అంచనా వేస్తుంటారు కనుక వక్త తన వ్యక్తిత్వానికి మచ్చ రాకుండా జాగ్రత్తగా ఉండాలి. సభా సందర్భానికి సరిపోయే దుస్తులు ధరించాలే కాని, అందరి దృష్టి తమపై ఉండాలని ముదురు రంగు దుస్తులు ధరించరాదు. వక్త మాట తీరు, చెప్పిన విషయాల వల్ల అందరి దృష్టి వక్తపై ఉండాలి కాని, ధరించే దుస్తుల వలన కాదు అని గ్రహించాలి. సాధ్యమైనంత వరకు లేతరంగు దుస్తులే అన్ని సందర్భాలకి నప్పుతాయి.

వేదిక మీద బిగుసుకుని విగ్రహంలా నిలబడకుండా,రక్త మాంసాలున్న మనిషిగా హావభావాలను వ్యక్తం చేస్తూ ప్రసంగించాలి. చేతిలో ఎలాంటి వస్తువులు ఉండకూడదు. చేతులు నలుపుకోవడం, తల గోక్కోవడం, కళ్ళద్దాలు మాటి మాటికి తీస్తూ, పెడుతుండడం ప్రసంగాన్ని మధ్యలో ఆపి, నోట్స్ చూస్తుండం లాంటివి చేయకూడదు.వక్త జేబులో కాగితాలు కన్పించకూడదు. ఊ.... ఆ ... అంటూ మాటల కోసం తడబడకూడదు.

సభల్లో మాట్లాడటం ఒక కళ. సభల్లో మాట్లాడడం. సామాజిక ప్రయోజనం కోసమే. సభలలో కొందరు చక్కగా మాట్లాడలేక పోవడం వల్ల రాణించలేక పోయారు. ఒడుపు తెలిసి మాట్లాడినవారు చక్కగా రాణించారు. తమ మాటల ద్వారా మాటకొక ప్రయోజనం సాధించినవారు మాటలను పొదుపుగా మాట్లాడతారు. ప్రజాస్వామ్య విలువలను అందరికి విస్తరింప చేయటం కొరకు అబ్రహం లింకన్, ధార్మిక ఉపన్యాసాలు చేసిన వివేకానందుడు, మేడే ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన స్టాలిన్ ఉపన్యాసం. ప్రజాతంత్ర విప్లవం కోసం మావో చేసిన ప్రసంగాలు, నాజీయిజాన్ని వ్యాపింపచేయడానికి హిట్లర్ వక్తృత్వకళభారతజాతీయోద్యమంలో గాంధీ, బిపిన్‌చంద్ర, కులనిర్మూలన కొరకు అంబేద్కర్ చేసిన ఉపన్యాసాలు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయి.

ఉపన్యాసానికి ముగింపు మెరుపులా ఉండాలి. శ్రోతలను వక్త తన ఉపన్యాసం ద్వారా పతాకస్థాయికి తీసుకెళ్ళి, ముగించేటప్పుడు ఆచరణాత్మక సందేశం ఉండాలి. మంచి కవిత, సూక్తితో ముగించవచ్చు.

మంచి ఉపన్యాసకులు నేటి సమాజానికి చాలా అవసరం. పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు, అధ్యాపకులు మంచి ఉపన్యాసకులైతే బడిని, కాలేజి ఎగ్గొట్టే పిల్లలు కూడా వచ్చి శ్రద్ధగా పాఠాలు వింటారు.

రామాయణంలో రాముడు, లక్ష్మణుడితో, హనుమంతుడి ఉపన్యాసకళ గూర్చి ఎంతో గొప్పగా చెప్పాడు. హనుమంతుడిలో ఒక గొప్ప ఉపన్యాసకుడికి ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయని, ఆయన మాట్లాడేప్పుడు కన్నులు, నుదురు,కనుబొమ్మలు ఇతర అంగాల్లో ఎక్కడా ఏ దోషం కనబడదని, నోటి వెంట ఒక్క అపశబ్దం కూడా దొర్లలేదని, ఆయన వ్యాకరణాది, శాస్త్రాలను చదివి ఉంటాడని, మాట్లాడుతున్నప్పుడు ఆయన ధ్వని ఎక్కువ, తక్కువ పరిమితులకు లోబడుతూ మధ్యమం స్థాయిలో ఉన్నదని, ఆయన మాటలు విన్న ఎవరి హృదయమైనా ప్రసన్నమవుతుందని, కత్తి పట్టుకున్న గుండె కూడా కరిగి నీరవుతుందని "హనుమంతుని మెచ్చుకున్నాడు రాముడు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. ఉపన్యాస కళ అర్థవివరణ, నిర్వచనం, విషయ ప్రాధాన్యత తెల్పండి?**

**జవాబు:**

ఉపన్యాసం, వక్తృత్వం, ప్రసంగం అనే పదాలను అర్థభేదం లేకుండా ఉపయోగించవచ్చు.

➢ "ఉప" అంటే సమీపంలో, 'న్యాసం' అంటే ఉంచడం అని అర్థం.

ముందు కూర్చున్న వారి హృదయానికి హత్తుకునేట్లు చెప్పేది ఉపన్యాసం. మాటలను కళాత్మంగా వ్యక్తం చేస్తే "ఉపన్యాసకళ" అవుతుంది.

శాస్త్రీయ పద్ధతిలో ఎదుటి వారి స్థాయి గుర్తించి, వారికి అర్థమయ్యేలా, ఆకట్టునేలా మాట్లాడటం ఉపన్యాసకళ అవుతుంది.

**ఉపన్యాస కళలో విషయం ప్రాధాన్యత**

ఇతర సాహిత్య ప్రక్రియల్లో మాదిరిగానే ఉపన్యాసకళలో కూడా వస్తువు లేదా విషయం అంతే ముఖ్యం. ఉపన్యాసకులు ఎంపిక చేసుకున్న విషయంపై ఎంత సాధికారమైన పట్టు ఉంటుందనే దానిపై వారి వక్తృత్వకళ వ్యక్తమవుతుంది.

విషయాన్ని సమగ్రంగా సేకరించి, సంపూర్ణ అవగాహనతో మాట్లాడినప్పుడే గొప్ప వక్తలుగా రాణిస్తారు. విషయంప్రసంగానికి ఆత్మ వంటింది. ప్రసంగ విషయం సొగసుగా, అందంగా, పొందికైన పదాలతో క్రమపద్ధతిలో చెబుతూ, ఆధారాలను,ఉదాహరణలను చూపుతూ శ్రోతలను మెప్పించాలి. ఇందుకోసం మౌఖిక, లిఖిత, ముద్రిత, రికార్డు చేసిన, గురువులు, గ్రంథాలయాలు, పత్రికలు, అంతర్జాలం ద్వారా విషయం యొక్క సిద్ధాంతం, వాదనకు సంబంధించిన సేకరించాలి. గాఢమైన విషయాన్ని చెపుతున్నప్పుడు దానికి తగిన కవితలను, కథలను, సూక్తులను, హాస్యాన్ని జోడిస్తూ ఉండాలి. సమాజంలోని విషయాల గూర్చి వైరుధ్యాంశాల గూర్చి ఉపన్యసిస్తున్నప్పుడు మన వాదనను ఆర్యబద్ధంగా చేయాలంటే పెద్దవారి రెఫరెన్స్‌లను తీసుకోవాలి.

ఉపన్యాసానికి సమాచారాన్ని వివిధ పద్ధతుల్లో సేకరించి, చదివి, విషయ పరిజ్ఞానం కలిగి, సందర్భానుసారంగా తెల్సుకున్న విషయాన్ని శ్రోతలకు చెప్పగలిగితే అప్పుడే శ్రోతల మన్ననలను పొందవచ్చు. విషయ పరిజ్ఞానం లేకపోతే వక్తలో న్యూనతాభావం ఏర్పడుతుంది.

వక్త మాట్లాడబోయే విషయాన్ని ముందుగానే నోట్స్, వ్యాసరూపంలో రాసుకుంటే తడబాటు ఉండదు. చదివేటప్పుడు గొంతెత్తి చదివితే ధారాశుద్ధి పెరుగుతుంది. ఆక్రమంలో కొంత సమాచారాన్ని కంఠస్థం చేయాలి. విన్నదాన్ని, కన్నదాన్ని స్పష్టంగా మాట్లాడటంలోనే దాని కళాత్మకత వ్యక్తమవుతుంది.

# వ్యాసరూప ప్రశ్నలు

**1. 'ఉపన్యాస కళ'లో ఉపన్యాస శిల్పం, ప్రారంభం, భాషలు ఎలా ఉండాలి? వివరించండి?**

**జవాబు:**

కవితా శిల్పం, కథాశిల్పం ఉన్నట్లే ఉపన్యాస శిల్పం ఉంటుంది. ఉపన్యాస శిల్పంలో ప్రారంభం, భాష కంఠస్వరం, వేదిక నిర్వహణ, వ్యక్తిత్వం, సంజ్ఞ, వ్యక్తీకరణ నైపుణ్యం మొదలైన అంశాలు ఉంటాయి. ఈ మెళకువలన్నీ అభ్యసన సంస్కృతి మీద ఆధారపడి ఉంటాయి.

సందర్భాన్ని బట్టి మాట్లాడే పద్ధతి మారుతూ, భిన్న పద్ధతుల్లో మాట్లాడడం జరుగుతుంది. సభలలో మరో విధంగా మాట్లాడే పద్ధతి ఉంటుంది. సందర్భాన్ని, సమయాన్ని, స్థలాలను బట్టి పదాల ఎంపిక, వాక్యనిర్మాణం, కంఠస్వరం, వ్యక్తీకరించే స్థాయి భిన్నంగా ఉంటాయి. ఇలా ఉండటం ఉపన్యాస శిల్పంలో ఒక భాగం

వ్యక్తుల సంస్కారాన్ని, జ్ఞానాన్ని , ఆలోచనా రీతిని బట్టి కొందరు సరళంగా, ఆసక్తి కలిగేలా, ఔచిత్యం పాటిస్తూ మాట్లాడుతారు. ఇలా అందరూ మాట్లాడటం సాధ్యం కాదు. ఉపన్యాస కళపై చేసిన కృషి వల్ల ఆ నైపుణ్యం అలవడుతుంది. నైపుణ్యాన్ని బట్టి వ్యక్తీకరణ ఉంటుంది. వివిధ సామాజిక సమూహాల్లో పాల్గొనడం వలన మాటతీరు మెరుగై, అనుభవం ద్వారా ఉపన్యాసకళలో రాణించగలుగుతారు.

"త్రీణి రత్నాణి పృధివ్యాం, జలమన్నం సుభాషితం" అన్నారు పెద్దలు. ఈ భూమిపై మూడు రత్నాలు ఉన్నాయి. ఒకటి నీరు, రెండు అన్నం, మూడు మంచిమాట. మనిషికి నీరు, అన్నం వంటి నిత్యావసరాలతో పాటు మంచి మాటను కూడా మన పెద్దలు అవసరమని చెప్పారు.

**ప్రారంభం**

ఉపన్యాసం గొప్పతనం అంతా దాని ప్రారంభంలోనే ఉంటుంది. ఇంటికి దర్వాజ ఎలాంటిదో ఉపన్యాసానికి ప్రారంభం అలాంటిది. మొదటిమాట శ్రోతను ఆకట్టుకుని, శ్రోత తన సమయం వృధా కాలేదని అనుకోవాలి. ఆరంభం, విషయ వివరణ, చక్కటి ముగింపు ఉండాలి. ఉపన్యాసాన్ని ఆశ్చర్యాన్ని గొలిపే విషయాన్ని చెబుతూ, లేదా ఒక కవితా వాక్యంతో ప్రారంభించవచ్చు. చక్కటి పద్యంతో, కథతో, లేదా ఒక ప్రశ్నార్థక వాక్యంతో, చారిత్రక సంఘటనతో మొదలు పెట్టి శ్రోతలను వక్త తన వైపుకు తిప్పుకోవచ్చు.సభావేదికపై పెద్దలు ఎక్కువ మంది ఉన్నప్పుడు అందరి పేర్లు ప్రస్తావిస్తూ మాట్లాడవద్దు. శ్రోతలకు విసుగు, సభలో గందరగోళం ఏర్పడుతుంది. కనుక నేరుగా సభాధ్యక్షులను, ముఖ్యఅతిథిని ప్రస్తావించి. ముందున్న పెద్దలకు, శ్రోతలకు అందరికి వందనాలు చెబుతూ, సంబోధనకు నిమిషం సమయానికంటే ఎక్కువగా తీసుకోవద్దు. కొందరు ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ, తనకంటే ముందు మాట్లాడిన వారే అన్ని విషయాలు మాట్లాడారు, నాకేమి మిగల్లేదు అని చెప్పడం వల్ల శ్రోతలకు మన పట్ల తక్కువ భావన కలుగుతుంది.

**భాష**

భాష భావాలను చేరవేసే మాధ్యమం. ఉపన్యాస శిల్పంలో భాష ప్రధాన పాత్ర వహిస్తుంది. భాషలోని అందమైన పదాలతో హావభావాలను ప్రకటించటం వల్ల ఉపన్యాసానికి కళాత్మకగుణం ఏర్పడుతుంది. ఒక్కొక్కరికి ఒక్కో వచనశైలి ఉంటుంది. ఆ శైలి భాషవల్లే ఏర్పడి, వక్త చేసే కృషి వల్లనే అది మెరుగుపడుతుంది. వక్త సభలో తన భాషా ప్రావీణ్యాన్ని ప్రదర్శించకుండా, సరళమైన భాషలో అభిప్రాయాలను ప్రకటించాలి. విషయానికి సరిపోయే భాషను ఉపయోగించాలి. మేధోస్థాయిలో సభ జరుగుతుంటే ఆ స్థాయి భాషను మాట్లాడాలి. నిరక్షరాస్యుల ముందు మాట్లాడుతున్నప్పుడు వారికి అర్థమయ్యే సామాన్య భాషను ఎన్నుకోవాలి.

ఇన్ని స్థాయిలో మాట్లాడాలంటే విస్తృత అధ్యయనం చేస్తూ, ప్రజల మాట్లాడే యాసలను, మాండలికాలను గమనిస్తూ వారి సంభాషణను అర్థం చేసుకోవాలి. విషయానికి తగిన పద బంధాలు నీటి ప్రవాహంలా రావాలి. వాక్యాలు చిన్నగా ఉండాలి. ఉపన్యాస భాషలో ఎట్టి పరిస్థితుల్లో ఊత పదాలు, వ్యర్థపదాలు ఉండకూడదు.

**2. ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కంఠస్వరం, వేదిక నిర్వహణ, ఉపన్యాసం ఇచ్చేవారి వ్యక్తిత్వం ఎలా ఉండాలి?**

**జవాబు:**

ఉపన్యాసంలో విషయం, ప్రారంభం, భాష ఒక ఎత్తు అయితే కంఠస్వరం మరోఎత్తు. వక్తకు మంచి భాష తెలిసినా కంఠస్వరం సరిగ్గా లేకపోతే ఉపన్యాసం వృథా ప్రయాస అవుతుంది. శ్రోతలకు విన్పించకుండా చిన్నగా మాట్లాడకూడదు అలా అని గట్టిగా శ్రోతలకు చెవులు చిల్లులుపడేలా మాట్లాడకూడదు. వక్త కంఠధ్వని విని శ్రోతలు విసుగుపడకూడదు. చిన్నగా, వినసొంపుగా మాటను మొదలుపెట్టి, నిదానంగా స్థాయిని పెంచుతూ, గాత్రమంతా ఉపన్యాసంగా మార్చాలి. శ్రోతలను ధ్వని ప్రభావితం చేస్తుంది. కంఠస్వరం ఉపన్యాసానికి శరీరం వంటిది. కొన్ని వాక్యాలను గట్టిగా, కొన్నింటిని మంద్రస్థాయిలో పలకాలి. శ్రోతలను మన కంఠంతో కట్టిపడేయాలి. అందుకు నిరంతరం సాధన చేయాలి.

**వేదిక నిర్వహణ**

వేదికపై మాట్లాడటానికి వెళ్ళగానే సభా వాతావరణాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవాలి. దీన్ని వేదిక నిర్వహణ అంటారు. వక్తను వేదిక పైకి పిలవగానే వక్త వేదిక ఎక్కే పద్ధతి, అభివాదం చేసే విధానం, మైకు, శ్రోతలు, సమయపాలన మొదలైన విషయాలన్ని వేదిక నిర్వహణ కిందికి వస్తాయి. వేదిక మీదకి పిలవగానే పరుగెత్తుతూనో, నిదానంగానో వెళ్ళకూడదు. నడక హుందాగా నడుస్తూ, చిరునవ్వుతో వేదికపైకి వెళ్ళాలి. అందరికీ అభివాదం చేయాలి. ఆ తర్వాత మైకు వక్త తన ఎత్తుకు తగినట్లు ఉందో, లేదో చూసి, సరిచేసుకోవాలి. పెదవులు స్పీకర్‌కు ఉండి. నాలుగు అంగుళాల దూరంలో దానిని ఏర్పాటు చేసుకోవాలి. మైకు పనిచేస్తుందో లేదో తెలుసుకోవడానికి నోటితో ఊదకుండా, చూపుడు వేలితో దానిపై శబ్దం చేస్తే సరిపోతుంది. శ్రోతలను, అన్ని వైపులా కలియచూస్తూ మాట్లాడాలి. ప్రతి శ్రోత, వక్త తమ వైపే చూస్తున్నట్లు భావించడం వల్ల ఐ కాంటాక్ట్ పెరిగి శ్రోతలకు ఆసక్తి కలుగుతుంది. ముందున్న జనం వైపే చూడాలి కాని, వెనుక ఉన్న వేదిక మీది పెద్దలను చూస్తూ మాట్లాడకూడదు. వక్త ముఖం మీద, శ్రోతల ముఖం మీద వెలుతురు పడేట్లు చేయమని నిర్వాహకులకు చెప్పాలి. మాట్లాడుతున్నంత సేపు ముఖంపై చిరునవ్వు చెరిగిపోకుండా, మధ్యలో ఎవరైనా ప్రశ్నలు వేస్తే. విసుక్కోకుండా 'దయచేసి కూర్చోండి. ఉపన్యాసం అయ్యాక సమాధానం చెబుతాను' అని విజ్ఞప్తి చేయాలి. వాదన చేయకూడదు. చిన్న పిల్లలు అల్లరి చేస్తుంటే నివారించమని నిర్వాహకులకు చెప్పాలి. నిర్వాహకులు ఉపన్యాసానికి కేటాయించిన సమయాన్ని దృష్టిలో పెట్టుకుని వక్త తన ప్రసంగాన్ని ముగించాలి. అరగంట ప్రసంగానికి రెండు, మూడు గంటల సమాచారంతో వెళ్ళాలి. ఎంతసేపు మాట్లాడమన్నది కాకుండా ఎంత శక్తివంతంగా మాట్లాడామన్నది ముఖ్యం.

**వ్యక్తిత్వం**

వేదికపై వక్త ప్రసంగిస్తున్నప్పుడు వేదిక ముందు ఉన్న వందలాటి మంది గమనిస్తుంటారు. వక్తను తన మాట తీరు, హావభావాలు, కట్టుబొట్టుతో అంచనా వేస్తుంటారు కనుక వక్త తన వ్యక్తిత్వానికి మచ్చ రాకుండా జాగ్రత్తగా ఉండాలి. సభా సందర్భానికి సరిపోయే దుస్తులు ధరించాలే కాని, అందరి దృష్టి తమపై ఉండాలని ముదురు రంగు దుస్తులు ధరించరాదు. వక్త మాట తీరు, చెప్పిన విషయాల వల్ల అందరి దృష్టి వక్తపై ఉండాలి కాని, ధరించే దుస్తుల వలన కాదు అని గ్రహించాలి. సాధ్యమైనంత వరకు లేతరంగు దుస్తులే అన్ని సందర్భాలకి నప్పుతాయి.

వేదిక మీద బిగుసుకుని విగ్రహంలా నిలబడకుండా,రక్త మాంసాలున్న మనిషిగా హావభావాలను వ్యక్తం చేస్తూ ప్రసంగించాలి. చేతిలో ఎలాంటి వస్తువులు ఉండకూడదు. చేతులు నలుపుకోవడం, తల గోక్కోవడం, కళ్ళద్దాలు మాటి మాటికి తీస్తూ, పెడుతుండడం ప్రసంగాన్ని మధ్యలో ఆపి, నోట్స్ చూస్తుండం లాంటివి చేయకూడదు.వక్త జేబులో కాగితాలు కన్పించకూడదు. ఊ.... ఆ ... అంటూ మాటల కోసం తడబడకూడదు.

సభల్లో మాట్లాడటం ఒక కళ. సభల్లో మాట్లాడడం. సామాజిక ప్రయోజనం కోసమే. సభలలో కొందరు చక్కగా మాట్లాడలేక పోవడం వల్ల రాణించలేక పోయారు. ఒడుపు తెలిసి మాట్లాడినవారు చక్కగా రాణించారు. తమ మాటల ద్వారా మాటకొక ప్రయోజనం సాధించినవారు మాటలను పొదుపుగా మాట్లాడతారు. ప్రజాస్వామ్య విలువలను అందరికి విస్తరింప చేయటం కొరకు అబ్రహం లింకన్, ధార్మిక ఉపన్యాసాలు చేసిన వివేకానందుడు, మేడే ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన స్టాలిన్ ఉపన్యాసం. ప్రజాతంత్ర విప్లవం కోసం మావో చేసిన ప్రసంగాలు, నాజీయిజాన్ని వ్యాపింపచేయడానికి హిట్లర్ వక్తృత్వకళభారతజాతీయోద్యమంలో గాంధీ, బిపిన్‌చంద్ర, కులనిర్మూలన కొరకు అంబేద్కర్ చేసిన ఉపన్యాసాలు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయి.

ఉపన్యాసానికి ముగింపు మెరుపులా ఉండాలి. శ్రోతలను వక్త తన ఉపన్యాసం ద్వారా పతాకస్థాయికి తీసుకెళ్ళి, ముగిచేటప్పుడు ఆచరణాత్మక సందేశం ఉండాలి. మంచి కవిత, సూక్తితో ముగించవచ్చు.

మంచి ఉపన్యాసకులు నేటి సమాజానికి చాలా అవసరం. పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు, అధ్యాపకులు మంచి ఉపన్యాసకులైతే బడిని, కాలేజి ఎగ్గొట్టే పిల్లలు కూడా వచ్చి శ్రద్ధగా పాఠాలు వింటారు.

రామాయణంలో రాముడు, లక్ష్మణుడితో, హనుమంతుడి ఉపన్యాసకళ గూర్చి ఎంతో గొప్పగా చెప్పాడు. హనుమంతుడిలో ఒక గొప్ప ఉపన్యాసకుడికి ఉండాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయని, ఆయన మాట్లాడేప్పుడు కన్నులు, నుదురు,కనుబొమ్మలు ఇతర అంగాల్లో ఎక్కడా ఏ దోషం కనబడదని, నోటి వెంట ఒక్క అపశబ్దం కూడా దొర్లలేదని, ఆయన వ్యాకరణాది, శాస్త్రాలను చదివి ఉంటాడని, మాట్లాడుతున్నప్పుడు ఆయన ధ్వని ఎక్కువ, తక్కువ పరిమితులకు లోబడుతూ మధ్యమం స్థాయిలో ఉన్నదని, ఆయన మాటలు విన్న ఎవరి హృదయమైనా ప్రసన్నమవుతుందని, కత్తి పట్టుకున్న గుండె కూడా కరిగి నీరవుతుందని "హనుమంతుని మెచ్చుకున్నాడు రాముడు.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. వక్తృత్వాన్ని ప్లేటో, అరిస్టాటిల్, సోక్రటీస్ తమ రచనల్లో ఈ విధంగా చెప్పారు ______. (అ)

   (అ) పౌరకళ (ఆ) నాట్యకళ

   (ఇ) చిత్రకళ (ఈ) శిల్పకళ

2. స్టేజిఫియర్‌ని ఇలా అని స్థూలంగా అంటారు ______. (ఇ)

   (అ) ఫోబియా (ఆ) ఎలర్జీ

   (ఇ) పానిక్ (ఈ) ఫియర్

3. వక్తృత్వ కళలకు ఇక్కడ శిక్షణా కేంద్రాలు ఉండేవి ______. (ఇ)

   (అ) అమెరికా (ఆ) ఇండియా

   (ఇ) ప్రాచీన గ్రీక్, రోమ్ (ఈ) చైనా

4. 'త్రీని రత్నాణి పృథివ్యాం, జలమన్నం సుభాషితం " దీని ప్రకారం భూమిపై ఉన్న రత్నాలు ______. (అ)

   (అ) మూడు రత్నాలు (ఆ) నాలుగు

   (ఇ) ఐదు (ఈ) ఆరు

5. మనిషికి నీరు, అన్నంతో పాటు ఇది అవసరమని పెద్దలు అన్నారు ______. (ఈ)

   (అ) వ్యక్తిత్వం (ఆ) ఆహార్యం

   (ఇ) ఆంగికం (ఈ) మంచిమాట

## ఖాళీలను పూరించండి

1. వేదికపై మాట్లాడే సమయంలో కలిగే భయాన్ని __________ అంటారు.
2. స్టేజీఫియర్‌ను __________ అంటారు.
3. __________ వక్తృత్వ కళలకు, వక్తలకు ప్రాధాన్యత ఉండేది.
4. భారతదేశంలో __________ ఉపన్యాస, తర్కశాస్త్రాలకు ప్రాధాన్యం ఇచ్చారు.
5. వక్తృత్వం అనేది __________ కళ.

**సమాధానాలు**

1) స్టేజీ ఫియర్.
2) టోఫోఫోబియా
3) ప్రాచీన గ్రీక్, రోమ్ సమాజాల్లో
4) బౌద్ధ విశ్వవిద్యాలయాల్లో
5) వైయుక్తిక కళ

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ఉపన్యాసానికి కంఠస్వరం ఎలాంటిది?**

**జవాబు:**

శరీరం వంటిది

**2. వేదికపై మాట్లాడ్డానికి వెళ్ళగానే సభా వాతావరణాన్ని చేయాలి?**

**జవాబు:**

సభా వాతావరణాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవాలి.

**3. సభావాతావరణాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవడాన్ని ఏమంటారు?**

**జవాబు:**

వేదిక నిర్వహణ

**4. ధార్మిక ఉపన్యాసాలు చేసినది ఎవరు?**

**జవాబు:**

స్వామి వివేకానందుడు

**5. రామాయణంలో ఎవరి ఉపన్యాసకళను ఎవరు మెచ్చుకున్నారు?**

**జవాబు:**

హనుమంతుని ఉపన్యాసకళను రాముడు మెచ్చుకున్నాడు

# యూనిట్-2

**జర్నలిజంలో మౌలికాంశాలు**


6. వార్త
7. వార్త నిర్మాణం
8. వార్తా కథనాలు
9. ఇంటర్వ్యూ
10. అనువాదం


## 6. వార్త

ప్రపంచంలో ఏ మనిషికైనా సమాచారాన్ని పొందటమే విజ్ఞానం. కొందరు వ్యక్తులు, సమూహాలు, సమాజాలు సమాచారాన్ని పొందలేక బాధపడుతుంటే, ఎక్కడో ఒకచోట బయటపడిన సమాచారం కొందరి చేతుల్లో కేంద్రీకృతమై సమాచారాన్ని పొందడంలో అసమానతలు ఏర్పడుతాయి.

ఎవరైతే ముందు సమాచారాన్ని పొందుతారో వారు దాన్ని వివిధ సందర్భాల్లో వాడుకుంటూ సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధిని సాధిస్తే, సమాచారాన్ని పొందలేని వారు అభివృద్ధికి వెలుపల ఉండిపోతారు. ప్రపంచంలో మానవ పరిణితి విస్తృతి చెందకపోవడం వలన ప్రజలు ఏమి తెలుసుకోవాలో, ఎంతమేరకు తెల్సుకోవాలో అనే విషయంలో పరిమితులు ఏర్పడుతున్నాయి. కొన్ని రకాల సమాచారం మీద అప్పుడప్పుడు తెలియకుండానే ఆంక్షలు ఉంటున్నాయి.

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తెలుసుకునే హక్కు కల్పించింది. సమాచార హక్కు చట్టం, తెల్సిన దాన్ని నిర్భయంగా వ్యక్తం చేసే వాక్ స్వాతంత్రపు హక్కును కూడా ఉదాత్తమైన మన రాజ్యాంగం కల్పించింది. కానీ ఇంకా చాలా దేశాల్లో సమాచారాన్ని స్వేచ్ఛగా అందించటంలో అనేక పరిమితులు ఉన్నాయి. ఇంకా కొన్ని ఆఫ్రికాదేశాల్లో ప్రజలకు విద్య అందడం లేదు.

ప్రాచీన కాలంలో సమాజాల్లో ఆదిమ మానవులు తమ సైగల ద్వారా తోటి వారికి ఏదో చెప్పాలని భావించారు. ఆ దశను దాటి మనిషి చేసే శబ్దాలకు భాష ద్వారా కొన్ని అర్థాలను కల్పించి, ఆ సమాచారాన్ని తోటి వారికి అందించారు. క్రమంగా ఆ మాటలు తర్వాత తరంలో పదాలుగా , వాక్యాలుగా, భాషగా ఏర్పడి లిపి రూపొందించిన తర్వాత సమాజ అభివృద్ధిలో వేగం పెరిగి, తమ చుట్టూ ఉన్న సమాచారం ఒక తరం నుండి మరో తరానికి చేరింది.

లిపి ఏర్పడ్డాకనే సమాచారాన్ని నిల్వచేసి చేరవేయటం ప్రారంభమైంది. సమాజ అభివృద్ధి, వ్యక్తి ఎదుగుదలలో సమాచారం ముఖ్యమైన పాత్రను నిర్వహించింది.

కాగితం, అచ్చుయంత్రం, పుస్తకాలు, పత్రికలు, రేడియో, టెలిగ్రాఫ్, టెలిఫోన్, టెలివిజన్, కంప్యూటర్, సెల్‌ఫోన్, మెయిల్, బ్లాగు, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవన్నీ సమాచారాన్ని చేరవేసే సాధనాలు. వీటి ద్వారా సమాచారాన్ని ఎంత కాలమైనా నిల్వ చేయవచ్చు.

సమాచారాన్ని పొందడం రాజుల కాలంలోనే ప్రజల హక్కుగా ఉన్నది. భారతదేశంలో మౌర్యరాజు అశోకుడు తాను తీసుకున్న నిర్ణయాలను శిలలపై చెక్కించి రాజ్యం నలుమూలలా ప్రతిష్టించేవాడు. క్రీ.పూ. 5వ శతాబ్దంలో రోమన్ రాజు జూలియస్ సీజర్ తను రాజసభలో తీసుకున్న నిర్ణయాలను అదే రోజు ప్రధాన రాజవీధిలో రాతిఫలకంపై రాయించేవాడు.

మన దేశంలో మొఘలుల కాలంలో అనేక ప్రాంతాల నుండి  సమాచారాన్ని సేకరించడానికి 'వార్తాహారులు' ఉండేవారు.

జాన్ గుటెన్ బర్గ్ క్రీ.శ. 1450 లో అచ్చుయంత్రాన్ని కనిపెట్టిన తర్వాత వార్తాపత్రికలకు ముందు రూపాలైన కరపత్రాలు, గోడ పత్రికలు (వాల్‌పోస్టర్స్), క్రీ.శ 1600లో వార్తా పత్రికలను పోలిన కర పత్రాలు (పాంఫ్లెట్స్) ఇంగ్లాండ్, రష్యా, అమెరికా దేశాల్లో వెలువడ్డాయి.

భారతదేశం 1780లో ఇంగ్లీష్‌లో 'బెంగాల్ గెజిట్' కలకత్తా నుండి, వ్యాపారులకు ఉపయోగపడే 'న్యూస్‌బుక్'ప్రచురించారు. ఈ విధంగా పత్రికారంగం ప్రారంభమైంది.

1865–1900 సంవత్సరాల మధ్యకాలంలో సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో, శాస్త్రీయంగా అందిస్తూ పత్రికారంగంలో ఆధునిక యుగం ప్రారంభమైంది. సమాచార సేకరణ, వార్తరాసే విధానం,వార్త లక్షణాలు రూపొందించబడ్డాయి. నూతన జర్నలిజం శకానికి పునాది వేసిన వాడు అమెరికన్ పాత్రికేయుడు 'జోసెఫ్ పులిట్జర్'

ప్రచురణ కోసం, తాజా వివరాలను లిపి ద్వారా ఇతరులకు చేరవేయడాన్ని 'జర్నలిజం' అంటారు. ఏ రోజుకారోజు జరిగే సంఘటనలను కూర్చి రాసే పుస్తకం " జర్నల్ " అనే పదం నుంచే 'జర్నలిజం' అనే పదం వచ్చింది. మీడియా సంస్థల్లో సమాచారాన్ని సేకరించేవారు, సేకరించిన సమాచారాన్ని ఎడిట్ చేసి చదవటానికి వీలైన పద్ధతిలో అమర్చేవారు జర్నలిస్టులు. వీరు రాసేదే వార్త (Journalists are watch dogs of the society).

నన్నయ మహాభారతంలో

" వార్త యందు జగము వర్తిల్లుచున్నది
యదియులేని నాడ యఖిల జనులు
నంధకార మగ్నులగుదురుగావున వార్త
నిర్వహింపవలయు బతికి"

అని వార్త ప్రాధాన్యతను చెప్పి ఉన్నారు. నన్నయ చెప్పిన అంశంలో అనేక భిన్నాభిప్రాయాలున్నా, వార్తనే సమాచారంగా, సమాచారాన్నే వార్తగా సమాజాన్ని చైతన్యవంతంగా నడిపిస్తున్న తీరు శతాబ్దాలుగా సాగుతున్నది. సమాచారాన్ని పాఠకులకు చేరవేసే లక్ష్యంతో వార్త నిర్మాణమవుతుంది. ప్రజలు ఆ వార్త ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలి. సమాచారాన్ని పాఠకులు స్వాగతించేలా చెప్పటమే వార్త ముఖ్య ఉద్దేశం. ప్రకృతి, సామాజిక శాస్త్రాల వలె వార్తను ఒక నిర్దిష్ట అర్థంలో నిర్వచించలేం.

**వార్త నిర్వచనం**

సాధారణ విషయాలు కాకుండా, అసాధారణ విషయాలను చెప్పేది వార్త. వర్షాలు పడి పంటలు బాగా పండితే వార్త కాదు. తుఫాన్ల వల్ల పంట నష్టపోతే అది వార్త. ఆశ్చర్యం కలిగిస్తూ, అనుకోకుండా జరిగే విషయాలే వార్తలు అవుతాయి.

- "కుక్క మనిషిని కరిస్తే అది వార్త కాదు. మనిషే కుక్కను కరిస్తే అది వార్త".– లార్డ్ నార్త్ క్లిఫ్
- "తాజా సంఘటనల సమాచారం వార్త, లేదా కొందరు ప్రజలకు ఆసక్తికరమైన లేదా వారు ముఖ్యమైనదిగా భావిస్తే అది వార్త అవుతుంది". – డబ్ల్యు.సి. బ్లేయర్
- "అనుభవజ్ఞుడైన సంపాదకుడు తన పత్రికలలో ప్రచురించటానికి ఎంచుకున్న సమాచారం వార్త అవుతుంది" – ఆర్. బుష్

వార్తను ఆంగ్లంలో 'NEWS' అంటారు. వీటి విడి అక్షరాలను వివరిస్తే అదే వార్త అవుతుంది. "ఉత్తర (Narth) , తూర్పు (East), పశ్చిమ (West), దక్షిణ (South) దిక్కుల నుండి వచ్చే సమాచారాన్ని వార్త (NEWS) అంటారు.

మనుషులు సమాజంలో భాగం కనుక తమ చుట్టూ జరిగే విషయాలను తెలుసుకోవాలనుకుంటారు. సాంకేతిక విప్లవం కారణంగా సమాచారాన్ని తెల్సుకునే అవకాశాలు పెరిగాయి. ప్రపంచంలో జరిగే మార్పులు తమపై ఎలాంటి ప్రభావంచూపుతాయోనని ప్రజలు ఆసక్తి చూపుతారు.

ప్రజలకు ఆధ్యాత్మిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, సాంకేతిక, క్రీడ సంబంధ విషయాల్లో ఒక్కొక్కరికి ఒక్కోరకమైన ఆసక్తి ఉంటుంది. కాని వారికి ఎక్కువ ఆసక్తి ఉన్న విషయాలపై మాత్రమే దృష్టి ఉండి, మిగతావి పట్టించుకోకపోవచ్చు.ప్రజలు పట్టించుకున్నదే వార్త అవుతుంది. ఒక వర్గానికి ఒక వార్త ఆసక్తి ఉంటే, ఇంకో వర్గానికి ఆ వార్త ఆసక్తి కలిగించకపోవచ్చు.

ప్రజల అభిరుచులు, ఆసక్తులను బట్టి ఏదైనా వార్త అవుతుంది. ఒక్కోసారి కొన్ని విషయాలు ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా ఉన్నా, ఎప్పుడైతే ఆ విషయం బయటపడుతుందో, బహిరంగంగా అందరికీ తెలుస్తుందో అది ఆసక్తిని పెంచిన వార్త అవుతుంది.

**వార్త లక్షణాలు**

సాహిత్య ప్రక్రియ, శాస్త్ర సంబంధ విషయం, రచనా ప్రక్రియ అయినా కొన్ని లక్షణాల ఆధారంగా విస్తరించి వ్యక్తమవుతుంది. కొత్త రచనా రూపమైనా, అధ్యయనం చేసే పాఠకులు కూడా లక్షణాల కోణంలో పరిశీలించడం వల్ల ఆ ప్రక్రియ స్వరూప, స్వభావాలు అర్థమవుతాయి.

మనుషుల మానసిక స్థితిని బట్టి అవసరమైన వార్తలను, టీవీ కథనాలను చూస్తారు కనుక పాఠకుల అభిరుచికి అనువైన వార్తలను పత్రికలు ప్రచురిస్తాయి.

పాఠకులు సమస్యలను అర్థం చేసుకోవాలని, అభివృద్ధిని తెల్సుకోవాలని అనుకుంటారు. పాఠకుల ఆకాంక్షలను వార్తలు నెరవేరుస్తాయి. నిర్వచనాలతో రచనా ప్రక్రియను అంచనా వేయలేనప్పుడు, లక్షణాలను బట్టి నిర్ణయించవచ్చుసంఘటన ప్రాధాన్యతను బట్టి లభించిన సమాచారాన్ని బట్టి అది వార్త అవుతుందా కాదా అనే విషయాన్ని చెప్పవచ్చును. లక్షణాన్ని బట్టి కూడా వార్త స్వభావాన్ని నిర్ణయించవచ్చు.

**1. ప్రాధాన్యత**

పత్రిక, టీవీ కార్యాలయాలకు వచ్చే వార్తలన్నింటికి చోటు కల్పించలేరు. కనుక ప్రాధాన్యత కలిగిన వార్తలను ఎంపిక చేసి ప్రచురణకు లేదా ప్రసారానికి పంపిచాలి. వార్తలను ఎంపిక చేసేపుడు భావజాలం, లక్ష్యం, పరిమాణం ప్రధానం కనుక ప్రజల జీవితాలను విశేషంగా ప్రభావితం చేస్తూ, ఎక్కువ పాఠకుల చేత చదివించేది అయి ఉండాలి.

వార్త ప్రాధాన్యతను నిర్ణయించటానికి కొన్ని ప్రమాణాలు ఉండాలి. వాటిలో సమయం చాలా ముఖ్యమైనది. వార్త మనుగడ స్వల్పమైంది. నిన్న జరిగిన సంఘటన కంటే ఈ రోజు జరిగిన విషయానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. News should be fresh, like fish. వార్త తాజా చేపలాఉండాలి. ఆ వార్తను పాఠకులకు అందిస్తే ఎంత ప్రభావం ఉంటుంది. అలాగే వార్త ప్రాధాన్యత దాని పర్యవసానంపై ఆధారపడి ఉంటుంది. అసాధారణ సంఘటన, ప్రముఖులైన వ్యక్తులు. ఈ మూడు విషయాల ఆధారంగా వార్త ప్రాధాన్యతను నిర్ణయించవచ్చు.

ప్రాధాన్యతలో స్థల ప్రాధాన్యత కూడా ఉంటుంది. పార్లమెంట్, ఎర్రకోట, భక్తులు రద్దీగా ఉండే తిరుపతి లాంటి పుణ్యక్షేత్రాలు, రాష్ట్రశాసన సభలు మొదలైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాల్లో ఏదైనా జరిగినా, అదే విధంగా వ్యక్తి ప్రాధాన్యత కలిగిన అంటే దేశ మొదటి పౌరుడు రాష్ట్రపతి, దేశ ప్రధానమంత్రి, ప్రముఖ క్రీడాకారుడు, సినిమా హీరో, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు లాంటి వాళ్ళకు ఏదైనా అవాంఛనీయమైన సంఘటన జరిగితే ప్రజలకు ఎక్కువ ఆసక్తి ఉంటుంది. కనుక ఆ వార్త అత్యంత ప్రాధాన్యత కలిగిందిగా ఉంటుంది. సంఘటన ప్రాధాన్యత కూడా వార్త ప్రాధాన్యతను పెంచుతుంది.

**2. సామీప్యం**

భౌగోళికంగా, భౌతికంగా దగ్గర ఉన్నదాన్ని సామీప్యత అంటారు. ప్రేక్షకులు / పాఠకులు దూరాన జరిగిన సంఘటన కంటే తమ సమీపంలో జరిగిన సంఘటనకు ప్రాధాన్యత ఇస్తారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల కంటే సమీపంలో జరిగే అసెంబ్లీ ఉప ఎన్నికల వార్తలకు పాఠకులు ప్రాధాన్యత ఇస్తారు.

ఆధ్యాత్మికంగా, భావజాల పరంగా ఒకేలా ఆలోచించేవారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారు చేసే చర్యలు అలాంటి ఆలోచనలు కలిగిన వారికి వార్తలు అవుతాయి. ఉదాహరణకు కారల్ మార్క్సుకు సంబంధించిన చర్చ ఏదైనా ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభమైతే విశ్వవ్యాప్తంగా ఉండే కమ్యూనిస్టులకు అదొక ముఖ్యమైన వార్త అవుతుంది. వాటికన్ సిటీలో ఉండే క్రైస్తవ మత గురువుకు ఏదైనా జరిగితే ప్రపంచ వ్యాప్తంగా ఉండే క్రైస్తవులకు అదొక ముఖ్యమైన వార్త అవుతుంది.

## 3. సంఘర్షణ

శ్రీశ్రీ "పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను" అని అన్నాడు. ఆ విధంగా ఆలోచిస్తే మానవ జీవితం సంఘర్షణమయం. కనుక పాఠకులు సంఘర్షణతో కూడిన వార్తలకు ఇచ్చే ప్రాముఖ్యం మరే దానికి ఇవ్వరు. 'ఘర్షణ' భావోద్వేగాలపై ఆధారపడి ఉండడం వల్ల ఆసక్తి చూపుతారు. రెండు సిద్ధాంతాలు, రెండు సమూహాల మధ్య జరిగే ఘర్షణలు, రిజర్వేషన్లు కావాలని, వద్దని పోరాడే వర్గాల మధ్య ఘర్షణ, హిందూ, ముస్లిం మతాల మధ్య, అసెంబ్లీలో రెండు రాజకీయ పక్షాల మధ్య, సమ్మె చేసే కార్మికుల పోరాటంలో హింస, ఘర్షణ జరగడం. లాంటి వార్తలు, హత్యలు, అత్యాచారాలు లాంటి వార్తలు ప్రముఖమైన వార్తలుగా ఉంటాయి.

## 4. సంచలన మార్పు

ఒక సంపుటిన ప్రపంచ వ్యాప్తంగా, దేశ, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించే మార్పు వచ్చినపుడు అది వార్త అవుతుంది. ఉదాహరణకు "ఎంసెట్ పరీక్ష లేకుండానే ఇంటర్ మార్కుల ఆధారంగా మెడికల్ సీట్ల కేటాయింపు" అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది ఒక సంచలన వార్త మాత్రమే కాక కొత్త మార్పు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకట్టుకుంటుంది. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, తమ జీవిత శైలిలో ఏదైనా విపరీత మార్పును వ్యక్తం చేస్తే, ఆ సెలబ్రిటీలలో అకస్మాత్తుగా సంభవించిన మార్పు లక్షలాది అభిమానులకు అదొక ఆసక్తికరమైన వార్త. అలాంటి వార్తలు జర్నలిస్టులు సమాజానికి అందిస్తుంటారు.

## 5. అభివృద్ధి

వార్తల్లో కొన్ని సూచనీయ, అసూచనీయ వార్తలు ఉంటాయి. ముందుగానే సేకరించినవి సూచనీయ వార్తలు. అంటే పోలీస్ స్టేషన్ నుంచి రోజువారిగా వచ్చే నేర వార్తలు, సమ్మె నోటీసులు, ఉద్యోగ వార్తలు, వీటినే సూచనీయ వార్తలు అని అంటారు. అసూచనీయ వార్తలు అంటే, ప్రభుత్వాలు ఏదో చేస్తామని ప్రకటించింది. ఆ తర్వాత ఎవరికి తెలియకుండా విరమించుకోవడం లాంటివి. ఇవి రహస్యంగా జరుగుతాయి. కనుక పూర్తిగా తెల్సుకుని వార్తగా రాయాల్సి ఉంటుంది. రకరకాల పద్ధతుల ద్వారా ఈ సమాచారం తెలుస్తుంది. కనుక ఇలాంటి వాటిని 'అకస్మాత్తు వార్తలు' అని అంటారు.

ప్రభుత్వం ప్రకటించిన ప్రజా సంక్షేమం మీద విధాన నిర్ణయాలు తీసుకోవడం, ప్రకటించి కూడా అమలు చేయనపుడు ప్రజలు, ప్రతిపక్షాలు, మేధావులు, ప్రజా సంఘాలు ఆందోళన చేసిన తర్వాత అభివృద్ధికి సంబంధించిన కార్యచరణను రూపొందిస్తే అవి వార్తలుగా మారుతాయి. ప్రాజెక్టుల నిర్మాణం, వంతెనల నిర్మాణం, వైద్యశాలల ఏర్పాటు మొదలైనవన్నీ అభివృద్ధి కార్యకలాపాల్లోకి వస్తాయి. ఇలాంటి వార్తలను జర్నలిస్టులు ప్రజలకు అందిస్తుంటారు.

వార్త లక్షణాన్ని బట్టి అందిన సమాచారం వార్త అవునో కాదో తెల్సుకుని ఆ వార్త ప్రాధాన్యత, అది వార్తగా మలచిన తర్వాత అది పాఠకులపై చూపే ప్రభావాన్ని సరిగ్గా అంచనా వేసిన జర్నలిస్టులు మాత్రమే ఈ రంగంలో రాణించగలుగుతారు. వార్త కల్పనలకు, ఊహలకు, అంచనాలకు తావు లేకుండా ఉండాలి.

**వార్త నిర్మాణం**

జర్నలిస్టుకు, పాఠకులకు మధ్య వంతెన వంటిది వార్త. సమాచారాన్ని చేర్చడానికి వార్త ఒక సాధనం. వార్తను రాయడానికి కొన్ని పద్ధతులు పాటించాలి. అందరికి అన్ని కాలాల్లో ఆమోదకరమైన పద్ధతుల్లో కాకపోయినా పాఠకులకు ఆసక్తిని పెంచే విధంగా రాయాలి. వార్తను ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిలో (ఒక ప్రత్యేక శైలిలో) రాస్తారు. ఏ స్థాయి పాఠకులకు వార్తవ రాస్తున్నామో గుర్తుపెట్టుకుని వార్తను రాయాలి. వార్త నిర్మాణంలో ఉండే వార్తాంగాలు తెలిస్తే వార్తలు రాయటం సులభంగా ఉంటుంది.

1. శీర్షిక (హెడ్ లైన్)
2. తేదీ
3. లీడ్ (విషయ పరిచయం)
4. బాడీ (విషయ వివరణ)
5. ఉపశీర్షికలు

**1. శీర్షిక**

పాఠకులందరికీ పత్రికను మొత్తం చదివే సమయం లేక పోతే శీర్షిక ద్వారా వార్తలోని ముఖ్యాంశాన్ని చదివి, సారాన్ని గ్రహించగలుగుతారు. ఇలాంటి పాఠకుల కొరకు శీర్షిక ఒకటి రెండు వాక్యాల కంటే ఎక్కువ ఉండకుండా మంచిగా పెట్టాలి. ఉదాహరణకు

"ఆస్తికోసం ఆలిని చంపిన భర్త"

"చేజారిన దొంగ"

"విమాన ప్రమాదంలో మంత్రి దుర్మరణం"

"డిగ్రీ కాలేజీ విద్యార్థికి 12 లక్షల జీతం" వంటి శీర్షికలు పెట్టాలి.

**2. తేదీ**

వార్తకు సంబంధించిన స్థలం, తేదీలను ఈ భాగంలో రాయాలి. దీన్ని ఆంగ్లంలో 'డేట్‌లైన్' అంటారు.

**ఉదా :** హైద్రాబాద్, 22 మే :. ఇది వార్తను ప్రచురించే తేదీ.

**3. లీడ్**

వార్తను వివరించి చెప్పేది లీడ్ . వార్త సారాంశంలో 'ఎవరు, ఏమిటి,ఎప్పుడు, ఎక్కడ, ఎట్లా " అనే ప్రశ్నలకు సమాధానం చెప్పడం 'లీడ్' అంటారు.

**4. బాడీ**

కొన్ని రోజుల నుండి ధారావాహికగా వచ్చే వార్తలలో పూర్వం జరిగిన వివరాలు సంగ్రహంగా ఇస్తారు. దీన్ని ఆధారంగా చేసుకుని తర్వాతి వార్తను రాసే పద్ధతినే విషయ వివరణ (బాడీ) అంటారు.

**5. ఉప శీర్షిక**

రాస్తున్న వార్త పెద్దదిగా ఉన్నప్పుడు ఉపశీర్షికలు పెడతారు. శీర్షిక, ఉపశీర్షికలు చదవటం ద్వారా పాఠకులు వార్తలోని సారాంశాన్ని తెలుసుకోగలుగుతారు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. "వార్త" నిర్వచనం, లక్షణాలు తెల్పండి?**

**జవాబు:**

సాధారణ విషయాలు కాకుండా, అసాధారణ విషయాలను చెప్పేది వార్త. వర్షాలు పడి పంటలు బాగా పండితే వార్త కాదు. తుఫాన్ల వల్ల పంట నష్టపోతే అది వార్త. ఆశ్చర్యం కలిగిస్తూ, అనుకోకుండా జరిగే విషయాలే వార్తలు అవుతాయి.

- "కుక్క మనిషిని కరిస్తే అది వార్త కాదు. మనిషే కుక్కను కరిస్తే అది వార్త".– లార్డ్ నార్త్ క్లిఫ్
- "తాజా సంఘటనల సమాచారం వార్త, లేదా కొందరు ప్రజలకు ఆసక్తికరమైన లేదా వారు ముఖ్యమైనదిగా భావిస్తే అది వార్త అవుతుంది". – డబ్ల్యు.సి. బ్లేయర్
- "అనుభవజ్ఞుడైన సంపాదకుడు తన పత్రికలలో ప్రచురించటానికి ఎంచుకున్న సమాచారం వార్త అవుతుంది" – ఆర్. బుష్

వార్తను ఆంగ్లంలో 'NEWS' అంటారు. వీటి విడి అక్షరాలను వివరిస్తే అదే వార్త అవుతుంది. "ఉత్తర (Narth) , తూర్పు (East), పశ్చిమ (West), దక్షిణ (South) దిక్కుల నుండి వచ్చే సమాచారాన్ని వార్త (NEWS) అంటారు.

మనుషులు సమాజంలో భాగం కనుక తమ చుట్టూ జరిగే విషయాలను తెలుసుకోవాలనుకుంటారు. సాంకేతిక విప్లవం కారణంగా సమాచారాన్ని తెల్సుకునే అవకాశాలు పెరిగాయి. ప్రపంచంలో జరిగే మార్పులు తమపై ఎలాంటి ప్రభావంచూపుతాయోనని ప్రజలు ఆసక్తి చూపుతారు.

ప్రజలకు ఆధ్యాత్మిక, రాజకీయ, సాంస్కృతిక, సామాజిక, సాంకేతిక, క్రీడ సంబంధ విషయాల్లో ఒక్కొక్కరికి ఒక్కోరకమైన ఆసక్తి ఉంటుంది. కాని వారికి ఎక్కువ ఆసక్తి ఉన్న విషయాలపై మాత్రమే దృష్టి ఉండి, మిగతావి పట్టించుకోకపోవచ్చు.ప్రజలు పట్టించుకున్నదే వార్త అవుతుంది. ఒక వర్గానికి ఒక వార్త ఆసక్తి ఉంటే, ఇంకో వర్గానికి ఆ వార్త ఆసక్తి కలిగించకపోవచ్చు.

ప్రజల అభిరుచులు, ఆసక్తులను బట్టి ఏదైనా వార్త అవుతుంది. ఒక్కోసారి కొన్ని విషయాలు ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా ఉన్నా, ఎప్పుడైతే ఆ విషయం బయటపడుతుందో, బహిరంగంగా అందరికీ తెలుస్తుందో అది ఆసక్తిని పెంచిన వార్త అవుతుంది.

**వార్త లక్షణాలు**

సాహిత్య ప్రక్రియ, శాస్త్ర సంబంధ విషయం, రచనా ప్రక్రియ అయినా కొన్ని లక్షణాల ఆధారంగా విస్తరించి వ్యక్తమవుతుంది. కొత్త రచనా రూపమైనా, అధ్యయనం చేసే పాఠకులు కూడా లక్షణాల కోణంలో పరిశీలించడం వల్ల ఆ ప్రక్రియ స్వరూప, స్వభావాలు అర్థమవుతాయి.

మనుషుల మానసిక స్థితిని బట్టి అవసరమైన వార్తలను, టీవీ కథనాలను చూస్తారు కనుక పాఠకుల అభిరుచికి అనువైన వార్తలను పత్రికలు ప్రచురిస్తాయి.

పాఠకులు సమస్యలను అర్థం చేసుకోవాలని, అభివృద్ధిని తెల్సుకోవాలని అనుకుంటారు. పాఠకుల ఆకాంక్షలను వార్తలు నెరవేరుస్తాయి. నిర్వచనాలతో రచనా ప్రక్రియను అంచనా వేయలేనప్పుడు, లక్షణాలను బట్టి నిర్ణయించవచ్చుసంఘటన ప్రాధాన్యతను బట్టి లభించిన సమాచారాన్ని బట్టి అది వార్త అవుతుందా కాదా అనే విషయాన్ని చెప్పవచ్చును. లక్షణాన్ని బట్టి కూడా వార్త స్వభావాన్ని నిర్ణయించవచ్చు.

**2. "వార్త" నిర్మాణం రాయండి?**

**జవాబు:**

జర్నలిస్టుకు, పాఠకులకు మధ్య వంతెన వంటిది వార్త. సమాచారాన్ని చేర్చడానికి వార్త ఒక సాధనం. వార్తను రాయడానికి కొన్ని పద్ధతులు పాటించాలి. అందరికి అన్ని కాలాల్లో ఆమోదకరమైన పద్ధతుల్లో కాకపోయినా పాఠకులకు ఆసక్తిని పెంచే విధంగా రాయాలి. వార్తను ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిలో (ఒక ప్రత్యేక శైలిలో) రాస్తారు. ఏ స్థాయి పాఠకులకు వార్తవ రాస్తున్నామో గుర్తుపెట్టుకుని వార్తను రాయాలి. వార్త నిర్మాణంలో ఉండే వార్తాంగాలు తెలిస్తే వార్తలు రాయటం సులభంగా ఉంటుంది.

1. శీర్షిక (హెడ్ లైన్)
2. తేదీ
3. లీడ్ (విషయ పరిచయం)
4. బాడీ (విషయ వివరణ)
5. ఉపశీర్షికలు

**1. శీర్షిక**

పాఠకులందరికీ పత్రికను మొత్తం చదివే సమయం లేక పోతే శీర్షిక ద్వారా వార్తలోని ముఖ్యాంశాన్ని చదివి, సారాన్ని గ్రహించగలుగుతారు. ఇలాంటి పాఠకుల కొరకు శీర్షిక ఒకటి రెండు వాక్యాల కంటే ఎక్కువ ఉండకుండా మంచిగా పెట్టాలి. ఉదాహరణకు

"ఆస్తికోసం ఆలిని చంపిన భర్త"

"చేజారిన దొంగ"

"విమాన ప్రమాదంలో మంత్రి దుర్మరణం"

"డిగ్రీ కాలేజీ విద్యార్థికి 12 లక్షల జీతం" వంటి శీర్షికలు పెట్టాలి.

**2. తేదీ**

వార్తకు సంబంధించిన స్థలం, తేదీలను ఈ భాగంలో రాయాలి. దీన్ని ఆంగ్లంలో 'డేట్‌లైన్' అంటారు.

**ఉదా :** హైద్రాబాద్, 22 మే :. ఇది వార్తను ప్రచురించే తేదీ.

**3. లీడ్**

వార్తను వివరించి చెప్పేది లీడ్ . వార్త సారాంశంలో 'ఎవరు, ఏమిటి,ఎప్పుడు, ఎక్కడ, ఎట్లా " అనే ప్రశ్నలకు సమాధానం చెప్పడం 'లీడ్' అంటారు.

**4. బాడీ**

కొన్ని రోజుల నుండి ధారావాహికగా వచ్చే వార్తలలో పూర్వం జరిగిన వివరాలు సంగ్రహంగా ఇస్తారు. దీన్ని ఆధారంగా చేసుకుని తర్వాతి వార్తను రాసే పద్ధతినే విషయ వివరణ (బాడీ) అంటారు.

**5. ఉప శీర్షిక**

రాస్తున్న వార్త పెద్దదిగా ఉన్నప్పుడు ఉపశీర్షికలు పెడతారు. శీర్షిక, ఉపశీర్షికలు చదవటం ద్వారా పాఠకులు వార్తలోని సారాంశాన్ని తెలుసుకోగలుగుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. "వార్త" ను గూర్చి రాయండి?**

**జవాబు:**

ప్రపంచంలో ఏ మనిషికైనా సమాచారాన్ని పొందటమే విజ్ఞానం. కొందరు వ్యక్తులు, సమూహాలు, సమాజాలు సమాచారాన్ని పొందలేక బాధపడుతుంటే, ఎక్కడో ఒకచోట బయటపడిన సమాచారం కొందరి చేతుల్లో కేంద్రీకృతమై సమాచారాన్ని పొందడంలో అసమానతలు ఏర్పడుతాయి.

ఎవరైతే ముందు సమాచారాన్ని పొందుతారో వారు దాన్ని వివిధ సందర్భాల్లో వాడుకుంటూ సామాజిక, రాజకీయ, ఆర్థిక అభివృద్ధిని సాధిస్తే, సమాచారాన్ని పొందలేని వారు అభివృద్ధికి వెలుపల ఉండిపోతారు. ప్రపంచంలో మానవ పరిణితి విస్తృతి చెందకపోవడం వలన ప్రజలు ఏమి తెలుసుకోవాలో, ఎంతమేరకు తెల్సుకోవాలో అనే విషయంలో పరిమితులు ఏర్పడుతున్నాయి. కొన్ని రకాల సమాచారం మీద అప్పుడప్పుడు తెలియకుండానే ఆంక్షలు ఉంటున్నాయి.

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి తెలుసుకునే హక్కు కల్పించింది. సమాచార హక్కు చట్టం, తెల్సిన దాన్ని నిర్భయంగా వ్యక్తం చేసే వాక్ స్వాతంత్రపు హక్కును కూడా ఉదాత్తమైన మన రాజ్యాంగం కల్పించింది. కానీ ఇంకా చాలా దేశాల్లో సమాచారాన్ని స్వేచ్ఛగా అందించటంలో అనేక పరిమితులు ఉన్నాయి. ఇంకా కొన్ని ఆఫ్రికాదేశాల్లో ప్రజలకు విద్య అందడం లేదు.

ప్రాచీన కాలంలో సమాజాల్లో ఆదిమ మానవులు తమ సైగల ద్వారా తోటి వారికి ఏదో చెప్పాలని భావించారు. ఆ దశను దాటి మనిషి చేసే శబ్దాలకు భాష ద్వారా కొన్ని అర్థాలను కల్పించి, ఆ సమాచారాన్ని తోటి వారికి అందించారు. క్రమంగా ఆ మాటలు తర్వాత తరంలో పదాలుగా , వాక్యాలుగా, భాషగా ఏర్పడి లిపి రూపొందించిన తర్వాత సమాజ అభివృద్ధిలో వేగం పెరిగి, తమ చుట్టూ ఉన్న సమాచారం ఒక తరం నుండి మరో తరానికి చేరింది.

లిపి ఏర్పడ్డాకనే సమాచారాన్ని నిల్వచేసి చేరవేయటం ప్రారంభమైంది. సమాజ అభివృద్ధి, వ్యక్తి ఎదుగుదలలో సమాచారం ముఖ్యమైన పాత్రను నిర్వహించింది.

కాగితం, అచ్చుయంత్రం, పుస్తకాలు, పత్రికలు, రేడియో, టెలిగ్రాఫ్, టెలిఫోన్, టెలివిజన్, కంప్యూటర్, సెల్‌ఫోన్, మెయిల్, బ్లాగు, వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ మొదలైనవన్నీ సమాచారాన్ని చేరవేసే సాధనాలు. వీటి ద్వారా సమాచారాన్ని ఎంత కాలమైనా నిల్వ చేయవచ్చు.

సమాచారాన్ని పొందడం రాజుల కాలంలోనే ప్రజల హక్కుగా ఉన్నది. భారతదేశంలో మౌర్యరాజు అశోకుడు తాను తీసుకున్న నిర్ణయాలను శిలలపై చెక్కించి రాజ్యం నలుమూలలా ప్రతిష్టించేవాడు. క్రీ.పూ. 5వ శతాబ్దంలో రోమన్ రాజు జూలియస్ సీజర్ తను రాజసభలో తీసుకున్న నిర్ణయాలను అదే రోజు ప్రధాన రాజవీధిలో రాతిఫలకంపై రాయించేవాడు.

మన దేశంలో మొఘలుల కాలంలో అనేక ప్రాంతాల నుండి సమాచారాన్ని సేకరించడానికి 'వార్తాహారులు' ఉండేవారు.

జాన్ గుటెన్ బర్గ్ క్రీ.శ. 1450 లో అచ్చుయంత్రాన్ని కనిపెట్టిన తర్వాత వార్తాపత్రికలకు ముందు రూపాలైన కరపత్రాలు, గోడ పత్రికలు (వాల్‌పోస్టర్స్), క్రీ.శ 1600లో వార్తా పత్రికలను పోలిన కర పత్రాలు (పాంప్లెట్స్) ఇంగ్లాండ్, రష్యా, అమెరికా దేశాల్లో వెలువడ్డాయి.

భారతదేశం 1780లో ఇంగ్లీష్‌లో 'బెంగాల్ గెజిట్' కలకత్తా నుండి, వ్యాపారులకు ఉపయోగపడే 'న్యూస్‌బుక్'ప్రచురించారు. ఈ విధంగా పత్రికారంగం ప్రారంభమైంది.

1865–1900 సంవత్సరాల మధ్యకాలంలో సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో, శాస్త్రీయంగా అందిస్తూ పత్రికారంగంలో ఆధునిక యుగం ప్రారంభమైంది. సమాచార సేకరణ, వార్తరాసే విధానం,వార్త లక్షణాలు రూపొందించబడ్డాయి. నూతన జర్నలిజం శకానికి పునాది వేసిన వాడు అమెరికన్ పాత్రికేయుడు 'జోసెఫ్ పులిట్జర్'

ప్రచురణ కోసం, తాజా వివరాలను లిపి ద్వారా ఇతరులకు చేరవేయడాన్ని 'జర్నలిజం' అంటారు. ఏ రోజుకారోజు జరిగే సంఘటనలను కూర్చి రాసే పుస్తకం " జర్నల్ " అనే పదం నుంచే 'జర్నలిజం' అనే పదం వచ్చింది. మీడియా సంస్థల్లో సమాచారాన్ని సేకరించేవారు, సేకరించిన సమాచారాన్ని ఎడిట్ చేసి చదవటానికి వీలైన పద్ధతిలో అమర్చేవారు జర్నలిస్టులు. వీరు రాసేదే వార్త (Journalists are watch dogs of the society).

నన్నయ మహాభారతంలో

" వార్త యందు జగము వర్తిల్లుచున్నది
యదియులేని నాడ యఖిల జనులు
నంధకార మగ్నులగుదురుగావున వార్త
నిర్వహింపవలయు బతికి"

అని వార్త ప్రాధాన్యతను చెప్పి ఉన్నారు. నన్నయ చెప్పిన అంశంలో అనేక భిన్నాభిప్రాయాలున్నా, వార్తనే సమాచారంగా, సమాచారాన్నే వార్తగా సమాజాన్ని చైతన్యవంతంగా నడిపిస్తున్న తీరు శతాబ్దాలుగా సాగుతున్నది. సమాచారాన్ని పాఠకులకు చేరవేసే లక్ష్యంతో వార్త నిర్మాణమవుతుంది. ప్రజలు ఆ వార్త ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలి. సమాచారాన్ని పాఠకులు స్వాగతించేలా చెప్పటమే వార్త ముఖ్య ఉద్దేశం. ప్రకృతి, సామాజిక శాస్త్రాల వలె వార్తను ఒక నిర్దిష్ట అర్థంలో నిర్వచించలేం.

**2. "వార్త" స్వరూప, స్వభావాలను గూర్చి వివరించండి? వార్త నిర్మాణం.**

**జవాబు:**

1. **ప్రాధాన్యత :** పత్రిక, టీవీ కార్యాలయాలకు వచ్చే వార్తలన్నింటికి చోటు కల్పించలేరు. కనుక ప్రాధాన్యత కలిగిన వార్తలను ఎంపిక చేసి ప్రచురణకు లేదా ప్రసారానికి పంపిచాలి. వార్తలను ఎంపిక చేసేపుడు భావజాలం, లక్ష్యం, పరిమాణం ప్రధానం కనుక ప్రజల జీవితాలను విశేషంగా ప్రభావితం చేస్తూ, ఎక్కువ పాఠకుల చేత చదివించేది అయి ఉండాలి.

   వార్త ప్రాధాన్యతను నిర్ణయించటానికి కొన్ని ప్రమాణాలు ఉండాలి. వాటిలో సమయం చాలా ముఖ్యమైనది. వార్త మనుగడ స్వల్పమైంది. నిన్న జరిగిన సంఘటన కంటే ఈ రోజు జరిగిన విషయానికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. News should be fresh, like fish. వార్త తాజా చేపలాఉండాలి. ఆ వార్తను పాఠకులకు అందిస్తే ఎంత ప్రభావం ఉంటుంది. అలాగే వార్త ప్రాధాన్యత దాని పర్యవసానంపై ఆధారపడి ఉంటుంది. అసాధారణ సంఘటన, ప్రముఖులైన వ్యక్తులు. ఈ మూడు విషయాల ఆధారంగా వార్త ప్రాధాన్యతను నిర్ణయించవచ్చు.

   ప్రాధాన్యతలో స్థల ప్రాధాన్యత కూడా ఉంటుంది. పార్లమెంట్, ఎర్రకోట, భక్తులు రద్దీగా ఉండే తిరుపతి లాంటి పుణ్యక్షేత్రాలు, రాష్ట్రశాసన సభలు మొదలైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాల్లో ఏదైనా జరిగినా, అదే విధంగా వ్యక్తి ప్రాధాన్యత కలిగిన అంటే దేశ మొదటి పౌరుడు రాష్ట్రపతి, దేశ ప్రధానమంత్రి, ప్రముఖ క్రీడాకారుడు, సినిమా హీరో, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు లాంటి వాళ్ళకు ఏదైనా అవాంఛనీయమైన సంఘటన జరిగితే ప్రజలకు ఎక్కువ ఆసక్తి ఉంటుంది. కనుక ఆ వార్త అత్యంత ప్రాధాన్యత కలిగిందిగా ఉంటుంది. సంఘటన ప్రాధాన్యత కూడా వార్త ప్రాధాన్యతను పెంచుతుంది.

**2. సామీప్యం :** భౌగోళికంగా, భౌతికంగా దగ్గర ఉన్నదాన్ని సామీప్యత అంటారు. ప్రేక్షకులు / పాఠకులు దూరాన జరిగిన సంఘటన కంటే తమ సమీపంలో జరిగిన సంఘటనకు ప్రాధాన్యత ఇస్తారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల కంటే సమీపంలో జరిగే అసెంబ్లీ ఉప ఎన్నికల వార్తలకు పాఠకులు ప్రాధాన్యత ఇస్తారు.

ఆధ్యాత్మికంగా, భావజాల పరంగా ఒకేలా ఆలోచించేవారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారు చేసే చర్యలు అలాంటి ఆలోచనలు కలిగిన వారికి వార్తలు అవుతాయి.ఉదాహరణకు కారల్ మార్క్సుకు సంబంధించిన చర్చ ఏదైనా ప్రపంచ వ్యాప్తంగాప్రారంభమైతే విశ్వవ్యాప్తంగా ఉండే కమ్యూనిస్టులకు అదొక ముఖ్యమైన వార్త అవుతుంది. వాటికన్ సిటీలో ఉండే క్రైస్తవ మత గురువుకు ఏదైనా జరిగితే ప్రపంచ వ్యాప్తంగా ఉండే క్రైస్తవులకు అదొక ముఖ్యమైన వార్త అవుతుంది.

**3. సంఘర్షణ :** శ్రీశ్రీ "పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెను" అని అన్నాడు. ఆ విధంగా ఆలోచిస్తే మానవ జీవితం ఘర్షణమయం. కనుక పాఠకులు సంఘర్షణతో కూడిన వార్తలకు ఇచ్చే ప్రాముఖ్యం మరే దానికి ఇవ్వరు. 'ఘర్షణ' భావోద్వేగాలపై ఆధారపడి ఉండడం వల్ల ఆసక్తి చూపుతారు. రెండు సిద్ధాంతాలు, రెండు సమూహాల మధ్య జరిగే ఘర్షణలు,రిజర్వేషర్లు కావాలని, వద్దని పోరాడే వర్గాల మధ్య ఘర్షణ, హిందూ,ముస్లిం మతాల మధ్య, అసెంబ్లీలో రెండు రాజకీయ పక్షాల మధ్య, సమ్మె చేసే కార్మికుల పోరాటంలో హింస, ఘర్షణ జరగడం. లాంటి వార్తలు, హత్యలు, అత్యాచారాలు లాంటి వార్తలు ప్రముఖమైన వార్తలుగా ఉంటాయి.

**4. సంచలన మార్పు :** ఒక సంపుటిన ప్రపంచ వ్యాప్తంగా, దేశ,రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించే మార్పు వచ్చినపుడు అది వార్త అవుతుంది. ఉదాహరణకు "ఎంసెట్ పరీక్ష లేకుండానే ఇంటర్ మార్కుల ఆధారంగా మెడికల్ సీట్ల కేటాయింపు" అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది ఒక సంచలన వార్త మాత్రమే కాక కొత్త మార్పు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకట్టుకుంటుంది. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, తమ జీవిత శైలిలో ఏదైనా విపరీత మార్పును వ్యక్తం చేస్తే, ఆ సెలబ్రిటీలలో అకస్మాత్తుగా సంభవించిన మార్పు లక్షలాది అభిమానులకు అదొక ఆసక్తికరమైన వార్త. అలాంటి వార్తలు జర్నలిస్టులు సమాజానికి అందిస్తుంటారు.

**5. అభివృద్ధి :** వార్తల్లో కొన్ని సూచనీయ, అసూచనీయ వార్తలు ఉంటాయి. ముందుగానే సేకరించినవి సూచనీయ వార్తలు. అంటే పోలీస్ స్టేషన్ నుంచి రోజువారిగా వచ్చే నేర వార్తలు, సమ్మె నోటీసులు, ఉద్యోగ వార్తలు, వీటినే సూచనీయ వార్తలు అని అంటారు. అసూచనీయ వార్తలు అంటే, ప్రభుత్వాలు ఏదో చేస్తామని ప్రకటించింది. ఆ తర్వాత ఎవరికి తెలియకుండా విరమించుకోవడం లాంటివి. ఇవి రహస్యంగా జరుగుతాయి. కనుక పూర్తిగా తెల్సుకుని వార్తగా రాయాల్సి ఉంటుంది. రకరకాల పద్ధతుల ద్వారా ఈ సమాచారం తెలుస్తుంది.కనుక ఇలాంటి వాటిని 'అకస్మాత్తు వార్తలు' అని అంటారు.

ప్రభుత్వం ప్రకటించిన ప్రజా సంక్షేమం మీద విధాన నిర్ణయాలు తీసుకోవడం, ప్రకటించి కూడా అమలు చేయనపుడు ప్రజలు, ప్రతిపక్షాలు, మేధావులు, ప్రజా సంఘాలు ఆందోళన చేసిన తర్వాత అభివృద్ధికి సంబంధించిన కార్యచరణను రూపొందిస్తే అవి వార్తలుగా మారుతాయి. ప్రాజెక్టుల నిర్మాణం, వంతెనల నిర్మాణం, వైద్యశాలల ఏర్పాటు మొదలైనవన్నీ అభివృద్ధి కార్యకలాపాల్లోకి వస్తాయి. ఇలాంటి వార్తలను జర్నలిస్టులు ప్రజలకు అందిస్తుంటారు.

వార్త లక్షణాన్ని బట్టి అందిన సమాచారం వార్త అవునో కాదో తెల్సుకుని ఆ వార్త ప్రాధాన్యత, అది వార్తగా మలచిన తర్వాత అది పాఠకులపై చూపే ప్రభావాన్ని సరిగ్గా అంచనా వేసిన జర్నలిస్టులు మాత్రమే ఈ రంగంలో రాణించగలుగుతారు. వార్త కల్పనలకు, ఊహలకు, అంచనాలకు తావు లేకుండా ఉండాలి.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఏ దేశ రాజ్యాంగం ప్రతిపౌరుడికి తెల్సుకునే హక్కు కల్పించింది ________ (ఆ)
   (అ) భారత (ఆ) పాకిస్తాన్
   (ఇ) శ్రీలంక (ఈ) నేపాల్
2. సమాజ అభివృద్ధి వ్యక్తి ఎదుగులలో ఇది ఎక్కువ పాత్రను నిర్వహిస్తుంది ________ (ఇ)
   (అ) కవిత్వం (ఆ) గానం
   (ఇ) సమాచారం (ఈ) నృత్యం
3. భారతదేశంలో ఈ రాజు తన నిర్ణయాలను శిలలపై చెక్కించి దేశం నలుమూలలా ________ ప్రతిష్టించేవాడు. (ఆ)
   (అ) చంద్రగుప్తుడు (ఆ) అశోకుడు
   (ఇ) సముద్రగుప్తుడు (ఈ) పురుషోత్తముడు
4. అచ్చుయంత్రాన్ని కనిపెట్టింది ________ (ఈ)
   (అ) ఐన్‌స్టీన్ (ఆ) నికోలాటెస్లా
   (ఇ) గ్రహంబెల్ (ఈ) జాన్ గూటెన్ బర్గ్
5. భారతదేశంలో కలకత్తా నుండి వెలువడిన మొదటి పత్రిక ________ (ఈ)
   (అ) ది హిందూ (ఆ) ఇండియన్ ఎక్స్‌ప్రెస్
   (ఇ) టైమ్స్ ఆఫ్ ఇండియా (ఈ) బెంగాల్ గెజిట్

## ఖాళీలను పూరించండి

1. నూతన జర్నలిజ శకానికి పునాది వేసినవాడు ____________.
2. ఏ రోజుకారోజు జరిగే సంఘటనలను కూర్చి రాసే పుస్తకం ____________.
3. వార్తను ____________ అంటారు.
4. కుక్క మనిషిని కరిస్తే అది వార్త కాదు ____________ అది వార్త అవుతుంది.
5. నిన్న జరిగిన సంఘటన కంటే ____________ సంఘటనకే ప్రాధాన్యత ఎక్కువ

**సమాధానాలు**

1) జోసెఫ్ పులిట్జర్
2) జర్నల్
3) ఆంగ్లంలో, NEWS
4) మనిషే కుక్కను కరిస్తే
5) ఈ రోజు జరిగిన

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. శ్రీశ్రీ చరిత్ర గురించి ఏమన్నాడు?**

**జవాబు:**

"పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుట్టెన్". అన్నాడు.

**2. దేనిపై ఘర్షణ ఆధారపడి ఉంటుంది.**

**జవాబు:**

భావోద్వేగాలపై

**3. వార్త ఎలా ఉండాలి?**

**జవాబు:**

వార్త తాజా చేపలా ఉండాలి.

**4. దేన్ని సామీప్యత అంటారు?**

**జవాబు:**

భౌగోళికంగా, భౌతికంగా దగ్గరగా ఉన్నదాన్ని

**5. వార్తలు ఎన్ని రకాలు? అవి ఏవి?**

**జవాబు:**

వార్తలు 2 రకాలు. అవి 1 సూచనీయ 2 అసూచనీయ

## 7. వార్త నిర్మాణం

### లీడ్

ప్రధాన విషయానికి సంబంధించిన సారాంశాన్ని ఒకటి రెండు వాక్యల్లో రాయడాన్ని "లీడ్" లేదా "మకుట వాక్యం" అంటారు. ఏదైనా ఒక సంఘటనకు సంబంధించిన ప్రధాన విషయాలను తెలియచేసేది తొలి పేరా. లీడ్‌లో స్థలం, కాలం, వార్త సారాంశం ఉండి, సూటిగా, క్లుప్తంగా హృదయానికి హత్తుకునేట్టు చెబుతూ పాఠకులను వార్తలోకి నడిపించేది, కనుక దీనికి లీడ్ అనే పేరు వచ్చింది.

వార్తను పాఠకులకు పరిచయం చేసేది కావటం వల్ల లీడ్‌ను "ఇంట్రో" అని కూడా అంటారు. లీడ్‌ను నైపుణ్యంతో బాగా వార్తను రాయగలిగితే, పాఠకుల దృష్టిని లీడ్ ఆకట్టుకుంటుంది. ఒకవేళ లీడ్ రాసే పద్ధతి పాఠకుల మనస్సును ఆకట్టుకోలేక పోతే, వారి దృష్టి మరో వార్త మీదికి, కొన్ని రోజులకు ఆకర్షణీయంగా లేకపోతే చదువుతున్న పత్రికను కాదని మరో పత్రికకు మారిపోతారు.

ఆంగ్ల పత్రికలను చూస్తే, ముప్పై నుండి యాభై పదాలతో ఒకటి రెండు వాక్యాల్లో లీడ్ ఉండాలని తెలుస్తుంది. ఒక్కోసారి లీడ్ చిన్న పేరాగ్రాఫ్ కూడా కావచ్చు.

ఇంకొన్ని వార్తలను పరిశీలిస్తే, 23 నుండి 33 పదాల మధ్య లీడ్ ఉండవచ్చు. అని తెలుస్తుంది.

విలేకరులు సమాచారాన్ని సేకరించేప్పుడు ప్రధాన విషయాన్ని ముందురాసి, ప్రాధాన్యత లేని విషయాలు చివరలో రాయాలి. పత్రికా ఆఫీస్‌లో విలేకరి పంపిన సమాచారాన్ని ఉప సంపాదకులు స్థల భావం వల్ల ఎడిట్ చేసినా వార్తలోని ప్రధాన విషయానికి భంగం కలగకుండా ఉంటుంది. వార్తా ప్రాధాన్యత దెబ్బతినదు. అందుకే 'లీడ్' అవసరం ఏర్పడుతుంది. పాఠకులు తీరిక లేకుండా ఉన్నా, లీడ్ పాఠకుల దృష్టిని వార్త మీదకు మళ్ళించి చదివేటట్లు చేస్తుంది.

వార్తలోని ఎన్నో విషయాలను పరిశీలించి, ముఖ్యాంశాన్ని బయటికి తీయడం వార్తలోని మొదటి దశ. ఆ విషయాన్ని పాఠకులు ఆసక్తి కలిగేలా అందించడం రెండో దశ. లీడ్ రాసే పద్ధతిలో అభ్యాసం చేసే క్రమంలోనే నైపుణ్యం వస్తుంది.

జర్నలిజం ప్రారంభమైన మొదట్లో ఎక్కువగా వార్తలు ఎక్కువగా టెలిగ్రాఫ్ ద్వారా ప్రసారమయ్యేవి. టెలిగ్రాఫ్ ద్వారా వార్తలు పత్రికా కార్యాలయాలలో చేరే క్రమంలో మధ్యలో ఏదైనా అంతరాయం ఏర్పడి వార్తకు సంబంధించిన పూర్తి వివరాలు అందకపోతే, వార్తను పాఠకుల కోసం ప్రచురించే సమయంలో ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం లీడ్ ద్వారా వివరాలన్నింటిని ప్రస్తావించడం వల్ల టెలిగ్రాఫ్‌లో అంతరాయం కలిగినా లీడ్ ద్వారా వార్త మొత్తం అందేది.

1920లలో రేడియో వార్తా సాధనంగా వచ్చాక పత్రికలు టెలిగ్రాఫ్ మీద ఆధారపడటం తగ్గించడంతో లీడ్‌లో చాలా మార్పులు వచ్చాయి. వార్త సారాంశాన్ని రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఏ రోజు కా రోజు వార్తలను అందించాల్సి రావడంతో లీడ్‌ను రెండు మూడు వాక్యాల్లో రాయడం, అప్పటికి ప్రధానమైన విషయాన్ని ప్రసారం చేయడం జరిగేది. అత్యంత ప్రధానమైన ప్రశ్నకు లీడ్‌లో చోటు కల్పించి మిగిలిన ప్రశ్నలను తర్వాతి పేరాలో రాయటం ప్రారంభించారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వార్త చదవడానికి ఉండాల్సిన లక్షణాలపై ఒక సర్వే నిర్వహించగా, తర్వాత 'రుడాల్ఫ్‌ఫ్లష్' అనే నిపుణుడు లీడ్‌కు సంబంధించిన వాక్యాలు సంక్షిప్తంగా ఉండాలని సలహా ఇచ్చాడు. ఆ సలహా మేరకు 'అసోసియేటెడ్ ప్రెస్ 2 7 పదాల నుండి 23 పదాలకు కుదించింది. కనుక దీన్ని 'ఎ.పి.లీడ్" అంటారు. ఇది అంతర్జాతీయ సంస్థ.

**లీడ్ సూత్రం**

లీడ్‌కు సంబంధించిన విషయాలను లేదా దానిలోని ప్రశ్నలను మనం ఒక నియమంగా భావిస్తే అదొక సూత్రం అవుతుంది.

ఫైవ్ డబ్ల్యు + వన్‌హెచ్‌ను కలిపి లీడ్ సూత్రం అంటారు.

| | | | | |
|---|---|---|---|---|
| ఫైవ్ డబ్ల్యులు | : | What | : | ఏం జరిగింది |
| | | Who | : | ఎవరికి జరిగింది |
| | | When | : | ఎప్పుడు జరిగింది |
| | | Where | : | ఎక్కడ జరిగింది |
| | | Why | : | ఎందుకు జరిగింది |
| ఒక హెడ్ | : | How | : | ఎలా జరిగింది |

ఒక వార్తను రాస్తున్నప్పుడు లీడ్‌లోని అన్ని విషయాలు కాకుండా. ఒకటి, రెండు విషయాలు ముందు చెప్పి, ఇతర విషయాలను అంటే ఏమిటి, ఎప్పుడు అనే విషయాలు ముందు చెప్పి, ఇతర విషయాలను అంటే ఏమిటి, ఎప్పుడు అనే విషయాలను ముందు లీడ్‌లో చెప్పి, ఎవరు, ఎక్కడ, ఎలా అనే విషయాలను నిగూఢంగా వార్త చివరలో చెప్పటం ఒక పద్ధతి. ఏ వార్తను చదివినా పాఠకులు మొదట ' ఏమిటి' అనే విషయాన్ని చదివే వార్తలోనికి వెళతారు. ఈ లీడ్ వార్తలో ఎలా ఉంటుందో ఒక వార్తా కథనాన్ని పరిశీలిస్తే అర్థం అవుతుంది. లీడ్ సూత్రంలోని ప్రశ్నలన్నీ ఎక్కువగా నేర వార్తల్లోనే ఉంటాయి.

**సుందర్‌లాల్ బహుగుణ అస్తమయం**

డెహరాడూన్ : (మే 21. న్యూస్‌టుడే) : ప్రఖ్యాత పర్యావరణ వేత్త, చిప్కో ఉత్తమ సారధి సుందర్‌లాల్ బహుగుణ (94)కన్ను మూశారు. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు, కరోనా సోకడంతో ఈ నెల ఎనిమిదవ రిషికేష్‌లోని ఎయిమ్స్‌లో చేరారు ఇన్ఫెక్షన్ తీవ్రమై ఆరోగ్య పరిస్థితి విషమించటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. దీంతో శుక్రవారం మధ్యాహ్నం ఆయన తుదిశ్వాస విడిచారు.

ఈ వార్తలో డేట్ లైన్ అనేది : డెహరాడూన్ : మే 21, న్యూస్‌టుడే

| | | |
|---|---|---|
| ఏమిటి | : | అస్తమయం |
| ఎవరు | : | సుందర్ లాల్ బహుగుణ |
| ఎప్పుడు | : | శుక్రవారం మధ్యాహ్నం 21 మే, 2021 |
| ఎక్కడ | : | రిషికేష్ |
| ఎందుకు | : | ఇన్ఫెక్షన్ తీవ్రం కావటం |
| ఎలా | : | కరోనాతో |

చిన్న పేరాగ్రాఫ్‌లా ఉన్న ఈ లీడ్ సూత్రంలోని ప్రశ్నలన్నిటికి సమాధానం ఉంది. పాఠకులు కోరుకునే అంశాలను ఈ లీడ్‌లో చూడవచ్చు.

లీడ్ ఇన్‌వర్టెడ్ పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. అంటే తిరగేసిన త్రిభుజం అని అర్థం. త్రిభుజంపై నుండి కిందకి వచ్చే సరికి దాని పరిణామం ఏ రకంగా కుదించుకుపోతుందో, వార్తలోని తర్వాత పేరాలోని విషయం కూడా తగ్గుతుంది.

వార్తలోని ప్రధాన విషయం లేదా సారాంశాన్ని ముందు చెప్పి, తక్కువ ప్రాధాన్యం ఉన్న విషయాన్ని తర్వాత చెప్పడం అనేది 'ఇన్‌వర్టెడ్ పిరమిడ్' విధానం అప్పుడు విషయం పునరావృతం కాదు. ఇంకా లీడ్‌లో చాలా రకాలు ఉంటాయి. విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో జర్నలిజం కోర్సు చదివేటప్పుడు ఇంకా వివరంగా అధ్యయనం చేయాలి.

### ఎడిటింగ్

పత్రికా ఆఫీసుల్లో విరామం లేకుండా, నిర్ధిష్టమైన పని గంటలు లేకుండా పని చేయాల్సి ఉంటుంది. పని ప్రొద్దున మొదలు పెడితే ఏ అర్ధరాత్రికో పత్రిక ప్రచురణకు పోయిన తర్వాత ముగుస్తుంది. వార్త సేకరణ మొదలుకుని మధ్యలో ఇబ్బందులు వచ్చినా నిర్ణీత సమయంలో వార్తను అందించాలి. ఈ క్రమంలో గ్రామీణ విలేకరి మొదలుకొని ఎడిటర్ వరకు అందరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి.

సమాచారంగా వచ్చిన ముడి సరుకునంతా పరిశీలించి, నగిషీలు దిద్ది, అందంగా, సరళంగా పాఠకులకు అందించే కృషి అంతా ఎడిటింగ్ ప్రక్రియలోకి వస్తుంది. కిందిస్థాయి విలేకరితో పాటు సంపాదక బృందంలో పనిచేసే వాళ్ళందరు సమన్వయంతో కాలంతో పాటు పని చేస్తేనే మీడియారంగం అనుకున్న లక్ష్యంతో పాఠకుల వద్దకు వెళుతుంది. ఎడిటింగ్ అనేది పత్రికలో ప్రధాన విభాగం.

### నిర్వచనం

1. "ప్రచురణకు అవసరమైన సమాచారాన్ని సేకరించి, రచించి, పేజీలను కూర్పు చేయడం. ఏదైనా రాత ప్రతిని సరిదిద్దడం. తిరగరాయడం. అనవసర పదాలను తొలగించడం, సందర్భోచితమైన వివరాలను జోడించడం, వార్తాపత్రిక లేదా మ్యాగజైన్ రూపకల్పనను పర్యవేక్షించడం ఎడిటింగ్" **– Unabridged dictionary**
2. "ఏదైనా సమాచారాన్ని వార్తగా మలచి ప్రచురణకు సిద్ధం చేయడం ఎడిటింగ్"
3. "విలేకరులు తెచ్చిన సమాచారాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి, పాఠకులకు కావాల్సిన పద్ధతిలో అందించటాన్ని ఎడిటింగ్" అంటాను.

   ఎడిటింగ్ క్రమంలో సమాచారాన్ని టైప్ చేయించి, తగిన శీర్షికలను ఉంచి ప్రచురణ కొరకు ఎడిటింగ్ విభాగం వారే పంపుతారు.

### ఎడిటింగ్ ఆవశ్యకత

1. విలేకరి పంపిన వార్తలో తప్పులను సరిదిద్దాలి.
2. వార్తలోని వాక్య నిర్మాణాన్ని సరిచేసి పాఠకులకు సరళంగా అందించాలి.
3. వార్తలోని అసందర్భ విషయాలను తొలగించాలి.
4. వార్తకు శీర్షిక పెట్టాలి. లీడ్ రాయాలి.
5. ప్రచురించబోయే వార్త చట్టపరిధిలో ఉందో లేదో పరిశీలించాలి.
6. సుదీర్ఘ వార్తలను కుదించి అందించాలి.
7. వార్త ప్రాధాన్యతను బట్టి ఏ పేజీలో ప్రింట్ చేయాలో నిర్ణయించాలి.

8. వార్తలకు తగిన ఫోటోలను ఎంపిక చేసి సైజుకు తగ్గట్లు మేకప్ చేయించాలి.
9. ప్రతి పత్రికా తన శైలికి అనుగుణంగా వార్తను రాయాలి. వార్తను రాసేటప్పుడు పదాలను వినియోగించే పద్ధతిని 'శైలి' అంటారు.
10. ఎడిటింగ్‌లో అచ్చుతప్పులు, వ్యాకరణ దోషాలు, వాక్యనిర్మాణ దోషాలను సరిచేయాలి.
11. వార్తలో విలేకరి అభిప్రాయం ఉంటే తొలగించాలి.
12. ఆధారం లేని వార్తలను ప్రచురించకూడదు.

**ఎడిటింగ్ నిర్మాణం**

ఎడిటింగ్ పనులను ఎడిటర్ తరపున న్యూస్ ఎడిటర్ పర్యవేక్షిస్తారు. ఎడిటర్, అసిస్టెంట్ ఎడిటర్, తర్వాత న్యూస్ ఎడిటర్ ఉంటారు. న్యూస్ ఎడిటర్ డెస్క్ వ్యవహారాలను చూసుకుంటారు. ఈ పనులన్నీ ఎడిటోరియల్ విభాగంలో జరుగుతాయి ఎడిటోరియల్ విభాగానికి ఎడిటర్ నాయకత్వం వహిస్తారు. పత్రికలో పని సౌలభ్యం కోసం ఎడిటోరియల్ విభాగాన్ని కొన్ని డెస్క్‌లుగా విభజిస్తారు.

1. జనరల్ డెస్క్, దీన్నే సెంట్రల్ డెస్క్ అంటారు. ఇది పత్రికలో ఉండే ప్రధాన విభాగం. సాధారణ వార్తలన్నీ ఈ డెస్క్‌లోనే ఎడిట్ అవుతాయి.
2. స్పోర్ట్స్ డెస్క్
3. ఫారిన్ డెస్క్
4. సిటీ డెస్క్
5. కల్చరల్ డెస్క్
6. బిజినెస్ డెస్క్

ప్రతీ డెస్క్‌కు న్యూస్ ఎడిటర్ లేదా సీనియర్ సబ్ ఎడిటర్ బాధ్యులుగా ఉంటారు.

**సబ్ ఎడిటర్**

విలేకర్లు పంపిన వార్తలను సరైన పద్ధతిలో రూపొందించి దానికొక శీర్షిక పెట్టి ప్రచురణ కోసం పంపించే వరకు పూర్తి బాధ్యతను సబ్ ఎడిటర్లు నిర్వహిస్తారు. వీరు పత్రికకు జీవనాడి లాంటి వారు పత్రికల్లో ఇప్పటి వరకు వచ్చిన కొన్ని ఉత్తమ శీర్షికలు.

1. 1983లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో గెలిచినప్పుడు "ఈనాడు" దినపత్రిక "తెలుగుదేశం సూపర్‌హిట్" అనే శీర్షికను పెట్టింది.
2. శ్రీశ్రీ చనిపోయినప్పుడు "శ్రీశ్రీ మహాప్రస్థానం" అని రాశారు.
3. మాజీ ముఖ్యమంత్రి అంజయ్య చనిపోయినప్పుడు

   'ఓ గరీబోళ్ళ బిడ్డ, నిన్ను మరువదు ఈ గడ్డ" అనే శీర్షిక రాశారు.
4. కౌల్దారీ రైతుల మీద పోలీసులు కాల్పులు జరిపినప్పుడు

   "తుపాకికి తలలు వాల్చిన వరి కంకులు" అని రాశారు.

జర్నలిజంలో లీడ్, ఎడిటింగ్ అనేవి ముఖ్య విషయాలు. ఈ రెండింటిపై అవగాహన పెంచుకుని రచనా నైపుణ్యాలను సాధిస్తే, వ్యక్తీకరణ సరళంగా ఉండి, జీవితంలో, సాహిత్యంలో, రచనలో brevity సాధ్యమవుతుంది.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. “లీడ్” అంటే ఏమిటి? రాయండి?**

**జవాబు:**

ప్రధాన విషయానికి సంబంధించిన సారాంశాన్ని ఒకటి రెండు వాక్యల్లో రాయడాన్ని “లీడ్” లేదా “మకుట వాక్యం” అంటారు. ఏదైనా ఒక సంఘటనకు సంబంధించిన ప్రధాన విషయాలను తెలియచేసేది తొలి పేరా. లీడ్‌లో స్థలం, కాలం, వార్త సారాంశం ఉండి, సూటిగా, క్లుప్తంగా హృదయానికి హత్తుకునేట్టు చెబుతూ పాఠకులను వార్తలోకి నడిపించేది, కనుక దీనికి లీడ్ అనే పేరు వచ్చింది.

వార్తను పాఠకులకు పరిచయం చేసేది కావటం వల్ల లీడ్‌ను “ఇంట్రో” అని కూడా అంటారు. లీడ్‌ను నైపుణ్యంతో బాగా వార్తను రాయగలిగితే, పాఠకుల దృష్టిని లీడ్ ఆకట్టుకుంటుంది. ఒకవేళ లీడ్ రాసే పద్ధతి పాఠకుల మనస్సును ఆకట్టుకోలేక పోతే, వారి దృష్టి మరో వార్త మీదికి, కొన్ని రోజులకు ఆకర్షణీయంగా లేకపోతే చదువుతున్న పత్రికను కాదని మరో పత్రికకు మారిపోతారు.

ఆంగ్ల పత్రికలను చూస్తే, ముప్పై నుండి యాభై పదాలతో ఒకటి రెండు వాక్యాల్లో లీడ్ ఉండాలని తెలుస్తుంది. ఒక్కోసారి లీడ్ చిన్న పేరాగ్రాఫ్ కూడా కావచ్చు.

ఇంకొన్ని వార్తలను పరిశీలిస్తే, 23 నుండి 33 పదాల మధ్య లీడ్ ఉండవచ్చు. అని తెలుస్తుంది.

విలేకరులు సమాచారాన్ని సేకరించేప్పుడు ప్రధాన విషయాన్ని ముందురాసి, ప్రాధాన్యత లేని విషయాలు చివరలో రాయాలి. పత్రికా ఆఫీస్‌లో విలేకరి పంపిన సమాచారాన్ని ఉప సంపాదకులు స్థల భావం వల్ల ఎడిట్ చేసినా వార్తలోని ప్రధాన విషయానికి భంగం కలగకుండా ఉంటుంది. వార్తా ప్రాధాన్యత దెబ్బతినదు. అందుకే ‘లీడ్’ అవసరం ఏర్పడుతుంది. పాఠకులు తీరిక లేకుండా ఉన్నా, లీడ్ పాఠకుల దృష్టిని వార్త మీదకు మళ్ళించి చదివేటట్లు చేస్తుంది.

వార్తలోని ఎన్నో విషయాలను పరిశీలించి, ముఖ్యాంశాన్ని బయటికి తీయడం వార్తలోని మొదటి దశ. ఆ విషయాన్ని పాఠకులు ఆసక్తి కలిగేలా అందించడం రెండో దశ. లీడ్ రాసే పద్ధతిలో అభ్యాసం చేసే క్రమంలోనే నైపుణ్యం వస్తుంది.

జర్నలిజం ప్రారంభమైన మొదట్లో ఎక్కువగా వార్తలు ఎక్కువగా టెలిగ్రాఫ్ ద్వారా ప్రసారమయ్యేవి. టెలిగ్రాఫ్ ద్వారా వార్తలు పత్రికా కార్యాలయాలలో చేరే క్రమంలో మధ్యలో ఏదైనా అంతరాయం ఏర్పడి వార్తకు సంబంధించిన పూర్తి వివరాలు అందకపోతే, వార్తను పాఠకుల కోసం ప్రచురించే సమయంలో ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం లీడ్ ద్వారా వివరాలన్నింటిని ప్రస్తావించడం వల్ల టెలిగ్రాఫ్‌లో అంతరాయం కలిగినా లీడ్ ద్వారా వార్త మొత్తం అందేది.

1920లలో రేడియో వార్తా సాధనంగా వచ్చాక పత్రికలు టెలిగ్రాఫ్ మీద ఆధారపడటం తగ్గించడంతో లీడ్‌లో చాలా మార్పులు వచ్చాయి. వార్త సారాంశాన్ని రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఏ రోజు కా రోజు వార్తలను అందించాల్సి రావడంతో లీడ్‌ను రెండు మూడు వాక్యాల్లో రాయడం, అప్పటికి ప్రధానమైన విషయాన్ని ప్రసారం చేయడం జరిగేది. అత్యంత ప్రధానమైన ప్రశ్నకు లీడ్‌లో చోటు కల్పించి మిగిలిన ప్రశ్నలను తర్వాతి పేరాలో రాయటం ప్రారంభించారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత వార్త చదవడానికి ఉండాల్సిన లక్షణాలపై ఒక సర్వే నిర్వహించగా, తర్వాత ‘రుడాల్ఫ్‌ఫ్లష్’ అనే నిపుణుడు లీడ్‌కు సంబంధించిన వాక్యాలు సంక్షిప్తంగా ఉండాలని సలహా ఇచ్చాడు. ఆ సలహా మేరకు ‘అసోసియేటెడ్ ప్రెస్ 2 7 పదాల నుండి 23 పదాలకు కుదించింది. కనుక దీన్ని ‘ఎ.పి.లీడ్” అంటారు. ఇది అంతర్జాతీయ సంస్థ.

**2. "లీడ్ సూత్రం" రాయండి?**

**జవాబు:**

లీడ్‌కు సంబంధించిన విషయాలను లేదా దానిలోని ప్రశ్నలను మనం ఒక నియమంగా భావిస్తే అదొక సూత్రం అవుతుంది. ఫైవ్ డబ్ల్యు + వన్‌హెచ్‌ను కలిపి లీడ్ సూత్రం అంటారు.

| | | | | |
|---|---|---|---|---|
| ఫైవ్ డబ్ల్యులు | : | What | : | ఏం జరిగింది |
| | | Who | : | ఎవరికి జరిగింది |
| | | When | : | ఎప్పుడు జరిగింది |
| | | Where | : | ఎక్కడ జరిగింది |
| | | Why | : | ఎందుకు జరిగింది |
| ఒక హెచ్ | : | How | : | ఎలా జరిగింది |

ఒక వార్తను రాస్తున్నప్పుడు లీడ్‌లోని అన్ని విషయాలు కాకుండా. ఒకటి, రెండు విషయాలు ముందు చెప్పి, ఇతర విషయాలను అంటే ఏమిటి, ఎప్పుడు అనే విషయాలు ముందు చెప్పి, ఇతర విషయాలను అంటే ఏమిటి, ఎప్పుడు అనే విషయాలను ముందు లీడ్‌లో చెప్పి, ఎవరు, ఎక్కడ, ఎలా అనే విషయాలను నిగూఢంగా వార్త చివరలో చెప్పటం ఒక పద్ధతి. ఏ వార్తను చదివినా పాఠకులు మొదట ' ఏమిటి' అనే విషయాన్ని చదివే వార్తలోనికి వెళతారు. ఈ లీడ్ వార్తలో ఎలా ఉంటుందో ఒక వార్తా కథనాన్ని పరిశీలిస్తే అర్థం అవుతుంది. లీడ్ సూత్రంలోని ప్రశ్నలన్నీ ఎక్కువగా నేర వార్తల్లోనే ఉంటాయి.

**సుందర్‌లాల్ బహుగుణ అస్తమయం**

డెహరాడూన్ : (మే 21. న్యూస్‌టుడే) : ప్రఖ్యాత పర్యావరణ వేత్త, చిప్కో ఉత్తమ సారధి సుందర్‌లాల్ బహుగుణ (94)కన్ను మూశారు. పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు, కరోనా సోకడంతో ఈ నెల ఎనిమిదవ రిషికేష్‌లోని ఎయిమ్స్‌లో చేరారు ఇన్ఫెక్షన్ తీవ్రమై ఆరోగ్య పరిస్థితి విషమించటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. దీంతో శుక్రవారం మధ్యాహ్నం ఆయన తుదిశ్వాస విడిచారు.

ఈ వార్తలో డేట్ లైన్ అనేది : డెహరాడూన్ : మే 21, న్యూస్‌టుడే

| | | |
|---|---|---|
| ఏమిటి | : | అస్తమయం |
| ఎవరు | : | సుందర్ లాల్ బహుగుణ |
| ఎప్పుడు | : | శుక్రవారం మధ్యాహ్నం 21 మే, 2021 |
| ఎక్కడ | : | రిషికేష్ |
| ఎందుకు | : | ఇన్ఫెక్షన్ తీవ్రం కావటం |
| ఎలా | : | కరోనాతో |

చిన్న పేరాగ్రాఫ్‌లా ఉన్న ఈ లీడ్ సూత్రంలోని ప్రశ్నలన్నిటికి సమాధానం ఉంది. పాఠకులు కోరుకునే అంశాలను ఈ లీడ్‌లో చూడవచ్చు.

లీడ్ ఇన్‌వర్టెడ్ పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. అంటే తిరగేసిన త్రిభుజం అని అర్థం. త్రిభుజంపై నుండి కిందకి వచ్చే సరికి దాని పరిణామం ఏ రకంగా కుదించుకుపోతుందో, వార్తలోని తర్వాత పేరాలోని విషయం కూడా తగ్గుతుంది.

వార్తలోని ప్రధాన విషయం లేదా సారాంశాన్ని ముందు చెప్పి, తక్కువ ప్రాధాన్యం ఉన్న విషయాన్ని తర్వాత చెప్పడం అనేది 'ఇన్‌వర్టెడ్ పిరమిడ్' విధానం అప్పుడు విషయం పునరావృతం కాదు. ఇంకా లీడ్‌లో చాలా రకాలు ఉంటాయి. విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో జర్నలిజం కోర్సు చదివేటప్పుడు ఇంకా వివరంగా అధ్యయనం చేయాలి.

**3. "ఎడిటింగ్" అంటే ఏమిటి?**

**జవాబు:**

పత్రికా ఆఫీసుల్లో విరామం లేకుండా, నిర్దిష్టమైన పని గంటలు లేకుండా పని చేయాల్సి ఉంటుంది. పని ప్రొద్దున మొదలు పెడితే ఏ అర్ధరాత్రికో పత్రిక ప్రచురణకు పోయిన తర్వాత ముగుస్తుంది. వార్త సేకరణ మొదలుకుని మధ్యలో ఇబ్బందులు వచ్చినా నిర్ణీత సమయంలో వార్తను అందించాలి. ఈ క్రమంలో గ్రామీణ విలేకరి మొదలుకొని ఎడిటర్ వరకు అందరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి.

సమాచారంగా వచ్చిన ముడి సరుకునంతా పరిశీలించి, నగిషీలు దిద్ది, అందంగా, సరళంగా పాఠకులకు అందించే కృషి అంతా ఎడిటింగ్ ప్రక్రియలోకి వస్తుంది. కిందిస్థాయి విలేకరితో పాటు సంపాదక బృందంలో పనిచేసే వాళ్ళందరు సమన్వయంతో కాలంతో పాటు పని చేస్తేనే మీడియారంగం అనుకున్న లక్ష్యంతో పాఠకుల వద్దకు వెళుతుంది. ఎడిటింగ్ అనేది పత్రికలో ప్రధాన విభాగం.

**నిర్వచనం**

1. "ప్రచురణకు అవసరమైన సమాచారాన్ని సేకరించి, రచించి, పేజీలను కూర్పు చేయడం. ఏదైనా రాత ప్రతిని సరిదిద్దడం. తిరగరాయడం. అనవసర పదాలను తొలగించడం, సందర్భోచితమైన వివరాలను జోడించడం, వార్తాపత్రిక లేదా మ్యాగజైన్ రూపకల్పనను పర్యవేక్షించడం ఎడిటింగ్" **– Unabridged dictionary**
2. "ఏదైనా సమాచారాన్ని వార్తగా మలచి ప్రచురణకు సిద్ధం చేయడం ఎడిటింగ్"
3. "విలేకరులు తెచ్చిన సమాచారాన్ని పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి, పాఠకులకు కావాల్సిన పద్ధతిలో అందించటాన్ని ఎడిటింగ్" అంటాను.

   ఎడిటింగ్ క్రమంలో సమాచారాన్ని టైప్ చేయించి, తగిన శీర్షికలను ఉంచి ప్రచురణ కొరకు ఎడిటింగ్ విభాగం వారే పంపుతారు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. ఎడిటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ ఎడిటింగ్ నిర్మాణం, సబ్ ఎడిటర్ ప్రాధాన్యత తెల్పండి?**

**జవాబు:**

**ఎడిటింగ్ ఆవశ్యకత**

1. విలేకరి పంపిన వార్తలో తప్పులను సరిదిద్దాలి.
2. వార్తలోని వాక్య నిర్మాణాన్ని సరిచేసి పాఠకులకు సరళంగా అందించాలి.
3. వార్తలోని అసందర్భ విషయాలను తొలగించాలి.
4. వార్తకు శీర్షిక పెట్టాలి. లీడ్ రాయాలి.
5. ప్రచురించబోయే వార్త చట్టపరిధిలో ఉందో లేదో పరిశీలించాలి.
6. సుదీర్ఘ వార్తలను కుదించి అందించాలి.

7. వార్త ప్రాధాన్యతను బట్టి ఏ పేజీలో ప్రింట్ చేయాలో నిర్ణయించాలి.
8. వార్తలకు తగిన ఫోటోలను ఎంపిక చేసి సైజుకు తగ్గట్లు మేకప్ చేయించాలి.
9. ప్రతి పత్రికా తన శైలికి అనుగుణంగా వార్తను రాయాలి. వార్తను రాసేటప్పుడు పదాలను వినియోగించే పద్ధతిని 'శైలి' అంటారు.
10. ఎడిటింగ్‌లో అచ్చుతప్పులు, వ్యాకరణ దోషాలు, వాక్యనిర్మాణ దోషాలను సరిచేయాలి.
11. వార్తలో విలేకరి అభిప్రాయం ఉంటే తొలగించాలి.
12. ఆధారం లేని వార్తలను ప్రచురించకూడదు.

**ఎడిటింగ్ నిర్మాణం**

ఎడిటింగ్ పనులను ఎడిటర్ తరపున న్యూస్ ఎడిటర్ పర్యవేక్షిస్తారు. ఎడిటర్, అసిస్టెంట్ ఎడిటర్, తర్వాత న్యూస్ ఎడిటర్ ఉంటారు. న్యూస్ ఎడిటర్ డెస్క్ వ్యవహారాలను చూసుకుంటారు. ఈ పనులన్నీ ఎడిటోరియల్ విభాగంలో జరుగుతాయి ఎడిటోరియల్ విభాగానికి ఎడిటర్ నాయకత్వం వహిస్తారు. పత్రికలో పని సౌలభ్యం కోసం ఎడిటోరియల్ విభాగాన్ని కొన్ని డెస్క్‌లుగా విభజిస్తారు.

1. జనరల్ డెస్క్. దీన్నే సెంట్రల్ డెస్క్ అంటారు. ఇది పత్రికలో ఉండే ప్రధాన విభాగం. సాధారణ వార్తలన్నీ ఈ డెస్క్‌లోనే ఎడిట్ అవుతాయి.
2. స్పోర్ట్స్ డెస్క్
3. ఫారిన్ డెస్క్
4. సిటీ డెస్క్
5. కల్చరల్ డెస్క్
6. బిజినెస్ డెస్క్

ప్రతీ డెస్క్‌కు న్యూస్ ఎడిటర్ లేదా సీనియర్ సబ్ ఎడిటర్ బాధ్యులుగా ఉంటారు.

**సబ్ ఎడిటర్**

విలేకర్లు పంపిన వార్తలను సరైన పద్ధతిలో రూపొందించి దానికొక శీర్షిక పెట్టి ప్రచురణ కోసం పంపించే వరకు పూర్తి బాధ్యతను సబ్ ఎడిటర్లు నిర్వహిస్తారు. వీరు పత్రికకు జీవనాడి లాంటి వారు పత్రికల్లో ఇప్పటి వరకు వచ్చిన కొన్ని ఉత్తమ శీర్షికలు.

1. 1983లో తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో గెలిచినప్పుడు "ఈనాడు" దినపత్రిక "తెలుగుదేశం సూపర్‌హిట్" అనే శీర్షికను పెట్టింది.
2. శ్రీశ్రీ చనిపోయినప్పుడు "శ్రీశ్రీ మహాప్రస్థానం" అని రాశారు.
3. మాజీ ముఖ్యమంత్రి అంజయ్య చనిపోయినప్పుడు
   'ఓ గరీబోళ్ళ బిడ్డ, నిన్ను మరువదు ఈ గడ్డ" అనే శీర్షిక రాశారు.
4. కౌల్దారీ రైతుల మీద పోలీసులు కాల్పులు జరిపినప్పుడు
   "తుపాకికి తలలు వాల్చిన వరి కంకులు" అని రాశారు.

జర్నలిజంలో లీడ్, ఎడిటింగ్ అనేవి ముఖ్య విషయాలు. ఈ రెండింటిపై అవగాహన పెంచుకుని రచనా నైపుణ్యాలను సాధిస్తే, వ్యక్తీకరణ సరళంగా ఉండి, జీవితంలో, సాహిత్యంలో, రచనలో brevity సాధ్యమవుతుంది.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. లీడ్ ఎన్ని పదాల్లో ఉండవచ్చు ______ . (అ)

   (అ) 23 నుండి 33 (ఆ) 20 – 25

   (ఇ) 40–45 (ఈ) 45–50

2. జర్నలిజం మొదట్లో వార్తలు దీని ద్వారా ప్రసారమయ్యేవి ______ . (ఆ)

   (అ) టెలిఫోన్ (ఆ) టెలిగ్రాఫ్

   (ఇ) పోస్ట్ (ఈ) టెలివిజన్

3. 1920లలో ఇది వార్తా సాధనంగా వచ్చింది ______ . (ఇ)

   (అ) టెలివిజన్ (ఆ) ఇంటర్నెట్

   (ఇ) రేడియో (ఈ) వీడియో

4. వార్త చదవడానికి ఉండాల్సిన లక్షణాలపై ఏ యుద్ధ కాలంలో సర్వే చేశారు ______ . (ఆ)

   (అ) మొదటి ప్రపంచ యుద్ధం (ఆ) రెండవ ప్రపంచ యుద్ధం

   (ఇ) మూడవ ప్రపంచ యుద్ధం

# ఖాళీలను పూరించండి

1. 'అసోసియేటెడ్ ప్రెస్ 27 పదాల నుండి 23 పదాలకు లీడ్‌ను కుదించింది దీన్ని ____________ అంటారు.
2. ఎ.పి. లీడ్ ____________
3. లీడ్ ____________ ఉంటుంది.
4. పత్రికలో పని సౌలభ్యం కొరకు ____________ కొన్ని డెస్క్‌లుగా విభజిస్తారు.
5. జనరల్ డెస్క్‌ను ____________ అంటారు.

**సమాధానాలు**

1) ఎ.పి. లీడ్
2) అంతర్జాతీయ సంస్థ
3) ఇన్ వర్టెడ్ పిరమిడ్ ఆకారంలో
4) ఎడిటోరియల్ విభాగాన్ని
5) సెంట్రల్ డెస్క్

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. ప్రధాన విషయానికి సంబంధించిన సారాంశాన్ని ఒకటి రెండు వాక్యాల్లో రాయడాన్ని ఏమంటారు?**

**జవాబు:**

'లీడ్' లేదా 'మకుటవాక్యం'

---

**2. 'లీడ్'ను ఇంకో విధంగా ఏమంటారు?**

**జవాబు:**

'ఇంట్రో'

---

**3. 'లీడ్ సూత్రం' అంటే ఏమిటి?**

**జవాబు:**

ఫైవ్ డబ్ల్యూ + వన్‌హెచ్‌ను లీడ్ సూత్రం అంటారు.

---

**4. 'ఎడిటింగ్ అంటే ఏమిటి?**

**జవాబు:**

ఏదైనా సమాచారాన్ని వార్తగా మలచి ప్రచురణకు సిద్ధం చేయడం.

---

**5. ఎడిటింగ్ పనులు ఏ విభాగంలో జరుగుతాయి?**

**జవాబు:**

ఎడిటోరియల్ విభాగంలో

## 8. వార్తా కథనాలు

వార్త అంటే సమాచారం అందించడం. సమాచారం దేనికి సంబంధించినదైనా కావచ్చు.

ఉదా : వృత్తాంతం, సంగతి, వర్తమానం, వదంతి, వాస్తవిక ఘటన, దుర్ఘటన, వింత, విశేషం, అనూహ్య పరిణామం, యుద్ధం, ప్రకృతి ప్రకోపం, అద్భుతం, తుఫాను, సాహసిక చర్య, వైజ్ఞానిక విశేషం.

**వార్తా కథనం**

వార్తా కథనం అంటే సాధారణ వార్త కన్నా ప్రత్యేకమైనది. వార్తకు మించిన ప్రాధాన్యతతో, వార్తకు ఉన్న విభిన్న కోణాలను, రూపాలను వార్తా కథనం తెలుపుతుంది. పూర్వాపరాలను చర్చించి, సమగ్ర విషయ విశ్లేషణ చేసేది వార్తా కథనం. మీడియా పరిభాషలో దీన్ని 'స్టోరి' అంటారు.

ఒక వార్తకు సంబంధించి సామాన్యులకు తెలియని భిన్నపార్శ్వాలను పరిశీలన, పరిశోధన ఆధారంగా పాత్రికేయులు విశ్లేషణాత్మకమైన కథనంతో, అనేక దశల్లో పొందిన వార్తలను ఒక క్రమపద్ధతిలో తర్కిస్తూ, కవితాత్మక, కథనాత్మక శైలితో పాఠకుల ఉద్వేగాలను సంబంధిత అంశం వైపు మళ్ళిస్తారు. ప్రజల సమస్యలనో, అభివృద్ధికి సంబంధించిన విషయాన్నో వివరిస్తూ పరిష్కారాలు సూచిస్తారు. దీన్నే 'వార్తా కథనం' అంటారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఏ కథనానికైనా ఈ నిర్వచనం చెప్పుకోవచ్చు. వార్తకు సంబంధించిన ఆధారాలు చూపడం పత్రికల్లో ఛాయాచిత్రాల ద్వారా, దృశ్యమాధ్యమాల్లో వీడియోల రూపంలో ఉంటుంది.

ఈ కథనం పరిశీలించండి.

"ఊరినే అమ్మేశారు" అనే శీర్షికతో ఓ దిన పత్రికలో వచ్చిన వార్తా కథనం ఇది. "బూరుగిద్ద గోస" అనేది ఉప శీర్షిక.

"ఇది 13 కుటుంబాల వ్యథ. ఓ ఘనుడు అమ్మేసిన ఊరి కథ. 30 ఏళ్ళుగా పుట్టి, పెరిగిన గడ్డతో పేదల అనుబంధాన్ని తెంచేస్తున్న వైనం. మూడు దశాబ్దాల కిందట ఆ ఊరు వెలిసింది. అప్పట్లో పూరిళ్ళు నిర్మించుకున్నారు. తర్వాత పక్కా ఇళ్ళు కట్టుకుని జీవనం సాగిస్తున్నారు. పంచాయితికి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. ఇప్పుడెవరో వచ్చి, ఇది మా భూమి అంటూ, మీరు ఇండ్లు కట్టుకున్న భూమిని మేం కొన్నాం. వెంటనే ఖాళీ చేసి వెళ్ళిపోండి లేదంటే జేసీబీలతో ఇళ్ళను కూలుస్తాం", అంటూ బెదిరించడంతో ఆ ఊరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు."

ప్రముఖంగా వచ్చిన ఈ కథనం చదివి జనం ఉలిక్కిపడ్డారు. ఆ మర్నాడు పత్రికలో 'బూరుగిద్ద గద్దలెవరు?" అని మరో కథనం వచ్చింది. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి, బూరుగిద్దకు వెళ్ళి గ్రామస్తుల సమస్య పరిష్కరించింది.

"బూరుగిద్ద" అనే ఊరు ఓ ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న చిన్న పల్లెటూరు. రోడ్డు పక్కన కావడంతో అక్కడి భూముల ధరలు అమాంతం పెరిగి, దానిపై కొందరు రియల్టర్ల కన్ను పడింది. అవినీతి అధికారుల అండతో ఆ భూమిని తమ పేరుపై పట్టా చేసుకుని, ఇంకొకరికి అమ్ముకున్నారు. దశాబ్దాలుగా ఇండ్లు నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్న అమాయక ప్రజలకు ఆ విషయం తెలియదు. కొన్నవాడు "ఇళ్ళు వదిలి వెళ్ళండి" అని, బెదిరిస్తూ భూమి స్వాధీన ప్రయత్నాలు మొదలు పెట్టగానే ప్రజల గొల్లుమన్నారు. తమ గోసను ఒక విలేకరికి చెప్పగా, అతను ఆ ఊరికి వెళ్ళి, ఆధారాలు సేకరించి, శక్తివంతమైన వార్తా కథనాలు రాశాడు. వాటిని పదునైన శీర్షికలతో సూటిగా పాఠకులకు తగిలేటట్లు కూర్చాడు.ఫోటోలతో పాటు బాధితులు, బాధ్యుల అభిప్రాయాలను చేర్చాడు. స్వార్థపరుల అకృత్యం తెల్సుకొని జనాలు మండిపడ్డారు. జిల్లా అధికార యంత్రాంగం కదిలి, రికార్డులు పరిశీలించి, గ్రామస్తులకున్న హక్కును గుర్తించి, నివాసాలున్న ఆ భూమిని శాశ్వత ప్రాతిపదికన హక్కులు కల్పిస్తూ వారికే కేటాయిస్తూ, అక్రమార్కులపై చర్యలు తీసుకున్నది. ఒక విలేకరి రాసిన ఒక వార్తా కథనం వల్ల ఆ పల్లె వాసులకు న్యాయం దక్కింది.

ఒక సంఘటన జరిగినపుడు విలేకరులు నమ్మదగిన వనరులు, మార్గాల ద్వారా నిర్ధారణ చేసుకొని, లేదా క్షేత్రస్థాయికి వెళ్ళి సమాచారాన్ని వార్త రూపంలో అందించడం వల్ల అది ప్రజల్లోకి వెళుతుంది. వెంటనే చేరవేయడం వార్త ముఖ్యలక్షణం. దానికి మరిన్ని వివరాలు జోడించి, విషయం లోతుల్లోకి వెళ్ళి వార్తాకథన రూపంలో అందించడానికి వేగంగా విషయం చేరవేయడం సాధ్యం కాదు. సమయం పడుతుంది. విలేకరులు సంఘటనకు ప్రత్యక్షసాక్షులు గానో, లేక ప్రత్యక్ష సాక్షులను విచారించి రాయడమో చేస్తారు. అనేక మార్గాల్లో వివరాలు సేకరించడం వల్ల విషయం అనేది పూర్తిగా తెలుస్తుంది.

సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, భూదందాలు, మోసాలు, అమానవీయ చర్యలు తదితర అంశాలపై సంచలనాత్మక కథనాలు మీడియాల్లో వస్తుంటాయి. అందువల్ల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అందించే సాధారణ వార్తల కన్నా వార్తా కథనాలు ప్రజలను ఆకట్టుకుంటాయి. ప్రచురించిన, ప్రసారం చేసిన మాధ్యమాలకు ప్రామాణికతను, ప్రచారాన్ని తెచ్చి పెట్టడంతో ఆ వార్తా కథనాలు ప్రజాసమస్యలకు త్వరగా పరిష్కారాలు చూపే సాధనాలవుతాయి. అభివృద్ధి దిశగా పాలకులు దృష్టి సారించి, ఎవరూ పట్టించుకోని అంశాల వైపు అధికార వర్గాలు పరుగెత్తేలా చేస్తాయి.

**వార్తా కథనాల ప్రాధాన్యత**

'జర్నలిజం' అంటే "నిర్దిష్ట లక్ష్యం కోసం వార్తా కథనం వినిపించడం" (Story telling with a purpose). జర్నలిజంలో వార్తా కథనాలు విశిష్టమైనవి. అవి అసలు విషయానికి అదనపు విలువను పెంచుతాయి. వార్తా కథనాలు అనేక ప్రజాహిత కార్యక్రమాలకు దారులు వేస్తాయి. అందుకే పాఠకులు, ప్రేక్షకులు సాధారణ వార్తల కంటే వార్తా కథనాలను ఎక్కువ పట్టించుకుంటారు. ఈ కథనాలు సమాజాన్ని మార్చి, అధికార వ్యవస్థలను కదలిస్తాయి.

**ఉదా - 1 :**

"ఒక పట్టణంలోని డిగ్రీ కళాశాలకు సమీప గ్రామాల్లోంచి విద్యార్థుల 'స్టూడెంట్ పాస్' తీసుకుని ఆర్టీసి బస్సుల్లోనే వెళ్తుంటారు. సాయంత్రం తొంభై శాతం పైగా బస్సులు విద్యార్థులతో కిక్కిరిసినా అందులోనే వెళ్ళాల్సి ఉంటుంది. లోపల నిలబడటానికి చోటు లేకపోయినా ఎలాగో సర్దుకోవాలి. చాలాసార్లు బస్సు టాపు మీద కూడా కూర్చుంటారు. బస్సులో చోటు లేక పోవడం వల్ల డ్రైవర్లు ఒక్కోసారి స్టేజీల వద్ద బస్సులు ఆపాకుండా వెళ్ళడంతో విద్యార్థులకు వెంటనే మరో బస్సు ఉండదు. దాంతో విద్యార్థులు సమయానికి తగిన చేరలేక విద్యను నష్టపోతారు. తమ సమస్య పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేస్తారు. రద్దీ దృష్ట్యా మరిన్ని బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులకు వినతి పత్రాలు ఇస్తారు". ఇది ఒక సంఘటన. అది ఒక వార్త అవుతుంది. అనేక వార్తాల్లో ఇదొకటి.

ఆసక్తి, అవగాహన ఉన్న విలేకరులు ఈ విషయంపై సమస్య లోతుల్లోకి వెళ్ళి, క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలు పరిశీలిస్తారు. ఆ పట్టణంలోకి రోజూ ఎంత మంచి విద్యార్థులు, ఏయే రూట్లల్లో వస్తారు? వారికి ఎన్ని బస్సులు అవసరం? ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి?గతంలో పరిస్థితి ఎలా ఉండేది? ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? ప్రత్యామ్నాయాలు ఏమిటి? విద్యార్థులు ఏం కోరుతున్నారు? సంబందిత అధికారుల స్పందన ఏమిటి? ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటే బాగుంటుంది? లాంటి అంశాలు ప్రస్తావిస్తూ కథనం రాస్తారు. విద్యార్థుల వాదన వారి మాటల్లో వినిపిస్తూ, సంబంధిత అధికారుల స్పందన కూడా జోడిస్తారు. ఈ కథనం అందరినీ ఆలోచింపజేసే వార్తాకథనంగా ఉండి విలేకరి యొక్క ప్రతిభ, విశ్లేషణా సామర్థ్యం, నిర్మాణాత్మకమైన సూచనల ఆధారంగా ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

**ఉదా - 2 :**

ఒక పట్టణంలో అధికార యంత్రాంగం మంచినీటి సరఫరా విషయంలో వేసవికాలంలో నిర్లక్ష్యం వహించింది. ప్రజలు మంచి నీటికి అనేక ఇబ్బందులు పడుతూ, తమ సమస్యను విలేకరులకు చెప్పుకోగా కొందరు విలేకరులు అది కేవలం ఒక వార్తగా

మాత్రమే రాస్తే, మరో విలేకరి బలమైన వార్తా కథనం రాశాడు. దానికి "శుద్ధిజలం... శుద్ధ అబద్ధం" అనే శీర్షికతో లోతైన విశ్లేషణ చేస్తూ, ఆ పట్టణంలో తరచూ మంచినీటికి ఇబ్బందులు ఎందుకు వస్తున్నాయో పూర్తిగా వివరించాడు. నీటి దుబారా, లీకేజీలు ఎక్కడ జరుగుతున్నాయో ఫోటోలతో సహా చూపుతూ, నీటి వృథా, కొరత, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలిపాడు. ఆ సమస్యను పట్టించుకుని, పరిష్కరించాల్సిన అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఎలా ఉందో తెలపడంతో, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించి ప్రజలకు మంచినీరు అందించింది.

**ఉదా – 3 :**

పోలీస్ శాఖలో పెరుగుతున్న మహిళల స్థానం గురించి ఒక దినపత్రిక ప్రధాన పేజీలో వచ్చిన కథనం – "మహిళా పోలీసులు అంటే రిసెప్షన్, బందోబస్తులకే పరిమితం అనేది ఒకనాటి మాట. మహిళా పోలీసులు అంటే హోంగార్డు నుంచి డిజిపి స్థాయి వరకు ఎక్కడ చూసినా వారే అనేది నేటి మాట" – అనే లీడ్‌తో ఆరంభమవుతుంది. ఆ లీడ్ ప్రారంభం" ఎనీ డ్యూటీ వుయ్ దూ ఇట్" అనే పెద్ద అక్షరాలతో వార్తాకథనం ప్రచురితమైంది. అది అందరినీ చదివించేలా ఉంది. అది రాసిన విలేకరి మహిళా పోలీసుల్లో ఆత్మ విశ్వాసం ఎలా పెరిగిందో, వారు ఎలాంటి కష్టమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారో, కష్టపడి ఎదిగిన ఒక ఐపిఎస్ అధికారిణి, ఒక మహిళా కానిస్టేబుల్ అభిప్రాయాలను ఉదహరించాడు. ఇలాంటి కథనాలు ఎంతో మంది యువతులకువిద్యార్థినులకు స్ఫూర్తి నింపి, ఆడపిల్లల తల్లిదండ్రులకు ధీమా కలిగించడమే కాకుండా తాము కూడా ఎంతటి కష్టమైన విధులనైనా నిర్వర్తించగలమనే నమ్మకాన్ని ఇప్పటి తరం అమ్మాయిలకు కల్గిస్తాయి.

**ఉదా – 4 :**

శీర్షిక : "శైలజా టీచర్ ... జనం మెచ్చిన లీడర్ ".

ఇది ఓ దినపత్రిక ఆదివారం అనుబంధంలో వచ్చింది.ప్రారంభ వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి. ' ఆ సినిమా పేరు "వైరస్". 2018 మేలో కేరళలో ప్రాణాంతక 'నిఫా' వైరస్ ప్రబలినప్పుడు అక్కడి ఆరోగ్యశాఖా మంత్రి చూపిన తెగువ, కారుణ్యాల్ని ఈ చిత్రం ఉద్విగ్నంగా చూపిస్తుంది.

ఆ సినిమాకి స్ఫూర్తి కె.కె. శైలజాటీచర్. 'వైరస్' చిత్రం విడుదలైన ఆరునెలలకే 'కరోనా' రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. ఈ సారి ఆమె పనితీరు అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోంది. సినిమాను తలదన్నే ఆమె జీవిత ప్రస్థానం ఇది ..." అనే ఎత్తుగడతో పాఠకులను విషయంలోకి తీసుకెళ్తుంది.

నిండుగా చీర కట్టుకోవడానికి వీల్లేదని వివక్ష చూపబడిన నిమ్న సామాజిక వర్గానికి చెందిన మహిళ కె.కె. శైలజ అమ్మమ్మ ప్రేరణతో ఆత్మస్థైర్యం గల అమ్మాయిగా విద్యార్థి ఉద్యమాల్లో పని చేసింది. ఉన్నత విద్యాభ్యాసం చేసి టీచర్ ఉద్యోగంలో చేరి, విధులు నిర్వర్తిస్తూనే తన స్థాయిలో విద్యార్థి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసింది. ఆమె కృషి, ప్రజల్లోని మంచి పేరు చూసి గుర్తించి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు. అంగ, అర్థబలం లేకున్నా ఆమె ఎమ్మెల్యేగా గెలిచి ఆరోగ్యమంత్రిగా నియమించబడింది.

ఒక పల్లెటూర్లో వింత జ్వరంతో చనిపోయిన వారికి 'నిఫా' వైరస్ ఉందని తెలియగానే ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసింది. ఆ భయంకరమైన వైరస్ సోకితే బతికే అవకాశం 25% శాతం మాత్రమే అని తెలియడంతో వెంటనే కార్యరంగంలో దిగి, అప్పటికప్పుడే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి, కాంటాక్ట్ ట్రేసింగ్ సిస్టం ద్వారా ఎవరెవరికి సోకే అవకాశం ఉందో తెలుసుకుంది. ఒక ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి రోగుల గ్రామం, చుట్టుపక్కల ఎన్ని ఊళ్ళల్లో, ఎంతమందికి వ్యాపించింది అనే వివరాలను సేకరించగా 24 గంటల్లో 2000 మంది అనుమానితుల సమాచారం అందింది. అనుమానితుల కదలికలను కట్టడి చేసి రోగులకు చికిత్స అందించి వందలాది మంది ప్రాణాలను కాపాడింది. రాష్ట్రంలో, దేశంలో ఇతర ప్రాంతాలకు వైరస్ విస్తరించకుండా అడ్డుకుని, నిఫా వైరస్‌పై విజయం సాధించింది.

2020 జనవరిలో చైనాలోని వూహాన్ నుంచి కరోనా వైరస్ వ్యాపిస్తున్నదనే వార్తలు రావడంతో అక్కడ మెడిసన్ చదువుతున్న కేరళ విద్యార్థినులు సొంత రాష్ట్రానికి వచ్చారు. వారి రాక తెల్సుకున్న శైలజ విమానాశ్రయంలోనే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయించి, టెస్టులు చేయగా ఒకరికి వైరస్ (కరోనా) ఉన్నట్లు తేలింది. అదే భారతదేశంలో తొలి పాజిటివ్ కేసు. నిఫావైరస్‌పై విజయం సాధించిన అనుభవంతో కాంటాక్ట్ ట్రేసింగ్ సిస్టం ద్వారా వైరస్ విస్తరించకుండా చర్యలు తీసుకుని, క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు నెట్‌వర్క్ ఏర్పాటు చేయించి మరణాల రేటును బాగా తగ్గించింది. ఇది మరో విజయం. ఈ విజయానికి ' కేరళ మోడల్' అనే అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. కె.కె. శైలజను ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా సన్మానించింది. విదేశీ పత్రికలు ఆమెను 'రాక్‌స్టార్' అని కీర్తించగా, 'వోగ్' అనే అంతర్జాతీయ పత్రిక ఏకంగా 'ఉమన్ ఆఫ్ ద ఇయర్' అని ముఖచిత్ర కథనం ప్రచురించింది. లండన్ నుండి వచ్చే "ప్రాస్పెక్టస్" పత్రిక ఆమెను "కోవిడ్-19 టాప్ థింకర్"గా కీర్తించింది. పట్టుదల, నిబద్ధత, ప్రజల పట్ల అంకిత భావంతో ఆమె చేసిన సేవకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించింది.".

ఇలాంటి వార్తా కథనాలు ప్రజలను విపత్తుల నుండి కాపాడాలనే స్ఫూర్తిని, శక్తిని అందిస్తూ ఆయా రంగాల్లో పని చేసే వారికి మార్గదర్శనం చేస్తాయి. శైలజ సృజనాత్మక ఆలోచన, కృషి ఒక ప్రాంతానికే కాక ప్రపంచానికే ప్రేరణగా నిలిచి మానవాళికి ఎంతో మేలు జరిగింది. ఇలాంటి ప్రభావవంతమైన వార్తా కథనాల వల్లనే ఆమె కృషి లోకానికి తెలిసింది. ఇవి కొన్ని మాత్రమే. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చు.

కొన్ని కథనాలు వ్యవస్థాపరమైన అంశాలకు సంబంధించినవి ఉంటాయి. అవి రాయాలంటే అధ్యయనం అవసరం. రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థలు, పౌరుల హక్కులు, సహజ న్యాయసూత్రాలు, ధార్మిక, మానవ విలువలు, ప్రజాస్వామిక సూత్రాలు, పర్యావరణ స్థితిగతులు, సామాజిక ఉద్యమాలు, అంతర్జాతీయ పరిణామాలు వంటి అంశాలపై కథనాలు రాయడానికి సంబంధిత విషయాల్లో సరైన అవగాహన లేకపోతే రాయలేరు. ఆ అంశాలపై గతంలో వచ్చిన కథనాలు చదవాలి.

కొందరు మాత్రమే సామాజిక స్పృహ, ప్రజలపట్ల, సామాజిక విలువలపై నిబద్ధత ఉన్నవారే ఇలాంటి కదలించే కథనాలు రాయగలరు. రచయితకు అంశంపై ఆసక్తి, ఉండి భాషా నైపుణ్యం అలవర్చుకుని ప్రభావ వంతమైన వ్యక్తీకరణ చేయగలగాలి. ఇలాంటి కథనాలు రాయడానికి సాహసం కూడా ఉండాలి. మంచి వార్తాకథనాలు రాసే విలేకరులకు ప్రజల్లో మంచి గుర్తింపు, గౌరవం లభించడమేకాక వృత్తిపరమైన సంతృప్తి ఉంటుంది.

**వార్తా కథనాలు రాయడానికి గుర్తుంచుకోవాల్సిన అంశాలు**

- అంశం విశేషమైనదై ఉండాలి.
- సమయ, సందర్భాలు పాటించాలి.
- పాఠకులకు ఆసక్తి కలిగించేదై ఉండాలి.
- ప్రజలకు అభివృద్ధి ప్రేరకమై ఉండాలి.
- వార్తాకథనం ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారో, పాఠకుల్లో ఏ స్పందన ఆశిస్తున్నారో రచయితకు స్పష్టత ఉండాలి.
- రాసే కథనానికి విశ్వసనీయత ఉండాలి. అంటే జరిగింది జరిగినట్లుగా, ప్రత్యక్ష సాక్షిగా ఉన్నట్లు రాయాలి. అంతేకాని ఊహా జనిత కథనాలుగా రాయొద్దు.
- కథన విషయ మీద ప్రాథమిక అవగాహన ఉండాలి. మరింత సమాచారం కోసం పరిశోధించాలి.
- రాస్తున్న అంశంపై గతంలో వచ్చిన వార్తలు, కథనాలు తెల్సుకుని విమర్శనాత్మక అధ్యయనం చేయాలి.

ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని ఏ అంశం పై అయినా, ఎవరైనా చక్కని వార్తాకథనాలు రాయవచ్చు.

## సంగ్రహ రూప సమాధాన ప్రశ్నలు

**1. వార్తా కథనాలు రాయడానికి గుర్తుంచుకోవాల్సిన అంశాలేవి?**

**జవాబు:**

- అంశం విశేషమైనదై ఉండాలి.
- సమయ, సందర్భాలు పాటించాలి.
- పాఠకులకు ఆసక్తి కలిగించేదై ఉండాలి.
- ప్రజలకు అభివృద్ధి ప్రేరకమై ఉండాలి.
- వార్తాకథనం ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారో, పాఠకుల్లో ఏ స్పందన ఆశిస్తున్నారో రచయితకు స్పష్టత ఉండాలి.
- రాసే కథనానికి విశ్వసనీయత ఉండాలి. అంటే జరిగింది జరిగినట్లుగా, ప్రత్యక్ష సాక్షిగా ఉన్నట్లు రాయాలి. అంతేకాని ఊహా జనిత కథనాలుగా రాయొద్దు.
- కథన విషయ మీద ప్రాథమిక అవగాహన ఉండాలి. మరింత సమాచారం కోసం పరిశోధించాలి.
- రాస్తున్న అంశంపై గతంలో వచ్చిన వార్తలు, కథనాలు తెల్సుకుని విమర్శనాత్మక అధ్యయనం చేయాలి.

ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని ఏ అంశం పై అయినా, ఎవరైనా చక్కని వార్తాకథనాలు రాయవచ్చు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. "వార్తాకథనం" అంటే ఏమిటి? "ఊరినే అమ్మేశారు" అనే శీర్షికతో వచ్చిన వార్తా కథనాన్ని విశ్లేషించండి?**

**జవాబు:**

వార్త అంటే సమాచారం అందించడం. సమాచారం దేనికి సంబంధించినదైనా కావచ్చు.

ఉదా : వృత్తాంతం, సంగతి, వర్తమానం, వదంతి, వాస్తవిక ఘటన, దుర్ఘటన, వింత, విశేషం, అనూహ్య పరిణామం, యుద్ధం ప్రకృతి ప్రకోపం, అద్భుతం, తుఫాను, సాహసిక చర్య, వైజ్ఞానిక విశేషం.

**వార్తా కథనం**

వార్తా కథనం అంటే సాధారణ వార్త కన్నా ప్రత్యేకమైనది. వార్తకు మించిన ప్రాధాన్యతతో, వార్తకు ఉన్న విభిన్న కోణాలను, రూపాలను వార్తా కథనం తెలుపుతుంది. పూర్వాపరాలను చర్చించి, సమగ్ర విషయ విశ్లేషణ చేసేది వార్తా కథనం. మీడియా పరిభాషలో దీన్ని 'స్టోరి' అంటారు.

ఒక వార్తకు సంబంధించి సామాన్యులకు తెలియని భిన్నపార్శ్వాలను పరిశీలన, పరిశోధన ఆధారంగా పాత్రికేయులు విశ్లేషణాత్మకమైన కథనంతో, అనేక దశల్లో పొందిన వార్తలను ఒక క్రమపద్ధతిలో తర్కిస్తూ, కవితాత్మక, కథనాత్మక శైలితో పాఠకుల ఉద్వేగాలను సంబంధిత అంశం వైపు మళ్ళిస్తారు. ప్రజల సమస్యలనో, అభివృద్ధికి సంబంధించిన విషయాన్నో వివరిస్తూ పరిష్కారాలు సూచిస్తారు. దీన్నే 'వార్తా కథనం' అంటారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఏ కథనానికైనా ఈ నిర్వచనం చెప్పుకోవచ్చు. వార్తకు సంబంధించిన ఆధారాలు చూపడం పత్రికల్లో ఛాయాచిత్రాల ద్వారా, దృశ్యమాధ్యమాల్లో వీడియోల రూపంలో ఉంటుంది.

ఈ కథనం పరిశీలించండి.

"ఊరినే అమ్మేశారు" అనే శీర్షికతో ఓ దిన పత్రికలో వచ్చిన వార్తా కథనం ఇది. "బూరుగిద్ద గోస" అనేది ఉప శీర్షిక.

"ఇది 13 కుటుంబాల వ్యథ. ఓ ఘనుడు అమ్మేసిన ఊరి కథ. 30 ఏళ్ళుగా పుట్టి, పెరిగిన గడ్డతో పేదల అనుబంధాన్ని తెంచేస్తున్న వైనం. మూడు దశాబ్దాల కిందట ఆ ఊరు వెలిసింది. అప్పట్లో పూరిళ్ళు నిర్మించుకున్నారు. తర్వాత పక్కా ఇళ్ళు కట్టుకుని జీవనం సాగిస్తున్నారు. పంచాయితికి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. ఇప్పుడెవరో వచ్చి, ఇది మా భూమి అంటూ, మీరు ఇండ్లు కట్టుకున్న భూమిని మేం కొన్నాం. వెంటనే ఖాళీ చేసి వెళ్ళిపోండి లేదంటే జేసీబీలతో ఇళ్ళను కూలుస్తాం", అంటూ బెదిరించడంతో ఆ ఊరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు."

ప్రముఖంగా వచ్చిన ఈ కథనం చదివి జనం ఉలిక్కిపడ్డారు. ఆ మర్నాడు పత్రికలో 'బూరుగిద్ద గద్దలెవరు?" అని మరో కథనం వచ్చింది. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం స్పందించి, బూరుగిద్దకు వెళ్ళి గ్రామస్తుల సమస్య పరిష్కరించింది.

"బూరుగిద్ద" అనే ఊరు ఓ ప్రధాన రోడ్డుకు అనుకొని ఉన్న చిన్న పల్లెటూరు. రోడ్డు పక్కన కావడంతో అక్కడి భూముల ధరలు అమాంతం పెరిగి, దానిపై కొందరు రియల్టర్ల కన్ను పడింది. అవినీతి అధికారుల అండతో ఆ భూమిని తమ పేరుపై పట్టా చేసుకుని, ఇంకొకరికి అమ్ముకున్నారు. దశాబ్దాలుగా ఇండ్లు నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్న అమాయక ప్రజలకు ఆ విషయం తెలియదు. కొన్నవాడు "ఇళ్ళు వదిలి వెళ్ళండి" అని, బెదిరిస్తూ భూమి స్వాధీన ప్రయత్నాలు మొదలు పెట్టగానే ప్రజల గొల్లుమన్నారు. తమ గోసను ఒక విలేకరికి చెప్పగా, అతను ఆ ఊరికి వెళ్ళి, ఆధారాలు సేకరించి, శక్తివంతమైన వార్తా కథనాలు రాశాడు. వాటిని పదునైన శీర్షికలతో సూటిగా పాఠకులకు తగిలేటట్లు కూర్చాడు.ఫోటోలతో పాటు బాధితులు, బాధ్యుల అభిప్రాయాలను చేర్చాడు. స్వార్థపరుల అకృత్యం తెల్సుకొని జనాలు మండిపడ్డారు. జిల్లా అధికార యంత్రాంగం కదిలి, రికార్డులు పరిశీలించి, గ్రామస్తులకున్న హక్కును గుర్తించి, నివాసాలున్న ఆ భూమిని శాశ్వత ప్రాతిపదికన హక్కులు కల్పిస్తూ వారికే కేటాయిస్తూ, అక్రమార్కులపై చర్యలు తీసుకున్నది. ఒక విలేకరి రాసిన ఒక వార్తా కథనం వల్ల ఆ పల్లె వాసులకు న్యాయం దక్కింది.

ఒక సంఘటన జరిగినపుడు విలేకరులు నమ్మదగిన వనరులు, మార్గాల ద్వారా నిర్ధారణ చేసుకొని, లేదా క్షేత్రస్థాయికి వెళ్ళి సమాచారాన్ని వార్త రూపంలో అందించడం వల్ల అది ప్రజల్లోకి వెళుతుంది. వెంటనే చేరవేయడం వార్త ముఖ్యలక్షణం. దానికి మరిన్ని వివరాలు జోడించి, విషయం లోతుల్లోకి వెళ్ళి వార్తాకథన రూపంలో అందించడానికి వేగంగా విషయం చేరవేయడం సాధ్యం కాదు. సమయం పడుతుంది. విలేకరులు సంఘటనకు ప్రత్యక్షసాక్షులు గానో, లేక ప్రత్యక్ష సాక్షులను విచారించి రాయడమో చేస్తారు. అనేక మార్గాల్లో వివరాలు సేకరించడం వల్ల విషయం అనేది పూర్తిగా తెలుస్తుంది.

సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, భూదందాలు, మోసాలు, అమానవీయ చర్యలు తదితర అంశాలపై సంచలనాత్మక కథనాలు మీడియాల్లో వస్తుంటాయి. అందువల్ల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అందించే సాధారణ వార్తల కన్నా వార్తా కథనాలు ప్రజలను ఆకట్టుకుంటాయి. ప్రచురించిన, ప్రసారం చేసిన మాధ్యమాలకు ప్రామాణికతను, ప్రచారాన్ని తెచ్చి పెట్టడంతో ఆ వార్తా కథనాలు ప్రజాసమస్యలకు త్వరగా పరిష్కారాలు చూపే సాధనాలవుతాయి. అభివృద్ధి దిశగా పాలకులు దృష్టి సారించి, ఎవరూ పట్టించుకోని అంశాల వైపు అధికార వర్గాలు పరుగెత్తేలా చేస్తాయి.

**2. వార్తాకథనాల ప్రాధాన్యత ఏమిటి? ఏవైనా మూడు వార్తా కథనాలను రాయండి?**

**జవాబు:**

'జర్నలిజం' అంటే "నిర్దిష్ట లక్ష్యం కోసం వార్తా కథనం వినిపించడం" (Story telling with a purpose). జర్నలిజంలో వార్తా కథనాలు విశిష్టమైనవి. అవి అసలు విషయానికి అదనపు విలువను పెంచుతాయి. వార్తా కథనాలు అనేక ప్రజాహిత కార్యక్రమాలకు దారులు వేస్తాయి. అందుకే పాఠకులు, ప్రేక్షకులు సాధారణ వార్తల కంటే వార్తా కథనాలను ఎక్కువ పట్టించుకుంటారు. ఈ కథనాలు సమాజాన్ని మార్చి, అధికార వ్యవస్థలను కదలిస్తాయి.

**ఉదా - 1 :**

"ఒక పట్టణంలోని డిగ్రీ కళాశాలకు సమీప గ్రామాల్లోంచి విద్యార్థుల 'స్టూడెంట్ పాస్' తీసుకుని ఆర్టీసి బస్సుల్లోనే వెళ్తుంటారు. సాయంత్రం తొంభై శాతం పైగా బస్సులు విద్యార్థులతో కిక్కిరిసినా అందులోనే వెళ్ళాల్సి ఉంటుంది. లోపల నిలబడటానికి చోటు లేకపోయినా ఎలాగో సర్దుకోవాలి. చాలాసార్లు బస్సు టాపు మీద కూడా కూర్చుంటారు. బస్సులో చోటు లేక పోవడం వల్ల డ్రైవర్లు ఒక్కోసారి స్టేజీల వద్ద బస్సులు ఆపాకుండా వెళ్ళడంతో విద్యార్థులకు వెంటనే మరో బస్సు ఉండదు. దాంతో విద్యార్థులు సమయానికి తగిన చేరలేక విద్యను నష్టపోతారు. తమ సమస్య పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేస్తారు. రద్దీ దృష్ట్యా మరిన్ని బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులకు వినతి పత్రాలు ఇస్తారు". ఇది ఒక సంఘటన. అది ఒక వార్త అవుతుంది. అనేక వార్తాల్లో ఇదొకటి.

ఆసక్తి, అవగాహన ఉన్న విలేకరులు ఈ విషయంపై సమస్య లోతుల్లోకి వెళ్ళి, క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలు పరిశీలిస్తారు. ఆ పట్టణంలోకి రోజూ ఎంత మంచి విద్యార్థులు, ఏయే రూట్లల్లో వస్తారు? వారికి ఎన్ని బస్సులు అవసరం? ప్రస్తుతం ఎన్ని ఉన్నాయి?గతంలో పరిస్థితి ఎలా ఉండేది? ఈ సమస్యకు పరిష్కారం ఏమిటి? ప్రత్యామ్నాయాలు ఏమిటి? విద్యార్థులు ఏం కోరుతున్నారు? సంబందిత అధికారుల స్పందన ఏమిటి? ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటే బాగుంటుంది? లాంటి అంశాలు ప్రస్తావిస్తూ కథనం రాస్తారు. విద్యార్థుల వాదన వారి మాటల్లో వినిపిస్తూ, సంబంధిత అధికారుల స్పందన కూడా జోడిస్తారు. ఈ కథనం అందరినీ ఆలోచింపజేసే వార్తాకథనంగా ఉండి విలేకరి యొక్క ప్రతిభ, విశ్లేషణా సామర్థ్యం, నిర్మాణాత్మకమైన సూచనల ఆధారంగా ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

**ఉదా - 2 :**

ఒక పట్టణంలో అధికార యంత్రాంగం మంచినీటి సరఫరా విషయంలో వేసవికాలంలో నిర్లక్ష్యం వహించింది. ప్రజలు మంచి నీటికి అనేక ఇబ్బందులు పడుతూ, తమ సమస్యను విలేకరులకు చెప్పుకోగా కొందరు విలేకరులు అది కేవలం ఒక వార్తగా మాత్రమే రాస్తే, మరో విలేకరి బలమైన వార్తా కథనం రాశాడు. దానికి "శుద్ధిజలం... శుద్ధ అబద్ధం" అనే శీర్షికతో లోతైన విశ్లేషణ చేస్తూ, ఆ పట్టణంలో తరచూ మంచినీటికి ఇబ్బందులు ఎందుకు వస్తున్నాయో పూర్తిగా వివరించాడు. నీటి దుబారా, లీకేజీలు ఎక్కడ జరుగుతున్నాయో ఫోటోలతో సహా చూపుతూ, నీటి వృథా, కొరత, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలిపాడు. ఆ సమస్యను పట్టించుకుని, పరిష్కరించాల్సిన అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఎలా ఉందో తెలపడంతో, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించి ప్రజలకు మంచినీరు అందించింది.

**ఉదా - 3 :**

పోలీస్ శాఖలో పెరుగుతున్న మహిళల స్థానం గురించి ఒక దినపత్రిక ప్రధాన పేజీలో వచ్చిన కథనం – "మహిళా పోలీసులు అంటే రిసెప్షన్, బందోబస్తులకే పరిమితం అనేది ఒకనాటి మాట. మహిళా పోలీసులు అంటే హోంగార్డు నుంచి డిజిపి స్థాయి వరకు ఎక్కడ చూసినా వారే అనేది నేటి మాట" – అనే లీడ్‌తో ఆరంభమవుతుంది. ఆ లీడ్ ప్రారంభం" ఎనీ డ్యూటీ వుయ్ డూ ఇట్" అనే పెద్ద అక్షరాలతో వార్తాకథనం ప్రచురితమైంది. అది అందరినీ చదివించేలా ఉంది. అది రాసిన విలేకరి మహిళా పోలీసుల్లో ఆత్మ విశ్వాసం ఎలా పెరిగిందో, వారు ఎలాంటి కష్టమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారో, కష్టపడి ఎదిగిన ఒక ఐపిఎస్ అధికారిణి, ఒక మహిళా కానిస్టేబుల్ అభిప్రాయాలను ఉదహరించాడు. ఇలాంటి కథనాలు ఎంతో మంది యువతులకువిద్యార్థినులకు స్ఫూర్తి నింపి, ఆడపిల్లల తల్లిదండ్రులకు ధీమా కలిగించడమే కాకుండా తాము కూడా ఎంతటి కష్టమైన విధులనైనా నిర్వర్తించగలమనే నమ్మకాన్ని ఇప్పటి తరం అమ్మాయిలకు కల్గిస్తాయి.

**ఉదా - 4 :**

శీర్షిక : "శైలజా టీచర్ ... జనం మెచ్చిన లీడర్ ".

ఇది ఓ దినపత్రిక ఆదివారం అనుబంధంలో వచ్చింది.ప్రారంభ వాక్యాలు ఈ విధంగా ఉన్నాయి. ' ఆ సినిమా పేరు "వైరస్". 2018 మేలో కేరళలో ప్రాణాంతక 'నిఫా' వైరస్ ప్రబలినప్పుడు అక్కడి ఆరోగ్యశాఖా మంత్రి చూపిన తెగువ, కారుణ్యాల్ని ఈ చిత్రం ఉద్విగ్నంగా చూపిస్తుంది.

ఆ సినిమాకి స్ఫూర్తి కె.కె. శైలజాటీచర్. 'వైరస్' చిత్రం విడుదలైన ఆరునెలలకే 'కరోనా' రూపంలో మరో పెద్ద సవాలు ఎదురైంది. ఈ సారి ఆమె పనితీరు అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోంది. సినిమాను తలదన్నే ఆమె జీవిత ప్రస్థానం ఇది ..." అనే ఎత్తుగడతో పాఠకులను విషయంలోకి తీసుకెళ్తుంది.

నిండుగా చీర కట్టుకోవడానికి వీల్లేదని వివక్ష చూపబడిన నిమ్న సామాజిక వర్గానికి చెందిన మహిళ కె.కె. శైలజ అమ్మమ్మ ప్రేరణతో ఆత్మస్థైర్యం గల అమ్మాయిగా విద్యార్థి ఉద్యమాల్లో పని చేసింది. ఉన్నత విద్యాభ్యాసం చేసి టీచర్ ఉద్యోగంలో చేరి, విధులు నిర్వర్తిస్తూనే తన స్థాయిలో విద్యార్థి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసింది. ఆమె కృషి, ప్రజల్లోని మంచి పేరు చూసి గుర్తించి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు. అంగ, అర్థబలం లేకున్నా ఆమె ఎమ్మెల్యేగా గెలిచి ఆరోగ్యమంత్రిగా నియమించబడింది.

ఒక పల్లెటూర్లో వింత జ్వరంతో చనిపోయిన వారికి 'నిఫా' వైరస్ ఉందని తెలియగానే ఆరోగ్యశాఖను అప్రమత్తం చేసింది. ఆ భయంకరమైన వైరస్ సోకితే బతికే అవకాశం 25% శాతం మాత్రమే అని తెలియడంతో వెంటనే కార్యరంగంలో దిగి, అప్పటికప్పుడే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి, కాంటాక్ట్ ట్రేసింగ్ సిస్టం ద్వారా ఎవరెవరికి సోకే అవకాశం ఉందో తెలుసుకుంది. ఒక ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి రోగుల గ్రామం, చుట్టుపక్కల ఎన్ని ఊళ్ళల్లో, ఎంతమందికి వ్యాపించింది అనే వివరాలను సేకరించగా 24 గంటల్లో 2000 మంది అనుమానితుల సమాచారం అందింది. అనుమానితుల కదలికలను కట్టడి చేసి రోగులకు చికిత్స అందించి వందలాది మంది ప్రాణాలను కాపాడింది. రాష్ట్రంలో, దేశంలో ఇతర ప్రాంతాలకు వైరస్ విస్తరించకుండా అడ్డుకుని, నిఫా వైరస్‌పై విజయం సాధించింది.

2020 జనవరిలో చైనాలోని వూహాన్ నుంచి కరోనా వైరస్ వ్యాపిస్తున్నదనే వార్తలు రావడంతో అక్కడ మెడిసన్ చదువుతున్న కేరళ విద్యార్థినులు సొంత రాష్ట్రానికి వచ్చారు. వారి రాక తెల్సుకున్న శైలజ విమానాశ్రయంలోనే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయించి, టెస్టులు చేయగా ఒకరికి వైరస్ (కరోనా) ఉన్నట్లు తేలింది. అదే భారతదేశంలో తొలి పాజిటివ్ కేసు. నిఫావైరస్‌పై విజయం సాధించిన అనుభవంతో కాంటాక్ట్ ట్రేసింగ్ సిస్టం ద్వారా వైరస్ విస్తరించకుండా చర్యలు తీసుకుని, క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు నెట్‌వర్క్ ఏర్పాటు చేయించి మరణాల రేటును బాగా తగ్గించింది. ఇది మరో విజయం. ఈ విజయానికి ' కేరళ మోడల్' అనే అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. కె.కె. శైలజను ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా సన్మానించింది. విదేశీ పత్రికలు ఆమెను 'రాక్‌స్టార్' అని కీర్తించగా, 'వోగ్' అనే అంతర్జాతీయ పత్రిక ఏకంగా 'ఉమన్ ఆఫ్ ద ఇయర్' అని ముఖచిత్ర కథనం ప్రచురించింది. లండన్ నుండి వచ్చే "ప్రాస్పెక్టస్" పత్రిక ఆమెను "కోవిడ్-19 టాప్ థింకర్"గా కీర్తించింది. పట్టుదల, నిబద్ధత, ప్రజల పట్ల అంకిత భావంతో ఆమె చేసిన సేవకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించింది.".

ఇలాంటి వార్తా కథనాలు ప్రజలను విపత్తుల నుండి కాపాడాలనే స్ఫూర్తిని, శక్తిని అందిస్తూ ఆయా రంగాల్లో పని చేసే వారికి మార్గదర్శనం చేస్తాయి. శైలజ సృజనాత్మక ఆలోచన, కృషి ఒక ప్రాంతానికే కాక ప్రపంచానికే ప్రేరణగా నిలిచి మానవాళికి ఎంతో మేలు జరిగింది. ఇలాంటి ప్రభావవంతమైన వార్తా కథనాల వల్లనే ఆమె కృషి లోకానికి తెలిసింది. ఇవి కొన్ని మాత్రమే. ఇలాంటివి ఇంకా ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చు.

కొన్ని కథనాలు వ్యవస్థాపరమైన అంశాలకు సంబంధించినవి ఉంటాయి. అవి రాయాలంటే అధ్యయనం అవసరం. రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యవస్థలు, పౌరుల హక్కులు, సహజ న్యాయసూత్రాలు, ధార్మిక, మానవ విలువలు, ప్రజాస్వామిక సూత్రాలు, పర్యావరణ స్థితిగతులు, సామాజిక ఉద్యమాలు, అంతర్జాతీయ పరిణామాలు వంటి అంశాలపై కథనాలు రాయడానికి సంబంధిత విషయాల్లో సరైన అవగాహన లేకపోతే రాయలేరు. ఆ అంశాలపై గతంలో వచ్చిన కథనాలు చదవాలి.

కొందరు మాత్రమే సామాజిక స్పృహ, ప్రజలపట్ల, సామాజిక విలువలపై నిబద్ధత ఉన్నవారే ఇలాంటి కదలించే కథనాలు రాయగలరు. రచయితకు అంశంపై ఆసక్తి, ఉండి భాషా నైపుణ్యం అలవర్చుకుని ప్రభావ వంతమైన వ్యక్తీకరణ చేయగలగాలి. ఇలాంటి కథనాలు రాయడానికి సాహసం కూడా ఉండాలి. మంచి వార్తాకథనాలు రాసే విలేకరులకు ప్రజల్లో మంచి గుర్తింపు, గౌరవం లభించడమేకాక వృత్తిపరమైన సంతృప్తి ఉంటుంది.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. మీడియా పరిభాషలో దీన్ని 'స్టోరీ' అంటారు ______ . (అ)
   (అ) వార్తా కథనం (ఆ) డిబేట్
   (ఇ) న్యూస్ (ఈ) విశేషాంగాలు
2. ఇది వార్త యొక్క ముఖ్య లక్షణం ______ . (ఆ)
   (అ) ఆలస్యంగా చేరవేయడం (ఆ) వెంటనే చేరవేయడం
   (ఇ) చేరవేయకపోవడం
3. అమానవీయ చర్యలు వంటి సంచలనాత్మక కథనాలు ఇందులో వస్తాయి ______ . (ఇ)
   (అ) రేడియో (ఆ) సినిమా
   (ఇ) మీడియాలు (ఈ) ఇంటర్నెట్
4. ఇవి ప్రజా సమస్యలకు త్వరగా పరిష్కారాలు చూపే సాధనాలవుతాయి ______ . (ఈ)
   (అ) కథలు (ఆ) కథానికలు
   (ఇ) కవితలు (ఈ) వార్తాకథనాలు

# ఖాళీలను పూరించండి

1. వార్త అంటే ______ అందించడం.
2. వార్తా కథనం అంటే ______ కన్నా ప్రత్యేకమైంది.
3. జర్నలిజంలో ______ విశిష్టమైనవి
4. 'నిర్దిష్ట లక్ష్యం కోసం వార్తా కథనం వినిపించడమే ______
5. వార్తా కథనాలు అనేక ______ కార్యక్రమాలకు దారులు వేస్తాయి.

**సమాధానాలు**

1) సమాచారం
2) సాధారణ వార్త
3) వార్తా కథనాలు
4) జర్నలిజం
5) ప్రజాహిత

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. పోలీస్ శాఖలో మహిళల స్థానం గురించి వచ్చిన కథనం యొక్క లీడ్ ప్రారంభం ఏమిటి?**

**జవాబు:**

"ఎనీ డ్యూటీ వుయ్ డూ ఇట్ "

**2. కేరళలో ప్రబలన ప్రాణాంతక వైరస్ పేరేమిటి?**

**జవాబు:**

'నిఫా" వైరస్

**3. మలయాళ సినిమా "వైరస్" కి స్ఫూర్తి ఎవరు?**

**జవాబు:**

కె.కె. శైలజా టీచర్

**4. వ్యవస్థాపరమైన అంశాలకు సంబంధించి వార్తా కథనాలు రాయాలంటే ఏం అవసరం?**

**జవాబు:**

అధ్యయనం అవసరం

## 9. ఇంటర్వ్యూ

విద్యార్థులకు 'ఇంటర్వ్యూ' (Interview) అనగానే ఉద్యోగం కొరకు వెళ్ళినపుడు అధికారులు విద్యార్థుల చదువుకు సంబంధించిన ప్రశ్నలు వేయడం అని అనిపిస్తుంది.

కానీ ఇక్కడ చర్చిస్తున్న 'ఇంటర్వ్యూ' ప్రత్యేకమైంది. జర్నలిస్ట్ వృత్తిలో ఇంటర్వ్యూ అనేది ఆసక్తికరమైన ఎసైన్‌మెంట్. ఇది పత్రికారంగంలో కీలకమైన సృజనాత్మక ప్రక్రియ.

సమాజంలో ఆయా సందర్భాల్లో ఏదైనా సమాచారాన్ని ప్రజలకు అందించడంలో భాగంగా సంబంధిత వ్యక్తులను, పేరు ప్రతిష్టలు పొందిన వ్యక్తులను, విభిన్నరంగాల్లో విశేష కృషి చేసి విజయాల్ని సాధించిన వ్యక్తులను ప్రశ్నలు అడిగి, సందేహాలు నివృత్తి చేసుకోవడమే ఇంటర్వ్యూ.

**నిర్వచనాలు**

ఇంటర్వ్యూ ప్రక్రియ మూలాలు మన ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తాయి.

సంస్కృత ఆదివాక్యం రామాయణంలో అశోకవనంలో సీతాదేవి హనుమంతుడిని రాముడు పంపిన దూతగా ధ్రువీకరించు కోవడానికి వేసిన ప్రశ్నలు ఇన్వెస్టిగేటివ్ ఇంటర్వ్యూగా, తెలుగు ఆదికావ్యం మహాభారతం అనుశాసనిక పర్వంలో 'ఉమామహేశ్వర సంవాదం'లో పార్వతి శివుడిపై సంధించిన ప్రశ్నలు ఒక సమగ్రమైన ఇంటర్వ్యూగా, పోతన భాగవతంలో పరీక్షిత్తు మహారాజు ప్రశ్నలకు, సందేహాలకు శుక మహర్షి చెప్పిన గాథలు ఇంటర్వ్యూ స్టోరీగా, భారతంలో యక్షుడు ధర్మరాజుకు సంధించిన ప్రశ్నలు రాపిడ్‌ఫైర్ రౌండ్ ఇంటర్వ్యూ విభాగంగా అనిపిస్తాయి. దీన్ని బట్టి చూస్తే ఇంటర్వ్యూ ప్రక్రియలు అనేక రూపాల్లో ఉంటాయని తెలుస్తుంది.

1. 'ఒక వ్యక్తి గుణగణాలను అంచనా వేయడానికి, అతని సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి మౌఖికంగా ప్రశ్నించడం"

   – Encyclopedia Britannica

2. "ఏదైనా పరిశోధనలో భాగంగా కొత్తవివరాలు సేకరించడం కోసం సంబంధిత వ్యక్తిని ప్రశ్నించడమే ఇంటర్వ్యూ"

   – ఎన్ సైక్లోపీడియా బ్రిటానికి

3. 'దర్శనము' – 'బ్రౌన్' (ఇంగ్లీష్ – తెలుగు నిఘంటువు)

4. 'భేటీ చేయు, సమావేశమగు, సందర్శించు' అనే క్రియాత్మక పదాలు

   – ఆధునిక వ్యవహారకోశం గ్రంథం (ఇంగ్లీష్ – తెలుగు)

5. 'పరస్పర దర్శనం, సమావేశం, కూడిక, కలిసి మాటలాడు, సంభాషణ, భేటి"

   – 'శంకర నారాయణ' ఇంగ్లీష్ – తెలుగు నిఘంటువు

6. 'మౌఖిక పరీక్ష' – ప్రెస్ అకాడమీ వారి 'పత్రికా పదకోశం'

**ఎవరిని ఇంటర్వ్యూ చేయాలి**

'ఎవరిని ఇంటర్వ్యూ చేయాలి' అనేది నిర్ణయించుకోవడం విలేకరి వివేకానికి, ఔచిత్యానికి పరీక్ష. తన ఇంటర్వ్యూ ద్వారా ప్రజలకు ఏమందించాలి అనే విషయంపై స్పష్టత ఉండాలి.

ఉద్యోగ ప్రకటన కోసం నిరీక్షించే నిరుద్యోగులకు సహాయపడేట్లుగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌ను లేదా సంబంధిత మంత్రిని ఇంటర్వ్యూ చేయడం, కరోనా వైరస్ మానవాళిని భయకంపితులను చేస్తున్న వేళ అనుభవజ్ఞులైన డాక్టర్లను, వాక్సిన్ ప్రయోజనాలపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలను ఇంటర్వ్యూ చేయడం మంచి ప్రయోజనాలను అందిస్తుంది.

యువత నిరాశా, నిస్పృహలకు లోనవుతున్న వేళ ప్రతికూల ఆలోచనలు ముసురుకుంటున్నప్పుడు ఆ యువతలో స్ఫూర్తి నింపడానికి జనాకర్షణ కలిగిన సాహితీవేత్తలను, క్రీడాకారులను, సినిమాతారలను ఇంటర్వ్యూకు ఎన్నుకోవచ్చు. ఎందుకంటే ఆ ప్రముఖులంతా ఈ స్థాయికి చేరుకోవడానికి వాళ్ళు పడిన కష్టాలు, అనుభవించిన దారిద్ర్యం, బాధలు, అవమానాలు ఇంటర్వ్యూ ద్వారా తెలియజేయడం వల్ల యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు.

ఏ వ్యక్తి ప్రవర్తన, ఆలోచన, జీవిన విధానం సమాజాన్ని ప్రభావితం చేస్తుందో, ఎవరైతే ప్రజల మనోభావాలకు ప్రాతినిధ్యం వహిస్తారో వారిని ఇంటర్వ్యూ చేయడం సార్థకంగా ఉంటుంది. అయితే కేవలం ఆదర్శ వ్యక్తులను, ప్రభుత్వ నియమాల కనుగుణంగా నడుచుకునే వ్యక్తులు, రాజ్యాంగ వ్యవస్థల పట్ల విధేయత చూపేవారు, తమ రంగంలో గొప్ప విజయాలు సాధించిన వారిని మాత్రమే ఇంటర్వ్యూ చేస్తారనుకోవటం పొరపాటు. ఆర్థిక నేరాలకు పాల్పడి దేశం నుంచి పారిపోయి విదేశాల్లో తలదాచుకున్నవారిని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ అజ్ఞాతంగా ఉన్న ఉద్యమకారులను, అనేక నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను సైతం ఇంటర్వ్యూ చేయడం వలన, అలాంటి వ్యక్తుల వివరాలను, వివరణలను తెలుసుకోవడం వల్ల సత్యం అసత్యాల చర్చ జరుగుతుంది. వాస్తవాలు ప్రజలకు పారదర్శకంగా తెలియచేయవచ్చు.

వర్తమాన సందర్భాలకు అనుగుణంగా ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తిని ఎంపిక చేసుకుని, ఆ వ్యక్తిని కలిసి ఒప్పించడం, ముఖ్యమైన దశగా చెప్పవచ్చు. ఆయా వ్యక్తులు తమ వృత్తిగత వ్యవహారాల్లో ఉన్నప్పుడు వారి పని ఒత్తిడిని గౌరవిస్తూ వారిని సున్నితంగా ఒప్పించాలి. ఒక్కోసారి ప్రముఖులైన వ్యక్తులు ఏదైనా సభలోనో,వివాహ ఉత్సవాల్లో, రైల్వేస్టేషన్, విమానాశ్రయంలో కనిపిస్తే, అవకాశాన్ని వదలుకోకుండా వీలు అవుతుందేమో అభ్యర్థించాలి. ఒక వేళ అప్పుడు కుదరకపోతే ఎక్కడ వారు ఉంటున్నారో అక్కడైనా లేదా ఫోన్ ద్వారానైనా ఇంటర్వ్యూకు ఒప్పించగలగాలి. విలేకరి తనకు వీలైనన్ని మార్గాల ద్వారా ఇంటర్వ్యూకు ప్రయత్నించడం వారి వృత్తిగత నిబద్ధతకు నిదర్శనంగా చెప్పవచ్చు.

ఒక విద్యార్థి పరీక్ష రాయడానికి ఎలా సిద్ధమై వెళతాడో, విలేకర్ కూడా అలా సన్నద్ధం కావాలి. ఇక్కడ విలేకరి ఎలాంటి ప్రశ్నలు అడిగితే బాగుంటుందనే విషయమై సిద్ధమై వెళతాడు. ఇంటర్వ్యూ చేయాలనుకునే వ్యక్తి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకుని, అంతకుముందు వారిని ఎవరైనా ఇంటర్వ్యూ చేసిన సమాచారం ఉంటే వాటిని పరిశీలించాలి. పాత ఇంటర్వ్యూల ఆధారంగా కొత్తకోణంలో ప్రశ్నలకు భిన్నంగా తయారు చేసుకోవాలి. విలేకరికి అన్ని రంగాలపై అవగాహన లేకపోయినా ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి యొక్క వృత్తిరంగాలకు సంబంధించిన విశేషాలను తెల్సుకుని ప్రశ్నిస్తే అది మంచి ఇంటర్వ్యూగా మాత్రమే కాక ఇంటర్వ్యూ ఇస్తున్న వారికి కూడా విలేకరిపై గౌరవం ఏర్పడుతుంది.

ఇంటర్వ్యూను ఆహ్లాదకరమైన ప్రశ్నలతో ప్రారంభించాలి. ఎటువంటి మొహమాటాలు లేకుండా మనసు విప్పి తన అభిప్రాయాలు చెప్పగలిగేటట్లుగా అనగా మిత్రులు కలుసుకున్నప్పుడు ఆత్మీయంగా చేసుకునే పలకరింపుల్లాంటిప్రశ్నలకు అడుగుతూ సానుకూల దృక్పథంతో మాట్లాడ్డం వల్ల ఇంటర్వ్యూలో ఎవరికి చెప్పని కొత్త విషయాలు, విశేషాలు తెలుస్తాయి.

విలేకరి ప్రశ్నలు అర్థం కాకుండా ఉండకుండా ప్రశ్న స్పష్టంగా, సంక్షిప్తంగా, ఎలాంటి ఉపోద్ఘాతం లేకుండా సూటిగా అడగాలి. ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చాక అనుబంధ ప్రశ్న అడగాల్సి ఉంటుంది. అందువల్ల విలేకరి సమాధానాలను చాలా జాగ్రత్తగా, ఏకాగ్రతగా వింటూ సమయస్ఫూర్తితో ప్రశ్నించాలి. మర్యాదగా, సౌమ్యంగా ఉండే ప్రవర్తన వల్ల ఇంటర్వ్యూ సాఫీగా సాగుతుంది. పొగరుగా, వ్యంగ్యంగా, అహంకార ధోరణితో, వివాదాస్పద ప్రశ్నలతో ఆ వ్యక్తిని సంబంధం లేని విషయాన్ని చెబుతున్నప్పుడు సున్నితంగా అసలు సంభాషణలోకి తీసుకు రావాలి. ప్రధాన విషయానికి దూరంగా ఇంటర్వ్యూ వెళ్ళకుండా, నియంత్రణ కోల్పోకుండా ఉండాలి. ఆ ఇంటర్వ్యూ చదివినవారు కొత్త విషయాలు తెల్సుకుని, ఆవ్యక్తిపై, విషయంపై అవగాహన ఏర్పడిందని భావిస్తే అది మంచి ఇంటర్వ్యూ అవుతుంది.

ఒక్కోసారి ఇంటర్వ్యూ ఇచ్చేవారు ఇప్పుడు వీలుకాదు అడగాల్సిన ప్రశ్నల లిస్ట్ రాసి ఇవ్వమంటారు. వారి సమాధానాలు సుదీర్ఘమైనవి అయినపుడు ప్రధాన విషయం పోకుండా ఎడిట్ చేసి ప్రచురించుకోవాలి. ఇంటర్వ్యూ ముగిసాక కృతజ్ఞతలు చెప్పాలి. ఇంకో సందర్భంలో ఆ వ్యక్తితోనే ముఖ్యవిషయాలపై ఇంటర్వ్యూ తీసుకోవాల్సిన అవసరం వస్తే రెండు మూడు ప్రధానఅభిప్రాయాలను, ప్రధాన సారాంశాన్ని హైలెట్ చేస్తూ ప్రస్తావించాలి. దీన్ని వార్తారచనలోని 'లీడ్'తో పోల్చవచ్చు. ఇంటర్వ్యూకు ఆసక్తికర శీర్షికను పెట్టాలి.

**దృశ్యమాధ్యమ ఇంటర్వ్యూ**

టీ.వీలో ఇంటర్వ్యూలు చేయడానికి ప్రత్యేకమైన సాంకేతిక శిక్షణ, అవగాహన ఉండాలి. పత్రికా ఇంటర్వ్యూకు ఎన్ని మెళకువలు, అధ్యయనం అవసరమో టి.వీ ఇంటర్వ్యూకు కూడా వర్తిస్తాయి. అలాగే కొన్ని అదనపు నైపుణ్యాలు నేర్చుకోవాలి. పత్రికా ఇంటర్వ్యూల్లో ఉండే కొన్ని వెసులుబాట్లు టి.వీ ఇంటర్వ్యూల్లో ఉండవు. కొన్ని పరిమితులు, పరిధులు సహజంగా ఉంటాయి.

విలేకరి స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్ళి ఇంటర్వ్యూ చేయవచ్చు. టి.వీ. ప్రజెంటర్ వెళ్ళాలంటే కెమెరా, కెమెరామెన్ లాంటి వాటితో వెళ్ళాలి. కొన్ని స్థలాల్లో అది వీలు కాదు. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు రావచ్చు. టి.వీ రిపోర్టర్‌కి చొరవ ఉండాలి. ఒక ప్రముఖుడి చుట్టూ అనేక ఛానళ్ళవారు గుమిగూడి ఉన్నా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా తాను అందులోకి వెళ్ళగలగాలి. ఆ గందరగోళం మధ్యనే పనిచేస్తూ ఛానల్‌కి ఒక ప్రత్యేకమైన దృశ్యాన్ని చిత్రీకరించాలి. ఒక ప్రశ్నకు జవాబు వచ్చినా టి.వీ. ఛానల్స్ వాటికి చాలా ప్రాధాన్యం ఇస్తూ ప్రసారం చేస్తాయి. రిపోర్టర్‌తో పాటు కెమెరామెన్ కూడా అప్రమత్తంగా ఉండి రికార్డు చేయాలి. ఇలాంటప్పుడు రిపోర్టర్, కెమెరామెన్‌ల మధ్య అవగాహన లోపం ఉండకూడదు.

ఇంటర్వ్యూ ప్రత్యక్ష ప్రసారం అయితే చాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. రికార్డెడ్ ఇంటర్వ్యూ అయితే ఏవైనా పొరపాట్లు జరిగినా సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఏవైనా లోపాలున్నా ఎడిటింగ్‌లో సర్దుబాటు చేయవచ్చు.

ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొనే యాంకర్ చాలా అప్రమత్తంగా, ఏ ఇబ్బందులు లేకుండా, ఇంటర్వ్యూ చేసే సమయంలో వస్త్రధారణ, కూర్చునే విధానం హుందాగా ఉండాలి. వచ్చిన అతిథి యాంకర్‌కి చాలా పరిచయమున్నా ఏక వచనంలో సంబోధించరాదు. వచ్చిన వారికి తెలియని సాంకేతిక విషయాలు, సూచనలు తెలపాలి. అతిథి మాట్లాడుతున్నప్పుడు ఆపి మధ్యలో యాంకర్ తన అభిప్రాయాలు తెలిపే ప్రయత్నం చేయకూడదు.

**ఇంటర్వ్యూ – ప్రధాన రకాలు**

**1. వ్యక్తిత్వ పరిచయ ఇంటర్వ్యూ**

ఒక రంగంలో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులను వారి వ్యక్తిగత విషయాలపై ఎక్కువగా ప్రశ్నించడం ఇందులో ఉంటుంది. ఈ విధమైన ఇంటర్వ్యూలు ఎక్కువ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు పదవీ బాధ్యతలు స్వీకరించినపుడు పత్రికలు, టి.వీలు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేస్తాయి. ఈ ఇంటర్వ్యూలో ఆ ప్రముఖుడికి సంబంధించిన వ్యక్తిగత విషయాలు, విశేషాలు అన్నీ ప్రశ్నిస్తున్న అప్పటివరకు ప్రజలకు తెలియని కొత్త కోణాల్లో పరిచయం చేస్తూ, ఆయన స్వభావం, దృక్పథం, జీవన విధానాలను, అంతరంగాన్ని అర్థం చేసుకునేలా ఈ ఇంటర్వ్యూ ఉంటుంది.

ఈ విధంగా ప్రపంచ ఖ్యాతి పొందిన మైక్రోసాఫ్ట్ సంస్థకు తెలుగువాడైన సత్య నాదెళ్ళ సి.ఈ.వోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అతన్ని పరిచయం చేయడం, ఒలింపిక్స్‌లో పతకం సాధించిన పి.వి. సింధును, సంగీతంలో తొలి ఆస్కార్ అవార్డును పొందిన ఏ.ఆర్.రహమాన్, సాహిత్యంలో జ్ఞానపీఠ్ అవార్డ్ పొందిన సాహితీ వేత్తను ఇంటర్వ్యూ చేయడం వల్ల ప్రజలు ఎంతో స్ఫూర్తిని పొందుతారు.

## 2. విషయ కేంద్రీకృత ఇంటర్వ్యూ

ఇంటర్వ్యూ అనేది ఒక ప్రముఖ వ్యక్తి అభిప్రాయాలు తెల్సుకోవడానికి మాత్రమే కాక, సమాజ అవసరాలకు, సమస్యల పరిష్కారాల అవగాహనకు తోడ్పడే విధంగా ఈ ఇంటర్వ్యూలు ఉంటాయి. వర్తమానంలోని సమస్యలు. అకస్మాత్తుగా ఎన్నో ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. ప్రజలకు ఎన్నో సందేహాలు, సమస్యలు ఉంటాయి. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఎప్పుడూ సామాజిక చైతన్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందించి, ప్రజల సమస్యలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి, వారికి విషయాన్ని తెలిపి, వారి నుంచి సమాధానాలను రాబట్టాలి. ఇలాంటి ఇంటర్వ్యూలు ప్రజలకు సూటిగా ఉపయోగపడుతాయి.

## 3. ప్రజాభిప్రాయ ఇంటర్వ్యూ

అనేక వర్గాల ప్రజల మనోభావాలను లేదా ప్రజా సమస్యల విషయంలో ప్రజల ఆలోచనలను తెలుసుకునేందుకు ఈ ఇంటర్వ్యూలు ప్రజలకు కేంద్రీకృతంగా సాగుతాయి. స్థానిక కట్టడాల కూల్చివేత, ఉత్సవాలు, ఆచార వ్యవహారాలు, విగ్రహాల ఏర్పాటు, వంతెనల నిర్మాణాలు మొదలైన అంశాల్లో ప్రజల్లో భిన్న వాదనలు ఉంటాయి. వాటిని సేకరించి అందులోని మెజారిటీ అభిప్రాయాలను క్రోఢీకరించి ప్రయోజనాత్మక పరిష్కారాన్ని సూచించే విధంగా ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇలాంటి ఇంటర్వ్యూల్లో రిపోర్టర్ తన అభిప్రాయాలు కాకుండా తటస్థంగా ఉండి ప్రజలను స్వేచ్ఛగా మాట్లాడేలా ప్రశ్నిస్తూ, ప్రభుత్వ లోపాలను ధైర్యంగా తెలిపే వాతావరణాన్ని అందించడం ద్వారా వాస్తవ పరిస్థితులు ప్రభుత్వానికి తెలుస్తాయి.

టి.వీలలో ఇలాంటి ఇంటర్వ్యూలను స్టూడియోలో చర్చావేదిక ఏర్పాటు చేసి విభిన్న వర్గాల ప్రతినిధులను పిలిపించి నిర్వహిస్తారు. ఇలాంటి చర్చా వేదికల్లో యాంకర్ కీలకంగా ఉంటూ ఎంతో వివేకంతో, సంయమనంతో ఉండాలి. ఇంటర్వ్యూ చేయాలనుకునేవారు సంబంధిత పుస్తకాలు చదవాలి. డి. సుజాతాదేవి "ముఖేముఖి సరస్వతి", వారాల ఆనంద్ 'మెరుపు', తాళ్ళపల్లి మురళీధర్ గౌడ్ 'జీవన రేఖలు' మొదలగునవి పరిశీలించవచ్చు.

టి.వీ ఇంటర్వ్యూల్లో కరణ్ థాపర్, రాజీవ్ శుక్లా, ఎన్ టీవీ 'పాయింట్ బ్లాక్', 'జీలో రాజీవ్ శుక్లా', 'వీర్ సంఘ్వీ', 'యూట్యూబ్‌లో సి. మృణాళిని', 'ఐడ్రీమ్స్‌లో టి.ఎన్.ఆర్', 'ఆలీతో సరదాగా ', 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే', లాంటి ఇంటర్వ్యూలను పరిశీలిస్తే అర్థమవుతుంది.

### ప్రాయోజిత ఇంటర్వ్యూ

వ్యాపార సంస్థల మధ్య పోటీతత్త్వం పెరగడం, సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రవేశంతో కార్పోరేట్ కల్చర్ పెరగడం, వల్ల ఎవరికి వారు వ్యక్తిగతంగా, సంస్థాగతంగా ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

తమ సంస్థలు కొత్త వస్తువులను ఉత్పత్తి చేసినపుడు దాని ప్రమోషన్ కొరకు సంబంధిత యజమాని ఛానల్స్, పత్రికల్లో ఇంటర్వ్యూల కొరకు స్లాట్ వ్యాపార వ్యూహంతో కొనుక్కుంటారు. అలాగే ఆయా సంస్థలు సాధించిన విజయాలు, ఫలితాలను వివరిస్తూ మార్కెట్‌లో విశ్వసనీయతను పెంచుకునే ప్రయత్నం చేస్తారు. పత్రికలు, ఛానల్స్ పరస్పర ప్రయోజనాలతో "క్విడ్ ప్రోక్వో' పద్ధతిలో ఇవి జరుగుతాయి.

ఏదైనా కొత్త సినిమా విడుదలైనపుడు టీవిలో స్పెషల్ ఇంటర్వ్యూలు, నటీనటులు, దర్శకుడు, నిర్మాతలతో చిత్ర విశేషాలను చర్చిస్తారు. ఒక విధంగా ఆ ఛానల్స్ తమ టిఆర్‌పి రేటింగ్స్ పెంచుకుంటారు.

ఇటీవల విడుదలైన 'జాతి రత్నాలు', 'వకీల్‌సాబ్', లాంటి సినిమాలు, 'ఫ్యామిలీమెన్' వంటి వెబ్‌సిరీస్‌లపై వచ్చిన ప్రమోషన్ ఇంటర్వ్యూలను గమనించవచ్చు.

ఇంటర్వ్యూలను తీసుకునే విలేకరి, యాంకర్‌లు భిన్న ప్రణాళికలను, ప్రశ్నావళిని సిద్ధం చేసుకుని, ఉత్సాహం, సవయస్ఫూర్తి, వేగంగా మారుతున్న ట్రెండ్‌ను పరిశీలిస్తూ యువతను ఆకట్టుకునే విధానాలను పాటించాలి.

నాగరికత పెరగడంతో సమాజం వేగంగా మారుతోంది. ఏవైనా వస్తువులు ఈ రోజు కొంటే రేపటికి పాతబడతాయి. కార్పోరేట్ శక్తులు మానవ జీవనాన్ని శాసిస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయి, జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయి. పత్రికల కంటే టి.వీ ఛానల్స్ ఆధిక్యత పెరిగింది. అనేక యూట్యూబ్ ఛానల్స్, ఓటీటి, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, మొదలైన సామాజిక మాధ్యమాలు మనుషుల జీవితాలను శాసిస్తున్నాయి. దీంతో పోటీలు పెరిగి, ఇంటర్వ్యూల పద్ధతులు కూడా మారిపోతున్నాయి.

ఒక్కోసారి ఇంటర్వ్యూ ఇచ్చే వ్యక్తికి తీరిక దొరక్కపోతే, ఆ వ్యక్తికి ఎక్కడ వీలైతే అక్కడ కారులో ప్రయాణం చేస్తూనే లేదా కారులో ఎక్కే స్వల్ప వ్యవధిలో నడుస్తూనే అవసరమైన ప్రశ్నలకు విలేకరి సమాధానాన్ని రాబట్టాలి. ఆఖరికి సెల్‌ఫోన్‌లోనైనా ఇంటర్వ్యూ తీసుకోవాలి. కరోనా సమయంలో అంతర్జాలం ద్వారా ఇంటర్వ్యూలు చేయడం ద్వారా విలేకరి ప్రాధాన్యం తగ్గలేదు. ప్రశ్నించే జ్ఞాన సామర్థ్యమే ఇంటర్వ్యూకు ప్రధాన ఉపకరణం.

**మోడల్ ఇంటర్వ్యూ**

జులై 24, 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజక పతక విజేత 'మీరాబాయిచాను' ఇచ్చిన ఇంటర్వ్యూ ఇది.

మీరాబాయి చాను ఇంటర్వ్యూలో చెప్పిన ప్రధాన విషయం :

టోక్యో ఒలింపిక్స్‌లో తన రజత పతక విజయం తర్వాత దేశంలో కొందరైనా అమ్మాయిలు క్రీడారంగంలో అడుగుపెడతారని ఆశాభావం వ్యక్తం చేసింది. అమ్మాయిలు తల్చుకుంటే సాధించలేని ఏదీ లేదని మీరా తెలిపింది. "ఒలింపిక్స్ పతకం కోసం ఎన్నో త్యాగాలు చేశారని చెప్పింది – ఇది లీడ్.

విలేకరి అడిగిన ప్రశ్నలు :

1. ఒలింపిక్స్ పతకానంతరం చేయబోతున్న మొదటి పని ?
2. ఒలింపిక్స్ పతకం కోసం ఎలాంటి త్యాగాలు చేశారు?
3. పతకం గెలిచిన తర్వాత అమ్మతో మాట్లాడారా?
4. రియో ఒలింపిక్స్‌లో వైఫల్యం మీలో ఎలాంటి మార్పు తెచ్చింది?
5. అమెరికాలో శిక్షణ ఎలా ఉపయోగపడింది?
6. మీ పతకం ద్వారా జీవితంలో ఎలాంటి మార్పు ఆశిస్తున్నారు?

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'ఇంటర్వ్యూ' అనగా నేమి? నిర్వచనాలు ఇవ్వండి?**

**జవాబు:**

విద్యార్థులకు 'ఇంటర్వ్యూ' (Interview) అనగానే ఉద్యోగం కొరకు వెళ్ళినపుడు అధికారులు విద్యార్థుల చదువుకు సంబంధించిన ప్రశ్నలు వేయడం అని అనిపిస్తుంది.

కానీ ఇక్కడ చర్చిస్తున్న 'ఇంటర్వ్యూ' ప్రత్యేకమైంది. జర్నలిస్ట్ వృత్తిలో ఇంటర్వ్యూ అనేది ఆసక్తికరమైన ఎసైన్‌మెంట్. ఇది పత్రికారంగంలో కీలకమైన సృజనాత్మక ప్రక్రియ.

సమాజంలో ఆయా సందర్భాల్లో ఏదైనా సమాచారాన్ని ప్రజలకు అందించడంలో భాగంగా సంబంధిత వ్యక్తులను, పేరు ప్రతిష్ఠలు పొందిన వ్యక్తులను, విభిన్నరంగాల్లో విశేష కృషి చేసి విజయాల్ని సాధించిన వ్యక్తులను ప్రశ్నలు అడిగి, సందేహాలు నివృత్తి చేసుకోవడమే ఇంటర్వ్యూ.

**నిర్వచనాలు**

ఇంటర్వ్యూ ప్రక్రియ మూలాలు మన ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తాయి.

సంస్కృత ఆదివాక్యం రామాయణంలో అశోకవనంలో సీతాదేవి హనుమంతుడిని రాముడు పంపిన దూతగా ధ్రువీకరించు కోవడానికి వేసిన ప్రశ్నలు ఇన్వెస్టిగేటివ్ ఇంటర్వ్యూగా, తెలుగు ఆదికావ్యం మహాభారతం అనుశాసనిక పర్వంలో 'ఉమామహేశ్వర సంవాదం'లో పార్వతి శివుడిపై సంధించిన ప్రశ్నలు ఒక సమగ్రమైన ఇంటర్వ్యూగా, పోతన భాగవతంలో పరీక్షిత్తు మహారాజు ప్రశ్నలకు, సందేహాలకు శుక మహర్షి చెప్పిన గాథలు ఇంటర్వ్యూ స్టోరీగా, భారతంలో యక్షుడు ధర్మరాజుకు సంధించిన ప్రశ్నలు రాపిడ్‌ఫైర్ రౌండ్ ఇంటర్వ్యూ విభాగంగా అనిపిస్తాయి. దీన్ని బట్టి చూస్తే ఇంటర్వ్యూ ప్రక్రియలు అనేక రూపాల్లో ఉంటాయని తెలుస్తుంది.

1. 'ఒక వ్యక్తి గుణగణాలను అంచనా వేయడానికి, అతని సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి మౌఖికంగా ప్రశ్నించడం"

   – Encyclopedia Britannica

2. "ఏదైనా పరిశోధనలో భాగంగా కొత్తవివరాలు సేకరించడం కోసం సంబంధిత వ్యక్తిని ప్రశ్నించడమే ఇంటర్వ్యూ"

   – ఎన్ సైక్లోపీడియా బ్రిటానికి

3. 'దర్శనము' – 'బ్రౌన్' (ఇంగ్లీష్ – తెలుగు నిఘంటువు)

4. 'భేటీ చేయు, సమావేశమగు, సందర్శించు' అనే క్రియాత్మక పదాలు

   – ఆధునిక వ్యవహారకోశం గ్రంథం (ఇంగ్లీష్ – తెలుగు)

5. 'పరస్పర దర్శనం, సమావేశం, కూడిక, కలిసి మాటలాడు, సంభాషణ, భేటి"

   – 'శంకర నారాయణ' ఇంగ్లీష్ – తెలుగు నిఘంటువు

6. 'మౌఖిక పరీక్ష' – ప్రెస్ అకాడమీ వారి 'పత్రికా పదకోశం'

**2. ప్రాయోజిత ఇంటర్వ్యూ, మోడల్ ఇంటర్వ్యూలను తెలపండి?**

**జవాబు:**

వ్యాపార సంస్థల మధ్య పోటీతత్త్వం పెరగడం, సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రవేశంతో కార్పోరేట్ కల్చర్ పెరగడం, వల్ల ఎవరికి వారు వ్యక్తిగతంగా, సంస్థాగతంగా ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు.

తమ సంస్థలు కొత్త వస్తువులను ఉత్పత్తి చేసినపుడు దాని ప్రమోషన్ కొరకు సంబంధిత యజమాని ఛానల్స్, పత్రికల్లో ఇంటర్వ్యూల కొరకు స్లాట్ వ్యాపార వ్యూహంతో కొనుక్కుంటారు. అలాగే ఆయా సంస్థలు సాధించిన విజయాలు, ఫలితాలను వివరిస్తూ మార్కెట్‌లో విశ్వసనీయతను పెంచుకునే ప్రయత్నం చేస్తారు. పత్రికలు, ఛానల్స్ పరస్పర ప్రయోజనాలతో "క్విడ్ ప్రోక్వో' పద్ధతిలో ఇవి జరుగుతాయి.

ఏదైనా కొత్త సినిమా విడుదలైనపుడు టీవిలో స్పెషల్ ఇంటర్వ్యూలు, నటీనటులు, దర్శకుడు, నిర్మాతలతో చిత్ర విశేషాలను చర్చిస్తారు. ఒక విధంగా ఆ ఛానల్స్ తమ టిఆర్‌పి రేటింగ్స్ పెంచుకుంటారు.

ఇటీవల విడుదలైన 'జాతి రత్నాలు', 'వకీల్‌సాబ్', లాంటి సినిమాలు, 'ఫ్యామిలీమెన్' వంటి వెబ్‌సిరీస్‌లపై వచ్చిన ప్రమోషన్ ఇంటర్వ్యూలను గమనించవచ్చు.

ఇంటర్వ్యూలను తీసుకునే విలేకరి, యాంకర్‌లు భిన్న ప్రణాళికలను, ప్రశ్నావళిని సిద్ధం చేసుకుని, ఉత్సాహం, సవయస్ఫూర్తి, వేగంగా మారుతున్న ట్రెండ్‌ను పరిశీలిస్తూ యువతను ఆకట్టుకునే విధానాలను పాటించాలి.

నాగరికత పెరగడంతో సమాజం వేగంగా మారుతోంది. ఏవైనా వస్తువులు ఈ రోజు కొంటే రేపటికి పాతబడతాయి. కార్పోరేట్ శక్తులు మానవ జీవనాన్ని శాసిస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయి, జర్నలిజంలో అనేక మార్పులు వస్తున్నాయి. పత్రికల కంటే టి.వీ ఛానల్స్ ఆధిక్యత పెరిగింది. అనేక యూట్యూబ్ ఛానల్స్, ఓటీటి, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, మొదలైన సామాజిక మాధ్యమాలు మనుషుల జీవితాలను శాసిస్తున్నాయి. దీంతో పోటీలు పెరిగి, ఇంటర్వ్యూల పద్ధతులు కూడా మారిపోతున్నాయి.

ఒక్కోసారి ఇంటర్వ్యూ ఇచ్చే వ్యక్తికి తీరిక దొరక్కపోతే, ఆ వ్యక్తికి ఎక్కడ వీలైతే అక్కడ కారులో ప్రయాణం చేస్తూనే లేదా కారులో ఎక్కే స్వల్ప వ్యవధిలో నడుస్తూనే అవసరమైన ప్రశ్నలకు విలేకరి సమాధానాన్ని రాబట్టాలి. ఆఖరికి సెల్‌ఫోన్‌లోనైనా ఇంటర్వ్యూ తీసుకోవాలి. కరోనా సమయంలో అంతర్జాలం ద్వారా ఇంటర్వ్యూలు చేయడం ద్వారా విలేకరి ప్రాధాన్యం తగ్గలేదు. ప్రశ్నించే జ్ఞాన సామర్థ్యమే ఇంటర్వ్యూకు ప్రధాన ఉపకరణం.

**మోడల్ ఇంటర్వ్యూ**

జులై 24, 2021 టోక్యో ఒలింపిక్స్‌లో రజక పతక విజేత 'మీరాబాయిచాను' ఇచ్చిన ఇంటర్వ్యూ ఇది.

మీరాబాయి చాను ఇంటర్వ్యూలో చెప్పిన ప్రధాన విషయం :

టోక్యో ఒలింపిక్స్‌లో తన రజత పతక విజయం తర్వాత దేశంలో కొందరైనా అమ్మాయిలు క్రీడారంగంలో అడుగుపెడతారని ఆశాభావం వ్యక్తం చేసింది. అమ్మాయిలు తల్చుకుంటే సాధించలేని ఏదీ లేదని మీరా తెలిపింది. "ఒలింపిక్స్ పతకం కోసం ఎన్నో త్యాగాలు చేశారని చెప్పింది – ఇది లీడ్.

విలేకరి అడిగిన ప్రశ్నలు :

1. ఒలింపిక్స్ పతకానంతరం చేయబోతున్న మొదటి పని ?
2. ఒలింపిక్స్ పతకం కోసం ఎలాంటి త్యాగాలు చేశారు?
3. పతకం గెలిచిన తర్వాత అమ్మతో మాట్లాడారా?
4. రియో ఒలింపిక్స్‌లో వైఫల్యం మీలో ఎలాంటి మార్పు తెచ్చింది?
5. అమెరికాలో శిక్షణ ఎలా ఉపయోగపడింది?
6. మీ పతకం ద్వారా జీవితంలో ఎలాంటి మార్పు ఆశిస్తున్నారు?

**3. దృశ్యమాధ్యమ ఇంటర్వ్యూను వివరించండి?**

**జవాబు:**

టీ.వీలో ఇంటర్వ్యూలు చేయడానికి ప్రత్యేకమైన సాంకేతిక శిక్షణ, అవగాహన ఉండాలి. పత్రికా ఇంటర్వ్యూకు ఎన్ని మెళకువలు, అధ్యయనం అవసరమో టి.వీ ఇంటర్వ్యూకు కూడా వర్తిస్తాయి. అలాగే కొన్ని అదనపు నైపుణ్యాలు నేర్చుకోవాలి. పత్రికా ఇంటర్వ్యూల్లో ఉండే కొన్ని వెసులుబాట్లు టి.వీ ఇంటర్వ్యూల్లో ఉండవు. కొన్ని పరిమితులు, పరిధులు సహజంగా ఉంటాయి.

విలేకరి స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్ళి ఇంటర్వ్యూ చేయవచ్చు. టి.వీ. ప్రజెంటర్ వెళ్ళాలంటే కెమెరా, కెమెరామెన్ లాంటి వాటితో వెళ్ళాలి. కొన్ని స్థలాల్లో అది వీలు కాదు. కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు రావచ్చు. టి.వీ రిపోర్టర్‌కి చొరవ ఉండాలి. ఒక ప్రముఖుడి చుట్టూ అనేక ఛానళ్ళవారు గుమిగూడి ఉన్నా, ఇతరులకు ఇబ్బంది కలగకుండా తాను అందులోకి వెళ్ళగలగాలి. ఆ గందరగోళం మధ్యనే పనిచేస్తూ ఛానల్‌కి ఒక ప్రత్యేకమైన దృశ్యాన్ని చిత్రీకరించాలి. ఒక ప్రశ్నకు జవాబు వచ్చినా టి.వీ. ఛానల్స్ వాటికి చాలా ప్రాధాన్యం ఇస్తూ ప్రసారం చేస్తాయి. రిపోర్టర్‌తో పాటు కెమెరామెన్ కూడా అప్రమత్తంగా ఉండి రికార్డు చేయాలి. ఇలాంటప్పుడు రిపోర్టర్, కెమెరామెన్‌ల మధ్య అవగాహన లోపం ఉండకూడదు.

ఇంటర్వ్యూ ప్రత్యక్ష ప్రసారం అయితే చాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. రికార్డెడ్ ఇంటర్వ్యూ అయితే ఏవైనా పొరపాట్లు జరిగినా సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది. ఏవైనా లోపాలున్నా ఎడిటింగ్‌లో సర్దుబాటు చేయవచ్చు.

ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొనే యాంకర్ చాలా అప్రమత్తంగా, ఏ ఇబ్బందులు లేకుండా, ఇంటర్వ్యూ చేసే సమయంలో వస్త్రధారణ, కూర్చునే విధానం హుందాగా ఉండాలి. వచ్చిన అతిథి యాంకర్‌కి చాలా పరిచయమున్నా ఏక వచనంలో సంబోధించరాదు. వచ్చిన వారికి తెలియని సాంకేతిక విషయాలు, సూచనలు తెలపాలి. అతిథి మాట్లాడుతున్నప్పుడు ఆపి మధ్యలో యాంకర్ తన అభిప్రాయాలు తెలిపే ప్రయత్నం చేయకూడదు.

## వ్యాసరూప ప్రశ్నలు

**1. ఇంటర్వ్యూను ఎవరిని చేయాలి? ఎలా చేయాలి?**

**జవాబు:**

'ఎవరిని ఇంటర్వ్యూ చేయాలి' అనేది నిర్ణయించుకోవడం విలేకరి వివేకానికి, ఔచిత్యానికి పరీక్ష. తన ఇంటర్వ్యూ ద్వారా ప్రజలకు ఏమందించాలి అనే విషయంపై స్పష్టత ఉండాలి.

ఉద్యోగ ప్రకటన కోసం నిరీక్షించే నిరుద్యోగులకు సహాయపడేట్లుగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌ను లేదా సంబంధిత మంత్రిని ఇంటర్వ్యూ చేయడం, కరోనా వైరస్ మానవాళిని భయకంపితులను చేస్తున్న వేళ అనుభవజ్ఞులైన డాక్టర్లను, వాక్సిన్ ప్రయోజనాలపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలను ఇంటర్వ్యూ చేయడం మంచి ప్రయోజనాలను అందిస్తుంది.

యువత నిరాశా, నిస్పృహలకు లోనవుతున్న వేళ ప్రతికూల ఆలోచనలు ముసురుకుంటున్నప్పుడు ఆ యువతలో స్ఫూర్తి నింపడానికి జనాకర్షణ కలిగిన సాహితీవేత్తలను, క్రీడాకారులను, సినిమాతారలను ఇంటర్వ్యూకు ఎన్నుకోవచ్చు. ఎందుకంటే ఆ ప్రముఖులంతా ఈ స్థాయికి చేరుకోవడానికి వాళ్ళు పడిన కష్టాలు, అనుభవించిన దారిద్ర్యం, బాధలు, అవమానాలు ఇంటర్వ్యూ ద్వారా తెలియజేయడం వల్ల యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు.

ఏ వ్యక్తి ప్రవర్తన, ఆలోచన, జీవిన విధానం సమాజాన్ని ప్రభావితం చేస్తుందో, ఎవరైతే ప్రజల మనోభావాలకు ప్రాతినిధ్యం వహిస్తారో వారిని ఇంటర్వ్యూ చేయడం సార్థకంగా ఉంటుంది. అయితే కేవలం ఆదర్శ వ్యక్తులను, ప్రభుత్వ నియమాల కనుగుణంగా నడుచుకునే వ్యక్తులు, రాజ్యాంగ వ్యవస్థల పట్ల విధేయత చూపేవారు, తమ రంగంలో గొప్ప విజయాలు సాధించిన వారిని

మాత్రమే ఇంటర్వ్యూ చేస్తారనుకోవటం పొరపాటు. ఆర్థిక నేరాలకు పాల్పడి దేశం నుంచి పారిపోయి విదేశాల్లో తలదాచుకున్నవారిని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ అజ్ఞాతంగా ఉన్న ఉద్యమకారులను, అనేక నేరాలు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను సైతం ఇంటర్వ్యూ చేయడం వలన, అలాంటి వ్యక్తుల వివరాలను, వివరణలను తెలుసుకోవడం వల్ల సత్యం అసత్యాల చర్చ జరుగుతుంది. వాస్తవాలు ప్రజలకు పారదర్శకంగా తెలియచేయవచ్చు.

వర్తమాన సందర్భాలకు అనుగుణంగా ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తిని ఎంపిక చేసుకుని, ఆ వ్యక్తిని కలిసి ఒప్పించడం, ముఖ్యమైన దశగా చెప్పవచ్చు. ఆయా వ్యక్తులు తమ వృత్తిగత వ్యవహారాల్లో ఉన్నప్పుడు వారి పని ఒత్తిడిని గౌరవిస్తూ వారిని సున్నితంగా ఒప్పించాలి. ఒక్కోసారి ప్రముఖులైన వ్యక్తులు ఏదైనా సభలోనో,వివాహ ఉత్సవాల్లో, రైల్వేస్టేషన్, విమానాశ్రయంలో కనిపిస్తే, అవకాశాన్ని వదలుకోకుండా వీలు అవుతుందేమో అభ్యర్థించాలి. ఒక వేళ అప్పుడు కుదరకపోతే ఎక్కడ వారు ఉంటున్నారో అక్కడైనా లేదా ఫోన్ ద్వారానైనా ఇంటర్వ్యూకు ఒప్పించగలగాలి. విలేకరి తనకు వీలైనన్ని మార్గాల ద్వారా ఇంటర్వ్యూకు ప్రయత్నించడం వారి వృత్తిగత నిబద్ధతకు నిదర్శనంగా చెప్పవచ్చు.

ఒక విద్యార్థి పరీక్ష రాయడానికి ఎలా సిద్ధమై వెళతాడో, విలేకర్ కూడా అలా సన్నద్ధం కావాలి. ఇక్కడ విలేకరి ఎలాంటి ప్రశ్నలు అడిగితే బాగుంటుందనే విషయమై సిద్ధమై వెళతాడు. ఇంటర్వ్యూ చేయాలనుకునే వ్యక్తి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకుని, అంతకుముందు వారిని ఎవరైనా ఇంటర్వ్యూ చేసిన సమాచారం ఉంటే వాటిని పరిశీలించాలి. పాత ఇంటర్వ్యూల ఆధారంగా కొత్తకోణంలో ప్రశ్నలకు భిన్నంగా తయారు చేసుకోవాలి. విలేకరికి అన్ని రంగాలపై అవగాహన లేకపోయినా ఇంటర్వ్యూ చేయాల్సిన వ్యక్తి యొక్క వృత్తిరంగాలకు సంబంధించిన విశేషాలను తెల్సుకుని ప్రశ్నిస్తే అది మంచి ఇంటర్వ్యూగా మాత్రమే కాక ఇంటర్వ్యూ ఇస్తున్న వారికి కూడా విలేకరిపై గౌరవం ఏర్పడుతుంది.

ఇంటర్వ్యూను ఆహ్లాదకరమైన ప్రశ్నలతో ప్రారంభించాలి. ఎటువంటి మొహమాటాలు లేకుండా మనసు విప్పి తన అభిప్రాయాలు చెప్పగలిగేటట్లుగా అనగా మిత్రులు కలుసుకున్నప్పుడు ఆత్మీయంగా చేసుకునే పలకరింపుల్లాంటిప్రశ్నలకు అడుగుతూ సానుకూల దృక్పథంతో మాట్లాడ్డం వల్ల ఇంటర్వ్యూలో ఎవరికి చెప్పని కొత్త విషయాలు, విశేషాలు తెలుస్తాయి.

విలేకరి ప్రశ్నలు అర్థం కాకుండా ఉండకుండా ప్రశ్న స్పష్టంగా, సంక్షిప్తంగా, ఎలాంటి ఉపోద్ఘాతం లేకుండా సూటిగా అడగాలి. ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చాక అనుబంధ ప్రశ్న అడగాల్సి ఉంటుంది. అందువల్ల విలేకరి సమాధానాలను చాలా జాగ్రత్తగా, ఏకాగ్రతగా వింటూ సమయస్ఫూర్తితో ప్రశ్నించాలి. మర్యాదగా, సౌమ్యంగా ఉండే ప్రవర్తన వల్ల ఇంటర్వ్యూ సాఫీగా సాగుతుంది. పొగరుగా, వ్యంగ్యంగా, అహంకార ధోరణితో, వివాదాస్పద ప్రశ్నలతో ఆ వ్యక్తిని సంబంధం లేని విషయాన్ని చెబుతున్నప్పుడు సున్నితంగా అసలు సంభాషణలోకి తీసుకు రావాలి. ప్రధాన విషయానికి దూరంగా ఇంటర్వ్యూ వెళ్ళకుండా, నియంత్రణ కోల్పోకుండా ఉండాలి. ఆ ఇంటర్వ్యూ చదివినవారు కొత్త విషయాలు తెల్సుకుని, ఆవ్యక్తిపై, విషయంపై అవగాహన ఏర్పడిందని భావిస్తే అది మంచి ఇంటర్వ్యూ అవుతుంది.

ఒక్కోసారి ఇంటర్వ్యూ ఇచ్చేవారు ఇప్పుడు వీలుకాదు అడగాల్సిన ప్రశ్నల లిస్ట్ రాసి ఇవ్వమంటారు. వారి సమాధానాలు సుదీర్ఘమైనవి అయినపుడు ప్రధాన విషయం పోకుండా ఎడిట్ చేసి ప్రచురించుకోవాలి. ఇంటర్వ్యూ ముగిసాక కృతజ్ఞతలు చెప్పాలి. ఇంకో సందర్భంలో ఆ వ్యక్తితోనే ముఖ్యవిషయాలపై ఇంటర్వ్యూ తీసుకోవాల్సిన అవసరం వస్తే రెండు మూడు ప్రధానఅభిప్రాయాలను, ప్రధాన సారాంశాన్ని హైలెట్ చేస్తూ ప్రస్తావించాలి. దీన్ని వార్తారచనలోని 'లీడ్'తో పోల్చవచ్చు. ఇంటర్వ్యూకు ఆసక్తికర శీర్షికను పెట్టాలి.

**2. ఇంటర్వ్యూ యొక్క ప్రధాన రకాలను తెలపండి?**

**జవాబు:**

**1. వ్యక్తిత్వ పరిచయ ఇంటర్వ్యూ**

ఒక రంగంలో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులను వారి వ్యక్తిగత విషయాలపై ఎక్కువగా ప్రశ్నించడం ఇందులో ఉంటుంది. ఈ విధమైన ఇంటర్వ్యూలు ఎక్కువ ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్య మంత్రి, మంత్రులు పదవీ బాధ్యతలు స్వీకరించినపుడు పత్రికలు, టి.వీలు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేస్తాయి. ఈ ఇంటర్వ్యూలో ఆ ప్రముఖుడికి సంబంధించిన వ్యక్తిగత విషయాలు, విశేషాలు అన్నీ ప్రశ్నిస్తున్న అప్పటివరకు ప్రజలకు తెలియని కొత్త కోణాల్లో పరిచయం చేస్తూ, ఆయన స్వభావం, దృక్పథం, జీవన విధానాలను, అంతరంగాన్ని అర్థం చేసుకునేలా ఈ ఇంటర్వ్యూ ఉంటుంది.

ఈ విధంగా ప్రపంచ ఖ్యాతి పొందిన మైక్రోసాఫ్ట్ సంస్థకు తెలుగువాడైన సత్య నాదెళ్ళ సి.ఈ.వోగా బాధ్యతలు తీసుకున్నప్పుడు అతన్ని పరిచయం చేయడం, ఒలింపిక్స్‌లో పతకం సాధించిన పి.వి. సింధును, సంగీతంలో తొలి ఆస్కార్ అవార్డును పొందిన ఏ.ఆర్.రహమాన్, సాహిత్యంలో జ్ఞానపీఠ్ అవార్డ్ పొందిన సాహితీ వేత్తను ఇంటర్వ్యూ చేయడం వల్ల ప్రజలు ఎంతో స్ఫూర్తిని పొందుతారు.

**2. విషయ కేంద్రీకృత ఇంటర్వ్యూ**

ఇంటర్వ్యూ అనేది ఒక ప్రముఖ వ్యక్తి అభిప్రాయాలు తెల్సుకోవడానికి మాత్రమే కాక, సమాజ అవసరాలకు, సమస్యల పరిష్కారాల అవగాహనకు తోడ్పడే విధంగా ఈ ఇంటర్వ్యూలు ఉంటాయి. వర్తమానంలోని సమస్యలు. అకస్మాత్తుగా ఎన్నో ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. ప్రజలకు ఎన్నో సందేహాలు, సమస్యలు ఉంటాయి. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ఎప్పుడూ సామాజిక చైతన్యంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా స్పందించి, ప్రజల సమస్యలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి, వారికి విషయాన్ని తెలిపి, వారి నుంచి సమాధానాలను రాబట్టాలి. ఇలాంటి ఇంటర్వ్యూలు ప్రజలకు సూటిగా ఉపయోగపడుతాయి.

**3. ప్రజాభిప్రాయ ఇంటర్వ్యూ**

అనేక వర్గాల ప్రజల మనోభావాలను లేదా ప్రజా సమస్యల విషయంలో ప్రజల ఆలోచనలను తెలుసుకునేందుకు ఈ ఇంటర్వ్యూలు ప్రజలకు కేంద్రీకృతంగా సాగుతాయి. స్థానిక కట్టడాల కూల్చివేత, ఉత్సవాలు, ఆచార వ్యవహారాలు, విగ్రహాల ఏర్పాటు, వంతెనల నిర్మాణాలు మొదలైన అంశాల్లో ప్రజల్లో భిన్న వాదనలు ఉంటాయి. వాటిని సేకరించి అందులోని మెజారిటీ అభిప్రాయాలను క్రోడీకరించి ప్రయోజనాత్మక పరిష్కారాన్ని సూచించే విధంగా ఇంటర్వ్యూలు ఉంటాయి. ఇలాంటి ఇంటర్వ్యూల్లో రిపోర్టర్ తన అభిప్రాయాలు కాకుండా తటస్థంగా ఉండి ప్రజలను స్వేచ్ఛగా మాట్లాడేలా ప్రశ్నిస్తూ, ప్రభుత్వ లోపాలను ధైర్యంగా తెలిపే వాతావరణాన్ని అందించడం ద్వారా వాస్తవ పరిస్థితులు ప్రభుత్వానికి తెలుస్తాయి.

టి.వీలలో ఇలాంటి ఇంటర్వ్యూలను స్టూడియోలో చర్చావేదిక ఏర్పాటు చేసి విభిన్న వర్గాల ప్రతినిధులను పిలిపించి నిర్వహిస్తారు. ఇలాంటి చర్చా వేదికల్లో యాంకర్ కీలకంగా ఉంటూ ఎంతో వివేకంతో, సంయమనంతో ఉండాలి. ఇంటర్వ్యూ చేయాలనుకునేవారు సంబంధిత పుస్తకాలు చదవాలి. డి. సుజాతాదేవి "ముఖాముఖి సరస్వతి", వారాల ఆనంద్ 'మెరుపు', తాళ్ళపల్లి మురళీధర్ గౌడ్ 'జీవన రేఖలు' మొదలగునవి పరిశీలించవచ్చు.

టి.వీ ఇంటర్వ్యూల్లో కరణ్ థాపర్, రాజీవ్ శుక్లా, ఎన్ టీవీ 'పాయింట్ బ్లాక్', 'జీలో రాజీవ్ శుక్లా', 'వీర్ సంఘ్వీ', 'యూట్యూబ్‌లో సి. మృణాళిని', 'ఐడ్రీమ్స్‌లో టి.ఎన్.ఆర్', 'ఆలీతో సరదాగా ', 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే', లాంటి ఇంటర్వ్యూలను పరిశీలిస్తే అర్థమవుతుంది.

# బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. ఇంటర్వ్యూ అనేది దీనిలో ఆసక్తికరమైన ఎసైన్ మెంట్ ______ (అ)

   (అ) జర్నలిజం (ఆ) నటన

   (ఇ) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం (ఈ) వైద్యవృత్తి

2. ఇంటర్వ్యూ ప్రక్రియ మూలాలు ఈ సాహిత్యంలో కనబడతాయి ______ (ఆ)

   (అ) ఆధునిక (ఆ) ప్రాచీన

   (ఇ) మధ్యయుగ (ఈ) ప్రబంధయుగ

3. సంస్కృత ఆది కావ్యం ______ (ఇ)

   (అ) మహాభారతం (ఆ) భాగవతం

   (ఇ) రామాయణం (ఈ) భగవద్గీత

4. తెలుగు ఆదికావ్యం ______ (ఈ)

   (అ) రామాయణం (ఆ) భాగవతం

   (ఇ) భగవద్గీత (ఈ) మహాభారతం

5. రామాయణంలో సీత హనుమంతుని చేసిన ఇంటర్వ్యూ______ (అ)

   (అ) ఇన్వెస్టిగేటివ్ ఇంటర్వ్యూ (ఆ) సమగ్ర ఇంటర్వ్యూ

   (ఇ) ఇంటర్వ్యూ స్టోరీ

# ఖాళీలను పూరించండి

1. పోతన భాగవతంలో పరీక్షిత్తుకు శుక మహర్షి చెప్పిన గాథలు ______
2. భారతంలో యక్షుడు ధర్మరాజుకు సంధించిన ప్రశ్నలు ______
3. ఇంటర్వ్యూ అనగా ______ అని ప్రెస్ అకాడమీ వారి పత్రికా పదం
4. ఇంటర్వ్యూను ______ ప్రశ్నలతో ప్రారంభించాలి.
5. ముఖ్య విషయాలపై తీసుకొనే ఇంటర్వ్యూను ______ తో పోల్చవచ్చు.

**సమాధానాలు**

1) ఇంటర్వ్యూ స్టోరీ

2) రాపిడ్‌ఫైర్ రౌండ్

3) మౌఖిక పరీక్ష

4) ఆహ్లాదకరమైన

5) లీడ్

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. టీ.వీల్లో ఇంటర్వ్యూలు చేయడానికి ఏమి కావాలి?**

**జవాబు:**

ప్రత్యేకమైన సాంకేతిక శిక్షణ, అవగాహన ఉండాలి

**2. ఉన్నత స్థాయిలో, ఒక రంగంలో ఉన్న వారి వ్యక్తిగత విషయాలపై ప్రశ్నిస్తే అది ఏ రకమైన ఇంటర్వ్యూ ?**

**జవాబు:**

వ్యక్తిత్వ పరిచయ ఇంటర్వ్యూ

**3. మైక్రోసాఫ్ట్ అధినేత ఎవరు?**

**జవాబు:**

సత్య నాదెళ్ళ

**4. ఒలింపిక్స్ పతకం సాధించిన వారెవరు?**

**జవాబు:**

పి.వి. సింధు

**5. సంగీతంలో తొలి ఆస్కార్ అవార్డు పొందింది ఎవరు?**

**జవాబు:**

ఎ.ఆర్. రహమాన్

## 10. అనువాదం

భారతదేశం బహుభాషా సంస్కృతులకు నిలయం. అలాంటి గొప్ప దేశంలో అనేక భాషల్లోని సాహితి సృజన అన్ని భాషల్లోకి అనువాదమై భావ సమైక్యతకు వారధి అయింది. ఈ దేశంలోని ప్రతీ భాష తన వ్యక్తిత్వాన్ని అనువాదంలో ప్రతిఫలింప చేసుకుంది.

"సాహిత్య సరస్వతికి సృజన, అనువాదం రెండూ రెండు కళ్ళు. ప్రపంచంలో సంపన్నవంతంగా ఎదిగిన ప్రతి సాహిత్యమూ ఏదో ఒక స్థాయిలో గొప్పగా వెలుగొందింది. దేశంలోని ప్రతి భాష తన విలక్షణత్వాన్ని త్యాగం తీసుకొని భారత, రామాయణాలను తనకు తగ్గట్లుగా మార్చి అనువదించుకుని భారతీయ ఏక సంస్కృతికి ప్రాణం పోసింది".

**– గంగిశెట్టి లక్ష్మీనారాయణ**

తులనాత్మక సాహిత్య అధ్యయనంలో గొప్పవాడైన గోవిందరాజు రామకృష్ణారావు, 'అనువాదం' అనే గ్రంధానికి రాసిన 'ముందు మాట'లో పై విషయం చెప్పాడు. 'భావసమైక్యతకు' అనువాదం ఒక వారధి అని అయన అన్నాడు.

**నిర్వచనాలు :**

తెలుగులో రాచమల్లు రామచంద్రారెడ్డి 'అనువాద సమక్యత పేరుతో గ్రంధం రాశాడు.

- 'అనువాదమంటే ఒక భాషలో ఉన్న విషయాన్ని మరొక భాషలోకి మార్చడం'

**– రాచమల్లు రామచంద్రారెడ్డి**

- 'ఒకరు చెప్పిన దానిని మరల చెప్పడం'

**– శబ్దరత్నాకరం**

- 'పునరుక్తి, ఒకరు చెప్పిన దానిని అనుసరించి మరల చెప్పుట'

**– ఆంధ్ర దీపిక**

- 'ఒకరు చెప్పిన దానిని మరల చెప్పుట'

**– ఆంధ్ర వాచస్పత్యము**

- 'ఒక భాషలో ఉన్న దానిని మరియొక భాషలో రచించుట'

**– వావిళ్ళ నిఘంటువు**

- 'ఒక భాషలోని విషయమును మరియొక భాషలోకి మార్చుట'

**– ఆంధ్ర శబ్దరత్నాకరము**

తెలుగు పర్యాయపద నిఘంటువు 'అనువాదం' అనే పదానికి 'అనుభాష, అనూక్తము, భాషాంతరీకరణము' అనే పదాలను చెప్తున్నది. అనువాదానికి అనుసృజన, అనుసరణలాంటి పదాలను ఉపయోగిస్తున్నారు. చలనచిత్రాల విషయంలో 'డబ్బింగ్' అని అంటున్నారు.

అనువాదం చేసే సమయంలో ఏ భాష నుండి అనువాదం చేస్తున్నామో దానిని 'మూలభాష' అంటారు. అనువాదం ఏ భాషలోకి జరుగుతున్నదో దానిని 'లక్ష్యభాష' అంటారు.

"మూలభాషలో ఉన్న భావాన్ని నూటికి నూరుపాళ్ళు ఖచ్చితంగా, స్పష్టంగా, లక్ష్యభాషలో చెప్పాలంటే మొదలే ఒక సమస్య ఎదురవుతుంది. ప్రపంచంలోని భాషలన్నిటికి ఒకే స్వభావం లేదు. దేని స్వభావం, సంప్రదాయం దానిదే. ఒక భాషకు వర్తించే నియమాలు మరొక భాషకు వర్తించవు. ఒక ప్రాంతంలోని భాషా స్వభావాన్నీ, సంప్రదాయాలనూ ఆ ప్రాంతంలోని మనుషులు

మతమూ, ఆచారాలు, విశ్వాసాలు లాంటి అనేక విషయాలు ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఒక భాషలోని పదాలన్నింటికి కచ్చితంగా సమానమైన అర్థం గల పదాలు మరో భాషలో ఉండవు. కొన్ని పదాలకు ఉండవచ్చు, కానీ అన్ని పదాలకు ఏ భాషలోనూ ఉండవు".

**– రాచమల్లు రామచంద్రారెడ్డి**

**అనువాద రకాలు :**

అనువాదాలు ప్రధానంగా 2 రకాలు.

**1. సాహిత్యానువాదం**

దేనిలో సాహిత్య సంబంధమైనవి అనగా వివిధ భాషల్లో, భిన్న ప్రక్రియల్లో వెలువడిన సృజనాత్మక రచనలు.

**2. సాహిత్యేతర అనువాదాలు**

ఇవి 3 ప్రధాన భాగాలుగా 'గోవిందరాజు రామకృష్ణారావు' విభజించారు. అవి :

1) కళలు, సంస్కృతి చరిత్ర, ఆచార వ్యవహారాలు, దైనందిన చర్య, విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతిక విజ్ఞానం, విద్యారంగం, పత్రికారంగం, పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార, ప్రసారాలు, తత్త్వశాస్త్రాలు, ప్రభుత్వ కార్యకలాపాలు, న్యాయ సంబంధ వ్యవహారాలు, శాసన విషయాలు.

2) చలన చిత్రాలు, టీ.వి. వ్యాపార ప్రకటనలు, సంభాషణలు మొదలగునవి.

సాహిత్యానువాదాల్లో అనువాదకుడికి స్వేచ్ఛ ఉంటుంది. కాని సాహిత్యేతర అనువాదాల్లో అనువాదం చేసేవారికి అంత స్వేచ్ఛ ఉండదు.

**అనువాద ప్రక్రియ దశలు**

అనువాద ప్రక్రియల్లో ప్రధానంగా 4 దశలు ఉంటాయి.

**మొదటి దశ :** అనువాదకుడు మూలాన్ని బాగా అర్థం చేసుకోవాలి లక్ష్యభాష మాతృభాషగా ఉన్నవాడు కాని, లక్ష్యభాషలో సరైన పట్టు సాధించినవారు కాని అనువాదం చేయాలనుకుంటారు. ఇలాంటి వారు మూల భాషలో సైతం పట్టు కలిగి ఉంటారు. దీని కొరకు భాషా సౌందర్యం, శబ్ద చమత్కారం, ఆ వస్తువుకు ప్రాతిపదికగా ఉన్న ప్రాంతం, సంస్కృతి సంప్రదాయాలు మొదలైనవి బాగా తెలిసి ఉండాలి. సాహిత్యాంశము అనువదిస్తే అందుకు తగ్గ లోతైన పరిజ్ఞానం ఉండాలి.

**రెండవ దశ :** ఈ దశ రూపానికి చెందినది సాహిత్య అనువాదం అయినపుడు అది పద్యం, గేయం, ఛందస్సు, కవితా అనేది నిర్ణయించుకోవాలి. ప్రాచీన సాహిత్యంలో ద్విపదలో ఉన్న కావ్యాన్ని చంపూ కావ్యంగా అనువదించటం గమనించవచ్చు. మూలంలో ఉన్న ప్రక్రియలోనే చేయాలా, లేదా మరో ప్రక్రియలోకి అనువదించాలా, పద్యమైతే పద్యంలోనే రచన చేయాలా, లేదా వచనంలోనా, నాటకం లోనా లేదా మరో ప్రక్రియలో చేయవచ్చా? అనేది అనువాదకుడు నిర్ణయించుకుంటారు.

**మూడవ దశ :** ఈ దశ చాలా కీలకమైనది.

మూల రచనలోని పదాలు, పద బందాలు మొదలైన వాటికి లక్ష్యభాషలో సమానార్థకాలను నిర్ణయించడం జరుగుతుంది. మూలానికి విధేయుంగా ఉంటూ చేపట్టే అనువాదంలో అనువాదకుడు కొంత స్వేచ్ఛ తీసుకుని అనువాదం చేయదలిస్తే సమస్య ఉండదు కాని సాహిత్యేతరమైనవి అనువదించేటప్పుడు మరీ ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక విషయాల్లో సమానార్థక పదాలు ముఖ్యమవుతాయి. పద అర్థాల్లో స్వల్ప తేడా ఉన్నా అది అర్థ భేదానికి దారితీస్తుంది. దానివల్ల మూలవాచకంలోని అర్థానికి భంగం

కలుగుతుంది. కొన్నిసార్లు మూలభాషలోని పదాలకు లక్ష్యభాషలో సమానార్థక పదాలు దొరకకున్నా అర్థస్ఫూర్తి గల పదసృష్టి చేసుకోలేక పోయినా వాటిని లిప్యంతరీకరణం (ఇంగ్లీషు) చేయవచ్చు. ఇరుగు, పొరుగు భాషలు నూతన పద సృష్టికల్పనకు అనుసరించిన విధానాలను తెల్సుకుని కొత్త పదాలను సందర్భానికి తగ్గట్టుగా సృష్టించుకోవచ్చు. అనువాదకుని అనువాద పటిమ, దూరదృష్టి ఇక్కడ నిరూపించబడుతుంది.

**నాలుగవ దశ :** అనువాదకుడు పదాల రచనకు, రచయితకు సాధ్యమైనంత న్యాయం జరిగే విధంగా అనువాదం చేయాలి. అనువాదకుని ప్రజ్ఞా, పాటవ ప్రదర్శన కంటే మూల రచయిత చూపిన గొప్పతనం అనువాదంలో ప్రతిఫలిస్తేనే ఆ అనువాద రచన ప్రమాణబద్ధమైనదిగా పరిగణించబడుతుంది. లక్ష్యభాషలోని పదాలు, ప్రయోగ ఔచిత్యం, విశిష్టత కూడా అనువాదకుడు చూపితేనే అనువాద ప్రయోజనం ఈ దశలోనే దక్కుతుంది.

శాస్త్రం, సాంకేతిక విషయాల్లో దోషరహితంగా, ప్రామాణికత పాటింపబడే విధంగా, మూలానికి విధేయంగా ఉంటూ చేసే అనువాదాలు రూపొందాలి.

మనకు ఒకటి కంటే ఎక్కువ భారతీయ భాషలు, లేదా ఏవైనా విదేశీ భాషల్లో ప్రవేశం, పరిజ్ఞానం ఉన్నా, ఆయా భాషల్లో ఏవైనా విలువైన విషయాలు చదివినపుడు వాటిని మాతృభాషీయులకు తెలియపరుద్దాం అనిపించినపుడు, మిత్రులకు, సన్నిహితులకు మాత్రమే కాక ఎక్కువ మందితో పంచుకోవాలనిపించినపుడు అనువాద ప్రక్రియ చేపట్టవచ్చు.

కేరళకు చెందిన కవి, ఫ్రీలాన్స్ రచయిత సజూదేపాలన్ ఒక కవిత రాశాడు ఆయన మాతృభాష మలయాళం. ఆ కవితను మిగిలిన భారతీయ భాషల వారు చదవాలనుకున్నప్పుడు ఆయా భాషల్లోకి అనువాదం కావాలి. 'ఇండియన్ లిటరేచర్' పత్రిక 194వ సంచికలో 'My World' పేరిట ఆంగ్లంలో అనువాదమై ప్రచురితమైంది. ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం జరిగితే మూలభాష ఆంగ్లం, లక్ష్యభాష తెలుగు అవుతుంది.

ఈ అనువాదం పరిశీలిద్దాం

1. DId I tell you how I thought, Birds will come to me and tell their secret Cows their story.

   నేనెలా ఆలోచించానో నీకేమైనా చెప్పానా? పక్షులు నా కోసం వచ్చి వాటి రహస్యాలు చెపుతాయి. ఆవులు వాటి కథల్ని.

2. That the elephant will take me to meet this proud family and ants to their party.

   ఆ ఏనుగు తన ఆత్మాభిమాన కుటుంబాన్ని కలిసేందుకు తీసుకుపోతుంది. చీమలు తమ వేడుకకు నన్ను ఆహ్వానిస్తాయి.

3. That, fish tell me, The story of life and tiger their pain.

   ఆ చేప జీవిత కథ చెపుతుంది. నాకు ఆ పులి వాటి బాధను వివరిస్తుంది.

4. That, snakes will charms me into their world Dogs into theirs.

   సర్పాలు నన్ను తమ ఆకర్షణీయ ప్రపంచంలోకి తీసుకుపోతాయి. ఆ కుక్కలు వాటి బతుకుల్లోకి ఈడ్చుకుపోతాయి.

5. Did I tell you how I thought life will be ?

   జీవితం ఎట్లా ఉంటుందని నేను అనుకున్నానో నీకేమైనా చెప్పానా?

మొదటి ఆంగ్ల మూలం చదివి, తెలుగు అనువాద రూపం పరిశీలిస్తే మూలానికి విధేయంగా ఉంటునే కొంత స్వేచ్ఛను అనువాదకుడు తీసుకున్నాడు.

మూలంలోకి భావం చెడకుండా అనువాదం చేయడం ఒక పద్ధతి మూలాన్ని ఆధారం చేసుకొని ఆ స్ఫూర్తితో లక్ష్యభాషలోకి మారిస్తే అప్పుడు అది భావానువాదం అవుతుంది. దీన్ని 'అనుసృజన' అంటారు.

తెలుగులోకి విద్యుద్దీకరణ, ప్రైవేటీకరణ, పరాయికరణ వంటి మాటలు అనువాద కారణంగానే వచ్చాయి. అలాగే Socialization, Urbanization లాంటి వాటికి సామాజికీకరణ, పట్టణీకరణ వంటి పదాలు వచ్చాయి. మూల భాషలో ఉన్న భావనలను లక్ష్యభాషలోకి మార్చి చెప్పడం వల్ల లక్ష్యభాష విస్తృతిని పొందుతుంది.

Non-Aligned అనే ఆంగ్ల పదానికి అలీన (తటస్థ) అని, విబంధ అని కొందరు వాడగా వీటిలో 'అలీన' అనేది స్థిరపడింది.

అనువాదాలు నిరంతరం సాగడం వల్ల

సరికొత్త భావనలు, భాషకు వైవిధ్యం, విస్తృతి కూడా కలుగుతుంది. కొన్నిసార్లు లక్ష్యభాషలో పదాలు, సమానార్థకాలు దొరకనప్పుడు యధాతథంగా మూల భాషా పదాన్ని వాడటం మంచిదని అనువాద సిద్ధాంతాలు చెప్తున్నాయి.

**అనువాద సమస్యలు :**

అనువాదంలో జరిగే దోషాలను కారణాల ఆధారంగా 4 వర్గాలుగా రాచమల్లు రామచంద్రారెడ్డి విభజించారు.

1. ఇంగ్లీషులో భావం అర్థమై కూడా తెలుగులో దాన్ని సరిగా ఎలా చెప్పాలో తెలీక అనువాదకుడు చేసే తప్పులు.
2. ఇంగ్లీషులో ఉన్న భావం సరిగా అర్థం చేసుకోలేకపోతే మూడు అర్థాలు ఉన్నప్పుడు ఆ మాట ఏ అర్థంలో వాడబడిందో అనువాదకునికి తెలిస్తే తప్పు జరగదు.
3. ఇంగ్లీష్ వాక్యంలోని మాటలన్నీ అర్థమైకూడా ఆ వాక్యం దీర్ఘంగా, క్లిష్టంగా, అనేక ఉపవాక్యాలతో కూడి ముఖ్యంగా కర్తలూ, కర్మలు ఉప వాక్యాలుగా ఉన్నప్పుడు ఆ వాక్యాన్ని అర్థం చేసుకోవడంలోనే అనువాదకుడు పొరపాటు పడవచ్చు.
4. ఇంగ్లీషు వాక్యాంలోని మాటలు, నుడికారాలు అనువాదకుడు స్పష్టంగా అర్థం చేసుకుని కూడా వాటికి తెలుగులో సరైన సమానార్థాలు లేనందు వల్ల అతను ఒక్కోసారి ఇబ్బంది పడతాడు.

మారుతూ ఉన్న సామాజిక అవసరాలకు అనుగుణంగా భాషలో ముఖ్యంగా తెలుగులో పదజాలాన్ని పెంచుకోవడం అవసరం అని ఈ రంగంలో కృషి చేసిన వారు సూచించారు.

వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో వచ్చే మార్పులు, పరిణామాలు విప్లవాలకు నూతన ఆవిష్కరణలకు దీటుగా పదజాలం కూడా పెరగాలి. పదాల సేకరణ, పరిభాష సృష్టి, నూతన పద కల్పన జరుగుతూ అందుబాటులో ఉన్న పద సంపదను శాస్త్రీయంగా సమీకరించాలి. ప్రజల వ్యవహారంలో ఉన్న అసంఖ్యాక పదాలు, జనులు మాట్లాడే సందర్భంలో అలవోకగా జరిగే నూతన పద సంపదను సేకరించాలి.

తెలుగులో శాస్త్ర విషయాలపై లభిస్తున్న ప్రాచీన గ్రంథాలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ పదకోశాలు, పద భాండాగారాలు.

ఉదాహరణకు : 'Drip Irrigation' అనే పదానికి తెలుగు పత్రికలు 'బిందు సేద్యం' అని పద కల్పన చేస్తే, మామూలు ప్రజలు 'బొట్లసాగు' 'చుక్కలసాగు' అని తేలిక పదసృష్టి చేసుకున్నారు.

ఎంతో వివరంగా ఈ సమస్యలు, దోషాలను రామచంద్రారెడ్డి చర్చించాడు. అనువాదకుడు కొత్త పదసృష్టి చేయాలి లేదా పాత పదాలను కొత్త అర్థంలో పాఠకులకు సరిగ్గా అర్థం అయ్యే విధంగా వాడాలి.

నూతన పదసృష్టి జరుగుతూ జీవద్భాషలు నిరంతరం మారుతూ, పెరుగుతూ, అభివృద్ధి పొందుతాయి. ఆధునిక అవసరాలకనుగుణంగా ఇతర భాషల నుండి పదాలను అరువు తెచ్చినా, వాటిని ప్రోత్సహించి, ఆదరించి, ఆహ్వానించాలి. సకల శాస్త్ర విషయాలను సమర్థంగా భాష వివరించగల సామర్థ్యం పొందటం అనేది అనువాదం ద్వారా సాధ్యమవుతుంది.

భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో పొందుపర్చిన అన్ని భాషల్లోకి జ్ఞాన సంబంధ గ్రంథాలను అనువాద రూపంలో అందించాలని భారత ప్రభుత్వం 'నేషనల్ ట్రాన్స్‌లేషన్ మిషన్'ను ఏర్పాటు చేసింది. ఇలా ఏర్పాటు చేయమని 'నేషనల్ నాలెడ్జి కమీషన్' సిఫారసు చేసింది. ఆ మేరకు అనువాదపరంగా జరగాల్సిన కృషిని గుర్తించారు.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'అనువాదం' నిర్వచనాలు, రకాలు తెలపండి?**

**జవాబు:**

భారతదేశం బహుభాషా సంస్కృతులకు నిలయం. అలాంటి గొప్ప దేశంలో అనేక భాషల్లోని సాహితీ సృజన అన్ని భాషల్లోకి అనువాదమై భావ సమైక్యతకు వారధి అయింది. ఈ దేశంలోని ప్రతీ భాష తన వ్యక్తిత్వాన్ని అనువాదంలో ప్రతిఫలింప చేసుకుంది.

"సాహిత్య సరస్వతికి సృజన, అనువాదం రెండూ రెండు కళ్ళు. ప్రపంచంలో సంపన్నవంతంగా ఎదిగిన ప్రతి సాహిత్యమూ ఏదో ఒక స్థాయిలో గొప్పగా వెలుగొందింది. దేశంలోని ప్రతి భాష తన విలక్షణత్వాన్ని త్యాగం తీసుకొని భారత, రామాయణాలను తనకు తగ్గట్లుగా మార్చి అనువదించుకుని భారతీయ ఏక సంస్కృతికి ప్రాణం పోసింది".

**– గంగిశెట్టి లక్ష్మీనారాయణ**

తులనాత్మక సాహిత్య అధ్యయనంలో గొప్పవాడైన గోవిందరాజు రామకృష్ణారావు, 'అనువాదం' అనే గ్రంధానికి రాసిన 'ముందు మాట'లో పై విషయం చెప్పాడు. 'భావసమైక్యతకు' అనువాదం ఒక వారధి అని అయన అన్నాడు.

**నిర్వచనాలు :**

తెలుగులో రాచమల్లు రామచంద్రారెడ్డి 'అనువాద సమక్యత పేరుతో గ్రంధం రాశాడు.

- 'అనువాదమంటే ఒక భాషలో ఉన్న విషయాన్ని మరొక భాషలోకి మార్చడం'

**– రాచమల్లు రామచంద్రారెడ్డి**

- 'ఒకరు చెప్పిన దానిని మరల చెప్పడం'

**– శబ్దరత్నాకరం**

- 'పునరుక్తి, ఒకరు చెప్పిన దానిని అనుసరించి మరల చెప్పుట'

**– ఆంధ్ర దీపిక**

- 'ఒకరు చెప్పిన దానిని మరల చెప్పుట'

**– ఆంధ్ర వాచస్పత్యము**

- 'ఒక భాషలో ఉన్న దానిని మరియొక భాషలో రచించుట'

**– వావిళ్ళ నిఘంటువు**

- 'ఒక భాషలోని విషయమును మరియొక భాషలోకి మార్చుట'

**– ఆంధ్ర శబ్దరత్నాకరము**

తెలుగు పర్యాయపద నిఘంటువు 'అనువాదం' అనే పదానికి 'అనుభాష, అనూక్తము, భాషాంతరీకరణము' అనే పదాలను చెప్తున్నది. అనువాదానికి అనుసృజన, అనుసరణలాంటి పదాలను ఉపయోగిస్తున్నారు. చలనచిత్రాల విషయంలో 'డబ్బింగ్' అని అంటున్నారు.

అనువాదం చేసే సమయంలో ఏ భాష నుండి అనువాదం చేస్తున్నామో దానిని 'మూలభాష' అంటారు. అనువాదం ఏ భాషలోకి జరుగుతున్నదో దానిని 'లక్ష్యభాష' అంటారు.

"మూలభాషలో ఉన్న భావాన్ని నూటికి నూరుపాళ్ళు ఖచ్చితంగా, స్పష్టంగా, లక్ష్యభాషలో చెప్పాలంటే మొదలే ఒక సమస్య ఎదురవుతుంది. ప్రపంచంలోని భాషలన్నిటికి ఒకే స్వభావం లేదు. దేని స్వభావం, సంప్రదాయం దానిదే. ఒక భాషకు వర్తించే నియమాలు మరొక భాషకు వర్తించవు. ఒక ప్రాంతంలోని భాషా స్వభావాన్నీ, సంప్రదాయాలనూ ఆ ప్రాంతంలోని మనుషులు మతమూ, ఆచారాలు, విశ్వాసాలు లాంటి అనేక విషయాలు ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఒక భాషలోని పదాలన్నింటికి కచ్చితంగా సమానమైన అర్థం గల పదాలు మరో భాషలో ఉండవు. కొన్ని పదాలకు ఉండవచ్చు, కానీ అన్ని పదాలకు ఏ భాషలోనూ ఉండవు".

**– రాచమల్లు రామచంద్రారెడ్డి**

**అనువాద రకాలు :**

అనువాదాలు ప్రధానంగా 2 రకాలు.

1. **సాహిత్యానువాదం**

దేనిలో సాహిత్య సంబంధమైనవి అనగా వివిధ భాషల్లో, భిన్న ప్రక్రియల్లో వెలువడిన సృజనాత్మక రచనలు.

2. **సాహిత్యేతర అనువాదాలు**

ఇవి 3 ప్రధాన భాగాలుగా 'గోవిందరాజు రామకృష్ణారావు' విభజించారు. అవి :

1) కళలు, సంస్కృతి చరిత్ర, ఆచార వ్యవహారాలు, దైనందిన చర్య, విజ్ఞాన శాస్త్రాలు, సాంకేతిక విజ్ఞానం, విద్యారంగం, పత్రికారంగం, పరిశ్రమలు, వాణిజ్యం, సమాచార, ప్రసారాలు, తత్త్వశాస్త్రాలు, ప్రభుత్వ కార్యకలాపాలు, న్యాయ సంబంధ వ్యవహారాలు, శాసన విషయాలు.

2) చలన చిత్రాలు, టీ.వి. వ్యాపార ప్రకటనలు, సంభాషణలు మొదలగునవి.

సాహిత్యానువాదాల్లో అనువాదకుడికి స్వేచ్ఛ ఉంటుంది. కాని సాహిత్యేతర అనువాదాల్లో అనువాదం చేసేవారికి అంత స్వేచ్ఛ ఉండదు.

## వ్యాసరూప ప్రశ్నలు

1. **అనువాద ప్రక్రియ దశలు తెలపండి?**

**జవాబు:**

అనువాద ప్రక్రియల్లో ప్రధానంగా 4 దశలు ఉంటాయి.

**మొదటి దశ :** అనువాదకుడు మూలాన్ని బాగా అర్థం చేసుకోవాలి లక్ష్యభాష మాతృభాషగా ఉన్నవాడు కాని, లక్ష్యభాషలో సరైన పట్టు సాధించినవారు కాని అనువాదం చేయాలనుకుంటారు. ఇలాంటి వారు మూల భాషలో సైతం పట్టు కలిగి ఉంటారు. దీని కొరకు భాషా సౌందర్యం, శబ్ద చమత్కారం, ఆ వస్తువుకు ప్రాతిపదికగా ఉన్న ప్రాంతం, సంస్కృతి సంప్రదాయాలు మొదలైనవి బాగా తెలిసి ఉండాలి. సాహిత్యాంశము అనువదిస్తే అందుకు తగ్గ లోతైన పరిజ్ఞానం ఉండాలి.

**రెండవ దశ :** ఈ దశ రూపానికి చెందినది సాహిత్య అనువాదం అయినపుడు అది పద్యం, గేయం, ఛందస్సు, కవితా అనేది నిర్ణయించుకోవాలి. ప్రాచీన సాహిత్యంలో ద్విపదలో ఉన్న కావ్యాన్ని చంపూ కావ్యంగా అనువదించటం గమనించవచ్చు. మూలంలో ఉన్న ప్రక్రియలోనే చేయాలా, లేదా మరో ప్రక్రియలోకి అనువదించాలా, పద్యమైతే పద్యంలోనే రచన చేయాలా, లేదా వచనంలోనా, నాటకం లోనా లేదా మరో ప్రక్రియలో చేయవచ్చా? అనేది అనువాదకుడు నిర్ణయించుకుంటారు.

**మూడవ దశ :** ఈ దశ చాలా కీలకమైనది.

మూల రచనలోని పదాలు, పద బందాలు మొదలైన వాటికి లక్ష్యభాషలో సమానార్థకాలను నిర్ణయించడం జరుగుతుంది. మూలానికి విధేయుంగా ఉంటూ చేపట్టే అనువాదంలో అనువాదకుడు కొంత స్వేచ్ఛ తీసుకుని అనువాదం చేయదలిస్తే సమస్య ఉండదు కాని సాహిత్యేతరమైనవి అనువదించేటప్పుడు మరీ ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక విషయాల్లో సమానార్థక పదాలు ముఖ్యమవుతాయి. పద అర్థాల్లో స్వల్ప తేడా ఉన్నా అది అర్థ భేదానికి దారితీస్తుంది. దానివల్ల మూలవాచకంలోని అర్థానికి భంగం కలుగుతుంది. కొన్నిసార్లు మూలభాషలోని పదాలకు లక్ష్యభాషలో సమానార్థక పదాలు దొరకకున్నా అర్థస్ఫూర్తి గల పదసృష్టి చేసుకోలేక పోయినా వాటిని లిప్యంతరీకరణం (ఇంగ్లీషు) చేయవచ్చు. ఇరుగు, పొరుగు భాషలు నూతన పద సృష్టికల్పనకు అనుసరించిన విధానాలను తెల్సుకుని కొత్త పదాలను సందర్భానికి తగ్గట్టుగా సృష్టించుకోవచ్చు. అనువాదకుని అనువాద పటిమ, దూరదృష్టి ఇక్కడ నిరూపించబడుతుంది.

**నాలుగవ దశ :** అనువాదకుడు పదాల రచనకు, రచయితకు సాధ్యమైనంత న్యాయం జరిగే విధంగా అనువాదం చేయాలి. అనువాదకుని ప్రజ్ఞా, పాటవ ప్రదర్శన కంటే మూల రచయిత చూపిన గొప్పతనం అనువాదంలో ప్రతిఫలిస్తేనే ఆ అనువాద రచన ప్రమాణబద్ధమైనదిగా పరిగణించబడుతుంది. లక్ష్యభాషలోని పదాలు, ప్రయోగ ఔచిత్యం, విశిష్టత కూడా అనువాదకుడు చూపితేనే అనువాద ప్రయోజనం ఈ దశలోనే దక్కుతుంది.

శాస్త్రం, సాంకేతిక విషయాల్లో దోషరహితంగా, ప్రామాణికత పాటింపబడే విధంగా, మూలానికి విధేయంగా ఉంటూ చేసే అనువాదాలు రూపొందాలి.

మనకు ఒకటి కంటే ఎక్కువ భారతీయ భాషలు, లేదా ఏవైనా విదేశీ భాషల్లో ప్రవేశం, పరిజ్ఞానం ఉన్నా, ఆయా భాషల్లో ఏవైనా విలువైన విషయాలు చదివినపుడు వాటిని మాతృభాషీయులకు తెలియపరుద్దాం అనిపించినపుడు, మిత్రులకు, సన్నిహితులకు మాత్రమే కాక ఎక్కువ మందితో పంచుకోవాలనిపించినపుడు అనువాద ప్రక్రియ చేపట్టవచ్చు.

కేరళకు చెందిన కవి, ఫ్రీలాన్స్ రచయిత సజూదేపాలన్ ఒక కవిత రాశాడు ఆయన మాతృభాష మలయాళం. ఆ కవితను మిగిలిన భారతీయ భాషల వారు చదవాలనుకున్నప్పుడు ఆయా భాషల్లోకి అనువాదం కావాలి. 'ఇండియన్ లిటరేచర్' పత్రిక 194వ సంచికలో 'My World' పేరిట ఆంగ్లంలో అనువాదమై ప్రచురితమైంది. ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం జరిగితే మూలభాష ఆంగ్లం, లక్ష్యభాష తెలుగు అవుతుంది.

ఈ అనువాదం పరిశీలిద్దాం

1. DId I tell you how I thought, Birds will come to me and tell their secret Cows their story.

   నేనెలా ఆలోచించానో నికేమైనా చెప్పానా? పక్షులు నా కోసం వచ్చి వాటి రహస్యాలు చెపుతాయి. ఆవులు వాటి కథల్ని.

2. That the elephant will take me to meet this proud family and ants to their party.

   ఆ ఏనుగు తన ఆత్మాభిమాన కుటుంబాన్ని కలిసేందుకు తీసుకుపోతుంది. చీమలు తమ వేడుకకు నన్ను ఆహ్వానిస్తాయి.

3. That, fish tell me, The story of life and tiger their pain.

ఆ చేప జీవిత కథ చెపుతుంది. నాకు ఆ పులి వాటి బాధను వివరిస్తుంది.

4. That, snakes will charms me into their world Dogs into theirs.

సర్పాలు నన్ను తమ ఆకర్షణీయ ప్రపంచంలోకి తీసుకుపోతాయి. ఆ కుక్కలు వాటి బతుకుల్లోకి ఈడ్చుకుపోతాయి.

5. Did I tell you how I thought life will be ?

జీవితం ఎట్లా ఉంటుందని నేను అనుకున్నానో నీకేమైనా చెప్పానా?

మొదటి ఆంగ్ల మూలం చదివి, తెలుగు అనువాద రూపం పరిశీలిస్తే మూలానికి విధేయంగా ఉంటునే కొంత స్వేచ్ఛను అనువాదకుడు తీసుకున్నాడు.

మూలంలోకి భావం చెడకుండా అనువాదం చేయడం ఒక పద్ధతి మూలాన్ని ఆధారం చేసుకొని ఆ స్ఫూర్తితో లక్ష్యభాషలోకి మారిస్తే అప్పుడు అది భావానువాదం అవుతుంది. దీన్ని 'అనుసృజన' అంటారు.

తెలుగులోకి విద్యుద్దీకరణ, ప్రైవేటీకరణ, పరాయికరణ వంటి మాటలు అనువాద కారణంగానే వచ్చాయి. అలాగే Socialization, Urbanization లాంటి వాటికి సామాజికీకరణ, పట్టణీకరణ వంటి పదాలు వచ్చాయి. మూల భాషలో ఉన్న భావనలను లక్ష్యభాషలోకి మార్చి చెప్పడం వల్ల లక్ష్యభాష విస్తృతిని పొందుతుంది.

Non-Aligned అనే ఆంగ్ల పదానికి అలీన (తటస్థ) అని, విబంధ అని కొందరు వాడగా వీటిలో 'అలీన' అనేది స్థిరపడింది.

అనువాదాలు నిరంతరం సాగడం వల్ల

సరికొత్త భావనలు, భాషకు వైవిధ్యం, విస్తృతి కూడా కలుగుతుంది. కొన్నిసార్లు లక్ష్యభాషలో పదాలు, సమానార్థకాలు దొరకనప్పుడు యధాతథంగా మూల భాషా పదాన్ని వాడటం మంచిదని అనువాద సిద్ధాంతాలు చెప్తున్నాయి.

**2. అనువాదాలు చేసేప్పుడు కలిగే సమస్యలు చర్చించండి?**

**జవాబు:**

అనువాదంలో జరిగే దోషాలను కారణాల ఆధారంగా 4 వర్గాలుగా రాచమల్లు రామచంద్రారెడ్డి విభజించారు.

1. ఇంగ్లీషులో భావం అర్థమై కూడా తెలుగులో దాన్ని సరిగా ఎలా చెప్పాలో తెలీక అనువాదకుడు చేసే తప్పులు.
2. ఇంగ్లీషులో ఉన్న భావం సరిగా అర్థం చేసుకోలేకపోతే మూడు అర్థాలు ఉన్నప్పుడు ఆ మాట ఏ అర్థంలో వాడబడిందో అనువాదకునికి తెలిస్తే తప్పు జరగదు.
3. ఇంగ్లీష్ వాక్యంలోని మాటలన్నీ అర్థమైకూడా ఆ వాక్యం దీర్ఘంగా, క్లిష్టంగా, అనేక ఉపవాక్యాలతో కూడి ముఖ్యంగా కర్తలూ, కర్మలు ఉప వాక్యాలుగా ఉన్నప్పుడు ఆ వాక్యాన్ని అర్థం చేసుకోవడంలోనే అనువాదకుడు పొరపాటు పడవచ్చు.
4. ఇంగ్లీషు వాక్యాంలోని మాటలు, నుడికారాలు అనువాదకుడు స్పష్టంగా అర్థం చేసుకుని కూడా వాటికి తెలుగులో సరైన సమానార్థాలు లేనందు వల్ల అతను ఒక్కోసారి ఇబ్బంది పడతాడు.

మారుతూ ఉన్న సామాజిక అవసరాలకు అనుగుణంగా భాషలో ముఖ్యంగా తెలుగులో పదజాలాన్ని పెంచుకోవడం అవసరం అని ఈ రంగంలో కృషి చేసిన వారు సూచించారు.

వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో వచ్చే మార్పులు, పరిణామాలు విప్లవాలకు నూతన ఆవిష్కరణలకు దీటుగా పదజాలం కూడా పెరగాలి. పదాల సేకరణ, పరిభాష సృష్టి, నూతన పద కల్పన జరుగుతూ అందుబాటులో ఉన్న పద సంపదను శాస్త్రీయంగా సమీకరించాలి. ప్రజల వ్యవహారంలో ఉన్న అసంఖ్యాక పదాలు, జనులు మాట్లాడే సందర్భంలో అలవోకగా జరిగే నూతన పద సంపదను సేకరించాలి.

తెలుగులో శాస్త్ర విషయాలపై లభిస్తున్న ప్రాచీన గ్రంథాలు ఎన్నో ఉన్నాయి. అవన్నీ పదకోశాలు, పద భాండాగారాలు.

ఉదాహరణకు : 'Drip Irrigation' అనే పదానికి తెలుగు పత్రికలు 'బిందు సేద్యం' అని పద కల్పన చేస్తే, మామూలు ప్రజలు 'బొట్లసాగు' 'చుక్కలసాగు' అని తేలిక పదసృష్టి చేసుకున్నారు.

ఎంతో వివరంగా ఈ సమస్యలు, దోషాలను రామచంద్రారెడ్డి చర్చించాడు. అనువాదకుడు కొత్త పదసృష్టి చేయాలి లేదా పాత పదాలను కొత్త అర్థంలో పాఠకులకు సరిగ్గా అర్థం అయ్యే విధంగా వాడాలి.

నూతన పదసృష్టి జరుగుతూ జీవద్భాషలు నిరంతరం మారుతూ, పెరుగుతూ, అభివృద్ధి పొందుతాయి. ఆధునిక అవసరాలకనుగుణంగా ఇతర భాషల నుండి పదాలను అరువు తెచ్చినా, వాటిని ప్రోత్సహించి, ఆదరించి, ఆహ్వానించాలి. సకల శాస్త్ర విషయాలను సమర్థంగా భాష వివరించగల సామర్థ్యం పొందటం అనేది అనువాదం ద్వారా సాధ్యమవుతుంది.

భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్‌లో పొందుపర్చిన అన్ని భాషల్లోకి జ్ఞాన సంబంధ గ్రంథాలను అనువాద రూపంలో అందించాలని భారత ప్రభుత్వం 'నేషనల్ ట్రాన్స్‌లేషన్ మిషన్'ను ఏర్పాటు చేసింది. ఇలా ఏర్పాటు చేయమని 'నేషనల్ నాలెడ్జి కమీషన్' సిఫారసు చేసింది. ఆ మేరకు అనువాదపరంగా జరగాల్సిన కృషిని గుర్తించారు.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. భారతదేశం వీటికి నిలయం ______ (అ)

   (అ) బహుభాషా సంస్కృతులకు (ఆ) పాశ్చాత్య పోకడలకు

   (ఇ) ఒకే మతానికి

2. భాషా సమైక్యతకు అనువాదం ఈ విధమైంది అని అన్నారు ______ (ఆ)

   (అ) రోడ్డు (ఆ) వారధి

   (ఇ) జలమార్గం (ఈ) వాయుమార్గం

3. అనువాదాలు ఇన్ని రకాలు ______ (ఆ)

   (అ) 3 (ఆ) 2

   (ఇ) 4 (ఈ) 5

## ఖాళీలను పూరించండి

1. అనువాదం చేసే సమయంలో ఏ భాష నుండి అనువాదం చేస్తున్నామో అది ______ .
2. అనువాదం ఏ భాషలోకి జరుగుతున్నదో దాన్ని ______ అంటారు.
3. అనువాదాన్ని భాషాంతరీకరణం, అనుసరణ అంటూ చలనచిత్రాల విషయంలో ______ అంటున్నారు.
4. అనువాద ప్రక్రియల్లో ప్రధానంగా ______ ఉంటాయి.
5. చలన చిత్రాలు, టీ.వి., వ్యాపార ప్రకటనలు ______ అనువాదాలు.

**సమాధానాలు**

1) మూలభాష
2) లక్ష్య భాష
3) డబ్బింగ్
4) నాలుగు దశలు
5) సాహిత్యేతర

# లఘు సమాధాన ప్రశ్నలు

**1. "లిప్యంతరీకరణం" ను ఆంగ్లంలో ఏమంటారు?**

**జవాబు:**

Transcription

**2. కేరళకు చెందిన ఫ్రీలాన్స్ రచయిత సజూదేపాలన్ కవితలను ఏ పత్రిక ఇంగ్లీష్‌లో ప్రచురించింది?**

**జవాబు:**

"ఇండియన్ లిటరేచర్" పత్రిక

**3. ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం జరిగితే మూల, లక్ష్యభాషలు ఏవి అవుతాయి?**

**జవాబు:**

మూలభాష ఆంగ్లం అయితే లక్ష్యభాష తెలుగు అవుతుంది.

**4. మూలంలోని భావం చెడకుండా అనువాదం చేస్తే దాన్ని ఏమంటారు?**

**జవాబు:**

భావానువాదం మరియు అనుసృజన అంటారు.

**5. 'Drip Irrigation' అనే పదానికి తెలుగు పత్రికలు, మామూలు ప్రజలు ఏం పద సృష్టి చేశారు.**

**జవాబు:**

పత్రికలు 'బిందుసేద్యం', మామూలు ప్రజలు "బొట్లసాగు"

# యూనిట్-3

**ప్రాజెక్టు పరిచయం**


11. ప్రాజెక్టు
12. అధ్యయనం
13. పరికల్పన
14. నివేదిక


## 11. ప్రాజెక్టు

జాతీయ నూతన విద్యా విధానం పాఠశాల, విశ్వవిద్యాలయ స్థాయిల్లో నూతన సంస్కరణలను ప్రతిపాదించింది. వాటికి విద్యాశాఖలలోని భాగస్వాముల ఆమోదం లభించింది.

పాఠశాల స్థాయిల్లో 6-8 తరగతి విద్యార్థులు చాలా సులభంగా ప్రాజెక్టు కార్యక్రమం రూపంలో మన దేశంలో మాట్లాడే వివిధ బాషల గురించి అవగాహన, మరియు భారతీయ భాషల గూర్చి నేర్చుకుంటారు. అంశాల – కేంద్రీకృత, ప్రాజెక్టు – ఆధారిత క్లబ్‌లు, పాఠశాలల సర్కిళ్ళు (School Complex), పాఠశాల సముదాయాలు జిల్లా మరియు ఆపై స్థాయిల్లో ప్రోత్సహించబడతాయి.

ఉన్నత పాఠశాల విద్యలో విన్నూత్నమైన పాఠ్యప్రణాళికలు సామాజిక సేవ, పర్యావరణ విద్య, విలువ ఆధారిత విద్యా రంగాల్లో క్రెడిట్ ఆధారిత కోర్సులు, ప్రాజెక్టులు ఉంటాయి. పర్యావరణ విద్యలో వాతావరణ మార్పు, కాలుష్యం, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత, జీవ వైవిధ్య పరిరక్షణ, జీవ వనరుల నిర్వాహణ, జీవవైవిధ్యం, అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, స్థిరమైన అభివృద్ధి, జీవనం లాంటి అంశాలు ఉంటాయి.

'జాతీయ విద్యావిధానం 2020 (NEP) ప్రకారం అత్యున్నత విద్యాసంస్థల్లో విద్యార్థి తమ 4 సంవత్సరాల కోర్సులోని ప్రధాన సబ్జెక్టుల అధ్యయనంలో కఠినమైన పరిశోధన ప్రాజెక్టు పూర్తిచేస్తే 'పరిశోధన డిగ్రీ (Ph.D) అవకాశం ఇస్తుంది.

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి 2019 – 20 విద్యా సంవత్సరం నుండే డిగ్రీ 6వ సెమిష్టరులో ప్రాజెక్టును తప్పనిసరి చేస్తూ, 4 క్రెడిట్లను కేటాయించింది.

**ప్రాజెక్టు – పరిచయం**

ప్రాజెక్టు అన్నది ఆంగ్ల పదం. దీనికి యోజన, నియోజనం, పరియోజన, పథకం అనే అర్థాలు వాడుతున్నారు. పథకం అంటే వ్యూహం, ఎత్తుగడ, ప్రణాళిక అని వివిధ సందర్భాల్లో అర్థం చెప్పవచ్చు.

అధ్యయనం, పరిశోధన, పరికల్పన, నివేదిక అనేవి ప్రాజెక్టులో అంతర్భాగాలు. అంశాన్ని ఎంచుకోవడం, శోధించడం, రూపకల్పన చేయడం, నివేదిక సమర్పించడం వంటివి ప్రాజెక్టులోని అంశాలు.

వివిధ సందర్భాల్లో వివిధ రూపాల్లో ప్రణాళికాబద్ధంగా (Planning) చేసే పనినే ప్రాజెక్టు అంటారు.

జ్ఞానంతో కూడిన పరిశీలనే అధ్యయనం. అధ్యయనం వల్ల కలిగిన ప్రశ్నల నిరూపణనే పరిశోధన. పరిశోధనలోని ఊహ ప్రతిపాదనను ప్రణాళికాబద్ధంగా రూపకల్పన చేసే ప్రక్రియ పరికల్పన. పరికల్పన క్రియారూపం ప్రాజెక్టు.

ఈ ప్రాజెక్టులను ఆయాపనులకు సంబంధించి రూపకల్పన చేస్తారు. నీటిని నిల్వచేసే నిర్మాణ కట్టడాలను 'ప్రాజెక్టు' అంటారు. భవన నిర్మాణ ప్రక్రియ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశిపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను, చలనచిత్ర రంగానికి సంబంధించిన సీరియల్ – సినిమాలు తీయడం. వీటన్నింటినీ కూడా ప్రాజెక్టు చేయడమనే అర్థంలో వాడుతున్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలో చేసే పరిశోధన, సాహిత్యరంగానికి సంబంధించి రచనా పరిష్కరణలు, పరిశోధనలు మొదలైన అంశాలన్నింటిని ప్రాజెక్టు అనే ప్రయోగిస్తారు. (టి.టి.డి వారు అన్నమయ్య ప్రాజెక్టు పేరిట రచనలు సేకరించి, పరిష్కరించి ముద్రించారు).

ప్రాజెక్టులను 4 రకాలుగా విభజిస్తారు.

1. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రాజెక్టులు
2. నీరు, విద్యుత్, రోడ్లు, భవనాలు (ఆర్ & బి) మైనింగ్ ప్రాజెక్టులు
3. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రాజెక్టులు
4. సాహిత్య, సామాజిక అధ్యయన ప్రాజెక్టులు

ప్రాజెక్టు సూత్రాలను అనుసరించి విభాగాల్లో సూక్ష్మ పరిశీలనతో పనులు చేయాల్సి ఉంటుంది.

**1. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రాజెక్టులు**

భౌతిక (Physics), రసాయన (Chemistry), జీవతీశాస్త్ర (Zoology) రంగాల్లో పరమాణువు మొదలకుని అంతరిక్షయానం వరకు, జ్ఞానానికి సంబంధించి ఎన్నో అత్యాధునిక పరిశోధనలు జరుగుతున్నాయి. మానవాభివృద్ధి కోసం జీవ పరిమాణ క్రమంలో జరుగుతున్న పరిశోధనలు ప్రాజెక్టుల రూపంలో వెలువడుతున్నాయి. దీనికి శాస్త్రవేత్తల కృషి ఎంతో ఉంది. ఖగోళ శాస్త్రం (Astrology) లో పరిశోధించే సమయంలో అంతరిక్షం (Space) లోని వ్యోమగాములు (Astronauts) కళ్ళలోంచి వచ్చే నీటి బిందువులు కింద పడవు అని తెలియడంతో అక్కడ అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి (Gravition force) లేదని తెలుసుకున్నారు.

U.S.A కనుగొన్న అతిపెద్ద 'హైడ్రోజన్ బాంబు)' నుండి మొదలకొని, నేటి కరోనా నివారణలో భారత కనుగొన్న 'కోవాక్సిన్', 'కోవీషీల్డ్' టీకాల వరకు పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని పైలట్ (పెద్ద) ప్రాజెక్టులు, కొన్ని మినీ(చిన్న) ప్రాజెక్టులు కావచ్చు.

టెలిఫోన్ నుండి సెల్‌ఫోన్ వరకు, అర్ప (ARPA) నుండి అంతర్జాలం (Internet) వరకు శాస్త్ర, సాంకేతిక, రంగాల్లో ఎన్నో సరికొత్త పరిశోధనా ప్రాజెక్టులు సాగుతూనే ఉన్నాయి.

1969 ఆగస్టు 15న విక్రం సారాభాయి స్థాపించిన ఇస్రో (ISRO) పరిశోధనా సంస్థ ఆర్యభట్ట మొదలుకొని ఇస్రోభువన్, మార్స్‌మిషన్, చంద్రయాన్, యస్.ఎల్.వి-3 వంటి ప్రయోగాలన్నీ శాస్త్రీయ కోణంలో జరిగే పరిశోధనా ప్రాజెక్టులుగా చెప్పవచ్చు.

**2. నీరు, విద్యుత్, రోడ్లు, భవనాలు (ఆర్ & బి) మైనింగ్ ప్రాజెక్టులు**

అంతర్జాతీయ నీటి ప్రాజెక్టులైన తనక్, శారదా బ్యారేజ్‌లు, జాతీయ ప్రాజెక్టులైన యూరి(జమ్ము & కశ్మీర్), ఆల్మట్టి (కర్ణాటక) ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం, ప్రకాశం బ్యారేజ్‌లు, తెలంగాణలో నాగార్జున సాగర్, శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్, సరళా సాగర్, జూరాల ప్రాజెక్టులు నీటి వనరులకు సంబంధించినవి.

శ్రీశైలం, సీలేరు మొదలగునవి జల విద్యుత్ ప్రాజెక్టులు తైజుమ్, వింద్యాచల్, రామగండం మొదలగు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు, ప్రభుత్వ భవన నిర్మాణాలు, జాతీయ రహదారులు (N.H 44) మొదలగుని ఆర్థిక వ్యయంతో కూడిన ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయి.

భూగర్భ త్రవ్వకాల్లో వివిధ నిర్మాణాలకు కావాల్సిన ముడి సరుకు (రా–మోటీరియల్) కొరకు మైనింగ్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. అవి అనేక ప్రయోజనాలు కలిగి ఉన్నాయి. భారీ ప్రాజెక్టులన్నీ యంత్రాల సహాయంతో నిర్మితమవుతున్నాయి. ఇవన్నీ మానవ మేథో సంపదతో మానవ అభ్యున్నతికి దోహదపడుతున్నాయి.

**3. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రాజెక్టులు**

'ఆరోగ్యశ్రీ' '108 ఎమర్జెన్సీ పథకం' వంటి ప్రాజెక్టులు వేలాది మంది ప్రాణాలు కాపాడాయి. 'మిషన్ భగీరథ', 'మిషన్ కాకతీయ' వంటి త్రాగు, సాగు నీరు పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

విద్యార్థులకు స్కాలర్‌షిప్, సర్వశిక్షా అభియాన్ వంటి పథకాలు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఉపకరించాయి.

'వృక్షో రక్షతి రక్షితః' అన్న విధంగా 'హరితహారం' వంటి పథకాలు మానవాళికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపయోగపడతాయి. 'భూ పంపిణీ పథకం' ద్వారా భూమిలేని నిరుపేదలకు లాభం చేకూరుస్తుంది. 'సమగ్ర కుటుంబ సర్వే' వంటి పైలట్ ప్రాజెక్టు ద్వారా ఒక కోటి తొమ్మిది లక్షల కుటుంబాల ప్రాథమిక సమాచారం తెలుసుకున్నారు.

ఈ పథకాలను ఎప్పుడు, ఎవరు ప్రవేశపెట్టారు? దాని ద్వారా ఎటువంటి ప్రయోజనం కలుగుతుంది? ఎంత మంది లబ్ది పొందగలరు? లాభ నష్టాలేమిటి? మొ॥ విషయాల సేకరణ, విశ్లేషణ క్రమంగా పరిశీలించి, సమర్పించినట్లైతే అది ఒక మోడల్ ప్రాజెక్టు అవుతుంది.

**4. సాహిత్య, సామాజిక అధ్యయన ప్రాజెక్టులు**


'సహితస్య భావం సాహిత్యం' మంచిని చేకూర్చేది సాహిత్యం సాహిత్య అధ్యయనం వల్ల జ్ఞానం పెరిగి సమసమాజనిర్మాణానికి తోడ్పడాలి. మానవ అభివృద్ధి కొరకు ఉపయోగపడాలి.

ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగానో ప్రయోజనం ఉంటుంది. ఒక సాహిత్యాన్ని అధ్యయనం చేసినపుడు దానిపై ఒక ఆలోచన, అవగాహన ఏర్పడి, ఆ క్రమంలో వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వెతికి, ఆ సమాచారాన్ని సమాజం ముందు పెడితే అది ఆసక్తి కలిగిన వారిని ఆలోచింపచేసి ప్రజలు దానికి ప్రతిస్పందిస్తారు. అందువల్ల కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయి.

సాహిత్యంలో ప్రాజెక్టులు వివిధ రూపాల్లో ఉంటాయి. సంస్థలు చేసే ప్రాజెక్టులు (మేజర్ ప్రాజెక్టులు), ఇద్దరు, ముగ్గురు కలిసి చేసే ప్రాజెక్టులు (మైనర్), వ్యక్తిగత (ఏకనాయక) ప్రాజెక్టులు. వీటికి సంబంధించి ప్రక్రియా పరమైన సాహిత్యం, రచయిత పరమైన పరిశీలన, భాషాపరమైన పరిశోధనలు, సామాజిక శాస్త్ర అధ్యయనాలు వివిధ స్థాయిల్లో పరిశీలిస్తారు.

సాహిత్య విషయ, భాసా, సామాజిక విషయాల సేకరణ మొవలగు ప్రాజెక్టుల సమాచారాన్ని క్షేత్ర పర్యటన ద్వారా కూడా సేకరించాలి.

ప్రాజెక్టు కొరకు మొదట ఏ అంశాన్ని ఎంచుకోవాలి? తగిన పరికరాలేమిటి? ఆర్థిక వ్యయం ఎంత? పాటించాల్సిన పద్ధతులేమిటి? అనే విషయాలను దృష్టిలో పెట్టుకుని, ప్రాజెక్టును ప్రారంభించాలి. కృషి, సహనం, పట్టుదల దానికి ఎంతో అవసరం. ప్రాజెక్టు పని డైరెక్టర్ లేదా పర్యవేక్షకుని సలహాలు, సూచనలు పాటిస్తూ చేయాలి.




ప్రాజెక్టులో సాహిత్యం, భాష, వ్యాకరణం, చరిత్ర – సంస్కృతి, సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్య, పారిశుధ్యం మొదలగు మానవ అభివృద్ధిపరమైన అంశాలు ఏవైనా తీసుకోవచ్చు.

డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థుల్లో పరిశోధనాసక్తిని, పరిశీలనా శక్తిని పెంపొందించే ఉద్దేశంతో, డిగ్రీ 6వ సెమిష్టర్‌లో ప్రాజెక్టును చేర్చారు.

విద్యార్థులు తమ అధ్యాపకుని పర్యవేక్షణలో తాము ఎంపిక చేసుకున్న అంశానికి సంబంధించి ఉద్దేశాలను, పరిశోధనా పద్ధతిని ప్రకటించి పరిశోధన సాగిస్తారు. తర్వాత తాము గుర్తించిన విశేషాలను తెలియజేస్తారు. కళాశాల విద్యాశాఖ ఈ ప్రాజెక్టు పద్ధతిని 'జిజ్ఞాస – విదార్థి అధ్యయన పరికల్పన నివేదిక (Jignasa - Student Study Project) పేరుతో 2016 – 17 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు కొరకు నిర్వహించే పోటీల్లో విద్యార్థి బృందం తమ పరిశోధన విశేషాలను, అనుభవాలను PPT ఆధారంగా జడ్జిలకు వివరించడం వల్ల విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు పెంపొందుతాయి. 2017, 18, 2019 సం॥లో బహుమతి సాధించి జిజ్ఞాజ భాషా సాహిత్య, చరిత్ర ప్రాజెక్టులు కూడా ఎన్నో ఉన్నాయి.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. "నూతన జాతీయ విద్యావిధానం' ప్రవేశపెట్టిన ప్రాజెక్టును తెలుపుతూ, పరిచయం చేయండి?**

**జవాబు:**

జాతీయ నూతన విద్యా విధానం పాఠశాల, విశ్వవిద్యాలయ స్థాయిల్లో నూతన సంస్కరణలను ప్రతిపాదించింది. వాటికి విద్యాశాఖలలోని భాగస్వాముల ఆమోదం లభించింది.

పాఠశాల స్థాయిల్లో 6–8 తరగతి విద్యార్థులు చాలా సులభంగా ప్రాజెక్టు కార్యక్రమం రూపంలో మన దేశంలో మాట్లాడే వివిధ బాషల గురించి అవగాహన, మరియు భారతీయ భాషల గూర్చి నేర్చుకుంటారు. అంశాల – కేంద్రీకృత, ప్రాజెక్టు – ఆధారిత క్లబ్‌లు, పాఠశాలల సర్కిళ్ళు (School Complex), పాఠశాల సముదాయాలు జిల్లా మరియు ఆపై స్థాయిల్లో ప్రోత్సహించబడతాయి.

ఉన్నత పాఠశాల విద్యలో విన్నూత్నమైన పాఠ్యప్రణాళికలు సామాజిక సేవ, పర్యావరణ విద్య, విలువ ఆధారిత విద్యా రంగాల్లో క్రెడిట్ ఆధారిత కోర్సులు, ప్రాజెక్టులు ఉంటాయి. పర్యావరణ విద్యలో వాతావరణ మార్పు, కాలుష్యం, వ్యర్థాల నిర్వహణ,

పరిశుభ్రత, జీవ వైవిధ్య పరిరక్షణ, జీవ వనరుల నిర్వాహణ, జీవవైవిధ్యం, అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, స్థిరమైన అభివృద్ధి, జీవనం లాంటి అంశాలు ఉంటాయి.

'జాతీయ విద్యావిధానం 2020 (NEP) ప్రకారం అత్యున్నత విద్యాసంస్థల్లో విద్యార్థి తమ 4 సంవత్సరాల కోర్సులోని ప్రధాన సబ్జెక్టుల అధ్యయనంలో కఠినమైన పరిశోధన ప్రాజెక్టు పూర్తిచేస్తే 'పరిశోధన డిగ్రీ (Ph.D) అవకాశం ఇస్తుంది.

తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి 2019 – 20 విద్యా సంవత్సరం నుండే డిగ్రీ 6వ సెమిష్టరులో ప్రాజెక్టును తప్పనిసరి చేస్తూ, 4 క్రెడిట్లను కేటాయించింది.

**ప్రాజెక్టు – పరిచయం**

ప్రాజెక్టు అన్నది ఆంగ్ల పదం. దీనికి యోజన, నియోజనం, పరియోజన, పథకం అనే అర్థాలు వాడుతున్నారు. పథకం అంటే వ్యూహం, ఎత్తుగడ, ప్రణాళిక అని వివిధ సందర్భాల్లో అర్థం చెప్పవచ్చు.

అధ్యయనం, పరిశోధన, పరికల్పన, నివేదిక అనేవి ప్రాజెక్టులో అంతర్భాగాలు. అంశాన్ని ఎంచుకోవడం, శోధించడం, రూపకల్పన చేయడం, నివేదిక సమర్పించడం వంటివి ప్రాజెక్టులోని అంశాలు.

వివిధ సందర్భాల్లో వివిధ రూపాల్లో ప్రణాళికాబద్ధంగా (Planning) చేసే పనినే ప్రాజెక్టు అంటారు.

జ్ఞానంతో కూడిన పరిశీలనే అధ్యయనం. అధ్యయనం వల్ల కలిగిన ప్రశ్నల నిరూపణనే పరిశోధన. పరిశోధనలోని ఊహ ప్రతిపాదనను ప్రణాళికాబద్ధంగా రూపకల్పన చేసే ప్రక్రియ పరికల్పన. పరికల్పన క్రియారూపం ప్రాజెక్టు.

ఈ ప్రాజెక్టులను ఆయాపనులకు సంబంధించి రూపకల్పన చేస్తారు. నీటిని నిల్వచేసే నిర్మాణ కట్టడాలను 'ప్రాజెక్టు' అంటారు. భవన నిర్మాణ ప్రక్రియ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశిపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను, చలనచిత్ర రంగానికి సంబంధించిన సీరియల్ – సినిమాలు తీయడం. వీటన్నింటినీ కూడా ప్రాజెక్టు చేయడమనే అర్థంలో వాడుతున్నారు.

శాస్త్ర, సాంకేతిక రంగాలో చేసే పరిశోధన, సాహిత్యరంగానికి సంబంధించి రచనా పరిష్కరణలు, పరిశోధనలు మొదలైన అంశాలన్నింటిని ప్రాజెక్టు అనే ప్రయోగిస్తారు. (టి.టి.డి వారు అన్నమయ్య ప్రాజెక్టు పేరిట రచనలు సేకరించి, పరిష్కరించి ముద్రించారు).

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. ప్రాజెక్టులు ఎన్ని రకాలు ? వాటిని వివరించండి?**

**జవాబు:**

ప్రాజెక్టులను 4 రకాలుగా విభజిస్తారు.

1. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రాజెక్టులు
2. నీరు, విద్యుత్, రోడ్లు, భవనాలు (ఆర్ & బి) మైనింగ్ ప్రాజెక్టులు
3. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రాజెక్టులు
4. సాహిత్య, సామాజిక అధ్యయన ప్రాజెక్టులు

ప్రాజెక్టు సూత్రాలను అనుసరించి విభాగాల్లో సూక్ష్మ పరిశీలనతో పనులు చేయాల్సి ఉంటుంది.

**1. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రాజెక్టులు**

భౌతిక (Physics), రసాయన (Chemistry), జీవనశాస్త్ర (Zoology) రంగాల్లో పరమాణువు మొదలకుని అంతరిక్షయానం వరకు, జ్ఞానానికి సంబంధించి ఎన్నో అత్యాధునిక పరిశోధనలు జరుగుతున్నాయి. మానవాభివృద్ధి కోసం జీవ పరిమాణ క్రమంలో జరుగుతున్న పరిశోధనలు ప్రాజెక్టుల రూపంలో వెలువడుతున్నాయి. దీనికి శాస్త్రవేత్తల కృషి ఎంతో ఉంది. ఖగోళ శాస్త్రం (Astrology) లో పరిశోధించే సమయంలో అంతరిక్షం (Space) లోని వ్యోమగాములు (Astronauts) కళ్ళలోంచి వచ్చే నీటి బిందువులు కింద పడవు అని తెలియడంతో అక్కడ అంతరిక్షంలో గురుత్వాకర్షణ శక్తి (Gravition force) లేదని తెలుసుకున్నారు.

U.S.A కనుగొన్న అతిపెద్ద 'హైడ్రోజన్ బాంబు)' నుండి మొదలకొని, నేటి కరోనా నివారణలో భారత కనుగొన్న 'కోవాక్సిన్', 'కోవీషీల్డ్' టీకాల వరకు పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. కొన్ని పైలట్ (పెద్ద) ప్రాజెక్టులు, కొన్ని మినీ(చిన్న) ప్రాజెక్టులు కావచ్చు.

టెలిఫోన్ నుండి సెల్‌ఫోన్ వరకు, ఆర్ప (ARPA) నుండి అంతర్జాలం (Internet) వరకు శాస్త్ర, సాంకేతిక, రంగాల్లో ఎన్నో సరికొత్త పరిశోధనా ప్రాజెక్టులు సాగుతూనే ఉన్నాయి.

1969 ఆగస్టు 15న విక్రం సారాభాయి స్థాపించిన ఇస్రో (ISRO) పరిశోధనా సంస్థ ఆర్యభట్ట మొదలుకొని ఇస్రోభువన్, మార్స్‌మిషన్, చంద్రయాన్, యస్.ఎల్.వి-3 వంటి ప్రయోగాలన్నీ శాస్త్రీయ కోణంలో జరిగే పరిశోధనా ప్రాజెక్టులుగా చెప్పవచ్చు.

**2. నీరు, విద్యుత్, రోడ్లు, భవనాలు (ఆర్ & బి) మైనింగ్ ప్రాజెక్టులు**

అంతర్జాతీయ నీటి ప్రాజెక్టులైన తనక్, శారదా బ్యారేజ్‌లు, జాతీయ ప్రాజెక్టులైన యూరి(జమ్ము & కశ్మీర్), ఆల్మట్టి (కర్ణాటక) ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం, ప్రకాశం బ్యారేజ్‌లు, తెలంగాణలో నాగార్జున సాగర్, శ్రీరామ్ సాగర్, నిజాం సాగర్, సరళా సాగర్, జూరాల ప్రాజెక్టులు నీటి వనరులకు సంబంధించినవి.

శ్రీశైలం, సీలేరు మొదలగునవి జల విద్యుత్ ప్రాజెక్టులు తైజుమ్, వింద్యాచల్, రామగండం మొదలగు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు, ప్రభుత్వ భవన నిర్మాణాలు, జాతీయ రహదారులు (N.H 44) మొదలగుని ఆర్థిక వ్యయంతో కూడిన ప్రాజెక్టులు ఎన్నో ఉన్నాయి.

భూగర్భ త్రవ్వకాల్లో వివిధ నిర్మాణాలకు కావాల్సిన ముడి సరుకు (రా-మోటీరియల్) కొరకు మైనింగ్ ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. అవి అనేక ప్రయోజనాలు కలిగి ఉన్నాయి. భారీ ప్రాజెక్టులన్నీ యంత్రాల సహాయంతో నిర్మితమవుతున్నాయి. ఇవన్నీ మానవ మేథో సంపదతో మానవ అభ్యున్నతికి దోహదపడుతున్నాయి.

**3. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రాజెక్టులు**

'ఆరోగ్యశ్రీ' '108 ఎమర్జెన్సీ పథకం' వంటి ప్రాజెక్టులు వేలాది మంది ప్రాణాలు కాపాడాయి. 'మిషన్ భగీరథ', 'మిషన్ కాకతీయ' వంటి త్రాగు, సాగు నీరు పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయి.

విద్యార్థులకు స్కాలర్‌షిప్, సర్వశిక్షా అభియాన్ వంటి పథకాలు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఉపకరించాయి.

'వృక్షో రక్షతి రక్షితః' అన్న విధంగా 'హరితహారం' వంటి పథకాలు మానవాళికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపయోగపడతాయి. 'భూ పంపిణీ పథకం' ద్వారా భూమిలేని నిరుపేదలకు లాభం చేకూరుస్తుంది. 'సమగ్ర కుటుంబ సర్వే' వంటి పైలట్

ప్రాజెక్టు ద్వారా ఒక కోటి తొమ్మిది లక్షల కుటుంబాల ప్రాథమిక సమాచారం తెలుసుకున్నారు.

ఈ పథకాలను ఎప్పుడు, ఎవరు ప్రవేశపెట్టారు? దాని ద్వారా ఎటువంటి ప్రయోజనం కలుగుతుంది? ఎంత మంది లబ్ది పొందగలరు? లాభ నష్టాలేమిటి? మొ॥ విషయాల సేకరణ, విశ్లేషణ క్రమంగా పరిశీలించి, సమర్పించినట్లైతే అది ఒక మోడల్ ప్రాజెక్టు అవుతుంది.

**4. సాహిత్య, సామాజిక అధ్యయన ప్రాజెక్టులు**


'సహితస్య భావం సాహిత్యం' మంచిని చేకూర్చేది సాహిత్యం సాహిత్య అధ్యయనం వల్ల జ్ఞానం పెరిగి సమసమాజనిర్మాణానికి తోడ్పడాలి. మానవ అభివృద్ధి కొరకు ఉపయోగపడాలి.

ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగానో ప్రయోజనం ఉంటుంది. ఒక సాహిత్యాన్ని అధ్యయనం చేసినపుడు దానిపై ఒక ఆలోచన, అవగాహన ఏర్పడి, ఆ క్రమంలో వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వెతికి, ఆ సమాచారాన్ని సమాజం ముందు పెడితే అది ఆసక్తి కలిగిన వారిని ఆలోచింపచేసి ప్రజలు దానికి ప్రతిస్పందిస్తారు. అందువల్ల కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయి.

సాహిత్యంలో ప్రాజెక్టులు వివిధ రూపాల్లో ఉంటాయి. సంస్థలు చేసే ప్రాజెక్టులు (మేజర్ ప్రాజెక్టులు), ఇద్దరు, ముగ్గురు కలిసి చేసే ప్రాజెక్టులు (మైనర్), వ్యక్తిగత (ఏకనాయక) ప్రాజెక్టులు. వీటికి సంబంధించి ప్రక్రియా పరమైన సాహిత్యం, రచయిత పరమైన పరిశీలన, భాషాపరమైన పరిశోధనలు, సామాజిక శాస్త్ర అధ్యయనాలు వివిధ స్థాయిల్లో పరిశీలిస్తారు.

సాహిత్య విషయ, భాసా, సామాజిక విషయాల సేకరణ మొవలగు ప్రాజెక్టుల సమాచారాన్ని క్షేత్ర పర్యటన ద్వారా కూడా సేకరించాలి.

ప్రాజెక్టు కొరకు మొదట ఏ అంశాన్ని ఎంచుకోవాలి? తగిన పరికరాలేమిటి? ఆర్థిక వ్యయం ఎంత? పాటించాల్సిన పద్ధతులేమిటి? అనే విషయాలను దృష్టిలో పెట్టుకుని, ప్రాజెక్టును ప్రారంభించాలి. కృషి, సహనం, పట్టుదల దానికి ఎంతో అవసరం. ప్రాజెక్టు పని డైరెక్టర్ లేదా పర్యవేక్షకుని సలహాలు, సూచనలు పాటిస్తూ చేయాలి.



ప్రాజెక్టులో సాహిత్యం, భాష, వ్యాకరణం, చరిత్ర – సంస్కృతి, సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్య, పారిశుధ్యం మొదలగు మానవ అభివృద్ధిపరమైన అంశాలు ఏవైనా తీసుకోవచ్చు.

డిగ్రీ కళాశాల స్థాయిలో విద్యార్థుల్లో పరిశోధనాసక్తిని, పరిశీలనా శక్తిని పెంపొందించే ఉద్దేశంతో, డిగ్రీ 6వ సెమిష్టర్‌లో ప్రాజెక్టును చేర్చారు.

విద్యార్థులు తమ అధ్యాపకుని పర్యవేక్షణలో తాము ఎంపిక చేసుకున్న అంశానికి సంబంధించి ఉద్దేశాలను, పరిశోధనా పద్ధతిని ప్రకటించి పరిశోధన సాగిస్తారు. తర్వాత తాము గుర్తించిన విశేషాలను తెలియజేస్తారు. కళాశాల విద్యాశాఖ ఈ ప్రాజెక్టు పద్ధతిని 'జిజ్ఞాస – విదార్థి అధ్యయన పరికల్పన నివేదిక (Jignasa - Student Study Project) పేరుతో 2016 – 17 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు కొరకు నిర్వహించే పోటీల్లో విద్యార్థి బృందం తమ పరిశోధన విశేషాలను, అనుభవాలను PPT ఆధారంగా జడ్జిలకు వివరించడం వల్ల విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ సామర్థ్యాలు పెంపొందుతాయి. 2017, 18, 2019 సం॥లో బహుమతి సాధించి జిజ్ఞాజ భాషా సాహిత్య, చరిత్ర ప్రాజెక్టులు కూడా ఎన్నో ఉన్నాయి.

## 12. అధ్యయనం

అధ్యయంను ఆంగ్లంలో 'Study' అంటారు. మానవుడు తాను జీవించే సంఘాన్ని కొత్తదారుల్లో నడపాలనుకున్నప్పుడు కొన్ని సమస్యలు ఎదురైతే, ఆ సమస్యలను అధికమించడానికి విద్య అవసరం. ఆ విద్య ద్వారా జ్ఞానం పొంది ఎన్నో విషయాలను విశ్లేషించడం. అభివృద్ధి చేయడంలో ఉపయోగించే పద్ధతిని 'అధ్యయన పద్ధతి' అంటారు.

జ్ఞానాన్ని విస్తరించడానికి, వాస్తవికతను తెలియజేయడానికి అధ్యయనం అవసరం. మానవ మేధోసామర్థ్యాలను పెంచి, ప్రజల ప్రయత్నానికి జ్ఞానాన్ని చేర్చి, విశ్లేషించి, అభివృద్ధిచేసి వ్యక్తిగత నైపుణ్యాలతో, సామర్థ్యాలతో అనేక రంగాల్లో మానవులు అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది.

అధ్యయనం పరిశోధకుడికి, విద్యార్థికి వెతకటం, పరిశీలించడం అనే సంబంధాన్ని కలిగి ఉంటుంది.

మానవుడు విద్యాభ్యాసం ప్రారంభించి జ్ఞానసంపన్నుడిగా మారుతూ, విశ్వవిద్యాలయాల్లో జరిగే సమాజ అభివృద్ధిలో భాగం అవుతూ, నూతన ఆవిష్కరణలు చేస్తూ, ఎన్నో అద్భుతాలు సాధిస్తున్నాడు. సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక శ్రేయస్సు కోరుతూ, భాష, సాహిత్యం, శాస్త్రసాంకేతిక, ఆర్థిక రాజకీయ, సామాజిక రంగాలను అధ్యయనం చేస్తూ లోకహితం కొరకు పాటుపడుతున్నాడు.

విశ్లేషకుడు, విమర్శకుడు లేదా పరిశోధకుడు సాహిత్యాన్ని అధ్యయనం చేసేటప్పుడు కాలానుసరణ, చారిత్రక, తులనాత్మక పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. అందుకు శాసనాలు, కావ్యావతారికలు, ఆశ్వాసాంత గద్యాలు, లక్షణ గ్రంథాలు, సంకలన గ్రంథాలు చరిత్ర, జన సామాన్యంలోని గల విషయాలను పరిశీలించాలి. ఒక ప్రాజెక్టును చేయాలనుకున్నప్పుడు దాని పూర్వాపరాలను అధ్యయనం చేసి, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాన్ని ఎంచుకుని, సాధ్యా సాధ్యాలు పరిశీలించాలి. విజ్ఞుల సలహాలను తీసుకుని, దానికి కావాల్సిన ఆర్థిక వనరులు, పనిదినాలు, ప్రణాళిక, ఉపయోగ పద్ధతులు, నిర్విరామ కృషి వంటి విషయాలపై అధ్యయనం చేయాలి.

పైలట్ ప్రాజెక్టు అయితే పరిశీలకులంతా గ్రూపులుగా ఏర్పడి పనికి సంబంధించిన విషయాన్ని సేకరించి, ప్రశ్నలను రూపొందించుకుని వాటికి సమాధానాలను రాబట్టాలి. విషయవిశ్లేషణ చేసి పర్యవేక్షకుల సలహాతో రిపోర్టును తయారు చేసే విధంగా ప్రాజెక్టు అధ్యయనం సాగించాలి.

విద్యా సంస్థల్లో పరిశోధకులను సిద్ధంచేసి, వారి పరిశోధన కృషి సమాజానికి ఉపయోగపడే విధంగా చేయాలి. నేడు వివిధ విజ్ఞాన రంగాలు "అధ్యయనం పరిశోధన" తో దేశ భవితను గొప్ప స్థానంలో నిలపడానికి ఆర్థిక వనరులను సమకూర్చుకుంటున్నాయి.

విద్యా సంస్థలు విద్యార్థి – పరిశోధకులకు అధ్యయనం, పరిశోధన అనే రంగాల్లో స్వతంత్రంగా పరిశీలన చేయడానికి తగిన అవకాశాలు కల్పిస్తూ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభ్యుదయ భావాలతో జాతి ఉన్నతిని సాధిస్తున్నవి. వివిధ రంగాల్లో ఎంత అభ్యున్నతి కలిగిందో తెల్సుకోవడానికి అధ్యయనం ఒక కొలమానంగా ఉపయోగపడుతుంది.

ఒక అంశంపై అధ్యయనం చేయాలంటే ప్రేరణ కావాలి. ఆ అంశం వారి ఇష్టానికి అనుగుణంగా ఉంటే దానిపై అధ్యయనం కొనసాగించి. అడ్డంకులను అధిగమించి అద్భుత సృష్టి జరగాలన్న ప్రేరణ ముఖ్యంగా ఉంటుంది. దానికి అవసరమైన సమయాన్ని, రోజులను కేటాయించి పట్టుదలతో, వ్యూహాలను అనుసరిస్తూ అధ్యయనం జరపాలి.

1. విషయాన్ని వివరణాత్మకంగా అర్థం చేసుకోవాలి.

2. పఠనం తర్వాత అతిముఖ్యమైన సమాచారాన్ని ప్రాధాన్యతా క్రమంలో సూచించుకోవాలి.

3. అధ్యయనపరుడి ఆలోచన ద్వారా బహిర్గతమయ్యే విషయాలు విధిగా గుర్తించాలి.

4. అధ్యయన మార్గంలో సాంకేతిక అవగాహన, అంశం పునర్విమర్శల విషయాలపై దృష్టి ఉంచుకోవాలి.

5. అధ్యయనం అనేది విద్యా, వైద్య, సామాజిక, ఆర్థిక, మానసిక, అంశాల అభివృద్ధికి ఉపయోగించే పరిశోధన ప్రక్రియగా గుర్తుంచుకోవాలి.

6. అధ్యయనం ద్వారా సమస్య తొలగి సమాజానికి ఉపయోగపడే విధంగా పరికల్పనకు బీజం పడాలి. నూతనదార్లను తెలియపరచాలి.

అధ్యయనం మొక్కలు, జంతువులు, బ్యాక్టీరియాలు, పరిశ్రమలు, ప్రజల జీవన విధానం, సంస్కృతి, ఉద్యమాలు, విద్యా వైద్యారంగాలు, వ్యవసాయం, శాస్త్ర-సాంకేతిక మొదలైన రంగాలపై ప్రాజెక్టు చేయవచ్చు.

**సంగ్రహ అధ్యయన నివేధిక**

'జిజ్ఞాస'లో తమ ప్రాజెక్టు అధ్యయన సమర్పణకు గాను ఆసక్తి గల విద్యార్థులు పర్యవేక్షకులతో మాట్లాడి తర్వాత 'భాషాను కరణం' అనే అంశాన్ని ఎంపిక చేసుకున్నారు.

అధ్యయనానికి చర్చల అనంతరం వారు భాష అంతరించుట, క్రమంగా కనుమరుగు కావటం, పదాలు వాడుకలోంచి తొలగిపోతుండటం మొదలైన వాటిని సూచించేందుకు 'భాషా మరణం' అనే పేరును ఖాయం చేసుకున్నారు. బృంద సభ్యుల్లో అందరికి శీర్షిక నచ్చక, ఏదో కొత్తగా, అందరి దృష్టి ఆకర్షిస్తుందని అందరూ అంగీకరించారు. పర్యవేక్షకులు వారికి పదసేకరణ ఎలా చేయాలో తెలిపారు. వారి అధ్యయన ప్రణాళిక ఈ విధంగా ఉంది.

**1. పర్యవేక్షకుని మాట**

భాష అంతరించిపోతున్న దశను ఈ ప్రాజెక్టుతో కొద్దిగానైనా వారికి అవగాహనకు తెస్తే భాష పట్ల ఒక దృక్పథాన్ని ఏర్పరుచుకుని తాము మాట్లాడే భాష, తను పూర్వీకులు మాట్లాడిన భాష గూర్చి ఆలోచన చేసి, భాషను బాగా నేర్చుకోవచ్చునే పట్టుదల విద్యార్థుల్లో పెరుగుతుంది. చాలా కారణాల వల్ల మాతృభాషలు వాటి ప్రత్యేక అస్తిత్వాన్ని, విశేషాలను కోల్పోతున్నాయి.

**2. భాషా మరణం**

i) పరిచయం

ii) ప్రాజెక్టు లక్ష్యం

iii) ప్రాజెక్టు ప్రయోజనం

iv) ప్రాజెక్టు పరిమితి

v) ప్రాజెక్టు పరిధి

**3.** పూర్వ అధ్యయనాలు - ప్రయత్నాలు

**4.** పదసేకరణ జరిగిన తీరు - అధ్యయనం

**5.** బృంద సభ్యులు సేకరించిన పదాలు

**6.** పదసేకరణ అనుభవాలు – అవగాహన

**7.** సేకరించిన పదాల విశ్లేషణ – ప్రతిపాదన

**8.** ప్రాజెక్టు అధ్యయనం – సిఫారసులు

మొత్తం 50 పేజీల్లోపే ఈ ప్రాజెక్టు అధ్యయనం ఉండటం విశేషం. పర్యవేక్షకుని మాట తర్వాత 'భాషా మరణం అనే అధ్యయన అంశం పరిచయం చేశారు.

**పరిచయం**

భాష అంతరించడం, కనుమరుగు కావడం, వాడుక నుండి క్రమంగా తొలగిపోవడం అనే అర్థాన్ని సూచించడానికి మా ప్రాజెక్టుకు 'భాషా మరణం' అనే పేరు పెట్టాం అంటూ విద్యార్థులు వివరించారు. భాషను కాపాడుకోవడం, భాష పట్ల ఇష్టం, భాషను గౌరవించటం మొదలైనవి తమ కోరికగా చెప్పారు.

**ప్రాజెక్టు లక్ష్యం**

1. వాడుకలోంచి పదాలు తొలగిపోవటం గురించి తెల్సుకోవాలి.
2. పదాలు అంతరించడానికి గల కారణాలను గుర్తించడం.
3. పదాలు వాడుకలోంచి అంతరించడం వల్ల ఒకనాటి సంస్కృతి ఎట్లా కనుమరుగవుతుందో తెల్సుకోవడం.
4. సంస్కృతికి, భాషను మనుషుల జీవన విధానాలకు, విలువలకు ఉన్న సంబంధాలను తెల్సుకోవడం.

**ప్రాజెక్టు ప్రయోజనం**

1. భాష అంతరించటం వల్ల ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు కావాల్సిన చైతన్యం, అవగాహనల పెంపుదల.
2. భాష పరిరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు మొదలైనవి అవగాహన.
3. భాష అంతరించడాన్ని ఆపేందుకు వ్యక్తులు, సంస్థలు సాగించాల్సిన కృషిని గుర్తించటం.
4. అంతరించే పదాల గుర్తింపు, వాటిని వాడుతూ రచనలు చేయటం.
5. సేకరించిన పదాలతో అకారాది క్రమ నిఘంటువు నిర్మాణం లక్ష్య ప్రయోజనాలను చూస్తే పెద్ద తేడాలు లేకపోయినా లక్ష్యం భాష అంతరించకుండా కాపాడుకోవడం అనే చైతన్యం కల్గించడం అనే ప్రయోజనం ఉంటుంది.

**ప్రాజెక్టు పరిమితి**

కాల పరిమితి, వనరుల పరిమితి, జ్ఞాన సామర్థ్య పరిమితులు గుర్తించారు.

**ప్రాజెక్టు పరిధి**

విద్యార్థులు పరిమితులకు లోబడి తమ గ్రామ పరిసరాల్లోని ప్రజలు వాడుతున్న భాషలో అరుదుగా ఉపయోగిస్తున్న పదాలను సేకరించారు.

**పూర్వ అధ్యయన ప్రయత్నాలు**

విద్యార్థులు నిత్యజీవిత అవసరాలకు వాడే వస్తువుల స్థానంలో కొత్తవి ఏమేమి వచ్చాయో గుర్తించి ఆ కొత్త వస్తువుల స్థానంలో వాడిన పాత వస్తువుల గూర్చి తమ గ్రామం, తమ చుట్టు ప్రక్కల ఇళ్ళు, ప్రజల నుంచి సేకరించారు. దీనిలో వారు గుర్తించిన అంశం "భాషలో పదాలను ఏ ఒక్కరో పనిగట్టుకుని సృష్టించరు. భాషా సృష్టిలో మొత్తం సమూహం పాత్ర ఉంటుంది. ఈ విధంగా ఆలోచించినప్పుడు మా ఇళ్ళు, వాకిళ్ళు, మా పరిసరాలే మాకు పదకోశాలుగా కనిపించాయి. మా కంటే పెద్దవాళ్ళు అధ్యయనంలో కీలకాంశం" అని చెప్పారు.

విద్యార్థులు సేకరించిన పదాలు 15 రకాలుగా వర్గీకరించారు. గృహ నిర్మాణం, వ్యవసాయం, పాడిపంటలు మొ॥నవి.

5 గురు సభ్యులు మొత్తం 600పైగా వాడుకలోంచి క్రమంగా మాయమైన పదాలను సేకరించారు. వీటిలో వివిధ వృత్తులకు సంబంధించిన పదాలు కూడా ఉన్నాయి.

**పదసేకరణ అనుభవాలు**

ఈ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు తమకు కలిగిన అనుభవాలు వివరించారు. ఒక విధంగా ఇది ప్రతిఫలనాత్మకఅనుభవమని, తమకు ఏయే కష్టనష్టాలు, మేలు కీడు జరిగాయో వివరించారు. ఈ క్రమంలో వారు భాషకు – సంస్కృతికి మధ్య ఉండే సంబంధాన్ని గ్రహించారు.

"భాషలానే మనిషి పుట్టడం, మరణించడం అనేవి సహజం మనిషి ఎలాగైతే మరణిస్తాడో భాష కూడా మరణిస్తుందని నాకు ఈ ప్రాజెక్టు ద్వారా అర్థమైంది" అని ఒక విద్యార్థి అన్నాడు.

**సేకరించిన పదాల విశ్లేషణ – ప్రతిపాదన**

ఈ ప్రాజెక్టులో ఏఏ పదాలు అంతరించాయో, ఏవి కనుమరుగు అవడానికి దగ్గరగా ఉన్నాయో విద్యార్థులు గుర్తించి విశ్లేషించారు.

"గుమ్మి, గాదె" లాంటి పదాలు ఇప్పుడు వినిపించవు వ్యవసాయం ఆకాలంలో బాగా చేసేప్పుడు ఇంటి ముందు, లోపల ధాన్యం నిల్వ ఉంచడానికి ఉపయోగించేవారు. గుమ్మిలో వడ్లు, జొన్నలు ఉంచేవారు. ఈనాడు పంటచేలల్లోనే ధాన్యం అమ్ముతున్నారు. ధాన్యం రూపం నుండి ధన రూపంలోనికి వ్యవస్థ మారడం చేత ఈ పదాలు కనుమరంగు అయ్యాయి" అని "వ్యయసాయం బాగా సాగుతున్న రోజుల్లో వ్యవసాయం కోసం పశు సంపద అవసరమై వాటిని వ్యవసాయ పనులకు ఉపయోగించేవారు. తలుగు, పలుపు, గుంజు కొట్టం, కట్టు గొయ్య, కుడితి, గాబు వంటి పదాలు ఈనాటి భాషలో కనిపించవు అని విద్యార్థులు విశ్లేషించారు.

**ప్రాజెక్టు అధ్యయనం – సిపారసులు**

అధ్యయనం ఎంత ముఖ్యమో సిఫారసులు కూడా అంతే ప్రధానమైంది. ఈ బృందం (విద్యార్థులు) చక్కని సిపారసులు కూడా అంతే ప్రధానమైంది. ఈ బృందం (విద్యార్థులు) చక్కని సిఫారసులు చేసింది.

- తాము రూపొందించిన పదకోశాలు, నిఘంటువుల్లోని పదాలను ఉపయోగింపజేస్తూ విద్యార్థుల చేత సృజనాత్మక రచనలు చేయించాలి.

- భాషా వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా సాంస్కృతిక వైవిధ్యాన్ని తద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుతామని తెలియచెప్పాలి.
- ప్రతి కళాశాల తన విద్యార్థుల చేత పదసేకరణ జరిపించి కళాశాల గ్రంథాలయంలో సేకరించిన పదాలను గ్రంధరూపంలో నిక్షిప్తం చేయాలి.

ఈ విధంగా ఎన్నో విలువైన సిఫారసులు ప్రాజెక్టు అధ్యయనాల ద్వారా చేయవచ్చు. భావి పరిశోధనలకు ఈ స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులు ప్రవేశద్వారాలు. అధ్యయనం ఒక సంస్కృతిగా వృద్ధిపొంది జ్ఞాన తెలంగాణ ఆవిష్కృతం కావాలి.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. 'అధ్యయనం' ను తెలిపి, ఏ విధంగా అధ్యయనం చేయాలో వివరించండి?**

**జవాబు:**

అధ్యయంను ఆంగ్లంలో 'Study' అంటారు. మానవుడు తాను జీవించే సంఘాన్ని కొత్తదారుల్లో నడపాలనుకున్నప్పుడు కొన్ని సమస్యలు ఎదురైతే, ఆ సమస్యలను అధికమించడానికి విద్య అవసరం. ఆ విద్య ద్వారా జ్ఞానం పొంది ఎన్నో విషయాలను విశ్లేషించడం. అభివృద్ధి చేయడంలో ఉపయోగించే పద్ధతిని 'అధ్యయన పద్ధతి' అంటారు.

జ్ఞానాన్ని విస్తరించడానికి, వాస్తవికతను తెలియజేయడానికి అధ్యయనం అవసరం. మానవ మేధోసామర్థ్యాలను పెంచి, ప్రజల ప్రయత్నానికి జ్ఞానాన్ని చేర్చి, విశ్లేషించి, అభివృద్ధిచేసి వ్యక్తిగత నైపుణ్యాలతో, సామర్థ్యాలతో అనేక రంగాల్లో మానవులు అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది.

అధ్యయనం పరిశోధకుడికి, విద్యార్థికి వెతకటం, పరిశీలించడం అనే సంబంధాన్ని కలిగి ఉంటుంది.

మానవుడు విద్యాభ్యాసం ప్రారంభించి జ్ఞానసంపన్నుడిగా మారుతూ, విశ్వవిద్యాలయాల్లో జరిగే సమాజ అభివృద్ధిలో భాగం అవుతూ, నూతన ఆవిష్కరణలు చేస్తూ, ఎన్నో అద్భుతాలు సాధిస్తున్నాడు. సమాజంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక శ్రేయస్సు కోరుతూ, భాష, సాహిత్యం, శాస్త్రసాంకేతిక, ఆర్థిక రాజకీయ, సామాజిక రంగాలను అధ్యయనం చేస్తూ లోకహితం కొరకు పాటుపడుతున్నాడు.

విశ్లేషకుడు, విమర్శకుడు లేదా పరిశోధకుడు సాహిత్యాన్ని అధ్యయనం చేసేటప్పుడు కాలానుసరణ, చారిత్రక, తులనాత్మక పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. అందుకు శాసనాలు, కావ్యావతారికలు, ఆశ్వాసాంత గద్యాలు, లక్షణ గ్రంథాలు, సంకలన గ్రంథాలు చరిత్ర, జన సామాన్యంలోని గల విషయాలను పరిశీలించాలి. ఒక ప్రాజెక్టును చేయాలనుకున్నప్పుడు దాని పూర్వాపరాలను అధ్యయనం చేసి, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అంశాన్ని ఎంచుకుని, సాధ్యా సాధ్యాలు పరిశీలించాలి. విజ్ఞుల సలహాలను తీసుకుని, దానికి కావాల్సిన ఆర్థిక వనరులు, పనిదినాలు, ప్రణాళిక, ఉపయోగ పద్ధతులు, నిర్విరామ కృషి వంటి విషయాలపై అధ్యయనం చేయాలి.

పైలట్ ప్రాజెక్టు అయితే పరిశీలకులంతా గ్రూపులుగా ఏర్పడి పనికి సంబంధించిన విషయాన్ని సేకరించి, ప్రశ్నలను రూపొందించుకుని వాటికి సమాధానాలను రాబట్టాలి. విషయవిశ్లేషణ చేసి పర్యవేక్షకుల సలహాతో రిపోర్టును తయారు చేసే విధంగా ప్రాజెక్టు అధ్యయనం సాగించాలి.

విద్యా సంస్థల్లో పరిశోధకులను సిద్ధంచేసి, వారి పరిశోధన కృషి సమాజానికి ఉపయోగపడే విధంగా చేయాలి. నేడు వివిధ విజ్ఞాన రంగాలు "అధ్యయనం పరిశోధన" తో దేశ భవితను గొప్ప స్థానంలో నిలపడానికి ఆర్థిక వనరులను సమకూర్చుకుంటున్నాయి.

విద్యా సంస్థలు విద్యార్థి – పరిశోధకులకు అధ్యయనం, పరిశోధన అనే రంగాల్లో స్వతంత్రంగా పరిశీలన చేయడానికి తగిన అవకాశాలు కల్పిస్తూ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అభ్యుదయ భావాలతో జాతి ఉన్నతిని సాధిస్తున్నవి. వివిధ రంగాల్లో ఎంత అభ్యున్నతి కలిగిందో తెల్సుకోవడానికి అధ్యయనం ఒక కొలమానంగా ఉపయోగపడుతుంది.

ఒక అంశంపై అధ్యయనం చేయాలంటే ప్రేరణ కావాలి. ఆ అంశం వారి ఇష్టానికి అనుగుణంగా ఉంటే దానిపై అధ్యయనం కొనసాగించి. అడ్డంకులను అధిగమించి అద్భుత సృష్టి జరగాలన్న ప్రేరణ ముఖ్యంగా ఉంటుంది. దానికి అవసరమైన సమయాన్ని, రోజులను కేటాయించి పట్టుదలతో, వ్యూహాలను అనుసరిస్తూ అధ్యయనం జరపాలి.

1. విషయాన్ని వివరణాత్మకంగా అర్థం చేసుకోవాలి.
2. పఠనం తర్వాత అతిముఖ్యమైన సమాచారాన్ని ప్రాధాన్యతా క్రమంలో సూచించుకోవాలి.
3. అధ్యయనపరుడి ఆలోచన ద్వారా బహిర్గతమయ్యే విషయాలు విధిగా గుర్తించాలి.
4. అధ్యయన మార్గంలో సాంకేతిక అవగాహన, అంశం పునర్విమర్శల విషయాలపై దృష్టి ఉంచుకోవాలి.
5. అధ్యయనం అనేది విద్యా, వైద్య, సామాజిక, ఆర్థిక, మానసిక, అంశాల అభివృద్ధికి ఉపయోగించే పరిశోధన ప్రక్రియగా గుర్తుంచుకోవాలి.
6. అధ్యయనం ద్వారా సమస్య తొలగి సమాజానికి ఉపయోగపడే విధంగా పరికల్పనకు బీజం పడాలి. నూతనదార్లను తెలియపరచాలి.

అధ్యయనం మొక్కలు, జంతువులు, బ్యాక్టీరియాలు, పరిశ్రములు, ప్రజల జీవన విధానం, సంస్కృతి, ఉద్యమాలు, విద్యా వైద్యారంగాలు, వ్యవసాయం, శాస్త్ర–సాంకేతిక మొదలైన రంగాలపై ప్రాజెక్టు చేయవచ్చు.

**2. 'జిజ్ఞాస'లో భాగంగా " సంగ్రహ అధ్యయన నివేదిక " ను సమర్పించండి?**

**జవాబు:**

'జిజ్ఞాస'లో తమ ప్రాజెక్టు అధ్యయన సమర్పణకు గాను ఆసక్తి గల విద్యార్థులు పర్యవేక్షకులతో మాట్లాడి తర్వాత 'భాషాను కరణం' అనే అంశాన్ని ఎంపిక చేసుకున్నారు.

అధ్యయనానికి చర్చల అనంతరం వారు భాష అంతరించుట, క్రమంగా కనుమరుగు కావటం, పదాలు వాడుకలోంచి తొలగిపోతుండటం మొదలైన వాటిని సూచించేందుకు 'భాషా మరణం' అనే పేరును ఖాయం చేసుకున్నారు. బృంద సభ్యుల్లో అందరికి శీర్షిక నచ్చక, ఏదో కొత్తగా, అందరి దృష్టి ఆకర్షిస్తుందని అందరూ అంగీకరించారు. పర్యవేక్షకులు వారికి పదసేకరణ ఎలా చేయాలో తెలిపారు. వారి అధ్యయన ప్రణాళిక ఈ విధంగా ఉంది.

**1. పర్యవేక్షకుని మాట**

భాష అంతరించిపోతున్న దశను ఈ ప్రాజెక్టుతో కొద్దిగానైనా వారికి అవగాహనకు తెస్తే భాష పట్ల ఒక దృక్పథాన్ని ఏర్పరుచుకుని తాము మాట్లాడే భాష, తను పూర్వీకులు మాట్లాడిన భాష గూర్చి ఆలోచన చేసి, భాషను బాగా నేర్చుకోవచ్చునే పట్టుదల విద్యార్థుల్లో పెరుగుతుంది. చాలా కారణాల వల్ల మాతృభాషలు వాటి ప్రత్యేక అస్తిత్వాన్ని, విశేషాలను కోల్పోతున్నాయి.

**2. భాషా మరణం**

i) పరిచయం

ii) ప్రాజెక్టు లక్ష్యం

iii) ప్రాజెక్టు ప్రయోజనం

iv) ప్రాజెక్టు పరిమితి

v) ప్రాజెక్టు పరిధి

**3.** పూర్వ అధ్యయనాలు – ప్రయత్నాలు

**4.** పదసేకరణ జరిగిన తీరు – అధ్యయనం

**5.** బృంద సభ్యులు సేకరించిన పదాలు

**6.** పదసేకరణ అనుభవాలు – అవగాహన

**7.** సేకరించిన పదాల విశ్లేషణ – ప్రతిపాదన

**8.** ప్రాజెక్టు అధ్యయనం – సిఫారసులు

మొత్తం 50 పేజీల్లోపే ఈ ప్రాజెక్టు అధ్యయనం ఉండటం విశేషం. పర్యవేక్షకుని మాట తర్వాత 'భాషా మరణం అనే అధ్యయన అంశం పరిచయం చేశారు.

**పరిచయం**

భాష అంతరించడం, కనుమరుగు కావడం, వాడుక నుండి క్రమంగా తొలగిపోవడం అనే అర్థాన్ని సూచించడానికి మా ప్రాజెక్టుకు 'భాషా మరణం' అనే పేరు పెట్టాం అంటూ విద్యార్థులు వివరించారు. భాషను కాపాడుకోవడం, భాష పట్ల ఇష్టం, భాషను గౌరవించటం మొదలైనవి తమ కోరికగా చెప్పారు.

**ప్రాజెక్టు లక్ష్యం**

1. వాడుకలోంచి పదాలు తొలగిపోవటం గురించి తెల్సుకోవాలి.
2. పదాలు అంతరించడానికి గల కారణాలను గుర్తించడం.
3. పదాలు వాడుకలోంచి అంతరించడం వల్ల ఒకనాటి సంస్కృతి ఎట్లా కనుమరుగవుతుందో తెల్సుకోవడం.
4. సంస్కృతికి, భాషను మనుషుల జీవన విధానాలకు, విలువలకు ఉన్న సంబంధాలను తెల్సుకోవడం.

**ప్రాజెక్టు ప్రయోజనం**

1. భాష అంతరించటం వల్ల ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు కావాల్సిన చైతన్యం, అవగాహనల పెంపుదల.
2. భాష పరిరక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు మొదలైనవి అవగాహన.
3. భాష అంతరించడాన్ని ఆపేందుకు వ్యక్తులు, సంస్థలు సాగించాల్సిన కృషిని గుర్తించటం.
4. అంతరించే పదాల గుర్తింపు, వాటిని వాడుతూ రచనలు చేయటం.
5. సేకరించిన పదాలతో అకారాది క్రమ నిఘంటువు నిర్మాణం లక్ష్య ప్రయోజనాలను చూస్తే పెద్ద తేడాలు లేకపోయినా లక్ష్యం భాష అంతరించకుండా కాపాడుకోవడం అనే చైతన్యం కల్గించడం అనే ప్రయోజనం ఉంటుంది.

**ప్రాజెక్టు పరిమితి**

కాల పరిమితి, వనరుల పరిమితి, జ్ఞాన సామర్థ్య పరిమితులు గుర్తించారు.

**ప్రాజెక్టు పరిధి**

విద్యార్థులు పరిమితులకు లోబడి తమ గ్రామ పరిసరాల్లోని ప్రజలు వాడుతున్న భాషలో అరుదుగా ఉపయోగిస్తున్న పదాలను సేకరించారు.

**పూర్వ అధ్యయన ప్రయత్నాలు**

విద్యార్థులు నిత్యజీవిత అవసరాలకు వాడే వస్తువుల స్థానంలో కొత్తవి ఏమేమి వచ్చాయో గుర్తించి ఆ కొత్త వస్తువుల స్థానంలో వాడిన పాత వస్తువుల గూర్చి తమ గ్రామం, తమ చుట్టు ప్రక్కల ఇళ్ళు, ప్రజల నుంచి సేకరించారు. దీనిలో వారు గుర్తించిన అంశం "భాషలో పదాలను ఏ ఒక్కరో పనిగట్టుకుని సృష్టించరు. భాషా సృష్టిలో మొత్తం సమూహం పాత్ర ఉంటుంది. ఈ విధంగా ఆలోచించినప్పుడు మా ఇళ్ళు, వాకిళ్ళు, మా పరిసరాలే మాకు పదకోశాలుగా కనిపించాయి. మా కంటే పెద్దవాళ్ళు అధ్యయనంలో కీలకాంశం" అని చెప్పారు.

విద్యార్థులు సేకరించిన పదాలు 15 రకాలుగా వర్గీకరించారు. గృహ నిర్మాణం, వ్యవసాయం, పాడిపంటలు మొ॥నవి.

5 గురు సభ్యులు మొత్తం 600పైగా వాడుకలోంచి క్రమంగా మాయమైన పదాలను సేకరించారు. వీటిలో వివిధ వృత్తులకు సంబంధించిన పదాలు కూడా ఉన్నాయి.

**పదసేకరణ అనుభవాలు**

ఈ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు తమకు కలిగిన ఆనుభవాలు వివరించారు. ఒక విధంగా ఇది ప్రతిఫలనాత్మకానుభవమని, తమకు ఏయే కష్టనష్టాలు, మేలు కీడు జరిగాయో వివరించారు. ఈ క్రమంలో వారు భాషకు – సంస్కృతికి మధ్య ఉండే సంబంధాన్ని గ్రహించారు.

"భాషలానే మనిషి పుట్టడం, మరణించడం అనేవి సహజం మనిషి ఎలాగైతే మరణిస్తాడో భాష కూడా మరణిస్తుందని నాకు ఈ ప్రాజెక్టు ద్వారా అర్థమైంది" అని ఒక విద్యార్థి అన్నాడు.

**సేకరించిన పదాల విశ్లేషణ – ప్రతిపాదన**

ఈ ప్రాజెక్టులో ఏఏ పదాలు అంతరించాయో, ఏవి కనుమరుగు అవడానికి దగ్గరగా ఉన్నాయో విద్యార్థులు గుర్తించి విశ్లేషించారు.

"గుమ్మి, గాదె" లాంటి పదాలు ఇప్పుడు వినిపించవు వ్యవసాయం ఆకాలంలో బాగా చేసేప్పుడు ఇంటి ముందు, లోపల ధాన్యం నిల్వ ఉంచడానికి ఉపయోగించేవారు. గుమ్మిలో వడ్లు, జొన్నలు ఉంచేవారు. ఈనాడు పంటచేలల్లోనే ధాన్యం అమ్ముతున్నారు. ధాన్యం రూపం నుండి ధన రూపంలోనికి వ్యవస్థ మారడం చేత ఈ పదాలు కనుమరంగు అయ్యాయి" అని "వ్యయసాయం బాగా సాగుతున్న రోజుల్లో వ్యవసాయం కోసం పశు సంపద అవసరమై వాటిని వ్యవసాయ పనులకు ఉపయోగించేవారు. తలుగు, పలుపు, గుంజు కొట్టం, కట్టు గొయ్య, కుడితి, గాబు వంటి పదాలు ఈనాటి భాషలో కనిపించవు ఆని విద్యార్థులు విశ్లేషించారు.

**ప్రాజెక్టు అధ్యయనం – సిపారసులు**

అధ్యయనం ఎంత ముఖ్యమో సిఫారసులు కూడా అంతే ప్రధానమైంది. ఈ బృందం (విద్యార్థులు) చక్కని సిపారసులు కూడా అంతే ప్రధానమైంది. ఈ బృందం (విద్యార్థులు) చక్కని సిఫారసులు చేసింది.

- ➢ తాము రూపొందించిన పదకోశాలు, నిఘంటువుల్లోని పదాలను ఉపయోగింపజేస్తూ విద్యార్థుల చేత సృజనాత్మక రచనలు చేయించాలి.
- ➢ భాషా వైవిధ్యాన్ని కాపాడటం ద్వారా సాంస్కృతిక వైవిధ్యాన్ని తద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుతామని తెలియచెప్పాలి.
- ➢ ప్రతి కళాశాల తన విద్యార్థుల చేత పదసేకరణ జరిపించి కళాశాల గ్రంథాలయంలో సేకరించిన పదాలను గ్రంధరూపంలో నిక్షిప్తం చేయాలి.

ఈ విధంగా ఎన్నో విలువైన సిఫారసులు ప్రాజెక్టు అధ్యయనాల ద్వారా చేయవచ్చు. భావి పరిశోధనలకు ఈ స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టులు ప్రవేశద్వారాలు. అధ్యయనం ఒక సంస్కృతిగా వృద్ధిపొంది జ్ఞాన తెలంగాణ ఆవిష్కృతం కావాలి.

## 13. పరికల్పన

ఒక అంశంపై అధ్యయనం చేయాలనుకున్నప్పుడు దానికి సంబంధించిన ఆలోచన మనసులో మొలకెత్తడాన్ని పరికల్పన ఆలోచన,, ఊహ అనే మాటల్లో చెప్పవచ్చు. పరికల్పనను ఆంగ్లంలో హైపోథీసిస్ (Hypothesis) అంటారు. ఈ పదం పురాతన గ్రీకు భాష నుండి ఉద్భవించింది. గ్రీకులో హైపోథీసిస్ అంటే ఊహించడం అని అర్థం.

ఒక పని ఇంతకు ముందు ఒకరు చేస్తే, ఇంకొకరు ఇంకోవిధంగా చేయకూడదా? అని అనుకోవడం ఊహా ప్రతిపాదన అవుతుంది. ప్రతిపాదనకు పూర్వకల్పన, పరికల్పన, నిగమనం అనే అర్థాలు ఉన్నాయి.

సమస్యలకు పరిష్కారాన్ని ప్రయోగం ద్వారా అవునో కాదో తేల్చుకుని సరైన పరిష్కారాన్ని కనుక్కోవడం ఊహాప్రతిపాదన. అనిర్దిష్టమైన సిద్ధాంతమే ఊహా ప్రతిపాదన పరిశోధనకు తీసుకున్న అంశంపై ముందుగానే ఒక అభిప్రాయం ఏర్పరచుకోవడం ఊహ ప్రతిపాదన. అది నిజమో, కాదో అన్వేషణలో తెలుస్తుంది.

"పరికల్పనలు లేదా ఊహా ప్రతిపాదనలు చేసే క్రమంలో 4 రకాల ముందు జాగ్రత్తలు తీసుకోవాలి" – బెవరిడ్జి

1. నిరుపయోగాలుగా నిరూపించబడిన అభిప్రాయాలను అంటి పెట్టుకోకుండా ఉండటం.
2. వాస్తవాలకు సరికొత్త ఆలోచనల్ని జత ఏర్పటంలో బౌద్ధికమైన క్రమణ పాటించడం.
3. భావాలను విమర్శనాత్మకంగా పరీక్షించటం.
4. తప్పుడు భావాల్ని విసర్జించడం.

ఊహా ప్రతిపాదనలను 3 రకాలుగా విభజించారు.

1) అక్లిష్టం
2) సంకీర్ణం
3) బహుళార్థకం

అక్లిష్టం ఒకే పాయింట్ పై ఆధారపడి ముక్కుసూటిగా వెళుతుంది. సంకీర్ణం మొదటి దానికి శాస్త్రీయ పద్ధతిలో కొనసాగింపుగా ఉంటుంది. శాస్త్రవేత్తలు అంతకుముందు జరిగిన పరిశీలనపై శాస్త్రీయ పరికల్పలనే ఆధారపరుస్తారు. అవి శాస్త్రీయ సిద్ధాంతాలతో సంతృప్తికరంగా ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. కనుక ఒక పరికల్పన ఉంటే అది సాధ్యమయ్యేదో సాధ్యం కానిదో ఏదో ఒక ఊహతో ఉంటుంది.

పరికల్పన అనేవి పరిశోధన చేయటానికి ఒక విధివిధాన పరీక్షల ప్రక్రియల ద్వారా ప్రారంభంలో లేవనెత్తి పరికల్పన ప్రామాణికతలను ధృవీకరించడం లేదా తిరస్కరించటం వంటివి చేయడం వల్ల శాస్త్రీయ, మానవీయ, సాంకేతిక, సామాజిక రంగాల్లో చేయబడిన అన్ని పరిశోధన ప్రాజెక్టు పనుల్లో పరికల్పన ప్రాథమిక భాగంలో ఉంటుంది. ఒక ప్రాజెక్టు పనిని పరికల్పన చేసేటప్పుడు దాని మాదిరి ప్రాజెక్టులను అధ్యయనం చేసి దానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకునే విధంగా నిర్మించుకుని ఆర్థిక వనరులు సమకూరే విధంగా సూచించి, ప్రణాళికాబద్ధమైన పని విధానాన్ని ప్రవేశపెట్టుకోవాలి. ఏఏ రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులను ఆయా విధి విధానాలను రూపకల్పన చేసి తగు జాగ్రత్తలు తీసుకునే విధానాన్ని ప్రాజెక్టు పరికల్పనలోనే రూపొందించుకోవాలి.

విద్యార్థులు తాము చేసిన పరిశోధన అధ్యాయాన్ని అంతా ఒక నివేదిక రూపంలో వెలువరుస్తారు.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. 'పరికల్పన' అనగా నేమి? వివరించండి?**

**జవాబు:**

ఒక అంశంపై అధ్యయనం చేయాలనుకున్నప్పుడు దానికి సంబంధించిన ఆలోనచ మనసులో మొలకెత్తడాన్ని పరికల్పన ఆలోచన,, ఊహ అనే మాటల్లో చెప్పవచ్చు. పరికల్పనను ఆంగ్లంలో హైపోథీసిస్ (Hypothesis) అంటారు. ఈ పదం పురాతన గ్రీకు భాష నుండి ఉద్భవించింది. గ్రీకులో హైపోథీసిస్ అంటే ఊహించడం అని అర్థం.

ఒక పని ఇంతకు ముందు ఒకరు చేస్తే, ఇంకొకరు ఇంకోవిధంగా చేయకూడదా? అని అనుకోవడం ఊహా ప్రతిపాదన అవుతుంది. ప్రతిపాదనకు పూర్వకల్పన, పరికల్పన, నిగమనం అనే అర్థాలు ఉన్నాయి.

సమస్యలకు పరిష్కారాన్ని ప్రయోగం ద్వారా అవునో కాదో తేల్చుకుని సరైన పరిష్కారాన్ని కనుక్కోవడం ఊహాప్రతిపాదన. అనిర్దిష్టమైన సిద్ధాంతమే ఊహా ప్రతిపాదన పరిశోధనకు తీసుకున్న అంశంపై ముందుగానే ఒక అభిప్రాయం ఏర్పరచుకోవడం ఊహ ప్రతిపాదన. అది నిజమో, కాదో అన్వేషణలో తెలుస్తుంది.

"పరికల్పనలు లేదా ఊహా ప్రతిపాదనలు చేసే క్రమంలో 4 రకాల ముందు జాగ్రత్తలు తీసుకోవాలి" – బెవరిడ్జి

1. నిరుపయోగాలుగా నిరూపించబడిన అభిప్రాయాలను అంటి పెట్టుకోకుండా ఉండటం.
2. వాస్తవాలకు సరికొత్త ఆలోచనల్ని జత ఏర్పటంలో బౌద్ధికమైన క్రమణ పాటించడం.
3. భావాలను విమర్శనాత్మకంగా పరీక్షించటం.
4. తప్పుడు భావాల్ని విసర్జించడం.

ఊహా ప్రతిపాదనలను 3 రకాలుగా విభజించారు.

1) అక్లిష్టం
2) సంకీర్ణం
3) బహుళార్థకం

అక్లిష్టం ఒకే పాయింట్ పై ఆధారపడి ముక్కుసూటిగా వెళుతుంది. సంకీర్ణం మొదటి దానికి శాస్త్రీయ పద్ధతిలో కొనసాగింపుగా ఉంటుంది. శాస్త్రవేత్తలు అంతకుముందు జరిగిన పరిశీలనపై శాస్త్రీయ పరికల్పలనే ఆధారపరుస్తారు. అవి శాస్త్రీయ సిద్ధాంతాలతో సంతృప్తికరంగా ఉండవచ్చు లేదా ఉండకపోవచ్చు. కనుక ఒక పరికల్పన ఉంటే అది సాధ్యమయ్యేదో సాధ్యం కానిదో ఏదో ఒక ఊహతో ఉంటుంది.

పరికల్పన అనేవి పరిశోధన చేయటానికి ఒక విధివిధాన పరీక్షల ప్రక్రియల ద్వారా ప్రారంభంలో లేవనెత్తి పరికల్పన ప్రామాణికతలను ధృవీకరించడం లేదా తిరస్కరించటం వంటివి చేయడం వల్ల శాస్త్రీయ, మానవీయ, సాంకేతిక, సామాజిక రంగాల్లో చేయబడిన అన్ని పరిశోధన ప్రాజెక్టు పనుల్లో పరికల్పన ప్రాథమిక భాగంలో ఉంటుంది. ఒక ప్రాజెక్టు పనిని పరికల్పన చేసేటప్పుడు దాని మాదిరి ప్రాజెక్టులను అధ్యయనం చేసి దానికి తగిన సాంకేతిక పరిజ్ఞానం సమకూర్చుకునే విధంగా నిర్మించుకుని ఆర్థిక వనరులు సమకూరే విధంగా సూచించి, ప్రణాళికాబద్ధమైన పని విధానాన్ని ప్రవేశపెట్టుకోవాలి. ఏఏ రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులను ఆయా విధి విధానాలను రూపకల్పన చేసి తగు జాగ్రత్తలు తీసుకునే విధానాన్ని ప్రాజెక్టు పరికల్పనలోనే రూపొందించుకోవాలి.

విద్యార్థులు తాము చేసిన పరిశోధన అధ్యాయాన్ని అంతా ఒక నివేదిక రూపంలో వెలువరుస్తారు.

## 14. నివేథిక

నివేదికను ఆంగ్లంలో "రిపోర్టు" (Report) అని అంటారు. ఈ పదం లాటిన్ ఇన్ఫర్మేషన్ అనే పదం నుంచి ఉద్భవించింది.

ఒక నిర్దిష్ట విషయం, క్రియాలక్షణాలు, పరిస్థితుల వివరణాత్మక వర్ణనను తెలియజేసే విధానాన్ని నివేదిక అంటారు అధ్యయనం పరికల్పన ఆధారంగా ఎంచుకున్న విషయంపై పూర్తి వివరణాత్మక వర్ణన, సందేశమే నివేదిక పరిశోధన. ఫలితాలను, ఫలితాల సాధనకు చేసిన ప్రయత్నాలు మౌఖికంగా లేదా లిఖిత పూర్వకంగా సమర్పించేదాన్ని నివేదిక(రిపోర్టు) అంటారు.

ప్రాజెక్టు పనిలో 'ఏం చేస్తాం? ఎలా చేస్తాం' అని పరికల్పన తెలియచేస్తే "ఏమి చేశాం – ఎలా చేశాం' అని నివేదిక వివరిస్తుంది.

**నివేదికలు రకాలు**

నివేదికలు 2 రకాలు

1. వాగ్రూప నివేదిక
2. లిఖిత నివేదిక

అమెరికాలో వాగ్రూప నివేదిక వాడుకలో ఉంది. లిఖిత రూప నివేదిక 3 రకాలు

1. సాధారణ జనాన్ని ఉద్దేశించింది
2. అధికారికి అందించేది
3. సాంకేతిక నివేదిక

అని ప్రొఫెసర్ గంధం అప్పారావు "పరిశోధన పద్ధతులు" అనే పుస్తకంలో పేర్కొన్నాడు.

సాంకేతిక నివేదికలో ఒక పరిశోధకుడు మరొక పరిశోధకుడికి అందించే సమాచార సంఘటనకు వీలు ఉండటంలో ఇది చాలా రకాలుగా ఉంటుంది అని గంధం అప్పారావు తెలిపాడు.

ఎ) విపుల నివేదిక

బి) ఏక విషయ సంబంధిత నివేదిక

సి) పత్రికల్లో వ్యాసనివేదిక(వృత్తిపరమైన)

డి) సంపూర్ణ సాంకేతిక నివేదిక

- పరిశోధన అంశానికి అనుగుణంగా విషయం అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని, సంపూర్ణంగా అందమైన ఆకారాన్ని ఇచ్చే ప్రక్రియనే నివేదిక.
- సూటిగా, నిక్కచ్చిగా, తేటగా తళుకుబెళుకులు లేకుండా మంచి భాషా పదజాలంతో విశ్లేషణపరమైన భావ వ్యక్తీకరణ రూపమే నివేదిక.

వివిధ రకాల నివేదికలు ఉన్నాయి.

1) శాస్త్రీయ నివేదిక

2) దర్యాప్తు నివేదిక

3) ప్రదర్శన నివేదిక

4) వివరణాత్మక నివేదిక

దీనిలో వివరణాత్మక నివేదిక ముఖ్యమైనది.

నివేదిక తయారు చేయటం ప్రాజెక్టు కృషిలో చివరి మెట్టు ప్రాజెక్టు చేసేవారు తాము ఎంపిక చేసుకున్న అంశంపై నివేదిక తయారీలో ప్రత్యేకమైన 'నైపుణ్యత – అనుభవం' ఉండాలి. ప్రాజెక్టు అంశంపై అనేక మార్గాల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఒక వరుస క్రమంలో వర్గీకరించి, విశ్లేషించి పట్టికలను రూపొందించాలి. పరికల్పన స్వరూపాన్ని కొత్త సిద్ధాంతాలను ప్రతిపాదించి సమాజానికి అందించాలి.

పరిశోధకుడి ప్రతిభా సామర్థ్యం అతనిలోని అన్వేషణా శక్తికి, నూతన బావాల రూపకల్పనకు కనబర్చిన నేర్పు వెలువరించే పరిశోధనా నివేదికపై ఆధారపడి ఉంటుంది. నివేదిక తయారీలో పరిశోధకుడు ఉన్నత ప్రమాణాలను పాటించాలి. నేదిక చదివినప్పుడు సులువుగా అర్థం కావాలి. వాక్య దోషాలు లేకుండా ఆలోచనా భావాన్ని సూటిగా చెప్పాలి. నివేదిక శాస్త్రీయ పద్ధతిలో ప్రాజెక్టు అంశాలకు ఒక కొత్త రూపం ఇస్తూ, ప్రాజెక్టు ప్రయోజనాన్ని నివేదిక చివరిలో తెలియపరచాలి.

పరిశోధన లేదా ప్రాజెక్టు నివేదిక తయారీని 3 ప్రధాన భాగాలుగా నియమించుకోవాలి.

1) ప్రణాళిక

2) ప్రధాన విషయం

3) సంకలనం

ప్రాజెక్టు పని లేదా పరిశోధన నిర్వహణకు సంబంధించిన విధి విధాన ఆలోచన, స్థల, కాల, ఆర్థిక విషయాలు ప్రణాళికా భాగంలో ఉంటాయి.

పరిశోధనలో మనం గ్రహించిన అంశాలను ప్రధాన విషయ భాగంలో రాయాలి. ఇది సారాంశంగాను. మొదటి ప్రతిగాను (డ్రాఫ్టు) గుర్తిస్తారు. మొదటి ప్రతి పూర్తి అయిన తర్వాత దీనిలో ఏవైనా మార్పులు సరిచేయవచ్చు. అందుకు సమీక్షించాలి. మొదటిసారి చదివినప్పుడు సమస్య కనిపించకపోతే రెండు మూడుసార్లు చదవడం వల్ల అందులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తెలుస్తుంది. తద్వారా వాటిని సమీక్షించడానికి పర్యవేక్షకులను లేదా అనుభవం ఉన్న వారిని సంప్రదిస్తే వారి సూచనల మేరకు అప్పుడు సరైన సమగ్రమైన నివేదిక తయారవుతుంది.

నివేదికలో మూడవ భాగం "సంకలనం". ఇది రాస్తున్నప్పుడు శ్రద్ధ వహించినప్పటికీ విరామచిహ్నాలు, ఇతర సంకేతాలు సరిగ్గా ఉండకపోవచ్చు. వాటిని సంకలనం చేసే సమయంలో మళ్ళీ ఆలోచించి తప్పులను సరిచేయాలి. దీన్నే 'ఎడిటింగ్(సవరణ)' అంటారు. ఈ మూడు స్థాయిల్లో ప్రాజెక్టు నివేదిక తయారుచేసి సమర్పించాల్సి ఉంటుంది.

ఒక అంశాన్ని ఎంచుకుని దానిపై వివరణాత్మక నివేదికను సమర్పించిన ఒక ప్రాజెక్టుపై చేసిన సమీక్ష అంశం "విద్యార్థులు చదివే అలవాట్లు, అభ్యసన సంస్కృతి మరియు పరీక్షల వ్యూహం – విద్యార్థుల సన్నద్ధత" ప్రాజెక్టు నివేదిక.

ఈ ప్రాజెక్టును మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు (2013–14) చేపట్టారు.

నివేదిక పూర్వభాగంలో ప్రాజెక్టు శీర్షికగా చక్కని అంశాన్ని ఎంచుకున్నారు. ఈ ప్రాజెక్టును విద్యార్థులు సొంతంగా చేసిందని, ఇతరులు చేయలేదని విద్యార్థులు, పర్యవేక్షకులు ధృవీకరించారు. విషయ సూచికలో ప్రాజెక్టు పనిలో చేసిన అంశాలన్నింటిని క్రమంగా సూచించారు.

నివేదిక "గ్రంథ భాగం / ప్రాజెక్టు ప్రధాన భాగం"లోని పరిచయం అనే ఉప విభాగంలో ప్రాజెక్టు లక్ష్యాన్ని తెలిపారు.

1. డిగ్రీ కళాశాల విద్యార్థులు చదివే అలవాట్లు, పఠన – అభ్యసన సంస్కృతి అధ్యయనం, వివిధ ధోరణుల, పోకడల పరిశీలన.

2. పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, వ్యూహాలను పరిశీలించుట అనే అంశాలు.

ప్రాజెక్టు పరిధి "మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు" అని నిర్ధారించారు. "అధ్యయన పద్ధతి"లో ప్రశ్నావళి ఆధారంగా సమాచార ఆధారంగా అన్వయం – సిఫారసులు చేయడం పాటించారు. అధ్యాపకులు విద్యార్థులకు ప్రాజెక్టుపై అవగాహన కల్పించారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎంపికైన విద్యార్థులు చర్చించుకుని 2 గ్రూపులుగా ఏర్పడి పర్యవేక్షకుల సూచన మేరకు అంశాన్ని బట్టి రెండు రకాల ప్రశ్నలను రూపొందించారు. "విద్యార్థులు చదివే అలవాట్లు, అభ్యసన సంస్కృతి "పై 40 ప్రశ్నలు, "పరీక్షల వ్యూహం – విద్యార్థుల సన్నద్ధత"పై 32 ప్రశ్నలు తయారు చేశారు. వాటిని ముద్రించి ప్రతి తరగతికి వెళ్ళి విద్యార్థులకు పంపిణీ చేశారు. వాటికి సమాధానాలు రాసి తమకు అందించాలని కోరారు.వారు ఇచ్చే సమాచారంలో గోప్యత అవసరమని భావిస్తే తమ పేర్లు, తరగతి రాయనవసరం లేదని సూచించారు. విద్యార్థులను మరీ మరీ అడిగి సమాచారాన్ని సేకరించారు. సేకరించిన సమాచారాన్ని పర్యవేక్షకుల సూచనల మేరకు ప్రశ్నావళి, విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను ఒక పట్టిక రూపంలో పొందుపరిచారు. విద్యార్థి బృందంలోని సభ్యులు ప్రశ్నలు పంచుకుని, ఒకరితో ఒకరు చర్చించుకుని డాటా పూర్తి చేశారు.

ప్రాజెక్టు పర్యవేక్షకులు దీనిపై సమగ్రంగా చర్చించారు. "ఇటువంటి ప్రాజెక్టులు చేసేటప్పుడు ఎక్కువ జాగ్రత్త తీసుకోవాల్సింది ప్రశ్నల రూపొందించడంలో అని, ప్రధానంగా ప్రశ్నల ఎంపిక నిర్ణయం పైనే ప్రాజెక్టు విలువ, ఎక్కువ పరిశ్రమ ఉంటుందని చెప్పారు."

పర్యవేక్షకుల చక్కని శిక్షణ వల్ల విద్యార్థులకు ప్రాజెక్టు చేయగలమనే నమ్మకం, పూర్తి చేయగలమనే ఆత్మ విశ్వాసం కలిగిందని విద్యార్థులు అన్నారు. విద్యార్థులు ప్రాజెక్టుకు సంబంధించిన "డాటా"ను విశ్లేషించే పనిలో లీనమయ్యారు. విద్యార్థులు ప్రాజెక్టుపనిలో తయారు చేసిన 72 ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలను పరిశీలకులు విశ్లేషించి, ప్రతి ప్రశ్నకు ఎంత మంది ఏ సమాధానం చెప్పారు, దానికి గల కార్యకారణ సంబంధాలను, లాభనష్టాలను ఈ నివేదికలో వివరించారు.

గ్రంథభాగం నివేదికలో పరిశోధన అంశాన్ని బట్టి, పరిశోధకుల పర్యవేక్షకులు అభిప్రాయం మేరకు 4, లేదా 6 అధ్యాయాలుగా విభజించుకుని పరిశీలించటం ఒక పద్ధతి.

కేవలం ఉపశీర్షికలతో నివేదికను తయారు చేయటం మరో పద్ధతి. ఈ ప్రాజెక్టు నివేదికలో ఉపశీర్షికలలో పనిని క్రమంగా వివరించారు. ముగింపులో ప్రాజెక్టు అధ్యయన బృందం యొక్క అనుభవం, మూల్యాంకన కమిటీ నివేదిక, తదితర విషయాలను పొందుపరిచారు.

ఈ ప్రాజెక్టు ప్రయోజనాన్ని మొదట పరిచయ భాగంలో తెలియజేశారు. మామూలుగా ఐతే ఇది చివరికి ఉంటుంది.

ఈ ప్రాజెక్టు ప్రయోజనంలో 5 అంశాలను చెప్పారు.

1. విద్యార్థులకు చదివే అలవాట్లు గురించి అవగాహన కల్పించటం.

2. చదివే అలవాటు, అభ్యసన సంస్కృతిని గురించి తగిన ఆలోచనలను కల్పించి, ఆచరణకు ప్రేరేపించడం.

3. పరీక్షలను వ్యూహాత్మకంగా ఎదుర్కొని, సమర్థవంతంగా రాసేందుకు కావాల్సిన మానసిక సంసిద్ధతను కల్పించడం.

4. శాస్త్రీయ పద్ధతిలో విషయ విశ్లేషణ జరిపి స్టడీస్కిల్స్ గూర్చి సూచనలు ఇవ్వడం.

5. వ్యక్తిగత సామర్థ్యాల పెంపుదల, కళాశాల ఉత్తీర్ణతా శాతం పెంపుదలకు విడిగా, బృందాలుగా కృషి సాగించేటందుకు తగిన ఆలోచనలను కలిగింపచేయడం.

ప్రతిపరిశోధనా ప్రాజెక్టుకు ప్రయోజనం తప్పనిసరిగా ఉంటుంది.

**అధ్యయన సంక్షిప్త నివేదిక : అంశం : సిద్దిపేట జిల్లా శాసనాలు**

"వెతకగలిగే ఓపిక ఉంటే కోటి సంవత్సరాల క్రితం మన తాతముత్తాతల పాదముద్రలను సైతం మనం స్పృశించగలము.".
– సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు దామోదర ధర్మానంద కోశాంబి

ప్రతి ప్రదేశానికి, ప్రాంతానికి సరిహద్దులు ఉన్నా కూడా దేశ, కాల, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అది మార్పు చెందుతూ ఉంటాయి.ప్రతినైసర్గిక ప్రాంతానికి తనదైన చరిత్ర, సంస్కృతి, పురాజ్ఞాపికలు ఉంటాయి.

తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించాక పరిపాలనా సౌలభ్యం కొరకు ఏర్పాటైన నూతన జిల్లాల్లో సిద్దిపేట ఒకటి. మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో అంతర్భాగంగా ఉన్న కొన్ని ప్రాంతాలు కలిసి సిద్దిపేట జిల్లా ఆవిర్భవించింది.

ఈ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదిమానవుడి జీవావరణ అవశేషాల నుండి ఆధునిక మానవుడి వర్తక విశేషాల వరకు అనేక చారిత్రక ఆధారాలు కనిపిస్తాయి.

చారిత్రక, సాంస్కృతిక, భాషా ప్రాధాన్యతలను సంతరించుకున్న ఈ ప్రాంత నైసర్గిక నేపథ్యం అధ్యయనం చేసే క్రమంలో సిద్దిపేట ప్రభుత్వ స్నాతక కళాశాల విద్యార్థులు ఎస్.భరత్, జి. స్రవంతి, బి. రమాదేవి, ఎన్. కిషన్ రాథోడ్. ఎం. శ్రీహర్షారెడ్డి "సిద్దిపేట జిల్లా శాసనాలు" అనే అంశంపై పరిశోధన చేసి అధ్యయన బృంద నివేదికను రూపొందించారు.

**బృంద పరిశోధన లక్ష్యాలు**

అంశాన్ని ఎంపిక చేసుకున్న తర్వాత తమ పర్యవేక్షకుని మార్గదర్శనంలో విద్యార్థి బృందం పరిశోధన లక్ష్యాలను నిర్దేశించు కున్నారు.

- శాసనాల్లోని భాషా పరిశీలన ద్వారా ఆనాడు వాడుకలో ఉన్న పదాలను తెలుసుకోవడం.
- వివిధ కాలాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడం.
- శాసన కాలం నాటి లిపిని పరిశీలించి ఆ లిపి పరిణామాన్ని తెలుసుకోవడం.
- భూముల కొలతలకు ఆనాడు వాడుకలో ఉన్న కొలతలకు, నేడు వాడుకలో ఉన్న కొలతలకు తేడా తెల్సుకోవడం.

  – ముందుగా విద్యార్థి బృందం సాహిత్య సమీక్ష, శాసనాల గూర్చి సమాచారం కొరకు సంబంధిత గ్రంథ అధ్యయనం చేశారు.

- ఆంధ్రప్రదేశ్ ఇన్‌స్క్రిప్షన్స్ మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల సంపుటాలు. జై తెలంగాణా శాసనాలు –పివి. పరబ్రహ్మశాస్త్రి
- కాకతీయ చరిత్ర
- తెలంగాణా శాసనాలు – గడియారం రామకృష్ణశాస్త్రి
- శాసన సంపుటి – బి.ఎన్.శాస్త్రి
- కాకతీయుల శాసనాలు – ఆంధ్రభాషాపరిశీలన – డా.ఎన్.ఎల్.ఎన్. ఆచార్యులు

- మెదక్ సీమ సర్వస్వం – శాస్త్రులు రఘురామశర్మ
- మెదక్ మండల సాహిత్య చరిత్ర – మల్యాల దేవీప్రసాద్
- తెలుగు లిపి ఆవిర్భావ వికాసాలు – ప్రొ. శ్రీపాద సుబ్రహ్మణ్యం
- తెలంగాణాలో శాతవాహన వారసత్వం – ఈమని నాగిరెడ్డి
- భారతి, మూసి పత్రికల ప్రత్యేక సంచికలు.

**బృంద పరిశోధన పద్ధతులు**

విద్యార్థి బృందం తాము ఎంపిక చేసిన విషయానికి సంబంధించిన సాహిత్య సమీక్ష తర్వాత, 2 పరిశోధనా పద్ధతులు ఎంచుకున్నారు. అవి

1. ప్రత్యక్ష పద్ధతి
2. పరోక్ష పద్ధతి

**1. ప్రత్యక్ష పద్ధతి**

- ఇప్పటికే గ్రంథస్తం అయిన అంశాలను ఆయా గ్రంథాల ఆధారంగా అధ్యయనం చేయడం.
- క్షేత్ర పర్యటనల ద్వారా శిలాశాసనాలను ప్రత్యక్షంగా పరిశీలించడం.

**2. పరోక్ష పద్ధతి**

- శాసనాల్లోని లిపి, భాష వంటి అంశాలను పరిశీలించడం, ఆయా ప్రాంతాలకు చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తులతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా సమాచారం సేకరించడం.

**సిద్దిపేట జిల్లా శాసనాలు వెలువరించిన రాజులు**

- కళ్యాణి చాళుక్యులు
- కాకతీయులు
- కందూరి చోడులు
- పద్మ నాయకులు
- కుతుబ్‌షాహీలు

**కన్నడ శాసనాలు**

- చాళుక్యుల కాలం నాటి శాసనాలు
- వర్గల్ (క్రీ.శ.970), సీతారాం పల్లి (క్రీ.శ. 979), అక్కారం (క్రీ.శ. 1040)
- రాయప్రోలు (నాలుగు శిలాశాసనాలు క్రీ.శ 1048, క్రీ.శ. 1063, 1073,1074)
- ములుగు (క్రీ.శ. 1065), బెజుగాం, కొక్కొండ (క్రీ.శ.1134)
- పిడిచేడ్ (క్రీ.శ. 1124), తూప్రాన్ (క్రీ.శ. 1112), నాగిరెడ్డి పల్లి (క్రీ.శ. 1134)
- మిట్టపల్లి క్రీ.శ. 1098), ఖానాపూర్ (క్రీ.శ.1110)

- చెప్యాల (క్రీ.శ. 1013), శనిగరం (క్రీ.శ. 1051)

**సంస్కృత శాసనాలు**

- సంగుపల్లి (క్రీ.శ. 1072)
- రాయవరం (క్రీ.శ. 1386)

**తెలుగు శాసనాలు**

- పాముల పర్తి, ఇటిక్యాల (క్రీ.శ. 1148)
- కొండపాక (క్రీ.శ. 1308), బందారం (క్రీ.శ.1646)
- దుద్దెడ (క్రీ.శ. 1296), (తెలుగు, సంస్కృత భాషలు)
- మునిగడప (క్రీ.శ. 1308)
- మనోహరాబాద్, గజ్వేల్, పుల్లూరు
- రాజగోపాలపేట (క్రీ.శ. 1775)
- శనిగరం (తెలుగు, కన్నడ, సంస్కృత భాషలు ఒకే శాసనంలో కనిపిస్తున్నాయి)

**బృంద పరిశోధనా - ఫలిత అంశాలు**

- సిద్ధిపేట జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న శాసనాలను ఒకచోట చేర్చడం జరిగింది.
- భాష, సాహిత్యం, లిపి, సాంస్కృతిక, చారిత్రక అంశాల పరిశోధనకు ఈ ఆధారాలు ఉపయోగపడతాయి.
- తెలుగు లిపి పరిణామక్రమాన్ని పరిశీలించేందుకు అవకాశం ఏర్పడింది.(కన్నడ, తెలుగు కన్నడ, తెలుగు)
- ఆయా కాలాల్లో వాడుకలో ఉన్న పదాలు నేటి తరానికి తెలిపే అవకాశం ఏర్పడింది.
- తెలంగాణా భాష మూలాలను అన్వేషించడానికి ఈ కృషి ఉపయోగపడుతుంది.
- సిద్ధిపేట జిల్లాలోని శాసనాలను వెలుగులోకి తేవడం జరిగింది.
- సిద్ధిపేట జిల్లా చరిత్ర రచనకు భాషా, సాహిత్య పరమైన ఆధారాల సేకరణ కొంతవరకు జరిగింది.
- శాసనాలు తరతరాల చరిత్రకు సజీవ సాక్ష్యాలు
- ఇది వెలకట్టలేని మన వారసత్వ సంపద.
- వీటి పరిరక్షణ ప్రభుత్వం మరియు ప్రజలందరి బాధ్యత

సిద్దిపేట జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 50 పైగా విభిన్న కాలాల్లో వేసిన శిలాశాసనాలు కన్నడ, సంస్కృత, తెలుగు భాషల్లో ఉన్నాయి. వీటిలో ప్రధానంగా తెలుగులో ఉన్న శాసనాలను విద్యార్థి బృందం అధ్యయనం చేసింది. క్షేత్ర పర్యటనల ద్వారా శాసనాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, గ్రంథమైన ఆధారాలతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన అనుభవజ్ఞులు, బాషా శాస్త్రవేత్తల నుండి సమాచారం సేకరించడం ద్వారా ఈ అధ్యయనం కొనసాగింది.

దీని ద్వారా శాసన కాలం నాటి లిపి, భాష, వాక్య నిర్మాణం, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అధ్యయనం చేశారు. విద్యార్థుల పరిశోధన వివిధ మాధ్యమాల ద్వారా వెల్లడి కావడంతో స్థానికులకు శాసనాలపై ఆసక్తి కలిగింది.

➢ "చరిత్ర తన గురించి తాను నిర్మించుకోవడానికి ఒక చరిత్రకారుణ్ణి కనుగొంటుంది". – ఇ.హెచ్.కార్.

ఈ ప్రాదేశిక ప్రాంత చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్ళే చారిత్రక బాధ్యతను, కర్తవ్యాన్ని ముందు తరాలుకొనసాగించాలని ఆశిద్దాం.

## సంగ్రహ సమాధాన ప్రశ్నలు

**1. 'నివేదిక' ను తెలుపుతూ, నివేదిక రకాలను వివరించండి?**

**జవాబు:**

నివేదికను ఆంగ్లంలో "రిపోర్టు" (Report) అని అంటారు. ఈ పదం లాటిన్ ఇన్ఫర్మేషన్ అనే పదం నుంచి ఉద్భవించింది.

ఒక నిర్దిష్ట విషయం, క్రియాలక్షణాలు, పరిస్థితుల వివరణాత్మక వర్ణనను తెలియజేసే విధానాన్ని నివేదిక అంటారు అధ్యయనం పరికల్పన ఆధారంగా ఎంచుకున్న విషయంపై పూర్తి వివరణాత్మక వర్ణన, సందేశమే నివేదిక పరిశోధన. ఫలితాలను, ఫలితాల సాధనకు చేసిన ప్రయత్నాలు మౌఖికంగా లేదా లిఖిత పూర్వకంగా సమర్పించేదాన్ని నివేదిక(రిపోర్టు) అంటారు.

ప్రాజెక్టు పనిలో 'ఏం చేస్తాం? ఎలా చేస్తాం' అని పరికల్పన తెలియచేస్తే "ఏమి చేశాం – ఎలా చేశాం' అని నివేదిక వివరిస్తుంది.

**నివేదికలు రకాలు**

నివేదికలు 2 రకాలు

1. వాగ్రూప నివేదిక
2. లిఖిత నివేదిక

అమెరికాలో వాగ్రూప నివేదిక వాడుకలో ఉంది. లిఖిత రూప నివేదిక 3 రకాలు

1. సాధారణ జనాన్ని ఉద్దేశించింది
2. అధికారికి అందించేది
3. సాంకేతిక నివేదిక

అని ప్రొఫెసర్ గంధం అప్పారావు "పరిశోధన పద్ధతులు" అనే పుస్తకంలో పేర్కొన్నాడు.

సాంకేతిక నివేదికలో ఒక పరిశోధకుడు మరొక పరిశోధకుడికి అందించే సమాచార సంఘటనకు వీలు ఉండటంలో ఇది చాలా రకాలుగా ఉంటుంది అని గంధం అప్పారావు తెలిపాడు.

ఎ) విపుల నివేదిక

బి) ఏక విషయ సంబంధిత నివేదిక

సి) పత్రికల్లో వ్యాసనివేదిక(వృత్తిపరమైన)

డి) సంపూర్ణ సాంకేతిక నివేదిక

➢ పరిశోధన అంశానికి అనుగుణంగా విషయం అంశాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని, సంపూర్ణంగా అందమైన ఆకారాన్ని ఇచ్చే ప్రక్రియనే నివేదిక.

➢ సూటిగా, నిక్కచ్చిగా, తేటగా తళుకుబెళుకులు లేకుండా మంచి భాషా పదజాలంతో విశ్లేషణపరమైన భావ వ్యక్తీకరణ రూపమే నివేదిక.

వివిధ రకాల నివేదికలు ఉన్నాయి.

1) శాస్త్రీయ నివేదిక

2) దర్యాప్తు నివేదిక

3) ప్రదర్శన నివేదిక

4) వివరణాత్మక నివేదిక

దీనిలో వివరణాత్మక నివేదిక ముఖ్యమైనది.

నివేదిక తయారు చేయటం ప్రాజెక్టు కృషిలో చివరి మెట్టు ప్రాజెక్టు చేసేవారు తాము ఎంపిక చేసుకున్న అంశంపై నివేదిక తయారీలో ప్రత్యేకమైన 'నైపుణ్యత – అనుభవం' ఉండాలి. ప్రాజెక్టు అంశంపై అనేక మార్గాల ద్వారా సేకరించిన సమాచారాన్ని ఒక వరుస క్రమంలో వర్గీకరించి, విశ్లేషించి పట్టికలను రూపొందించాలి. పరికల్పన స్వరూపాన్ని కొత్త సిద్ధాంతాలను ప్రతిపాదించి సమాజానికి అందించాలి.

పరిశోధకుడి ప్రతిభా సామర్థ్యం అతనిలోని అన్వేషణా శక్తికి, నూతన బావాల రూపకల్పనకు కనబర్చిన నేర్పు వెలువరించే పరిశోధనా నివేదికపై ఆధారపడి ఉంటుంది. నివేదిక తయారీలో పరిశోధకుడు ఉన్నత ప్రమాణాలను పాటించాలి. నేదిక చదివినప్పుడు సులువుగా అర్థం కావాలి. వాక్య దోషాలు లేకుండా ఆలోచనా భావాన్ని సూటిగా చెప్పాలి. నివేదిక శాస్త్రీయ పద్ధతిలో ప్రాజెక్టు అంశాలకు ఒక కొత్త రూపం ఇస్తూ, ప్రాజెక్టు ప్రయోజనాన్ని నివేదిక చివరిలో తెలియపరచాలి.

**2. 'పరిశోధనా' లేదా ప్రాజెక్టు నివేదిక తయారీని ఎన్ని భాగాలు విభజించాలి? అవిఏవి?**

**జవాబు:**

పరిశోధన లేదా ప్రాజెక్టు నివేదిక తయారీని 3 ప్రధాన భాగాలుగా నియమించుకోవాలి.

1) ప్రణాళిక

2) ప్రధాన విషయం

3) సంకలనం

ప్రాజెక్టు పని లేదా పరిశోధన నిర్వహణకు సంబంధించిన విధి విధాన ఆలోచన, స్థల, కాల, ఆర్థిక విషయాలు ప్రణాళికా భాగంలో ఉంటాయి.

పరిశోధనలో మనం గ్రహించిన అంశాలను ప్రధాన విషయ భాగంలో రాయాలి. ఇది సారాంశంగాను. మొదటి ప్రతిగాను (డ్రాఫ్టు) గుర్తిస్తారు. మొదటి ప్రతి పూర్తి అయిన తర్వాత దీనిలో ఏవైనా మార్పులు సరిచేయవచ్చు. అందుకు సమీక్షించాలి. మొదటిసారి చదివినప్పుడు సమస్య కనిపించకపోతే రెండు మూడుసార్లు చదవడం వల్ల అందులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తెలుస్తుంది. తద్వారా వాటిని సమీక్షించడానికి పర్యవేక్షకులను లేదా అనుభవం ఉన్న వారిని సంప్రదిస్తే వారి సూచనల మేరకు అప్పుడు సరైన సమగ్రమైన నివేదిక తయారవుతుంది.

నివేదికలో మూడవ భాగం "సంకలనం". ఇది రాస్తున్నప్పుడు శ్రద్ధ వహించినప్పటికీ విరామచిహ్నాలు, ఇతర సంకేతాలు సరిగ్గా ఉండకపోవచ్చు. వాటిని సంకలనం చేసే సమయంలో మళ్ళీ ఆలోచించి తప్పులను సరిచేయాలి. దీన్నే 'ఎడిటింగ్(సవరణ)' అంటారు. ఈ మూడు స్థాయిల్లో ప్రాజెక్టు నివేదిక తయారుచేసి సమర్పించాల్సి ఉంటుంది.

## వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

**1. మహబూబాబాద్ ప్రభుత్వ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు చేసిన పరిశోధనా ప్రాజెక్టు పేరు ఏమిటి? ప్రాజెక్టును వివరిస్తూ, నివేదికను తెలపండి?**

**జవాబు:**

ఒక అంశాన్ని ఎంచుకుని దానిపై వివరణాత్మక నివేదికను సమర్పించిన ఒక ప్రాజెక్టుపై చేసిన సమీక్ష అంశం "విద్యార్థులు చదివే అలవాట్లు, అభ్యసన సంస్కృతి మరియు పరీక్షల వ్యూహం – విద్యార్థుల సన్నద్ధత" ప్రాజెక్టు నివేదిక.

ఈ ప్రాజెక్టును మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థులు (2013–14) చేపట్టారు.

నివేదిక పూర్వభాగంలో ప్రాజెక్టు శీర్షికగా చక్కని అంశాన్ని ఎంచుకున్నారు. ఈ ప్రాజెక్టును విద్యార్థులు సొంతంగా చేసిందని, ఇతరులు చేయలేదని విద్యార్థులు, పర్యవేక్షకులు ధృవీకరించారు. విషయ సూచికలో ప్రాజెక్టు పనిలో చేసిన అంశాలన్నింటిని క్రమంగా సూచించారు.

నివేదిక "గ్రంథ భాగం / ప్రాజెక్టు ప్రధాన భాగం"లోని పరిచయం అనే ఉప విభాగంలో ప్రాజెక్టు లక్ష్యాన్ని తెలిపారు.

1. డిగ్రీ కళాశాల విద్యార్థులు చదివే అలవాట్లు, పఠన – అభ్యసన సంస్కృతి అధ్యయనం, వివిధ ధోరణుల, పోకడల పరిశీలన.
2. పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, వ్యూహాలను పరిశీలించుట అనే అంశాలు.

ప్రాజెక్టు పరిధి "మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు" అని నిర్ధారించారు. "అధ్యయన పద్ధతి"లో ప్రశ్నావళి ఆధారంగా సమాచార ఆధారంగా అన్వయం – సిఫారసులు చేయడం పాటించారు. అధ్యాపకులు విద్యార్థులకు ప్రాజెక్టుపై అవగాహన కల్పించారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎంపికైన విద్యార్థులు చర్చించుకుని 2 గ్రూపులుగా ఏర్పడి పర్యవేక్షకుల సూచన మేరకు అంశాన్ని బట్టి రెండు రకాల ప్రశ్నలను రూపొందించారు. "విద్యార్థులు చదివే అలవాట్లు, అభ్యసన సంస్కృతి "పై 40 ప్రశ్నలు, "పరీక్షల వ్యూహం – విద్యార్థుల సన్నద్ధత"పై 32 ప్రశ్నలు తయారు చేశారు. వాటిని ముద్రించి ప్రతి తరగతికి వెళ్ళి విద్యార్థులకు పంపిణీ చేశారు. వాటికి సమాధానాలు రాసి తమకు అందించాలని కోరారు.వారు ఇచ్చే సమాచారంలో గోప్యత అవసరమని భావిస్తే తమ పేర్లు, తరగతి రాయనవసరం లేదని సూచించారు. విద్యార్థులను మరీ మరీ అడిగి సమాచారాన్ని సేకరించారు. సేకరించిన సమాచారాన్ని పర్యవేక్షకుల సూచనల మేరకు ప్రశ్నావళి, విద్యార్థులు ఇచ్చిన సమాధానాలను ఒక పట్టిక రూపంలో పొందుపరిచారు. విద్యార్థి బృందంలోని సభ్యులు ప్రశ్నలు పంచుకుని, ఒకరితో ఒకరు చర్చించుకుని డాటా పూర్తి చేశారు.

ప్రాజెక్టు పర్యవేక్షకులు దీనిపై సమగ్రంగా చర్చించారు. "ఇటువంటి ప్రాజెక్టులు చేసేటప్పుడు ఎక్కువ జాగ్రత్త తీసుకోవాల్సింది ప్రశ్నల రూపొందించడంలో అని, ప్రధానంగా ప్రశ్నల ఎంపిక నిర్ణయం పైనే ప్రాజెక్టు విలువ, ఎక్కువ పరిశ్రమ ఉంటుందని చెప్పారు."

పర్యవేక్షకుల చక్కని శిక్షణ వల్ల విద్యార్థులకు ప్రాజెక్టు చేయగలమనే నమ్మకం, పూర్తి చేయగలమనే ఆత్మ విశ్వాసం కలిగిందని విద్యార్థులు అన్నారు. విద్యార్థులు ప్రాజెక్టుకు సంబంధించిన "డాటా"ను విశ్లేషించే పనిలో లీనమయ్యారు. విద్యార్థులు ప్రాజెక్టుపనిలో తయారు చేసిన 72 ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలను పరిశీలకులు విశ్లేషించి, ప్రతి ప్రశ్నకు ఎంత మంది ఏ సమాధానం చెప్పారు, దానికి గల కార్యకారణ సంబంధాలను, లాభనష్టాలను ఈ నివేదికలో వివరించారు.

గ్రంథభాగం నివేదికలో పరిశోధన అంశాన్ని బట్టి, పరిశోధకుల పర్యవేక్షకులు అభిప్రాయం మేరకు 4, లేదా 6 అధ్యాయాలుగా విభజించుకుని పరిశీలించటం ఒక పద్ధతి.

కేవలం ఉపశీర్షికలతో నివేదికను తయారు చేయటం మరో పద్ధతి. ఈ ప్రాజెక్టు నివేదికలో ఉపశీర్షికలలో పనిని క్రమంగా వివరించారు. ముగింపులో ప్రాజెక్టు అధ్యయన బృందం యొక్క అనుభవం, మూల్యాంకన కమిటీ నివేదిక, తదితర విషయాలను పొందుపరిచారు.

ఈ ప్రాజెక్టు ప్రయోజనాన్ని మొదట పరిచయ భాగంలో తెలియజేశారు. మామూలుగా ఐతే ఇది చివరికి ఉంటుంది.

ఈ ప్రాజెక్టు ప్రయోజనంలో 5 అంశాలను చెప్పారు.

1. విద్యార్థులకు చదివే అలవాట్లు గురించి అవగాహన కల్పించటం.
2. చదివే అలవాటు, అభ్యసన సంస్కృతిని గురించి తగిన ఆలోచనలను కల్పించి, ఆచరణకు ప్రేరేపించడం.
3. పరీక్షలను వ్యూహాత్మకంగా ఎదుర్కొని, సమర్థవంతంగా రాసేందుకు కావాల్సిన మానసిక సంసిద్ధతను కల్పించడం.
4. శాస్త్రీయ పద్ధతిలో విషయ విశ్లేషణ జరిపి స్టడీస్కిల్స్ గూర్చి సూచనలు ఇవ్వడం.
5. వ్యక్తిగత సామర్థ్యాల పెంపుదల, కళాశాల ఉత్తీర్ణతా శాతం పెంపుదలకు విడిగా, బృందాలుగా కృషి సాగించేటందుకు తగిన ఆలోచనలను కలిగింపచేయడం.

ప్రతిపరిశోధనా ప్రాజెక్టుకు ప్రయోజనం తప్పనిసరిగా ఉంటుంది.

**2. "అధ్యయన సంక్షిప్త నివేదిక'ను తెలిపి, సిద్దిపేట జిల్లా శాసనాలపై చేసిన పరిశోధన, బృంద నివేదికను తెలపండి?**

**జవాబు:**

**అధ్యయన సంక్షిప్త నివేదిక : అంశం : సిద్దిపేట జిల్లా శాసనాలు**

"వెతకగలిగే ఓపిక ఉంటే కోటి సంవత్సరాల క్రితం మన తాతముత్తాతల పాదముద్రలను సైతం మనం స్పృశించగలము.".
– సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు దామోదర ధర్మానంద కోశాంబి

ప్రతి ప్రదేశానికి, ప్రాంతానికి సరిహద్దులు ఉన్నా కూడా దేశ, కాల, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అది మార్పు చెందుతూ ఉంటాయి.ప్రతినైసర్గిక ప్రాంతానికి తనదైన చరిత్ర, సంస్కృతి, పురాజ్ఞాపికలు ఉంటాయి.

తెలంగాణా రాష్ట్రం ఆవిర్భవించాక పరిపాలనా సౌలభ్యం కొరకు ఏర్పాటైన నూతన జిల్లాల్లో సిద్దిపేట ఒకటి. మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో అంతర్భాగంగా ఉన్న కొన్ని ప్రాంతాలు కలిసి సిద్దిపేట జిల్లా ఆవిర్భవించింది.

ఈ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదిమానవుడి జీవావరణ అవశేషాల నుండి ఆధునిక మానవుడి వర్తక విశేషాల వరకు అనేక చారిత్రక ఆధారాలు కనిపిస్తాయి.

చారిత్రక, సాంస్కృతిక, భాషా ప్రాధాన్యతలను సంతరించుకున్న ఈ ప్రాంత నైసర్గిక నేపథ్యం అధ్యయనం చేసే క్రమంలో సిద్దిపేట ప్రభుత్వ స్నాతక కళాశాల విద్యార్థులు ఎస్.భరత్, జి. స్రవంతి, బి. రమాదేవి, ఎన్. కిషన్ రాథోడ్. ఎం. శ్రీహర్షారెడ్డి "సిద్దిపేట జిల్లా శాసనాలు" అనే అంశంపై పరిశోధన చేసి అధ్యయన బృంద నివేదికను రూపొందించారు.

**బృంద పరిశోధన లక్ష్యాలు**

అంశాన్ని ఎంపిక చేసుకున్న తర్వాత తమ పర్యవేక్షకుని మార్గదర్శనంలో విద్యార్థి బృందం పరిశోధన లక్ష్యాలను నిర్దేశించు కున్నారు.

- శాసనాల్లోని భాషా పరిశీలన ద్వారా ఆనాడు వాడుకలో ఉన్న పదాలను తెలుసుకోవడం.
- వివిధ కాలాల్లోని సామాజిక, ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడం.
- శాసన కాలం నాటి లిపిని పరిశీలించి ఆ లిపి పరిణామాన్ని తెలుసుకోవడం.
- భూముల కొలతలకు ఆనాడు వాడుకలో ఉన్న కొలతలకు, నేడు వాడుకలో ఉన్న కొలతలకు తేడా తెల్సుకోవడం.

– ముందుగా విద్యార్థి బృందం సాహిత్య సమీక్ష, శాసనాల గూర్చి సమాచారం కొరకు సంబంధిత గ్రంథ అధ్యయనం చేశారు.

- ఆంధ్రప్రదేశ్ ఇన్‌స్క్రిప్షన్స్ మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాల సంపుటాలు. జై తెలంగాణా శాసనాలు –పి.వి. పరబ్రహ్మశాస్త్రి
- కాకతీయ చరిత్ర
- తెలంగాణా శాసనాలు – గడియారం రామకృష్ణశాస్త్రి
- శాసన సంపుటి – బి.ఎన్.శాస్త్రి
- కాకతీయుల శాసనాలు – ఆంధ్రభాషాపరిశీలన – డా.ఎన్.ఎల్.ఎన్. ఆచార్యులు
- మెదక్ సీమ సర్వస్వం – శాస్త్రులు రఘురామశర్మ
- మెదక్ మండల సాహిత్య చరిత్ర – మల్యాల దేవీప్రసాద్
- తెలుగు లిపి ఆవిర్భావ వికాసాలు – ప్రొ. శ్రీపాద సుబ్రహ్మణ్యం
- తెలంగాణాలో శాతవాహన వారసత్వం – ఈమని నాగిరెడ్డి
- భారతి, మూసి పత్రికల ప్రత్యేక సంచికలు.

**బృంద పరిశోధన పద్ధతులు**

విద్యార్థి బృందం తాము ఎంపిక చేసిన విషయానికి సంబంధించిన సాహిత్య సమీక్ష తర్వాత, 2 పరిశోధనా పద్ధతులు ఎంచుకున్నారు. అవి

1. ప్రత్యక్ష పద్ధతి
2. పరోక్ష పద్ధతి

**1. ప్రత్యక్ష పద్ధతి**

- ఇప్పటికే గ్రంథస్తం అయిన అంశాలను ఆయా గ్రంథాల ఆధారంగా అధ్యయనం చేయడం.
- క్షేత్ర పర్యటనల ద్వారా శిలాశాసనాలను ప్రత్యక్షంగా పరిశీలించడం.

**2. పరోక్ష పద్ధతి**

- శాసనాల్లోని లిపి, భాష వంటి అంశాలను పరిశీలించడం, ఆయా ప్రాంతాలకు చెందిన అనుభవజ్ఞులైన వ్యక్తులతో ప్రత్యక్ష సంభాషణ ద్వారా సమాచారం సేకరించడం.

**సిద్ధిపేట జిల్లా శాసనాలు వెలువరించిన రాజులు**

- కళ్యాణి చాళుక్యులు
- కాకతీయులు
- కందూరి చోడులు
- పద్మ నాయకులు
- కుతుబ్‌షాహీలు

**కన్నడ శాసనాలు**

- చాళుక్యుల కాలం నాటి శాసనాలు
- వర్గల్ (క్రీ.శ.970), సీతారాం పల్లి (క్రీ.శ. 979), అక్కారం (క్రీ.శ. 1040)
- రాయప్రోలు (నాలుగు శిలాశాసనాలు క్రీ.శ 1048, క్రీ.శ. 1063, 1073,1074)
- ములుగు (క్రీ.శ. 1065), బెజుగాం, కొక్కొండ (క్రీ.శ.1134)
- పిడిచేడ్ (క్రీ.శ. 1124), తూప్రాన్ (క్రీ.శ. 1112), నాగిరెడ్డి పల్లి (క్రీ.శ. 1134)
- మిట్టపల్లి క్రీ.శ. 1098), ఖానాపూర్ (క్రీ.శ.1110)
- చెప్యాల (క్రీ.శ. 1013), శనిగరం (క్రీ.శ. 1051)

**సంస్కృత శాసనాలు**

- సంగుపల్లి (క్రీ.శ. 1072)
- రాయవరం (క్రీ.శ. 1386)

**తెలుగు శాసనాలు**

- పాముల పర్తి, ఇటిక్యాల (క్రీ.శ. 1148)
- కొండపాక (క్రీ.శ. 1308), బందారం (క్రీ.శ.1646)
- దుద్దెడ (క్రీ.శ. 1296), (తెలుగు, సంస్కృత భాషలు)
- మునిగడప (క్రీ.శ. 1308)
- మనోహరాబాద్, గజ్వేల్, పుల్లూరు
- రాజగోపాలపేట (క్రీ.శ. 1775)
- శనిగరం (తెలుగు, కన్నడ, సంస్కృత భాషలు ఒకే శాసనంలో కనిపిస్తున్నాయి)

**బృంద పరిశోధనా – ఫలిత అంశాలు**

- సిద్ధిపేట జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఉన్న శాసనాలను ఒకచోట చేర్చడం జరిగింది.
- భాష, సాహిత్యం, లిపి, సాంస్కృతిక, చారిత్రక అంశాల పరిశోధనకు ఈ ఆధారాలు ఉపయోగపడతాయి.

- తెలుగు లిపి పరిణామక్రమాన్ని పరిశీలించేందుకు అవకాశం ఏర్పడింది.(కన్నడ, తెలుగు కన్నడ, తెలుగు)
- ఆయా కాలాల్లో వాడుకలో ఉన్న పదాలు నేటి తరానికి తెలిపే అవకాశం ఏర్పడింది.
- తెలంగాణా భాష మూలాలను అన్వేషించడానికి ఈ కృషి ఉపయోగపడుతుంది.
- సిద్ధిపేట జిల్లాలోని శాసనాలను వెలుగులోకి తేవడం జరిగింది.
- సిద్ధిపేట జిల్లా చరిత్ర రచనకు భాషా, సాహిత్య పరమైన ఆధారాల సేకరణ కొంతవరకు జరిగింది.
- శాసనాలు తరతరాల చరిత్రకు సజీవ సాక్ష్యాలు
- ఇది వెలకట్టలేని మన వారసత్వ సంపద.
- వీటి పరిరక్షణ ప్రభుత్వం మరియు ప్రజలందరి బాధ్యత

సిద్ధిపేట జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 50 పైగా విభిన్న కాలాల్లో వేసిన శిలాశాసనాలు కన్నడ, సంస్కృత, తెలుగు భాషల్లో ఉన్నాయి. వీటిలో ప్రధానంగా తెలుగులో ఉన్న శాసనాలను విద్యార్థి బృందం అధ్యయనం చేసింది. క్షేత్ర పర్యటనల ద్వారా శాసనాలను ప్రత్యక్షంగా పరిశీలించడం, గ్రంథస్తమైన ఆధారాలతో పాటు ఆయా ప్రాంతాలకు చెందిన అనుభవజ్ఞులు, భాషా శాస్త్రవేత్తల నుండి సమాచారం సేకరించడం ద్వారా ఈ అధ్యయనం కొనసాగింది.

దీని ద్వారా శాసన కాలం నాటి లిపి, భాష, వాక్య నిర్మాణం, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అధ్యయనం చేశారు. విద్యార్థుల పరిశోధన వివిధ మాధ్యమాల ద్వారా వెల్లడి కావడంతో స్థానికులకు శాసనాలపై ఆసక్తి కలిగింది.

- "చరిత్ర తన గురించి తాను నిర్మించుకోవడానికి ఒక చరిత్రకారుణ్ణి కనుగొంటుంది". – ఇ.హెచ్.కార్.

  ఈ ప్రాదేశిక ప్రాంత చరిత్రను మరింత ముందుకు తీసుకెళ్ళే చారిత్రక బాధ్యతను, కర్తవ్యాన్ని ముందు తరాలుకొనసాగించాలని ఆశిద్దాం.

# FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. III Year - VI Semester Examination

## Model Paper - I

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

అ- భాగం

**I.** **ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు రాయండి.** **(4 × 5 = 20 Marks)**

1. జీవిత చరిత్ర

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.50, Q.No. 1

2. ఇంటర్వ్యూ

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.104, Q.No. 1

3. వార్త

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.72, Q.No. 1

4. ఉపన్యాసకళ

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.61, Q.No. 1

5. పరికల్పన

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.141, Q.No. 1

6. పరిశోధన

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 149, Q.No. 2

ఆ - భాగం

**II.** **ఈక్రింది నాలుగు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.** **(4 × 15 = 60 Marks)**

7. (అ) 'కన్యాశుల్కం' నాటకంలో గురజాడ గిరీశం, మధురవాణి పాత్రలను తీర్చిదిద్దిన విధానాన్ని వివరించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.12, Q.No. 2

(లేదా)

(ఆ) "ఎత్తుగడ' అంటే ఏమిటి? "ప్రజల మనిషి" నవల ప్రారంభం, ముగింపు" లను వివరించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.27, Q.No. 2

8. (అ) 'ఉపన్యాస కళ'లో ఉపన్యాస శిల్పం, ప్రారంభం, భాషలు ఎలా ఉండాలి? వివరించండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.62, Q.No. 1

(లేదా)

(ఆ) వార్త నిర్మాణాన్ని విశ్లేషించండి.

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.73, Q.No. 2

9. (అ) అనువాదాలు చేసేప్పుడు కలిగే సమస్యలు చర్చించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.119, Q.No. 2

(లేదా)

(ఆ) ప్రాజెక్టును రూపొందించే విధానాన్ని విశ్లేషించండి.

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.127, Q.No. 1

10. (అ) 'జిజ్ఞాస'లో భాగంగా " సంగ్రహ అధ్యయన నివేదిక " ను సమర్పించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.136, Q.No. 2

(లేదా)

(ఆ) 'నివేదిక' ను తెలుపుతూ, నివేదిక రకాలను వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.148, Q.No. 1

# FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. III Year -VI Semester Examination

## Model Paper - II

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

అ– భాగం

**I. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు రాయండి. (4 × 5 = 20 Marks)**

1. అనువాదం

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం. 116–117, Q.No. 1

2. నాటకం

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం. 7, Q.No. 1

3. నవల

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం. 23, Q.No. 23

4. కథానిక

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం. 39, Q.No. 1

5. ఇంటర్వ్యూ

**జవాబు :**

యూనిట్–2, పేజీ నెం. 104, Q.No. 1

6. జీవిత చరిత్ర

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం. 50, Q.No. 1

ఆ – భాగం

**II. ఈక్రింది నాలుగు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. (4 × 15 = 60 Marks)**

7. (అ) నాటకాన్ని నిర్వచించి, లక్షణాలు, పద్ధతులు వివరించండి?

**జవాబు :**

యూనిట్–1, పేజీ నెం. 9, Q.No. 1

(లేదా)

(ఆ) "ప్రజల మనిషి" నవల వస్తువు, ఇతివృత్తం, పాత్రల, సన్నివేశాల చిత్రణ సంభాషణ, వాతావరణ వర్ణనలను తెలపండి.

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.25, Q.No. 1

8. (అ) "ఊరు – అడవి" నామౌచిత్యం తెలపండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.42, Q.No. 2

(లేదా)

(ఆ) "లీడ్" అంటే ఏమిటి? రాయండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.83, Q.No.1

9. (అ) "వార్త" నిర్వచనం, లక్షణాలు తెల్పండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.72, Q.No. 1

(లేదా)

(ఆ) పరికల్పన అనగా నేమి? వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.141, Q.No.1

10. (అ) ప్రాజెక్టులు ఎన్ని రకాలు ? వాటిని వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.127, Q.No. 1

(లేదా)

(ఆ) 'పరికల్పన' అనగా నేమి? వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.141, Q.No. 1

# FACULTIES OF ARTS COMMERCE, SCIENCE, MANAGEMENT & SOCIAL SCIENCE

## B.A, B.Com, B.Sc, B.B.A & B.S.W. III Year -VI Semester Examination

## Model Paper - III

## తెలుగు

Time : 3 Hours] [Max. Marks : 80

### అ- భాగం

**I. ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు రాయండి. (4 × 5 = 20 Marks)**

1. ప్రాచీన, ఆధునిక నాటక లక్షణాలు తెలపండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.7, Q.No. 2

2. "ఊరు - అడవి' కథాశిల్పాన్ని రాయండి?

**జవాబు :**

యూనిట్-1, పేజీ నెం.41, Q.No. 3

3. "నూతన జాతీయ విద్యావిధానం' ప్రవేశపెట్టిన ప్రాజెక్టును తెలుపుతూ, పరిచయం చేయండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.126, Q.No. 1

4. నివేదిక

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం.148, Q.No. 1

5. వార్త నిర్వచనం, లక్షణాలు తెల్పండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.72, Q.No.1

6. ఎడిటింగ్ అంటే ఏమిటి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.85, Q.No.3

### ఆ - భాగం

**II. ఈక్రింది నాలుగు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. (4 × 15 = 60 Marks)**

7. (అ) ఎడిటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ ఎడిటింగ్ నిర్మాణం, సబ్ ఎడిటర్ ప్రాధాన్యత వివరించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం.85, Q.No. 1

(లేదా)

ఆ) "ప్రజల మనిషి" నవలను స్థూలంగా పరిచయం చేయండి?

8. (అ) వార్తా కథనం అంటే ఏమిటి? ఏదైనా ఒక వార్తా కథనాన్ని విశ్లేషించండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం. 93, Q.No.1

(లేదా)

(ఆ) ఇంటర్వ్యూ యొక్క ప్రధాన రకాలన్నీ తెలపండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం. 109, Q.No. 2

9. (అ) వార్త నిర్మాణం రాయండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం. 73, Q.No. 2

(లేదా)

(ఆ) ప్రాజెక్టులు ఎన్ని రకాలు ? వాటిని వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 127, Q.No. 1

10. (అ) అనువాద ప్రక్రియ దశలు రాయండి?

**జవాబు :**

యూనిట్-2, పేజీ నెం. 117, Q.No. 1

(లేదా)

(ఆ) అధ్యయనంను తెలిపి ఏ విధంగా అధ్యయనం చేయాలో వివరించండి?

**జవాబు :**

యూనిట్-3, పేజీ నెం. 135, Q.No.1